మంగళవారం 7-5-2024

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+6 వెల: ₹ 5.50

సంపుటి: 17 సంచిక: 45

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'రాష్ట్రాన్ని, దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా తీర్చిదిద్దాలనేది నా స్వప్నం'




సూర్యకుమార్ సెంచరీ

సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 7 వికెట్ల తేడాతో నెగ్గిన ముంబై - 14లో



ఆగస్టులో బీఎస్ఎన్ఎల్ 4జీ

దేశవ్యాప్తంగా స్వదేశీ టెక్నాలజీతో ఆగస్టు నుంచి సర్వీసులు ప్రారంభం - 15లో



ఆప్‌కు ఖలిస్తానీ నిధులు!

ఉగ్ర సంస్థ నుంచి ఆప్‌కు నిధులు వచ్చాయన్న ఆరోపణలపై దర్యాప్తు జరిపించాలని ఎల్జీ సక్సేనా కేంద్రానికి సిఫారసు చేశారు.

వివరాలు 6లో ▸



ఎన్‌డీఏకు 150 సీట్లు కూడా రావు

బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమి ఈసారి 150 లోక్‌సభ స్థానాలను కూడా గెల్చుకోదని కాంగ్రెస్ నేత రాహుల్ వ్యాఖ్యానించారు.

వివరాలు 6లో ▸



మంత్రి పీఎస్ పనిమనిషి ఇంట్లో కోట్లు

కాంగ్రెస్ నేత, జార్ఖండ్ మంత్రి ఆలంగీర్ ఆలం వ్యక్తిగత కార్యదర్శి పనిమనిషి ఇంట్లో బ్యాగుల కొద్దీ నోట్ల కట్టలు బయటపడ్డాయి.

వివరాలు 6లో ▸



కాల్పుల విరమణకు అంగీకరించాం

ఈజిప్టు–ఖతార్ చేసిన కాల్పుల విరమణ ప్రతిపాదనను తాము ఆమోదించామని హమాస్ ప్రకటించింది.

వివరాలు 6లో ▸



సాయంత్రం 5.20 గంటలకు మచిలీపట్నంలో జరిగిన సీఎం జగన్ ఎన్నికల ప్రచార సభకు హాజరైన అశేష జనసందోహంలో ఓ భాగం

కూటమి కుట్రలు

రేపల్లె, మాచర్ల, మచిలీపట్నం ఎన్నికల సభల్లో సీఎం జగన్ ధ్వజం

ఇప్పటికే కొనసాగుతున్న పథకాలనూ అడ్డుకుంటారా?

- ఎన్నికల కమిషన్‌పై తీవ్ర ఒత్తిడి తెచ్చి ఆపేస్తారా?
- అక్కచెల్లెమ్మల ఖాతాలకు పోవాల్సిన డబ్బులను దిక్కుమాలిన చంద్రబాబు ఆపుతున్నాడు
- నిన్న అవ్వాతాతల పెన్షన్లు.. నేడు ఆన్ గోయింగ్ స్కీమ్స్‌పై చంద్రబాబు కుట్రలు

11లో

- ఇష్టానుసారంగా అధికారులను మారుస్తున్నారు.. ఎన్నికలు బాగా జరుగుతాయనే నమ్మకం సన్నగిల్లుతోంది
- పేదలకు మంచి చేసే మీ జగన్ ఉండకూడదనే ఇవన్నీ చేస్తున్నారు
- రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత చాలా అవసరం.. అలాంటి వారికే ఓటు వేస్తామని గట్టి సందేశం ఇవ్వాలి
- మనం ఓటు వేస్తే ఢిల్లీ దాకా ఆ మెసేజ్ వినిపించాలి
- నా అక్కచెల్లెమ్మలు కిరాణా దుకాణాల్లో గంజాయి అమ్ముతున్నారా?
- మీపై సంస్కార హీనంగా మాట్లాడే వారికి ఓటుతోనే బుద్ధి చెప్పండి
- డ్రగ్స్ కంటైనర్ బుక్ చేసింది వదినమ్మ బంధువులేనని తేలడంతో అందరూ గప్‌చుప్
- లంచాలు, వివక్ష లేని పాలన కొనసాగేందుకు ఫ్యాను గుర్తుపై రెండు బటన్లు నొక్కండి

భూమి లాక్కున్నట్లు ఒక్క రైతైనా చెప్పాడా?

చంద్రబాబు, ఎల్లో మీడియాకు సీఎం వైఎస్ జగన్ సూటి ప్రశ్న

12లో

6 వేల రెవెన్యూ గ్రామాల్లో సర్వేలు పూర్తి చేశాం.. రైతులు, భూ యజమానులకు సంపూర్ణ హక్కులే ఈ యాక్ట్ లక్ష్యం

వివాదాలు లేని టైటిళ్లతో మీ భూములకు ప్రభుత్వం గ్యారెంటీ.. ఇన్సూరెన్స్ కూడా

ల్యాండ్ టైట్లింగ్‌పై ఇళ్లకు ఫోన్లు చేసి మరీ దుష్ప్రచారం.. అసెంబ్లీలో నాడు పయ్యావుల పొగడ్తలు.. బిల్లుకు టీడీపీ మద్దతు

రైతులకు మంచి జరుగుతుందంటూ ఈటీవీలో కథనం.. ఇప్పుడు యూట్యూబ్ నుంచి తొలగించి దుష్ప్రచారం

రైతన్నకు మంచి జరగాలని రూ.2 వేల కోట్లతో మహాయజ్ఞం చేపట్టాం

కాంగ్రెస్, వైఎస్సార్‌సీపీ ఒక్కటే

వీటివల్ల అవినీతి తప్ప ఒరిగిందేమీ లేదు

బీజేపీ మంత్రం అభివృద్ధి.. వైఎస్సార్‌సీపీ మంత్రం అవినీతి

- కేంద్ర అభివృద్ధి పనులను ఇక్కడి సర్కారు అడ్డుకుంటోంది
- రూ.15వేల కోట్లిచ్చినా పోలవరం నిర్మాణం జరగడంలేదు
- కాంగ్రెస్ నేతల ఇళ్ల నల్లధనం దాచుకునే గోదాములు
- దీనిపై రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలి
- ఈ అవినీతి డబ్బు పేదలకు దక్కేలా కొత్త చట్టంపై ఆలోచిస్తున్నా
- మే 13 తర్వాత రాష్ట్రంలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతుంది
- ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ప్రజలు తిరస్కరిస్తారు
- రాజమహేంద్రవరం, ఉగ్గిన పాలెం సభల్లో ప్రధాని మోదీ
- ఇది ధర్మానికి.. అధర్మానికి జరుగుతున్న పోరాటం: బాబు
- వికసిత్ భారత్‌లో ప్రతీఒక్కరూ భాగస్వాములు కావాలి: పవన్



ప్రధాని మోదీతో చంద్రబాబు

సాక్షి అనకాపల్లి/రాజమహేంద్రవరం/రాజమహేంద్రవరం రూరల్: 'కాంగ్రెస్.. వైఎస్సార్ కాంగ్రెస్ రెండూ ఒక్కటే.. ఏపీలో కాంగ్రెస్ పోయింది.. వైఎస్సార్ కాంగ్రెస్ వచ్చింది.. అయినా, పెద్దగా తేడాలేదు.. వీటితో అవధుల్లేని అవినీతి తప్ప మరే ఉపయోగం లేదు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది.. అక్కడ ట్యాంకర్ మాఫియా.. భూ మాఫియాతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. ఇక్కడ ఏపీలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కూడా

మిగతా 15వ పేజీలో ▸

వింటున్నావా ఈసీ.. బాబు కారుకూతలు

16లో

డీజీపీగా హరీష్‌కుమార్ గుప్తా

అనంతపురం డీఐజీ ఆర్ఎస్ అమ్మిరెడ్డి బదిలీ

కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు

3లో



డీజీపీ గా బాధ్యతలు స్వీకరించిన హరీష్ కుమార్ గుప్తా

ఎన్నికల కమిషనా.. ఎన్‌డీఏ కమిషనా?

చంద్రబాబు చెప్పినట్టల్లా ఆడితే ఇక ప్రజాస్వామ్యమెక్కడ?.. ఇళ్ల వద్ద పింఛన్లు అడ్డుకుని వృద్ధుల క్షోభకు కారణమయ్యారు

- ఇపుడు విద్యాదీవెన, ఇన్‌పుట్ సబ్సిడీ విడుదలకూ అడ్డంకులు.. ఆఖరికి సబ్సిడీపై విత్తనాలు సరఫరా చేయటానికీ బ్రేకులే
- ఎన్నికలయ్యేవరకూ ఇవ్వరాదని కేంద్ర ఎన్నికల సంఘం ఆంక్షలు.. పథకమూ పాతదే.. లబ్ధిదారులూ పాతవారే.. అయినా ఏంటిది?
- ఐదేళ్ల నుంచీ కొనసాగుతున్న పథకాలకు కోడ్ వర్తించదని తెలీదా?.. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు రూ.610 కోట్ల మేర ఆగిన విద్యా దీవెన నిధులు
- 6,95,897 మంది రైతులకు నిలిచిపోయిన రూ.847.22 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ



- ఆసరా, చేయూత, ఈబీసీ నేస్తం నిధులపైనా మౌనమే..
- అనుమతి కోసం అడిగినా నోరెత్తని ఎన్నికల కమిషన్..
- రైతులు, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న బాబు
- అధికారం కోసం ఎంతకైనా దిగజారొచ్చుననే రీతిలో 'రాజకీయం'
- 2019లో బాబు సీఎంగా ఉండగా పసుపుకుంకుమకు అనుమతి
- అది కొత్త పథకం; పైగా ఎన్నికలకు 3 రోజుల ముందు ఖాతాల్లో జమ
- వచ్చే 2 రోజులూ తెలంగాణలో రైతుల ఖాతాల్లోకి 'రైతు భరోసా' నిధులు.. తెలంగాణలో పంట నష్టపోయిన రైతుల ఇన్‌పుట్ సబ్సిడీకీ ఓకే
- జగన్ టార్గెట్‌గా... ఏపీలో మాత్రం పూర్తి భిన్నంగా ఈసీ నిర్ణయాలు
- ఇక్కడ బీజేపీతో టీడీపీ, జనసేన పొత్తు తరువాత ఈసీ వైఖరిలో మార్పు

సాక్షి, అమరావతి: ఐదేళ్లుగా కొనసాగుతున్న పథకాలను ఎన్నికల కోడ్ ఉందన్న కారణంతో ఆపేస్తే ఆ లబ్ధిదారుల పరిస్థితేంటి? కొనసాగుతున్న పథకాలను ఆపాల్సిన పనిలేదని ఎన్నికల నిబంధనల్లో స్పష్టంగా ఉన్నా కూడా... ఎన్నికల కమిషన్ ఎందుకిలా చేస్తోంది? ఎన్‌డీఏ కూటమితో చంద్రబాబు నాయుడు జతకట్టినంత మాత్రాన ఎన్నికల కమిషన్ ఈ రాష్ట్రాన్ని 'టార్గెట్' చేయాల్సిన అవసరం లేదు కదా? ఏ రాష్ట్రానికీ వర్తించని నిబంధన ఇక్కడే ఎందుకట? పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వటమనేది వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ క్రమం తప్పకుండా చేస్తున్నారు. ఇప్పటిదాకా ఎలాంటి ఇబ్బందీ లేదు కూడా. కానీ ఎన్నికల కోడ్ సాకుగా చూపించి ఇపుడు ఏకంగా 6,95,857 మంది రైతుల ఖాతాల్లోకి డబ్బులు వెళ్లకుండా నిలిపేయటం దుర్మార్గం కాదా? పంట వేసుకునే సమయంలో రైతుకు అవసరమనే కదా ప్రభుత్వం రూ.847.22 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని విడుదల చేసింది!!. మరి ఆ సబ్సిడీని నిలిపేస్తే రైతులు ఇబ్బందులు పడరా? రైతుల ఇబ్బందులు ఈ ఎన్‌డీఏ కూటమికి గానీ..

మిగతా 12వ పేజీలో ▸

పేదల అక్షరంపై కక్ష

I లో

పెత్తందార్ల పిల్లలే ఇంగ్లిష్‌లో చదివి పెద్ద కొలువులు చేయాలా?

పేద బిడ్డలకు మాత్రం ఇంగ్లిష్ విద్యను దూరం చేయాలని కుట్రలు చేస్తారా?

మేధావులు, విద్యావంతులు ఆగ్రహం

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Venkobb CHICKEN

సూచించిన నేటి గుడ్డు & చికెన్ విజయవాడ జోన్ ధరలు

12 గుడ్ల ట్రైల్ ధర ₹ 60

ఫారం దగ్గర లైవ్ బర్డ్ 148 | డ్రస్డ్ స్కిన్‌తో 244

రిటైల్ లైవ్ బర్డ్ 168 | స్కిన్‌లెస్ 277




దాని వల్ల మీ భూములు సేఫ్! ఎటొచ్చి నా భూములకే ఎసరు!!

బోల్తా కొట్టిన బాబు బుల్‌బుల్ పిట్ట

బెడిసికొట్టిన రిటైర్డ్ ఐఏఎస్ పీవీ రమేశ్ దుష్ప్రచారం

- రమేశ్ భూమి కబ్జా చేసినదని అని బయటపడ్డ వాస్తవం
- కబ్జా చేసిన భూమికి మ్యుటేషన్ చేయాలని అడ్డగోలు వాదన
- 11.0 4 ఎకరాల భూమిని కబ్జా చేసిన ఆయన తండ్రి
- దానిపై కోర్టులో పిటిషన్ వేసిన జి.నాగేంద్ర
- ఆ భూమిని అప్పగించాలని తీర్పునిచ్చిన కోర్టు
- అయినా భూమిని అప్పగించని వైనం
- ఆ భూమికి మ్యుటేషన్ చేయాలని కోరిన రమేశ్
- వివాదంలో ఉన్న భూమి మ్యుటేషన్ కుదరదన్న అధికారులు
- ఈ భూమిపై జాయింట్ ఇన్‌స్పెక్షన్‌కు కలెక్టర్ ఆదేశం
- రీసర్వే కోసం రావాలని నోటీసులు ఇస్తే ముఖం చాటేసిన రమేశ్
- ఇప్పుడు బాబు పన్నాగంతో ప్రభుత్వంపై విష ప్రచారం

3లో



కబ్జాకోరు రామోజీ

కర్నూల్లో అత్యంత విలువైన మసీదు భూమి ఆక్రమణ

2లో

రాష్ట్ర వ్యాప్తంగా ఇలా ఎన్నో భూములు కబ్జా




కబ్జాకోరు రామోజీ


కర్నూలు సమీపంలో ఈనాడు ఎడిషన్ కేంద్రాన్ని ఆనుకుని రామోజీరావు కబ్జా చేసిన స్థలం

కర్నూల్లో అత్యంత విలువైన మసీదు భూమి ఆక్రమణ

రాష్ట్ర వ్యాప్తంగా ఇలా ఎన్నో భూములు కబ్జా

- కర్నూలు–హైదరాబాద్ జాతీయ రహదారిలో ఈనాడు ఎడిషన్ పక్కనే 4.68 ఎకరాలు కబ్జా
- 1995లో ముతవల్లిని బెదిరించి 2.78 ఎకరాలు అక్రమ రిజిస్ట్రేషన్
- ఆ తర్వాత మిగిలిన 1.90 ఎకరాలను కూడా కలిపేసుకున్న వైనం
- కనీసం ఈ భూమి అయినా ఇవ్వాలని కోరిన ప్రస్తుత ముతవల్లి
- తన ప్రతినిధుల ద్వారా తీవ్రంగా బెదిరించిన రామోజీ
- ఏకంగా పోలీసులను పిలిపించి దుర్మార్గంగా అరెస్ట్ చేయించిన వైనం
- పలుమార్లు వక్ఫ్ బోర్డు నోటీసులు.. ఖాతరు చేయని రామోజీ
- బెదిరింపులు, ఒత్తిడితో నేరుగా చర్యలు తీసుకోలేకపోయిన వక్ఫ్ అధికారులు
- ఎట్టకేలకు వక్ఫ్ యాక్ట్ సెక్షన్ 54 కింద నోటీసులు జారీ
- సాంకేతిక కారణాలతో ఆ నోటీసులను సవాలు చేసిన ఈనాడు ఎండీ కిరణ్
- అది ముమ్మాటికీ వక్ఫ్ భూమే అని నిర్ధారించిన రాష్ట్ర వక్ఫ్ ట్రిబ్యునల్
- వక్ఫ్ యాక్ట్ సెక్షన్‌లు 51, 52 కింద నేరుగా చర్యలు తీసుకోవచ్చని తీర్పు
- దీంతో 2011లో సెక్షన్ 51 కింద నోటీసులు జారీ చేసిన సీఈఓ
- రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని 2019లో కలెక్టర్ ఉత్తర్వులు
- తన పలుకుబడితో ఆ ఉత్తర్వులు అమలు కాకుండా చూసిన రామోజీ
- ఇప్పటికీ రామోజీ చేతిలోనే ఈ విలువైన భూమి



నిస్సిగ్గుగా బోర్డు..

రామోజీరావు ఆక్రమించిన భూమిలో రెండు బోర్డులు ఏర్పాటు చేశాడు. అందులో ''దిస్ ప్రాపర్టీ బిలాంగ్స్ టు ఉషోదయ ఎంటర్ ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్.. యాజ్ ఫర్ ది జడ్జిమెంట్ డేటెడ్ 22–04–2008 ఆఫ్ ఏపీ వక్ఫ్ ట్రిబ్యునల్.. ట్రెస్‌పాసర్స్ విల్ బి ప్రాసిక్యూటెడ్'' అని రాశాడు. దీన్ని అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటారట! అతిక్రమించింది ఎవరు రామోజీ? నువ్వు, నీ కుమారుడు కాదా? వక్ఫ్ చట్టాన్ని అతిక్రమించి కబ్జా చేసిందే మీరు. ఈ బోర్డు చూస్తుంటే దొంగే దొంగ.. దొంగ అని అరిచినట్లుంది. మిమ్మల్ని చూసే ఈ నానుడి పుట్టుకొచ్చింది కాబోలు. ఆ జడ్జిమెంట్‌లో ఏముందో మీకు తెలియకపోతే ఇంగ్లిష్ తెలిసిన వాళ్లెవరితో అయినా చదివించుకోండి. వక్ఫ్ చట్టంలోని సెక్షన్ 54 ప్రకారం కాకుండా పూర్తి స్థాయి చర్యలకు 'వక్ఫ్ యాక్ట్ సెక్షన్లు 51, 52 కింద నోటీసులిచ్చే అధికారం రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈఓకు సంపూర్ణంగా ఉందని స్పష్టంగా చెప్పింది. ఆ తీర్పు మేరకే ఆ తర్వాత మీకు సెక్షన్ 51 కింద నోటీసులివ్వడం నిజం కాదా? ఆ భూమి రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని 2019లో కర్నూలు జిల్లా కలెక్టర్ నోటీసులు ఇవ్వడం వాస్తవం కాదా? ఆ ఆదేశాలు అమలు కాకుండా మీరు బెదిరించలేదా? ఇన్ని వాస్తవాలమధ్య ఆ భూమి తమదని బోర్డు పెట్టడానికి కొంచెమైనా సిగ్గుండాలి.


ఈ భూమి తమదంటూ ఏర్పాటు చేసిన బోర్డు

రోజూ ఉషోదయం నుంచే గురివింద నీతులు చెప్పే ఓ రామోజీ.. దీనికి మీరేం సమాధానం చెబుతారు? వక్ఫ్ బోర్డు ఆస్తుల గురించి, ఆ చట్టం గురించి నీకు తెలీదా? లేక ఈ చట్టం చంద్రబాబు చుట్టం అనుకున్నావా? నాకు వర్తించదనే గర్వమా? ఒక మత సంస్థ భూమిని ఇంత దౌర్జన్యంగా, నిస్సిగ్గుగా లాక్కోవడమే కాకుండా.. దౌర్జన్యం చేయడం, బెదిరించడం, పోలీసులను అడ్డుపెట్టుకుని తప్పుడు కేసులు పెడతామని హెచ్చరించడం.. ఇవన్నీ మీ చంద్రబాబును చూసుకునే కదా! ఈనాడును అడ్డుపెట్టుకుని ఏమైనా చేయొచ్చు అనుకుంటున్నావా? అవునులే.. ఫిల్మ్ సిటీ భూములే కొట్టేశాను.. ఇదెంత అనుకున్నావేమో.. ఇలాంటి బాగోతాలు ప్రతి జిల్లాలోనూ లెక్కలేనన్ని ఉంటే ఇదొక్కటేగా బయటపడింది అనుకోవచ్చు.. తీగ లాగితే డొంక కదులుతుందన్న సామెతను ఓసారి గుర్తు చేసుకోండి.

కర్నూలు నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి: కర్నూలు నగర సమీపంలో అత్యంత విలువ చేసే వక్ఫ్ బోర్డు (మసీదుకు చెందిన) భూమిని ఈనాడు రామోజీ రావు అక్రమంగా చేజిక్కించుకున్నారు. తనకున్న పలుకుబడి, పత్రికను అడ్డం పెట్టుకుని అడ్డదారిలో వెళ్లి విలువైన భూమిలో పాగా వేశారు. వక్ఫ్ బోర్డు నోటీసులు, కోర్టులను లెక్క చేయక తను చెప్పిందే వేదమంటూ ఏకంగా ఆ భూమి తనదేనంటూ బోర్డు కూడా పెట్టారు. కర్నూలు–హైదరాబాద్ రహదారిలో సంతోష్‌నగర్ దాటిన తర్వాత ఈనాడు జిల్లా ఎడిషన్ (ఎడిటోరియల్ విభాగం + ప్రింటింగ్) ఏర్పాటు చేసిన చోటుకు పక్కనే వక్ఫ్ భూమి ఉంది. రామోజీ తన కుమారుడు, ఉషోదయ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ ఎండీ సీహెచ్ కిరణ్ ద్వారా పావులు కదిపి.. ఈ కంపెనీ పేరుతో ఆ భూమిని కొనుగోలు చేసినట్లు మత పెద్ద ఒకరిని లోబరుచుకుని రికార్డులు సృష్టించారు. వక్ఫ్ భూములను కొనడం, అమ్మడం చట్టరీత్యా నేరమని అందరికీ గురివింద నీతులు చెప్పే రామోజీ రావు ఇలా అక్రమ మార్గంలో ఈ భూమిని తన ఖాతాలో వేసుకున్నారు. ఈ భూమిని కాపాడుకునే విషయమై వక్ఫ్ అధికారులు పలు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ రామోజీ పలుకుబడి ముందు అవి సరిపోలేదు.

కన్ను పడింది.. కబ్జా చేశాడు..

కర్నూలు నగర శివారులోని మునగాలపాడు గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 80లో 4.68 ఎకరాల వక్ఫ్ భూమి ఉంది. రెవెన్యూ రికార్డుల్లో, 1963 అక్టోబరు 24వ తేదీన ముద్రించిన వక్ఫ్ గెజిట్‌లో ఈ భూమి గ్రామ జామియా మసీదుకు చెందిన భూమి అని స్పష్టంగా నమోదై ఉంది. అంటే మసీదుకు చెందిన ఇనాం భూమి. కాశ్మీర్ – కన్యాకుమారి 44వ నంబర్ జాతీయ రహదారి (గతంలో ఎన్‌హెచ్–7)ని ఆనుకుని ఉంది. ఈ 4.68 ఎకరాల్లో ఈనాడు గ్రూపునకు చెందిన ఉషోదయ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్ సంస్థ 2.78 ఎకరాలను 1995 డిసెంబర్ 15న అప్పటి ముతవల్లి మజీద్ హుసేన్‌ను మభ్యపెట్టి, భయపెట్టి అక్రమంగా రిజిస్టర్ చేయించుకుంది. అప్పట్లో ఈ స్థలంలో తన పత్రిక కార్యాలయం భవన నిర్మాణానికి ప్రయత్నించగా, వివాదం చెలరేగి, స్థానికంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో వక్ఫ్ భూమి పక్కనే ఉన్న మరో ప్రైవేటు స్థలంలో ఈనాడు కార్యాలయాన్ని నిర్మించుకున్నారు. కానీ ఈ భూమిపై కన్ను పడటంతో ఆ తర్వాత తప్పుడు మార్గంలో చేజిక్కించుకుని అక్రమంగా తన ఆధీనంలోనే ఉంచుకున్నారు.

ఎండీ కిరణ్ పేరుతో నోటీసులు

మసీదులు, దర్గాల నిర్వహణ కోసం గతంలో పూరీకులు వక్ఫ్‌కు భూములు, స్థలాలు బోర్డుకు స్వాధీన పరుస్తారు. వీటిని ముతవల్లులు నిర్వహించి, వాటి ద్వారా వచ్చే సొమ్ముతో మసీదు నిర్వహణ ఖర్చులు పోనూ మిగిలిన సొమ్ములో కొంత బోర్డుకు కౌలు (గుత్త) రూపంలో చెల్లించాలి. ఇలాంటి భూమిని రామోజీ అక్రమంగా పొందారని గుర్తించిన వక్ఫ్ బోర్డు.. ఆ భూమిని తమకు స్వాధీన పరచాలని ఈనాడు సంస్థ, ఉషోదయ పబ్లికేషన్స్ ఎండీ కిరణ్ పేరుతో వక్ఫ్ అధికారులు పలుసార్లు నోటీసులు జారీ చేశారు. వాటన్నింటికీ రామోజీ, ఆయన తనయుడు ఇసుమంతైనా స్పందించలేదు.

ముతవల్లిని అరెస్టు చేయించిన ఈనాడు

జామియా మసీదుకు చెందిన సర్వే నంబర్ 80లోని మొత్తం 4.68 ఎకరాల ఇనాం భూమిలో ఈనాడు – ఉషోదయ సంస్థ 2.78 ఎకరాలను అప్పటి ముతవల్లి మజీద్ హుసేన్ నుంచి అక్రమంగా పొందడంతో మిగిలిన 1.90 ఎకరాల భూమిని సాగు చేసుకొని మసీదు బాగోగులు, నిర్వహణ కోసం ఉపయోగించుకుందామని ప్రస్తుత ముతవల్లి షేక్షావలి ఆ భూమిలోకి వెళ్లారు. ఈనాడు యాజమాన్యం తమ సంస్థ ప్రతినిధుల ద్వారా ముతవల్లి షేక్షావలిని తీవ్రంగా బెదిరించింది. ఆ భూమి అంశం కోర్టులో ఉందని, తమ భూమిలో అక్రమంగా ప్రవేశించారంటూ పోలీసులతో అరెస్టు చేయించింది. దీంతో వక్ఫ్ బోర్డు అధికారులు జోక్యం చేసుకుని వాస్తవాలన్నీ వివరించడంతో పోలీసులు ఆయన్ను వదిలేశారు.

వక్ఫ్ చట్టం గురించి తెలీదా రారా..

వక్ఫ్ ఆస్తులు ఎప్పటికీ వక్ఫ్ బోర్డుకు చెందినవే అని గతంలో దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అవి మసీదులు, ఆ మత సంస్థలకే చెందాలని ఉత్తర్వుల్లో వెల్లడించింది. వక్ఫ్ ఆక్ట్ 52ఏ సవరణ (2013 నవంబరు 1వ తేదీ) ప్రకారం వక్ఫ్ బోర్డు భూములు కొనుగోలు చేసిన, అమ్మిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలి. ఇంత కఠినంగా చట్టాలున్నా, ఈనాడు రామోజీరావు (రారా) చంద్రబాబు ద్వారా వాటిని తన చుట్టాలుగా మార్చుకొని అనుభవిస్తున్నారు. కాగా, రాష్ట్రంలోనే అత్యధిక వక్ఫ్ ఆస్తులు కర్నూలు జిల్లాలో ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,104 సంస్థలు వక్ఫ్ బోర్డు పరిధిలో ఉండగా, 741 సంస్థలు ఆస్తులు కలిగి ఉన్నాయి. వీటి పేర్లతో 22,599.89 ఎకరాల భూమి గెజిట్‌లో నమోదైంది. మరో 10 వేల ఎకరాలు గెజిట్‌లో నమోదు కాని భూములున్నాయి. ప్రస్తుతం రామోజీ రావు ఆక్రమించిన భూమి గెజిట్‌లో నమోదైనది కావడం గమనార్హం.

చర్యలు తీసుకోకుండా ఒత్తిడి


ఉషోదయ ఎంటర్ ప్రైజెస్ పేరుతో రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని కర్నూలు రిజిస్ట్రేషన్ అధికారులను ఆదేశిస్తూ జిల్లా కలెక్టర్ రాసిన లేఖ

రామోజీరావు చెరలో అక్రమంగా ఉన్న వక్ఫ్ భూములను రక్షించాలని కోరుతూ అప్పట్లో స్థానికులు ఆందోళనలు చేశారు. జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలిచ్చారు. దీంతో రాష్ట్ర వక్ఫ్ బోర్డు అధికారులు చర్యలకు సిద్ధమయ్యారు. అక్రమంగా పొందిన వక్ఫ్ భూములను స్వాధీనం చేసుకునే ముందు వక్ఫ్ యాక్ట్ 51, 52 సెక్షన్ల కింద బోర్డు నోటీసులు జారీ చేయాల్సి ఉంది. అయితే బెదిరింపులు, ఒత్తిళ్ల కారణంగా అధికారులు వక్ఫ్ యాక్ట్ సెక్షన్ 54 కింద ఉషోదయ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్ కిరణ్‌కు 1999 జూన్ 7న నోటీసులిచ్చారు. ఈ సెక్షన్ నిందితులు అని నిర్ధారించాకే చర్య తీసుకోవడానికి వర్తిస్తుందని అధికారులు చెబుతున్నారు. అప్పటి టీడీపీ ప్రభుత్వ పెద్దల నుంచి ఒత్తిడి తేవడంతోనే అధికారులు ఈ తిరకాసు సెక్షన్ కింద నోటీసులిచ్చారని తెలుస్తోంది. దీన్ని ఆసరాగా చేసుకున్న రామోజీరావు వక్ఫ్ బోర్డు నోటీసులను సవాలు చేస్తూ ఏపీ వక్ఫ్ ట్రిబ్యునల్‌లో కేసు వేశారు. ఎనిమిదేళ్ల పాటు విచారణ సాగింది. 2008 ఏప్రిల్ 22న తీర్పు వెల్లడైంది. గెజిట్ నోటిఫికేషన్‌తో పాటు సర్వే కమిషనర్ రిపోర్టు ఆధారంగా సర్వే నంబర్ 80లో ఉన్న భూమి వక్ఫ్ భూమిగా నిర్ధారించింది. అధికారుల తప్పిదాన్ని ఎత్తి చూపి, వక్ఫ్ బోర్డు ఇచ్చిన నోటిసుల సెక్షన్లు సరైనవి కావని తప్పుబట్టింది. పూర్తి స్థాయి చర్యలకు 'వక్ఫ్ యాక్ట్ సెక్షన్లు 51, 52 కింద నోటీసులిచ్చే అధికారం వక్ఫ్ బోర్డు సీఈఓకు సంపూర్ణంగా ఉందని తీర్పునిచ్చిందని అధికారులు చెప్పారు. వక్ఫ్ యాక్ట్ సెక్షన్ 54 కింద నోటీసులు జారీ చేసి, భూమిని స్వాధీనం చేసుకోడానికి చట్టం ఒప్పుకోదని.. సరైన మార్గంలో చర్యలు తీసుకోవాలని తేల్చి చెప్పింది. ఈ తీర్పు వెలువడిన మూడేళ్ల తర్వాత 2011 సెప్టెంబరు 20న ట్రిబ్యునల్ సూచించిన సెక్షన్ 51 కింద బోర్డు సీఈఓ నోటీసులిచ్చారు. తర్వాత జిల్లా వక్ఫ్ అధికారులు కలెక్టర్‌కు పలుమార్లు లేఖలు రాశారు. ఈ భూమి రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని 2019లో కర్నూలు జిల్లా కలెక్టర్ నోటీసులిచ్చారు. రామోజీ తన పలుకుబడితో రిజిస్ట్రేషన్ అధికారులను భయపెట్టి నోటీసులు అమలు కాకుండా చూసుకున్నారు. దీంతో ఇప్పటికీ ఆ భూమి ఈనాడు చెరలోనే ఉండిపోయింది.

సమగ్ర విచారణలో బండారం బట్టబయలు

కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దార్ తిరుపతి సాయి మండల సర్వేయర్‌తో కలిసి సమగ్ర విచారణ జరిపారు. 2019 ఆగస్టు 20వ తేదీన కలెక్టర్‌కు నివేదిక సమర్పించారు. సర్వే నంబర్ 80లోని 4.68 ఎకరాలు ఆర్.ఎస్.ఆర్, ఆర్.ఓ.ఆర్ రికార్డ్స్, ఆన్ లైన్ అడంగల్ ప్రకారం అది మసీదు ఇనామ్‌కు చెందిన భూమి అని స్పష్టం చేశారు. అదే సర్వే నంబర్‌లోని 2.78 ఎకరాల భూమిని 1995 డిసెంబరు 15 తేదీన ఈనాడు పేపర్‌కు చెందిన ఉషోదయ ఎంటర్ ప్రైజెస్ నిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు చేసిందని నివేదిక ఇచ్చారు. ఈ నివేదిక, ఇతరత్రా పరిశీలన అనంతరం 2019 అక్టోబర్ 14వ తేదీన అప్పటి జిల్లా కలెక్టర్ జి.వీరపాండియన్ ఆ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు.


సర్వే నంబర్ 80లోని 4.68 ఎకరాలు ఆర్.ఎస్.ఆర్, ఆర్.ఓ.ఆర్ రికార్డ్స్, ఆన్ లైన్ అడంగల్ ప్రకారం మసీదు ఇనామ్‌కు చెందిన భూమి అని నిర్ధారిస్తూ తహశీల్దార్ ఇచ్చిన నివేదిక

అది వంద శాతం వక్ఫ్ బోర్డు భూమే



ఈనాడు సంస్థ ఆధీనంలో ఉన్న సర్వే నంబర్ 80లోని 4.68 ఎకరాల భూమి పక్కాగా వంద శాతం వక్ఫ్ బోర్డు భూమే. వక్ఫ్ గెజిట్‌లో కూడా స్పష్టంగా ఉంది. ఆ భూమి మసీదుకే దక్కాలని నేను పని చేసిన కాలంలో పలుసార్లు నోటీసులు జారీ అయ్యాయి. అయినా స్పందించలేదు. రాష్ట్ర బోర్డు అధికారులకు చెప్పాం. వాళ్లు పలుమార్లు నోటీసులు ఇచ్చారు. వాటిని వాళ్లు ఖాతరు చేయలేదు.

– నూర్ మహమ్మద్, వక్ఫ్ బోర్డు రిటైర్డు ఇన్‌స్పెక్టర్

మసీదు భూమిని అన్యాయంగా లాక్కున్నారు



మునగాలపాడు గ్రామానికి చెందిన జామియా మసీదుకు చెందిన 4.68 ఎకరాల భూమిని గతంలో ముతవల్లి నుంచి ఈనాడు వాళ్లు అక్రమంగా పొందారు. చేసిన తప్పులను ఎత్తిచూపాల్సిన పత్రిక యజమానులే ఇలా అన్యాయానికి పాల్పడ్డారు. దీనిపై గతంలో మా సంఘం ఆందోళన చేసినా ఎవరూ పట్టించుకోలేదు. చాలా మంది కలెక్టర్లకు విన్నపాలు చేశాం. ఇప్పుడు ఆ భూమి విలువ రూ.25 కోట్లకు పైగా ఉంటుంది.

– సయ్యద్ రోషన్ అలీ, రిటైర్డు తహశీల్దార్, ఏపీ ముస్లిం కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు

పొలం వద్దకు వెళ్తే అరెస్టు చేయించారు

ఈనాడు సంస్థ తమ ఆధీనంలో పెట్టుకున్న భూమి పక్కాగా మా గ్రామ మసీదుకు చెందినదే. దీనిని కాపాడుకునేందుకు మా గ్రామస్తులు, పెద్దలతో కలిసి ఎన్నో ప్రయత్నాలు చేశాను. ఆ భూమి మసీదుకు చెందినదని బోర్డులు పెట్టబోయాము. అది మా భూమి అని ఈనాడు బోర్డు పెట్టింది. ఆ భూమి వద్దకు వెళ్లిన నన్ను పోలీసులతో అరెస్టు చేయించారు. మమ్మల్ని భయపెట్టారు. ఈ భూమి కోర్టులో ఉందని అనేక ఇబ్బందులకు గురి చేశారు.

– షేక్షావలి, జామియా మసీదు ముతవల్లి, మునగాలపాడు, కర్నూలు మండలం, కర్నూలు జిల్లా

అమెరికాలో వైఎస్సార్‌సీపీ అభిమానుల సమావేశం

ఏపీలో గత ఐదేళ్ల అభివృద్ధిపై విస్తృతంగా ప్రచారం చేయాలని తీర్మానం


అమెరికాలో సమావేశమైన వైఎస్సార్‌సీపీ అభిమానులు

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని అమెరికాలోని వైఎస్సార్‌సీపీ అభిమానులు నిర్ణయించారు. అమెరికాలోని లాస్‌ఏంజెల్స్ నగరం సమీపంలోగల ఇర్విన్ పట్టణంలో వారు సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఎన్నికల నేపథ్యంలో ఈ వారం రోజుల్లో చేయాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. వాస్తవానికి గత అన్ని ప్రభుత్వాలకంటే ఎక్కువగా అభివృద్ధి కార్యక్రమాలు జరిగినప్పటికీ, ఆదాయ వనరులతో భావి తరాల అభివృద్ధికి బాటలు పరిచినప్పటికీ.. కేవలం సంక్షేమానికి సంబంధించిన విషయాలు మాత్రమే ఎక్కువ ప్రచారం పొందాయని చర్చించారు. అందువల్ల అభివృద్ధికి సంబంధించి ప్రచారం చేసి మరింత అవగాహన కల్పించాలని తీర్మానించారు. పలువురు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ తాను చేసిన పనులను చెప్పి ఓట్లను అభ్యర్థిస్తుండగా, ప్రతిపక్షాలు మాత్రం వారు గతంలో చేసిందేమీలేక కేవలం తిట్లు, పరుషవాక్యాలతో ప్రచారం చేస్తున్నాయన్నారు. ప్రజలు ఈ వ్యత్యాసం గ్రహించలేనివారు కాదని పేర్కొన్నారు. ఆ విషయం ఎన్నికల ఫలితాలతో నిరూపణ అవుతుందని చెప్పారు.

అందరివాడు జగన్‌ను ఆశీర్వదించండి

- ఇంతటి గొప్ప పాలన మళ్లీ కావాలన్నా.. సంక్షేమాభివృద్ధి కొనసాగాలన్నా..
- ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి
- వైఎస్సార్ జిల్లా బీటీపల్లెలో సీఎం వైఎస్ జగన్ సతీమణి భారతమ్మ


ప్రచార రథంపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న భారతమ్మ

చక్రాయపేట: ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందించిన మీ అందరివాడు సీఎం వైఎస్ జగన్‌ను ఆశీర్వదించాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి భారతమ్మ ప్రజలను కోరారు. ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డితో కలసి సురభి గ్రామం బీటీపల్లెలో ఇంటింటి ప్రచారం, రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా భారతమ్మ ప్రజలనుద్దేశించి మాట్లాడారు. 'వైఎస్ జగన్ ప్రభుత్వం ఎలాంటి బేధాలు లేకుండా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందించింది. గతంలో ఏ ప్రభుత్వం కూడా ప్రవేశపెట్టనన్ని పథకాలను అమలు చేసి.. అందరినీ ఆ ర్థికంగా బలోపేతం చేసిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుంది. అమ్మ ఒడి, చేయూత, పింఛన్లు, ఆసరా, సున్నా వడ్డీ, విద్యా దీవెన, వసతి దీవెన.. ఇలా దేశంలో ఎక్కడా లేని పథకాలను మన రాష్ట్రంలో అందించి ఆదర్శంగా నిలిచారు. పేదల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. ఇంతటి గొప్ప పాలన మళ్లీ కావాలన్నా.. సంక్షేమాభివృద్ధి కొనసాగాలన్నా ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వైఎస్ జగన్‌ను, అవినాష్‌రెడ్డిని గతంలో కంటే ఎక్కువ మెజారిటీతో గెలిపించండి' అని ప్రజలకు భారతమ్మ విజ్ఞప్తి చేశారు.

గడప గడపకూ వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ..

ముఖ్యమంత్రి సతీమణి వైఎస్ భారతమ్మ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీటీపల్లెలో గడప గడపకూ వెళ్లారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సీఎం జగన్ చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను వివరిస్తూ మళ్లీ ఫ్యాన్ గుర్తుకు ఓట్లేయాలని కోరారు. లక్షుమమ్మ అనే వృద్ధురాలు తనకు ఆరోగ్యం సరిగ్గా లేదని చెప్పడంతో భారతమ్మ ధైర్యం చెప్పారు. పులివెందులలోని ఆస్పత్రిలో చూపించుకోవాలని సూచిస్తూ.. అక్కడి వైద్యుడికి లేఖ రాసి ఇచ్చారు. అలాగే శారదమ్మ అనే మహిళ తన సమస్య చెప్పుకోగా.. న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న తండ్రీ, కొడుకులు ఓబుళశెట్టి శ్రీరాములు, అయ్యప్ప ప్రసాద్‌ను భారతమ్మ ఆప్యాయంగా పలకరించారు. వారికి మెరుగైన వైద్యం అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు. చెన్నకేశవులు అనే వృద్ధుడిని 'ఆరోగ్యంగా ఉన్నావా తాతా' అంటూ పలకరించారు. మందులు సకాలంలో వేసుకోవాలని, మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు. అలాగే చిన్నారులను, విద్యార్థులను పలకరించిన భారతమ్మ.. బాగా చదువుకోవాలని చెప్పారు. మీ కోసం అమ్మ ఒడి, గోరుముద్ద, వసతి దీవెన, విద్యా దీవెన, విదేశీ విద్యాదీవెన వంటి పథకాలను సీఎం జగన్ అమలు చేస్తున్నారని వివరించారు. కాగా, భారతమ్మతో సెల్ఫీలు దిగేందుకు యువతీయువకులు పోటీ పడగా.. మహిళలు హారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో చక్రాయపేట, తొండూరు మండల ఇన్‌చార్జ్‌లు వైఎస్ కొండారెడ్డి, వైఎస్ మధురెడ్డిల సతీమణులు ధనలక్ష్మి, మాధవీలత, కొండారెడ్డి, సతీష్‌రెడ్డిల తనయులు రాహుల్‌రెడ్డి, రోహన్ నాగిరెడ్డి, ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, జెడ్పీటీసీ శివప్రసాదరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రామాంజనేయరెడ్డి, ప్రసాదరావు, సభాపతి నాయుడు, వెంకట సుబ్బయ్య, వేదమూర్తి తదితరులు పాల్గొన్నారు.



'సిద్ధం' పాటల సీడీని ఆవిష్కరించిన భారతమ్మ


పాటల సీడీని ఆవిష్కరిస్తున్న భారతమ్మ

వైవీయూ: ఎన్నికల నేపథ్యంలో రూపొందించిన 'సిద్ధం' పాటల సీడీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సతీమణి భారతమ్మ ఆవిష్కరించారు. వైఎస్సార్ జిల్లా పులివెందులలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాటల సీడీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీడీని రూపొందించిన సూర్య చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు, ఎన్‌ఆర్‌ఐ సూర్యనారాయణ, పాటల రూపకర్త, ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ ఎం.ప్రభాకర్‌లను భారతమ్మ అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ.. 'జనహృదయాల్లోకి చొచ్చుకెళ్లే శక్తి పాటకు ఉంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేస్తున్న సంక్షేమ యజ్ఞాన్ని పాటల రూపంలో గ్రామస్థాయికి తీసుకెళ్లడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాం. సోషల్ మీడియా ద్వారా కోట్లాది మంది అభిమానులకు ఈ పాటలను అందుబాటులోకి తెస్తాం' అని చెప్పారు. ఈ కార్యక్రమంలో 'సిద్ధం' పాటల సీడీ రూపకల్పనకు సహకారం అందించిన బి.రామతులసి, డా.వి.ఉష, ఎస్.సుదీప్‌రెడ్డి పాల్గొన్నారు.

బోల్తా కొట్టిన బాబు బుల్‌బుల్ పిట్ట

బెడిసికొట్టిన రిటైర్డ్ ఐఏఎస్ పీవీ రమేశ్ దుష్ప్రచారం | బాబు పన్నాగంతో ప్రభుత్వంపై విష ప్రచారం





భూముల రీ సర్వేకు పీవీ రమేశ్ కుటుంబం హాజరు కాలేదని, కబ్జా చేసిన భూమిని పీవీ రమేశ్ పేరిట మ్యుటేషన్ చేయటం సాధ్యం కాదని రెవెన్యూ అధికారులు ఇచ్చిన ఉత్తర్వులు

సాక్షి, అమరావతి : ల్యాండ్ టైట్లింగ్ చట్టంపై దుష్ప్రచారాన్ని కొనసాగించేందుకు చంద్రబాబు వదిలిన బుల్ బుల్ పిట్ట బోల్తా కొట్టింది. టీడీపీ గూటి చిలుక, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పీవీ రమేశ్‌తో సోషల్ మీడియాలో చంద్రబాబు సాగించిన దుష్ప్రచార కుట్ర బెడిసికొట్టింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసే పచ్చ ముఠా సభ్యుడైన ఆయన చంద్రబాబు ఆదేశాలతో రంగంలోకి దిగి అడ్డంగా దొరికిపోయారు. తన తండ్రి నుంచి వారసత్వంగా వస్తున్న భూములకు మ్యుటేషన్ చేయడంలేదని, అందుకు ల్యాండ్ టైట్లింగ్ చట్టమే కారణమనే భావన కలిగిస్తూ అసత్య ఆరోపణలు చేశారు. దీంతో నెటిజన్లు ఆయనపై విరుచుకుపడ్డారు. అసలు ఇంకా అమలులోకి రాని చట్టం దుర్వినియోగం కావడం ఏమిటంటూ మండిపడ్డారు. మరోవైపు తీగ లాగితే డొంక కదిలింది. ఆయన చెబుతున్న 11.04 ఎకరాల భూమిని పీవీ రమేశ్ కుటుంబం కబ్జా చేసిందన్న విషయం ఆధారాలతో సహా బయటపడింది. ప్రభుత్వ, అసైన్డ్, ప్రైవేటు భూములు కబ్జా చేసేసి, న్యాయస్థానం తీర్పును కూడా ధిక్కరిస్తున్న పీవీ రమేశ్ బరితెగింపు బట్టబయలైంది.

కబ్జా భూమికి మ్యుటేషన్ సాధ్యం కాదన్న అధికారులు

అయినా సరే తమ కుటుంబం కబ్జా చేసిన భూములను తమ పేరిట మ్యుటేషన్ చేయాలని పీవీ రమేశ్ యత్నించడం గమనార్హం. ఆ మేరకు ఆయన 2023 డిసెంబర్ 16న రెవెన్యూ అధికారులకు లేఖ రాశారు. తన తండ్రి పెనుమాక సుబ్బారావు మరణించినందున ఆయన పేరిట ఉన్న భూములను తమ పేరిట మ్యుటేషన్ చేయాలని కోరారు. అప్పటికే ఆ భూములపై న్యాయ వివాదం ఉందన్న విషయం రెవెన్యూ అధికారులకు తెలుసు. కబ్జా భూములను ఖాళీ చేయాల్సింది పోయి, మ్యుటేషన్ చేయాలని కోరడంతో పీవీ రమేశ్ దరఖాస్తును తిరస్కరిస్తున్నట్టు 2023 డిసెంబర్ 30న అధికారులు ఆయనకు లిఖితపూర్వకంగా తెలిపారు.

తొందరపడి అబద్ధం కూసి.. ఆపై మరోపోస్టు పెట్టి

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసే చంద్రబాబు కుట్రలో పాత్రధారి అయిన పీవీ రమేశ్ సోమవారం ఉదయం సోషల్ మీడియా వేదిక ఎక్స్ (ట్విట్టర్)లో ఓ పోస్టు పెట్టారు. 'తన తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన భూములను మ్యుటేషన్ చేయడానికి రెవెన్యూ అధికారులు నిరాకరించారు. తహశీల్దార్ నా దరఖాస్తును తిరస్కరించారు. పోస్టు ద్వారా పంపిన పత్రాలను తెరవకుండానే ఆర్డీవో తిరిగి ఇచ్చేశారు. నా తల్లిదండ్రుల భూములపై నాకు హక్కు లేకుండా చేస్తున్నారు. ఓ ఐఏఎస్ అధికారిగా 36 ఏళ్ల పాటు ఆంధ్రప్రదేశ్‌కు సేవ చేసిన ఓ అధికారి పరిస్థితే ఇలా ఉంటే.. సామాన్య రైతుల దుస్థితి ఊహించలేం' అంటూ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన భూహక్కు చట్టం (ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్)పై దుష్ప్రచారం చేయాలన్న చంద్రబాబు కుట్రను పక్కాగా అమలు చేశారు. ప్రజల్ని తప్పుదారి పట్టించాలన్న దుర్బుద్ధితో పీవీ రమేశ్.. అసలు ఆ చట్టం రాష్ట్రంలో ఇంకా అమల్లోకి రాలేదన్న అసలు విషయాన్ని విస్మరించారు. వెంటనే నెటిజన్లు తీవ్రంగా స్పందించారు. చట్టం ఇంకా అమల్లోకి రాకముందే ఎలా దుర్వినియోగం అవుతోందని అంటారు అంటూ నిలదీశారు. దాంతో బండారం బయటపడుతుందన్న ఆందోళనతో పీవీ రమేశ్ ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో తన పోస్టును ఎడిట్ చేశారు. 'చట్టం అమలులోకి రాకముందే నా తల్లిదండ్రుల భూములపై నాకు హక్కులేకుండా చేస్తున్నారు' అంటూ పోస్టులో మార్పు చేశారు.

ఆయన తండ్రిపై వరకట్న వేధింపుల కేసు కూడా

పీవీ రమేశ్ తండ్రి పెనుమాక సుబ్బారావు భూముల కబ్జాకు పాల్పడటమే కాదు.. ఆయనపై క్రిమినల్ కేసులు కూడా గతంలో నమోదు కావడం గమనార్హం. కట్నం కోసం కోడల్ని మానసికంగా, శారీరకంగా హింసించారన్న కారణంతో ఆయనపై విజయవాడ పోలీసులు 2018లో వరకట్న వేధింపుల కేసు నమోదు చేసిన విషయం కూడా వెలుగులోకి వచ్చింది. పీవీ రమేశ్ సోదరుడు రాజశేఖర్ జోషి భార్య పెనుమాక సంధ్య ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. 1999లో తన పెళ్లి సమయంలో రూ.2 లక్షల కట్నం, నాలుగు ఎకరాల మామిడి తోట, కారు కట్నంగా ఇచ్చినప్పటికీ అదనపు కట్నం కోసం తనను వేధిస్తున్నారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇద్దరు పిల్లల తల్లినైన తనను వేధిస్తున్నారంటూ భర్త పెనుమాక రాజశేఖర్ జోషి, మామగారు పెనుమాక సుబ్బారావు, అత్తగారు పెనుమాక మణిలపై ఆమె ఫిర్యాదు చేశారు. దాంతో ఆ ముగ్గురిపై పోలీసులు వరకట్న వేధింపుల కేసు నమోదు చేశారు.

రీసర్వేకు ముఖం చాటేసిన పీవీ రమేశ్

అంతేకాదు.. తమ భూకబ్జా బాగోతం బయటపడుతుందనే ఉద్దేశంతోనే పీవీ రమేశ్ రెవెన్యూ అధికారుల రీ సర్వేకు ముఖం చాటేశారు. పీవీ రమేశ్ చెబుతున్న చెరువు భూముల్లో కూడా రీసర్వే నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. తద్వారా ఆ రైతుల భూములకు హద్దులను నిర్ణయించి వారి పేరిట పత్రాలు ఇవ్వాలని భావించారు. అందుకోసం ఈ ఏడాది (2024) ఫిబ్రవరి 26న కృష్ణా జిల్లా కలెక్టర్ జాయింట్ ఇన్‌స్పెక్షన్ కమిటీని కూడా నియమించారు. దాంతో గుడివాడ ఆర్డీవో ఆ చెరువు భూముల్లో 2024 మార్చి 5న నిర్వహించనున్న ఉమ్మడి సర్వేకు హాజరుకావాలని, ఇందుకు భూముల ఒరిజినల్ పత్రాలను తీసుకురావాలని భూ యజమానులు, రిట్ పిటిషన్లు దాఖలు చేసినవారందరికీ నోటీసులు జారీ చేశారు. పీవీ రమేశ్ కుటుంబానికి కూడా నోటీసులు జారీ చేశారు. ఆ రోజున రైతులందరూ వచ్చారు. వారి భూముల పత్రాలను చూపించి రీ సర్వేకు సహకరించారు. కానీ పీవీ రమేశ్ గానీ ఆయన కుటుంబ సభ్యులుగానీ ఆ రీ సర్వేకు హాజరు కాలేదు. రెవెన్యూ అధికారులు ఎన్ని సార్లు ఫోన్లు చేసినా, వాట్సాప్ ద్వారా సందేశాలు పంపినా వారు హాజరుకాలేదు. దాంతో అందరు రైతులు వచ్చి పత్రాలు చూపించే వరకు రీసర్వే పూర్తి చేయడం సాధ్యం కాదని రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు. అదీ పీవీ రమేశ్ కుటుంబ భూకబ్జా బాగోతం.

పీవీ రమేశ్ కుటుంబమే భూ దొంగ

పీవీ రమేశ్ చేసిన దుష్ప్రచారం ఆయన కుటుంబం భూ కబ్జాను కూడా వెలుగులోకి తెచ్చింది. ఏ భూమి గురించి అయితే పీవీ రమేశ్ రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేశారో.. ఆ భూమి ఆయన కుటుంబం కబ్జా చేసిందన్న విషయం కూడా బయటపడిపోయింది. కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం విన్నకోటలో 25ఏళ్ల క్రితం పలువురు రైతులు తమ భూములను కలిపి దాదాపు 100 ఎకరాల్లో చెరువు తవ్వి సహకార వ్యవసాయం తరహాలో చేపల సాగు చేపట్టారు. ఈ భూముల్లో పీవీ రమేశ్ తండ్రి పెనుమాక సుబ్బారావుకు చెందినవి 11.04 ఎకరాలు ఉన్నాయి. కానీ వాటిలో 3.29 ఎకరాల అసైన్డ్ భూమి, 0.29 ఎకరాల ప్రభుత్వ భూమితోపాటు తన భూమి కూడా ఉందని గాలంకి నాగేంద్ర అనే వ్యక్తి న్యాయస్థానంలో గతంలోనే పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసును విచారించిన న్యాయస్థానం పెనుమాక సుబ్బారావు ఆక్రమించిన భూమిని తిరిగి ఇచ్చేయాలని 2022లోనే తీర్పునిచ్చింది. పీవీ రమేశ్ పరపతికి భయపడి ఆ తీర్పును అధికారులు అమలు చేయలేకపోయారు. దాంతో బాధితుడు నాగేంద్ర కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్ ప్రస్తుతం న్యాయస్థానంలో విచారణలో ఉంది. అంటే పీవీ రమేశ్ ఆయన తండ్రి నుంచి వచ్చిన వారసత్వ భూమిగా చెబుతున్న 11.04 ఎకరాలు ఆయన కుటుంబం కబ్జా చేసిన భూమి అన్న విషయం బయటపడింది.

మంచి చేశానని చెప్పే దమ్ములేక బురద జల్లుడు

చంద్రబాబు కోసం పీవీ రమేశ్ ఇంతలా దిగజారాలా?: పేర్ని నాని



చిలకలపూడి(మచిలీపట్నం): చంద్రబాబుకు 2014–19లో మంచి చేశామని చెప్పుకొనే దమ్ము లేక ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పేరుతో బురదజల్లుతున్నారని మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. మచిలీపట్నంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలకు నమ్మకం కలిగించలేక ఈనాడు, ఆంధ్రజ్యోతి కాకుండా మాజీ ఐపీఎస్, ఐఏఎస్ అధికారులతో జతకట్టి జగన్‌పై విషం చిమ్మి దుర్మార్గమైన క్రీడను ఆడుతున్నారని ధ్వజమెత్తారు. తమ పొలం మ్యుటేషన్ చేయడం లేదని పీవీ రమేశ్ మాట్లాడటం.. ఇంతలా దిగజారిపోవడం బాబు కోసమేనన్నారు. కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం విన్నకోట గ్రామంలో పీవీ రమేశ్ తండ్రి సుబ్బారావు పేరుతో భూమి ఉందని, తండ్రి మరణానంతరం మ్యుటేషన్ చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారని వ్యాఖ్యానించారని చెప్పారు. ఇది జగన్ కారణంగానే జరగటం లేదని చెప్పడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. పాతికేళ్ల నుంచి గ్రామంలో 70 ఎకరాలను చెరువుగా మార్చి లీజుకు ఇస్తున్నారని తెలిపారు. ఈ చెరువులో తమ పొలం ఉందని, మ్యుటేషన్ చేయడం లేదని చెప్పడం, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌కు సంబంధం ఉందని ఆయన వ్యాఖ్యానించటం సరికాదన్నారు. గ్రామానికి చెందిన గాలంకి నాగేంద్రరావుతో వివాదం నేపథ్యంలో హైకోర్టులో కేసు జరుగుతోందని చెప్పారు. వివాదంలో ఉన్న భూమిపై జనవరిలో జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలు విచారణ నిర్వహించి.. రైతులను ఒరిజినల్ డాక్యుమెంట్లు తెమ్మని కోరితే.. ఫొటోస్టాట్ కాపీలు చూపించారని, ఒరిజినల్ చూపాలని అధికారులు కోరినా.. చూపకుండా ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని విమర్శించారు. ఆ చెరువును నీరు తోడకుండా ఎండగట్టి సర్వే చేసి సరిహద్దులు నిర్ణయించి రైతులకు మేలు చేయాలని, పోలింగ్ తర్వాత సర్వే చేసి హద్దులు చూపుతామని అధికారులు చెబుతున్నా జగన్ ప్రభుత్వంపై అసత్యాలు పలకడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.

కొత్తపల్లి గీత గెలిస్తే ఏజెన్సీని అమ్మేస్తుంది : సీపీఎం

రాజవొమ్మంగి (అల్లూరి సీతారామరాజు జిల్లా): అరకు ఎంపీ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొత్తపల్లి గీత గెలిస్తే ఏజెన్సీ ప్రాంతాన్ని అమ్మేస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. సోమవారం రాజవొమ్మంగిలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ బయటకు గెంటేస్తే ఆమె బీజేపీలో చేరారన్నారు. బ్యాంకుల్లో రూ. కోట్లలో తీసుకున్న రుణాలను మాఫీ చేయించుకునే ఉద్దేశంతోనే ఆమె బీజేపీలో చేరిందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత గిరిజనులపై దాడులు పెరిగిపోయాయని విమర్శించారు.



మోసం చంద్రబాబు నైజం

మంత్రి ధర్మాన ప్రసాదరావు



గార: పేద ప్రజలకు భూములు పంచే కుటుంబం వైఎస్సార్‌ది అయితే... ప్రజలను మోసం చేసే నైజం చంద్రబాబుది అని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ఆయన సోమవారం శ్రీకాకుళం జిల్లా గార మండలంలో మాట్లాడుతూ ఇటీవల బాబు, లోకేశ్ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించారని, పచ్చమీడియా కూడా ఇందులో భాగమైందన్నారు. పీవోటీ యాక్టు కింద భూమి ఉండి సాగుకు తప్ప సొంతం అని చెప్పుకోలేని పరిస్థితుల్లో రైతులు ఉంటే వారికి 20ఏళ్ల తర్వాత సర్వ హక్కులు కల్పించింది వైఎస్ జగన్ ప్రభుత్వమేనన్నారు. ఈ విధంగా 26లక్షల ఎకరాలపై పేదలకు భూ హక్కులు కల్పించామన్నారు. ప్రభుత్వం దగ్గర భూమి ఉన్నా అర ఎకరా కూడా బాబు పంపిణీ చేయలేదన్నారు. వందేళ్లుగా భూసర్వే లేక భూ తగాదాలు పెరిగి కుటుంబాల మధ్య గొడవలు, పోలీసు కేసులు పెరుగుతున్నా ప్రభుత్వాలు చోద్యం చూశాయన్నారు. ఆ పరిస్థితులను మార్చేందుకు భూ సర్వే చేసి యజమానులకు పూర్తి హక్కులు, హద్దులు, క్లియర్ టైటిల్స్ ఇవ్వడం తప్పా... అని ధర్మాన ప్రశ్నించారు.

భూ హక్కు చట్టంతో ప్రజలకు మేలని నీతి ఆయోగ్ చెప్పలేదా?

వైఎస్సార్‌సీపీ గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నారాయణమూర్తి

సాక్షి, అమరావతి : భూ హక్కు చట్టంపై బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నాయని వైఎస్సార్‌సీపీ గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అంకంరెడ్డి నారాయణమూర్తి చెప్పారు. మోసం చేసి, నాటకాలాడి ఓట్లు దండుకోవాలని చూస్తున్నాయని మండిపడ్డారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం మీడియాతో మాట్లాడారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అమలు చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని నీతి ఆయోగ్ చెప్పిందని.. ఇదే విషయాన్ని అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్‌లను ఎందుకు అడగలేకపోతున్నారని ప్రశ్నించారు. ఈ యాక్ట్ సూపర్ అని అసెంబ్లీ సాక్షిగా మీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అనలేదా?, ఈ యాక్ట్ సూపర్ అని పురందేశ్వరి మెచ్చుకోలేదా? అని అన్నారు.

ప్రజలకు మేలు కలిగితే బాబు సహించలేరు

- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్‌గాంధీ

సాక్షి, అమరావతి: ప్రజలకు మేలు జరిగితే చంద్రబాబు సహించలేరని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్‌గాంధీ విమర్శించారు. అందుకే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై చంద్రబాబు, టీడీపీ నేతలు విషం చిమ్ముతున్నారని ఆయన మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో కొండా రాజీవ్‌గాంధీ సోమవారం మీడియాతో మాట్లాడుతూ 'ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ద్వారా పేదల భూములను సీఎం వైఎస్ జగన్ లాక్కుంటారని, భూములకు రక్షణ లేదని పచ్చమీడియా సహకారంతో ప్రజల మనసుల్లో విషబీజాలు నాటుతున్నారు. సీఎం జగన్ పదిమందికి అన్నం పెట్టే వ్యక్తి అని, బాబు ప్రజలను నిలువునా మోసం చేసే వ్యక్తి అని ఆయన అన్నారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లకు దమ్ముంటే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ మంచిది కాదని ప్రధాని నరేంద్రమోదీతో చెప్పించగలరా..? అని సవాల్ చేస్తున్నానన్నారు.

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌కు, మీ పొలానికి సంబంధం ఏమిటి?

- దుష్ప్రచారం చేయడం పీవీ రమేశ్ స్థాయికి తగినది కాదు
- బాబు ప్యాకేజీ కోసం సీఎం జగన్‌పై విషం చిమ్ముతారా?
- ఆయన భూమికి సంబంధించి హైకోర్టులో కంటెంట్ పెండింగ్
- రమేశ్‌కు దమ్ము, ధైర్యం ఉంటే చర్చకు రావాలి
- ఆయన చెప్పింది అసత్యమని నిరూపిస్తా
- ముక్కు నేలకు రాసి ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు మలసాని మనోహర్‌రెడ్డి



సాక్షి, అమరావతి: ల్యాండ్ టైట్లింగ్ చట్టానికి, మీ పొలానికి సంబంధం ఏమిటని రిటైర్డ్ ఐఏఎస్ పీవీ రమేశ్‌ను వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు మలసాని మనోహర్‌రెడ్డి నిలదీశారు. ఆయన భూమికి, అందులోని వివాదానికి ఈ చట్టంతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. పోలింగ్ దగ్గర పడుతున్న వేళ పీవీ రమేశ్ లాంటి పెద్ద మనిషి అసలు విషయాన్ని దాచిపెట్టి, అవాస్తవాన్ని ప్రచారం చేయటం ఆయన స్థాయికి తగదన్నారు. మనోహర్ రెడ్డి సోమవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ఎలాగైనా అధికారంలోకి రావడానికి చంద్రబాబు సీఎం వైఎస్ జగన్‌పై కొందరు విశ్రాంత ఐఏఎస్‌ల చేత విషం చిమ్మిస్తున్నారని తెలిపారు. చంద్రబాబు పంచన చేరి ఆయన ఇచ్చే ప్యాకేజీ కోసం రమేశ్ ఇలా సీఎం జగన్‌పై విషం చిమ్మటం న్యాయమా అని ప్రశ్నించారు. ఆయన వయసు ఎంత, బాబు చెప్పినట్లు డ్యాన్స్ చేయటం ఏమిటని అన్నారు. సిగ్గు, ఎగ్గు, ఉచ్చం, నీచం లేకుండా తైతక్కలాడుతున్నారని మండిపడ్డారు. రమేశ్ ఐఏఎస్ చదువు కున్నారా...మూడో క్లాస్ చదువుకున్నారా అని ప్రశ్నించారు. రమేశ్ భూమికి సంబంధించి హైకోర్టులో కంటెంట్ పెండింగ్‌లో ఉన్నదని, ఆయనకు ధైర్యం ఉంటే.. ఒక అమ్మకు, అయ్యకు పుట్టి ఉంటే చర్చకు రావాలని సవాల్ చేశారు. ఆయన ఏర్పాటు చేసే వేదిక పైకే తానే స్వయంగా వచ్చి ఆయన చెప్పింది తప్పు అని నిరుపిస్తానన్నారు. ఆయన అక్కడే ముక్కు నేలకు రాసి ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు.

నాగేంద్రరావు కేసు నిజం కాదా?

పీవీ రమేశ్ తండ్రి పెనుమాక సుబ్బారావుపైన జి నాగేంద్రరావు అనే అతను కేసు వేశారని చెప్పారు. నాగేంద్రరావు భూమిని, పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని సుబ్బారావు ఫిష్ పాండ్ ఏర్పాటు చేశారని, వెంటనే ఖాళీ చేయించాలని ఆ ఫిర్యాదుల్లో కోరారన్నారు. అంతేకాదు లైసెన్స్‌లు లేకుండా దీనిని కొనసాగిస్తున్నారని కోర్టులో పిటిషన్ వేశారని తెలిపారు. కోర్టు నాగేంద్రరావుకు అనుకూలంగా తీర్పు ఇవ్వగా రమేశ్ రిట్ అప్పీల్ చేశారని చెప్పారు. దానికి కృష్ణాజిల్లా కలెక్టర్ స్పందించి స్థానిక ఆర్డీవో, జేడీ ఫిషరీష్, సర్వే అండ్ రికార్డ్స్ ఆఫీసర్‌తో జాయింట్ సర్వే చేయమన్నారని తెలిపారు. అధికారులు 2024 మార్చి 5న 70 ఎకరాలకు సంబంధించి రమేశ్ సహా 25 మందిని జాయింట్ ఇన్‌స్పెక్షన్‌కు రమ్మన్నారని చెప్పారు. ఆర్డీవో ఎన్ని సార్లు చెప్పినా రమేశ్ రాలేదని తెలిపారు. ఎన్నికల సమయంలో బాబుకు లాభం చేకూర్చేందుకు ఓ టీడీపీ కార్యకర్తలా అవాస్తవాలు ప్రచారం చేశారని మండిపడ్డారు. ఆ ట్వీట్‌ను బాబు రీట్వీట్ చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని అన్నారు.

డీజీపీగా హరీష్‌కుమార్ గుప్తా

సాక్షి, అమరావతి/సాక్షి, న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డీజీపీ)గా హరీష్ కుమార్ గుప్తా సోమవారం మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు 1992వ బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి హరీష్‌కుమార్ గుప్తాను ఏపీ డీజీపీగా నియమిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు డీజీపీగా ఉన్న కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డిని బదిలీ చేస్తూ ఈసీ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. కొత్త డీజీపీ నియామకం కోసం ముగ్గురు డీజీ ర్యాంక్ కలిగిన అధికారుల పేర్లను సూచించాల్సిందిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఎన్నికల సంఘం కోరింది. దీంతో ద్వారకా తిరుమలరావు, హరీష్ కుమార్ గుప్తా, మాదిరెడ్డి ప్రతాప్ పేర్లను సీఎస్ పంపించగా.. వీటిని పరిశీలించిన కేంద్ర ఎన్నిక సంఘం హరీష్‌కుమార్ గుప్తాను డీజీపీగా నియమించింది. కాగా, అనంతపురం డీఐజీ ఆర్‌ఎస్ అమ్మిరెడ్డిని బదిలీ చేస్తూ ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది.

ట్రాయ్‌కు సీఐడీ నోటీసులు

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై దుష్ప్రచారం కేసులో దర్యాప్తు ముమ్మరం

సాక్షి, అమరావతి: ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై దుష్ప్రచారంతో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసేలా టీడీపీ చేసిన కుట్ర కేసులో సీఐడీ దర్యాప్తు ముమ్మరం చేసింది. నేరుగా ఓటర్ల ఫోన్ నంబర్లకు ఐవీఆర్ కాల్స్, లోకేశ్ మాటల రికార్డింగ్ కాల్స్‌పై సీఐడీ కీలక ఆధారాలు సేకరించింది. వాటి ఆధారంగా దర్యాప్తును ముమ్మరం చేసేందుకు టెలిఫోన్ రెగ్యులేటరీ అథారిటీ (ట్రాయ్)కు సోమవారం నోటీసులు జారీచేసింది. ఆ కాల్స్ చేసిన ఆపరేటర్లు, ఏజెన్సీల వివరాలు తెలపాలని ఆ నోటీసుల్లో కోరింది. తద్వారా ఈ దుష్ప్రచారం కోసం టీడీపీ ఎవరితో ఒప్పందం కుదుర్చుకుందనే విషయం తేల్చనుంది. కాగా టీడీపీ ఎలక్ట్రానిక్ ప్రచార కమిటీ ప్రతినిధులు సోమవారం సీఐడీ విచారణకు ముఖం చాటేశారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై దుష్ప్రచారం చేస్తూ ఐవీఆర్ కాల్స్‌కు చంద్రబాబు, లోకేశ్‌తోపాటు టీడీపీ ఎలక్ట్రానిక్ ప్రచార కమిటీ బాధ్యులని సీఐడీ గుర్తించి ఎఫ్ఐఆర్ నమోదు చేసిన విషయం తెలిసిందే. ఆమేరకు మొదటగా విచారణకు రావాలని టీడీపీ ఎలక్ట్రానిక్ ప్రచార కమిటీకి సీఐడీ నోటీసులు జారీచేసింది. కానీ ఆ కమిటీ ప్రతినిధులు విచారణకు హాజరుకాలేదు. దీంతో తదుపరి చర్యలకు సీఐడీ సమాయత్తమవుతోంది. మరోవైపు లోకేశ్ మాటలను రికార్డింగ్ చేసి మరీ ఓటర్లను భయాందోళనలకు గురిచేయడంపై సీఐడీ కీలక ఆధారాలు సేకరించింది. దీనిపై తదుపరి కార్యాచరణకు సిద్ధపడుతోంది. త్వరలోనే ఈ కేసు దర్యాప్తులో కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశాలున్నాయని సీఐడీ వర్గాలు చెబుతున్నాయి.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

Walk-in for Immediate Recruitment
St. Mary's Group of Engineering Colleges for Women
Chebrolu, Budampadu.
Principals(Women), Professors, Assoc. Professors, Asst. Professors, Lecturers, for B.Tech/ M.Tech(CSE), AI&ML, AI&DS Diploma (CSE), B.Pharmacy/ M. Pharmacy, Humanities & Sciences (Mathematics, Physics, Chemistry, English), Softskills, Aptitude and Reasoning Trainer, Civil, MECH (2 to 5 years), Physical Directors, System/Network Administrators.
Qualifications and Experience as per AICTE norms
Venue : St. Mary's Group of Institutions Guntur for Women, Chebrolu.
Ph: 9010455596, 9010455598
Date and time of Interview : 16-05-2024 & 17-05-2024 from 10.00 AM to 1.00 PM
*AICTE pay Scales & above for deserved * Performance Oriented Benefits * Encouragement for Research Activities* Congenial Academic Atmosphere.
The eligible and interested candidates should bring Latest CV, 2 passport size photographs, PAN Card, Aadhar Card, qualification and experience certificates without fail.
Those who could not attend interview may send their CV and documents to hr@stmarysgroup.com on or before 15-05-2024.

AMG GROUP OF INSTITUTIONS
Recognized by Government of Andhra Pradesh
WALK-IN-INTERVIEW
A person with Passion Qualification and Experience to work in a well reputed institution and to excel in professional life can walk-in for INTERVIEW on 15th & 16th May 2024 from 10.00 am to 5.00 pm. for the following posts
PRINCIPALS - LECTURERS - TEACHERS
along with the Testimonials.
- PRIMARY AND HIGH SCHOOL
Degree with B.Ed., or D.Ed.,
- INTERMEDIATE COLLEGE
(Science Arts and Commerce) Post Graduation with B.Ed.,
- DEGREE COLLEGE
(Science and Commerce) Post Graduation (Doctorate is preferred)
IT ADMINISTRATOR – LIBRARIAN (M. LIB)
PHYSICAL EDUCATION DIRECTORS
(Male and Female)
AMG INDIA INTERNATIONAL
Main Road, Chilakaluripet-522616, Palnadu Dist., A.P., India.
Office Mobile Nos: 88866 47014, 88866 47015

G.PULLA REDDY ENGINEERING COLLEGE (Autonomous) :: KURNOOL
Accredited by NBA of AICTE and NAAC of UGC
Estd : 1985 Ph : 08518-270957, 271017 URL : www.gprec.ac.in
RECRUITMENT NOTIFICATION
Teaching Posts: We are looking for qualified and experienced candidates in the following departments, Eligible and interested candidates can register and apply through online by visiting our college website www.gprec.ac.in on or before 25th May 2024.

Dept.	Post	Qualifications & Experience
CSE	Professor	Ph.D. with 10 years teaching experience, out of which at least 5 years must be at the level of Associate Professor. Research publications in standard journals will carry more weight.
	Professor of Practice	B.Tech / M.Tech with 15 years of Industrial experience
CSE	Associate Professor	Ph.D. with 5 years teaching experience.
	Associate Professor of Practice	B.Tech / M.Tech with 10 years of Industrial experience.
CSE CIVIL MECH EEE	Asst. Professor	First Class in B.Tech & M.Tech. Experienced candidates will be given preference
	Asst. Professor of Practice in CSE	B.Tech with 05 years of Industrial experience
Physics, Chemistry	Asst. Professor	Ph.D/M.Phil/ B.Sc. I class & M.Sc. I class

- Faculty from any department with 2 NPTEL/Swayam courses equivalent to 10 credits related to CSE subject can also apply for CSE department.

Non-Teaching Post:

Post	Qualifications & Experience
P.A. to Principal	First class Graduate in any discipline. Typewriting Higher Grade, Fluency in English with good communication skills and letter drafting are must. Computer knowledge in MS Office is mandatory. Candidates with 3 years or more experience in educational institutions shall be preferred. Interested candidates may submit their bio-data in person or they may send by post or courier on or before 25th May 2024.

- Salary commensurate with qualifications, experience and performance. Candidates will be shortlisted based on their profiles and will be called for interview at our college sometime in the second or third week of June 2024.
PRINCIPAL



If 'Teaching' is your Passion...
We are here to add 'Pleasure' to it...
Of course with Amazing Emoluments & Esteemed Honour too...
KESHAVA REDDY EDUCATIONAL INSTITUTIONS
Pioneers in the field of School Education over 30 years
ANDHRA PRADESH & TELANGANA
Who we are looking for
Academic wing
Principals | Vice-Principals | Academic Co-ordinators
Teachers for Pre-Primary, Primary & High School for all subjects
IIT & Medicine foundation experts | English Mentors | PETs
Librarians | Masters for Dance (Western & Classical)
Music (Vocal & Instrumental), Karate, Yoga, Art & Craft
Non-Academic wing
Receptionists | Record Assistants | Accountants | Telecallers
DTP Operators | Graphic Designers | Social Media Specialists
Wardens & Care Takers (Male & Female for Residential Schools)
Incharges (Even freshers can apply)
What we are looking for
- Must be professionally well-qualified
- Must possess in-depth knowledge in the relevant subject
- Fluency in English is mandatory for Academic posts
What we offer
- Sparkling salaries
- Encouraging increments & incentives
- Free Education to children
- Free food & Accommodation
- PF & ESI Scheme
What not for the Worthy?
When & Where to meet
WALK-IN-INTERVIEW on 15th May 2024
from 9.00 a.m. onwards in the following Keshava Reddy Campuses
- Bachupally (V&M), Hyderabad, TS. Cell: 91000 32844
- Kandi, Sangareddy, TS. Cell: 91000 32843
- Appanapally (V), Mahabubnagar, TS. Cell: 96186 05345
- Manneguda (Chevella), Vikarabad, TS. Cell: 78930 74111
- Balaji Complex, Nandyal, AP. Cell: 99592 34449
- Maruthi Nagar, Anantapur, AP. Cell: 77029 99049
- Shanthi Nagar, M.R.Palli, Tirupati, AP. Cell: 78936 88823
- Chemmumiyapeta, Kadapa, AP. Cell: 91007 66688
- YMR Colony, Proddutur, AP. Cell: 96185 14234
- Opp. Dorayya Hotel, Dhavaleswaram, Rajahmundry, AP. Cell: 78930 98883
- Nimmanapalli (M), Madanapalli, Annamayya, AP. Cell: 78930 79444
- New Balaji Colony, Chittoor, AP. Cell: 91000 32807
- Venkata Ramana Colony, Kurnool, AP. Cell: 91000 32810
- Etcherla, Srikakulam, AP. Cell: 96189 94345
Attend with Originals from 9.00 a.m.
Salary will not be a constraint for the selection of the worthy
Proficiency weighs more than experience
Drop your Resume @ amo@keshavareddy.com headacademics@keshavareddy.com
OUR OTHER CAMPUSES
Andhra Pradesh: Sai Nagar, Vadiyampeta @Anantapur.
Jaya Nagar, Mamandur, Chandragiri @Tirupati. Muruganipalli @Chittoor.
Chittari Street, Madam Street, New Krishna Nagar, Old Krishna Nagar, Sankalbagh, Sri Lakshmi Nagar @Kurnool.
Panyam, Tekke @Nandyal. Ampolu, Arasavalli @Srikakulam.





ఒక బొద్దింకను చంపితే మీరు ఒక హీరో.
ఒక సీతాకోకచిలుకను చంపితే మీరు చెడ్డవారు.
నైతికతకు కళాత్మక ప్రమాణాలు ఉన్నాయి.
– నీషే

సాక్షి

మంగళవారం, 7 మే 2024

రాయ్‌బరేలీ వ్యూహం

ఎట్టకేలకు ఒక చర్చ ముగిసింది, మరో చర్చ మొదలైంది. కాంగ్రెస్ నేత, గాంధీ కుటుంబ వారసుడు రాహుల్ శుక్రవారం రాయ్‌బరేలీ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేయడంతో ఉత్తర ప్రదేశ్‌లో ఆయన పోటీ చేస్తారా, లేదా అన్న చర్చకు ఫుల్‌స్టాప్ పడింది. అదే సమయంలో 2019 ఎన్నికల్లో బీజేపీ నేత స్మృతీ ఇరానీ చేతుల్లో ఓటమి పాలైన అమేథీని కాకుండా, ఇటీవల రాజ్యసభకు వెళ్ళేంత వరకు తన తల్లి ప్రాతినిధ్యం వహించిన రాయ్‌బరేలీని ఆయన ఎన్నుకోవడంతో కొత్త చర్చ మొదలైంది. భారత రాజకీయాలకు గుండెకాయ లాంటి ఉత్తరప్రదేశ్ నుంచి మళ్ళీ పోటీ చేసేందుకు రాహుల్ తీసుకున్న నిర్ణయంపై అంచనాలున్నాయి, అనుమానాలూ ఉన్నాయి. ఈ పోటీతో ఎన్నికల వ్యూహంలోనూ, ఇటు విస్తృత రాజకీయ కథనంలోనూ కాంగ్రెస్ పార్టీ గట్టి మార్పు తెస్తున్నట్టు కనిపిస్తోంది. ఉత్తరాదిన పార్టీకి మళ్ళీ జవసత్వాలు అందించడానికి దీన్ని ఒక అవకాశంగా కాంగ్రెస్ భావిస్తోంది.

అమేథీ స్థానంలో కాకున్నా కుటుంబానికి కలిసొచ్చిన రాయ్‌బరేలీని ఎంచుకోవడం ద్వారా యూపీ ఎన్నికల క్షేత్రంలో పార్టీకి రాహుల్ కొత్త ఉత్సాహం తెచ్చారనుకోవాలి. చిరకాలంగా గాంధీ కుటుంబ వారసులే పోటీ చేస్తున్న కంచుకోట లాంటి అమేథీ స్థానాన్ని... నియోజకవర్గం బాగోగులు చూసే మరో విధేయ నేత కేఎల్ శర్మకు కట్టబెట్టారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు మొత్తం 20 ఎన్నికల్లో 17 సార్లు కాంగ్రెస్‌కే జై కొట్టిన స్థానం రాయ్‌బరేలీ. ప్రధాని ఇందిరాగాంధీ మొదలు పలువురు గాంధీ కుటుంబ సభ్యులకు పట్టం కట్టిన మరో కంచుకోట. అక్కడ పోటీ ద్వారా యూపీలో క్రియాశీలకంగా నిలవడమే కాక, తనపై బీజేపీ ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు రాహుల్ వీలు చిక్కించుకున్నారు. అయితే, ఆఖరు నిమిషంలో ప్రకటించిన ఈ అభ్యర్థిత్వంతో అనేక సవాళ్ళూ తప్పవు. వాటిని ఎలా అధిగమించి, సంక్లిష్ట సామాజిక – రాజకీయ కోణాలున్న హిందీ హార్ట్‌ల్యాండ్‌లో పట్టు సాధిస్తారన్నది చూడాలి. ఆ రాష్ట్రంలో బీజేపీకి ఉన్నంత బలమైన ఎన్నికల యంత్రాంగం, పార్టీ వ్యవస్థ ప్రస్తుతం కాంగ్రెస్‌కు లేకపోవడం లోటు. వాటిని అధిగమించి, ప్రస్తుత ఉత్సాహాన్ని ఎన్నికల లబ్ధిగా ఎలా మలచగలుగుతారో వేచిచూడాలి.

నిజానికి, క్రితంసారి ఉత్తరాదిన కాంగ్రెస్ ఊపు తగ్గినా దక్షిణాదిలో ఉనికి నిలిపిన కేరళలోని వయనాడ్ స్థానమంటే సహజంగానే రాహుల్‌కు ప్రత్యేక అభిమానం. అది ఆయన మాటల్లో, చేతల్లో కనిపిస్తూనే ఉంటుంది. దక్షిణాదిన హస్తం హవా కొనసాగేందుకు వయనాడ్ భావోద్వేగ బంధంగా ఉపకరిస్తుందని ఆయన ఆలోచన. అందుకే, ఈసారీ ఆయన అక్కడ నుంచి కూడా పోటీ చేశారు. వయనాడ్‌లో రాహుల్ స్థానికేతరుడనీ, యూపీలో గెలిస్తే ఈ స్థానాన్ని వదిలేస్తాడనీ ప్రత్యర్థులు జోరుగా ప్రచారం చేస్తున్నందు వల్లే అక్కడ ఎన్నికలయ్యేంత వరకు తెలివిగా తన రాయ్‌బరేలీ అభ్యర్థిత్వాన్ని ప్రకటించలేదు. ఆఖరి వరకూ అమేథీ, రాయ్‌బరేలీలలో పోటీ అంశాన్ని సస్పెన్స్‌లోనే ఉంచుతూ, అధికార పార్టీని ఇరుకునపెట్టారు. బీజేపీ సైతం పోటీకి భయపడి రాహుల్ వెనుకంజ వేస్తున్నారన్న ప్రచారంతో ఒత్తిడి పెంచింది. ఆ ప్రచారాన్ని తిప్పికొడుతూ, ముఖాముఖి పోరుకు వెరవడం లేదని నిరూపించేందుకు రాహుల్‌కు ఈ రాయ్‌బరేలీ అభ్యర్థిత్వం ఉపకరించనుంది.

హస్తం పార్టీకి రాయ్‌బరేలీ ఎంత అడ్డా అయినా, రాహుల్ పోటీలో రిస్కులూ ఉన్నాయి. యూపీలోని మొత్తం 80 లోక్‌సభా స్థానాల్లో క్రితంసారి 64 సీట్లు గెలిచిన బీజేపీ ఈసారి అంతకు మించి ఫలితాలు సాధించాలని చూస్తోంది. ఈ పరిస్థితుల్లో ఆయన అలవాటైన స్థానం వదిలేసి, సాహసించారు. కానీ, ఆయన ఛరిష్మా, కాంగ్రెస్‌కు చిరకాలంగా ఉన్న స్థానిక సంబంధాలు పనికొస్తాయని భావిస్తున్నారు. అసలు అమేథీలో ప్రియాంక, రాయ్‌బరేలీలో రాహుల్ పోటీ చేయాలన్న ఆలోచనా ఒక దశలో జరిగింది. కానీ, ప్రతిపక్షం ఆరోపిస్తున్న వారసత్వ రాజకీయాలు, బంధుప్రీతికి ఊతమిచ్చినట్టు అవుతుందని దానికి స్వస్తి చెప్పారు. ఇక, అమేథీలో పోటీచేస్తున్న కేఎల్ శర్మ పంజాబ్ నుంచి వచ్చినవారైనప్పటికీ, ఇరుగుపొరుగు స్థానాలైన అమేథీ, రాయ్‌బరేలీల్లో గత 30 ఏళ్ళుగా పార్టీ తరఫున పనిచేస్తున్నారు. జనంతో, కార్యకర్తలతో సన్నిహిత సంబంధాలున్న ఆయన, స్టార్ అభ్యర్థి స్మృతీ ఇరానీపై గెలుస్తారని కాంగ్రెస్ ఆశ. 1977లో ఇందిరా గాంధీపై రాజ్‌నారాయణ్, గడచిన 2019లో రాహుల్‌పై స్మృతి గెలిచినట్టే, రేపు స్మృతిపై శర్మ గెలవకూడదని ఏమీ లేదు. అధిక సంఖ్యాక ప్రజల మద్దతే కీలకమైన ప్రజాస్వామ్యంలో ఏమైనా జరగవచ్చు.

అసలు ఎవరు ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది సదరు వ్యక్తుల, పార్టీల నిర్ణయం. అయితే, దేశంలోని అనేక ప్రధాన సమస్యల కన్నా అమేథీ, రాయ్‌బరేలీలలో రాహుల్ పోటీ చేస్తారా, లేదా అన్నదే ముఖ్యమన్నట్టుగా జాతీయ టీవీ ఛానళ్ళు దీనిపైనే చర్చోపచర్చలు చేయడం విచిత్రం. 1952లో ఫిరోజ్ గాంధీ, తర్వాత ఇందిర, అటుపైన సోనియా, ఇప్పుడు రాహుల్ పోటీతో రాయ్‌బరేలీతో కాంగ్రెస్ బంధం అమేథీ కన్నా పాతది, పట్టున్నది. కానీ, ఇల్లలకగానే పండగ కాదు. సాక్షాత్తూ ప్రియాంక యూపీ ఇన్‌ఛార్జ్‌గా ఉన్నప్పటికీ గత అసెంబ్లీ ఎన్నికల్లో యూపీలో కాంగ్రెస్ 398 స్థానాల్లో పోటీ చేసినా, రెండంటే రెండింట్లో గెలిచింది. ఇప్పుడు లోక్‌సభకు 17 స్థానాల్లో బరిలో నిలిచింది. అభ్యర్థుల పేర్లు కూడా ఎవరికీ పెద్దగా తెలియదు. ఒకవేళ రేపు వయనాడ్, రాయ్‌బరేలీ – రెంటిలోనూ రాహుల్ గెలిస్తే, దేన్ని వదులుకోవాలన్నదీ చిక్కే. రాగల రోజుల్లో మరిన్ని విడతల పోలింగ్‌తో ఎన్నికల వేడి పెరిగాక కానీ, యూపీలో రాహుల్ పోటీ తాలూకు సిసలైన ప్రభావమేమిటో అర్థం కాదు. ఒకవేళ పాచిక పారి, రాయ్‌బరేలీలోనే కాక యూపీ అంతటా రాహుల్ ప్రభావం కనిపిస్తే రాజకీయాలు మళ్ళీ మలుపు తిరుగుతాయి. హస్తం పార్టీ ఆశ కూడా అదే!

పుట్టుకతోనే మతం ముద్రా?!

డీఎన్‌ఏ వల్ల కలిగే శారీరక, మానసిక వైకల్యాలను సాంకేతికత ద్వారా గుర్తించవచ్చు, సరిదిద్దవచ్చు. కానీ ఒకరి విశ్వాస వ్యవస్థ వల్ల కలిగే బలహీనతలు శాశ్వతంగా ఉంటాయి. ఒక బిడ్డ జన్మించిన మతపు నమ్మకాలే అతడికి వాస్తవికంగా, నిజంగా మారిపోతాయి. పిల్లలు పెరిగే వాతావరణమే వారి మనస్తత్వాన్ని మలచే శక్తిని కలిగి ఉంటుంది. అందుకే పుట్టినప్పుడే పిల్లలకు మతాన్ని అంటగట్టడం అనేది తిరోగమనంతో కూడిన, ప్రమాదకరమైన పద్ధతి. పిల్లల మతాన్ని నమోదు చేయడాన్ని తప్పనిసరి చేసే చట్టం ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తుంది. అది పితృస్వామ్యాన్నీ, మెజారిటీ వాదాన్నీ ప్రోత్సహిస్తుంది. వారి స్వేచ్ఛపై పరిమితులను విధిస్తుంది. వారి ఎదుగుదలను ఆపివేస్తుంది. ఆ కోణంలో చూస్తే ఇది మానవ హక్కుల ఉల్లంఘనే. అందుకే మతాన్ని 'వయోజనులకు' సంబంధించిన అంశంగానే చూద్దాం.

ఏప్రిల్ 5 నాటి ప్రముఖ వార్తాపత్రికలోని ఒక ప్రధాన శీర్షిక, 'జననాల నమోదు కోసం తల్లిదండ్రుల మతాన్ని పొందుపరచనున్న ప్రభుత్వం' అని చెబుతోంది. జనన మరణాల నమోదు (సవరణ) చట్టం, 2023ను గత ఏడాది ఆగస్టు 11న పార్లమెంటు ఆమోదించింది. జాతీయ జనాభా రిజిస్టర్ (ఎన్‌పీఆర్), ఓటర్ల జాబితాలు, ఆధార్ నంబర్, రేషన్ కార్డ్, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, ఆస్తి నమోదు, నోటిఫై చేసిన ఇతర అంశాలతో సహా వివిధ డేటాబేస్‌లను అప్‌డేట్ చేయడానికి ఉపయోగించే జాతీయ స్థాయిలో జనన, మరణ డేటాబేస్ నిర్వహణను ఈ చట్టం తప్పనిసరి చేస్తోంది. పిల్లల మతానికి చెందిన కాలమ్‌లో తల్లిదండ్రులు వేర్వేరు మతాలకు చెందినవారైతే వారిద్దరి మతాన్ని నమోదు చేయడాన్ని కూడా ఈ సవరణ చట్టం తప్పనిసరి చేస్తోంది. ఇది, మోసపూరితంగా చట్టానికి ఉదారమైన రూపాన్ని ఇస్తోంది. కానీ మాకు సంబంధించి, పుట్టినప్పుడే పిల్లలకు మతాన్ని అంటగట్టడం అనేది తిరోగమనంతో కూడిన, ప్రమాదకరమైన పద్ధతి.

వయోజనులు అనే అంశాన్ని ముందు స్పష్టం చేద్దాం. ఇది ఓటు వేయడానికి లేదా వివాహం చేసుకోవడానికి కావాల్సిన చట్టబద్ధమైన వయస్సు కాదు. ఇక్కడ వయోజనుడు అంటే వ్యక్తిగత నైతిక చట్రాన్ని అభివృద్ధి చేసుకునేంత స్థాయిలో ఎదిగిన వ్యక్తి అని అర్థం. మతం అనే పదం వ్యవస్థీకృతమైన మతాలను సూచిస్తుంది.

చట్టపరంగా, వయోజనులు భౌతిక స్వభావం గల లక్షణాలను కలిగి ఉంటారు. అయితే, మతం పాక్షికంగా ఆధిభౌతికమైనది. పిల్లలు పొందిన డీఎన్‌ఏతో దానిని కలపడం అనేది వారి స్వేచ్ఛపై పరిమితులను విధిస్తుంది. వారి ఎదుగుదలను ఆపివేస్తుంది. ఆ కోణంలో చూస్తే ఇది మానవ హక్కుల ఉల్లంఘనే. ఇది ప్రమాదకరమైన చట్టం. ఎందుకంటే ఇది ప్రజాస్వామ్యపు విలువలను దెబ్బతీస్తుంది. అంతేకాక, మతతత్వం, పితృస్వామ్యం, మెజారిటీతత్వాలను ప్రోత్సహిస్తుంది. కొన్ని రాష్ట్రాలు 'లవ్ జిహాద్'కు (హిందూ అమ్మాయితో ముస్లిం పురుషుడి సంబంధం లేదా వివాహం) వ్యతిరేకంగా చట్టాన్ని ఆమోదించిన వాస్తవాన్ని గమనిస్తే, ఆ నిబంధన అంత అమాయకమైనది కాకపోవచ్చు. కనీసం, ఇది పితృస్వామికతతో కూడుకుని ఉన్నది.

మొదటిది, మానవ హక్కులకు సంబంధించిన ప్రశ్న. ఓటింగ్ లేదా వివాహం గురించిన అవకాశాన్ని ఎంపిక చేసుకోవడానికి ఒక పిల్లవాడు యుక్తవయస్సుకు ఎదగవలసి ఉంటుంది. అయితే, ఓటు వేయమని లేదా వివాహం చేసుకోవాలని ఎవరినీ బలవంతం చేసే చట్టం లేదు. వయోజనుడైన బిడ్డకు ఎంపిక చేసుకోకుండా ఉండటానికి స్వేచ్ఛ ఉంది. కానీ వ్యవస్థీకృత మతం కొన్నిసార్లు ప్రచ్ఛన్నంగా, కానీ తరచుగా నేరుగానే చేయవలసినవీ, చేయకూడనివీ చెబుతుంటుంది. వాటితోపాటు, తప్పు ఒప్పులను విధిస్తుంది. పౌరాణిక సత్యాలు, తల్లిదండ్రులు, ఇతర పెద్దల సాంప్రదాయిక జ్ఞానం, సామాజిక



ఒత్తిళ్లు, 'సంస్కారం' ఆశించే నియమాలు, ఆచారాలు, సంప్రదాయాలను అంగీకరించడం తప్ప అభాగ్యుడైన బిడ్డకు వేరే మార్గం లేదు. ఇటువంటి సూక్ష్మమైన, కానీ తీవ్రమైన బ్రెయిన్ వాష్ వల్ల, పిల్లల సహజసిద్ధమైన శాస్త్రీయ ఉధృతికి, ఆధ్యాత్మిక, వ్యక్తిత్వ పరమైన ఎదుగుదలకు ఆటంకం కలుగుతుంది.

పిల్లల మెదడు అభివృద్ధిలో 80 శాతం జీవితంలో మొదటి 1,000 రోజులలోనే జరుగుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. ఈ కాలంలో ఛాందస, ఉదారవాద పరిసరాలు పిల్లల జీవితకాలం చెరగని వైఖరులకు కారణమవుతాయి. పైగా అవి స్థూలంగా తిరోగమనం, అణచివేత, అమానవీయమైనవి కూడా కావచ్చు. ఏది సరైనది ఏది తప్పు అనే సొంత నైతిక చట్రం ఆధారంగా పిల్లల అభివృద్ధిని వారి పరిసరాలు ప్రభావితం చేస్తాయి. డీఎన్‌ఏ వల్ల కలిగే శారీరక, మానసిక వైకల్యాలను సాంకేతికత లేదా వైద్య శాస్త్రాల ద్వారా గుర్తించవచ్చు, సరిదిద్దవచ్చు. అయితే ఒకరి విశ్వాస వ్యవస్థ, మానవత్వం, సున్నితత్వం, ప్రవర్తన, ముందుగా నిర్ణయించిన 'సత్యాల' వల్ల కలిగే బలహీనతలు శాశ్వతంగా ఉంటాయి. ఒక బిడ్డ జన్మించిన మతపు నమ్మకాలే అతడికి వాస్తవికంగా, నిజంగా మారిపోతాయి.

30 ఏళ్ల వయస్సు తర్వాత తాను సాగించిన ప్రయాణంలో, గౌతమ బుద్ధునికి 'నేను ఇంకా జీవించాల్సిన జీవితం, అది నా స్వభావానికి ప్రతిబింబంగా ఉండితీరాలి' అనిపించింది. 'నా భ్రాంతిమయమైన కచ్చితత్వాల ఆశ్రయం నుండి, నా సొంత సరిహద్దుల నుండి నేను విముక్తి పొందాల్సి ఉంటుంది' అని ఆయన భావించాడు.

గౌతముడు ఆధ్యాత్మిక పరిపక్వత సాధించకుంటే, ఆయన తన అసలైన స్వభావాన్ని గుర్తించడంలో విఫలమై, నిజంగా తన సొంతం కాని నమ్మకాలు, అంతర్‌దృష్టిలో తెలియకుండానే చిక్కుకుని ఉండేవాడు. పర్యవసానంగా, ప్రపంచవ్యాప్తంగా అసంఖ్యాకులైన వ్యక్తులకు ఓదార్పును అందించి దిశానిర్దేశం చేసిన మానవీయ జీవిత తత్వశాస్త్రం ప్రపంచానికి నిరాకరించబడి ఉండేది. ప్రతి ఒక్కరూ గౌతమ బుద్ధుడిని అనుకరించలేరు కాబట్టి, వారి సొంత ప్రత్యేక మార్గాన్ని ఏర్పరచుకునే పిల్లల సామర్థ్యానికి సామాజిక నిబంధనలు, చట్టం అధిగమించలేని అడ్డంకులను సృష్టించకూడదు.

స్థాపితమైన మతం శాస్త్రీయ ఆలోచనాపరులు, స్వేచ్ఛా ఆలోచనా పరులు, మేధావుల పట్ల విపరీతమైన క్రూరత్వాన్ని ప్రదర్శిస్తుంది. ఉదాహరణకు, రోమన్ క్యాథలిక్ చర్చి, ఇటాలియన్ భౌతిక శాస్త్రవేత్త, ఖగోళ శాస్త్రవేత్త అయిన గెలీలియోను మతవిశ్వాసిగా ముద్ర వేసి శిక్షకు గురిచేసింది. 1633లో, గెలీలియోపై చర్చి... సూర్యుడు ప్రపంచానికి కేంద్రం మరియు నిశ్చలమనీ; భూమి దాని చుట్టూ తిరుగుతుందనీ... తప్పుడు, మత గ్రంథాలకు విరుద్ధంగా భావించే నమ్మకాన్ని ఆమోదించాడనీ ఆరోపించింది. హాస్యాస్పదంగా, గెలీలియో పేర్కొన్న ఈ సంచలనాత్మక ఆవిష్కరణలు న్యూటన్, ఐన్‌స్టీన్ సిద్ధాంతాలకు పునాది వేయడమే కాకుండా, ఈ రోజు మనకు తెలిసిన ఆధునిక భౌతికశాస్త్ర అభివృద్ధికి మార్గం సుగమం చేశాయి.

'ద చైల్డ్ ఈజ్ ఫాదర్ ఆఫ్ ద మ్యాన్' అనే పదబంధం, విలియం వర్డ్స్‌వర్త్ కవిత 'మై హార్ట్ లీప్స్ అప్' నుండి ఉద్భవించింది. ఇది కేవలం కవిత్వ వ్యక్తీకరణ మాత్రమే కాదు. వరుసగా తరాలను రూపొందించడంలో పిల్లలు కీలకమైన పాత్ర పోషిస్తారనే లోతైన సత్యాన్ని ఇది వ్యక్తీకరిస్తుంది. పిల్లలు పెరిగే వాతావరణమే వారి మనస్తత్వాన్ని మలచే శక్తిని కలిగి ఉంటుంది. అంటే అదే వారి చుట్టూ ఉన్న ప్రపంచాన్ని ప్రభావితం చేస్తుంది. ఏది ఏమైనప్పటికీ, ఈ ప్రభావం ద్వంద్వ స్వభావాన్ని కలిగి ఉంటుంది. ఇది స్వధర్మం ముసుగులో ఉన్న మతతత్వం, కులతత్వం, ద్వేషపు తాలూకు హింసాత్మక వ్యక్తీకరణల వంటి విభజన భావజాలాలను పిల్లల్లో శాశ్వతంగా కలిగించడంలోనో లేదా బాధితులుగా మార్చడంలోనో గణనీయమైన ప్రభావాన్ని కలిగివుంది. ఇటువంటి ధోరణులు మెజారిటీ వాదాన్ని పెంపొందించవచ్చు. సామాజిక, ఆర్థిక అసమానతలకు వ్యక్తులను స్పందించకుండా చేయవచ్చు. శతాబ్దాల తరబడి వారసత్వంగా వచ్చిన నమ్మకాల్లో స్థిరపడిన మంచి ఉద్దేశం ఉన్న తల్లిదండ్రులు కూడా అనుకోకుండా తమ పిల్లల నిజమైన సారాన్ని అణచివేయవచ్చు. ఇక, చట్టసభ సభ్యులు క్రూరత్వానికి చెందిన అటువంటి రూపాలను శాశ్వతం చేసి సంస్థాగతీకరించే సామర్థ్యాన్ని కలిగి ఉంటారు.

– అశోక్ లాల్ | రచయిత, నాటకరంగ కళాకారుడు
– నసీరుద్దీన్ షా | హిందీ, ఉర్దూ నాటక రచయిత, నటుడు

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

ముగియని ఘర్షణలు



ఇండియాకు ప్రాసంగికమైన పాఠాలు గాజా కన్నా రష్యా–ఉక్రెయిన్ యుద్ధం నుంచి ఎక్కువ వస్తున్నాయి. అందులో అన్నింటికంటే ముఖ్యమైనది ఘర్షణ కాలపు వ్యవధి. అన్ని యుద్ధాలూ వేగంగా, సంక్షిప్తంగా ఉండవని రష్యా, ఉక్రెయిన్ చూపించాయి.

– సుశాంత్ సింగ్, సీనియర్ ఫెలో

పోటీ పడుతున్నారా?

పంజాబ్ (ఫిరోజ్‌పూర్‌లోని బండాలా అనే గ్రామం) లోని ఒక గురుద్వారాలో గురుగ్రంథ్ సాహిబ్ పేజీలను చించాడన్న ఆరోపణలతో ఒక పంతొమ్మిదేళ్ల యువకుడిని దారుణంగా కొట్టి చంపారని వార్త. చూస్తుంటే... దైవదూషణ ఒలింపిక్స్‌లో సిక్కులు ముస్లింలతో పోటీపడటానికి ప్రయత్నిస్తున్నట్టున్నారు! (ఆ యువకుడికి మానసిక ఆరోగ్య సమస్యలున్నాయనీ, చికిత్స తీసుకుంటున్నాడనీ తల్లితండ్రులు చెబుతున్నారు.)

– ఒమర్ అలీ, వ్యాఖ్యాత

తీవ్ర నేరాలు



రెండు కర్మాగారాల్లో తయారైన 15 టన్నుల నకిలీ సుగంధ ద్రవ్యాలను ఢిల్లీ పోలీసులు పట్టుకున్నారని వార్త. ఇదేమీ చిన్న నేరం కాదు. ఈ నేరస్థుల చర్య వల్ల జనాలు చచ్చిపోతారు. కానీ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా, భారతదేశం లాంటి చోట వీళ్లకు ఇరవై నాలుగు గంటల్లో బెయిల్ వస్తుంది; చిన్న జరిమానాతో బయటపడిపోతారు.

– సౌమిత్రా పఠారే, సైకియాట్రిస్ట్

గయానాలో ఇండియన్లు



గయానా (దక్షిణ అమెరికా) గడ్డ మీద భారతీయులు అడుగు పెట్టి 186 ఏళ్లవుతోంది. 'పశ్చిమానికి' వచ్చిన భారతీయుల్లో వీళ్లే తొట్టతొలివారు. చికాగోకు స్వామి వివేకానంద వచ్చినదాని కంటే (1893) చాలా ముందర!

– షాన్ బందా, ఇండో–కరీబియన్ మూలాలున్న కెనడియన్

ఏం చేస్తాం మరి?



మీరు పరీక్షలో ఫెయిల్ అయ్యారంటే... తప్పు మీది కాదు! ప్రశ్నాపత్రం రూపొందించిన వారిదే ఆ తప్పు!! – జాఫర్, వ్యంగ్య వ్యాఖ్యాత

ఇన్ బాక్స్

ఉద్యోగులకు మేలే చేశారు!

ప్రభుత్వంలో ముఖ్యభాగం ప్రభుత్వ ఉద్యోగులే. ప్రభుత్వ ఉద్యోగులు నేటి ప్రభుత్వానికి వ్యతిరేకం అనే మాట ఎందుకు వస్తోంది అనేది ఆలోచించవలసిన విషయం. ఒకే ఒక్క కారణం ఏమిటంటే మొదటి తారీఖున జీతం ఇవ్వలేకపోవడం. ప్రస్తుతం ఇస్తున్నారు. గతంలో ఇవ్వలేకపోవడానికి కారణం ఏమిటి అనేది చాలామందికి ఏమాత్రం ఆలోచించినా తెలుస్తుంది. కరోనా రెండు సంవత్సరాలు లాక్ డౌన్. రెండేళ్లు ఏమీ చేయకపోతే ఆదాయం ఎక్కడి నుండి వస్తుంది? అంతకుముందు విభజన హామీలు ఏమీ అమలు చేయకుండా అర్ధంతరంగా విభజించి పడేశారు. అవి తర్వాత కూడా అమలు కాలేదు. దీనితో ఆర్థిక దుఃస్థితి కొంత ఉంది. అయినప్పటికీ ప్రభుత్వం పాలన స్తంభింప చేయకుండా ఎక్కడా ఒక ఆకలి చావు లేకుండా చూసింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్లు కాస్త ఆలస్యం అయ్యాయి.

డీఏ విషయానికొస్తే కరోనా టైంలో ప్రధాని మోదీ డీఏని వెంటనే రద్దు చేసేశారు. కానీ మన రాష్ట్ర ప్రభుత్వం అలా చేయలేదు. విడతలు విడతలుగా ఇస్తామన్నారు. ఇచ్చారు కూడా. ఆర్టీసీ వ్యవస్థను ప్రభుత్వంలో విలీనం చేయడంలో ప్రభుత్వానికి ఉద్యోగుల పట్ల ఉన్న సానుకూల ధోరణి కారణం. పోలీసులకు ఆదివారం సెలవు లేకపోవడం గుర్తించిన జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం సెలవు ఇవ్వడం ఒక చారిత్రక సంఘటన. మహిళా ఉద్యోగులకు 60 రోజుల పిల్లల సంరక్షణ సెలవును 180 రోజులకి పెంచడమే గాక పిల్లల వయసుతో సంబంధం లేకుండా సెలవు పెట్టుకునే సదుపాయం కల్పించారు. ఇది ఉద్యోగినుల పట్ల సానుభూతితో చేసినదే. అలాగే సెక్రటేరియట్ ఉద్యోగులు వారానికి ఐదు రోజులు తాము పనిచేస్తామంటే అందుకు ఒప్పుకుంది ప్రభుత్వం.

ఎయిడెడ్ విద్యాసంస్థల్లో పనిచేసే ఉద్యోగులు ఎంతోమంది మేనేజ్మెంట్ ఇబ్బంది పెడుతోందనీ, ప్రభుత్వంలో విలీనం చేయమనీ కోరడం వల్ల వారిని విలీనం చేసింది. అలాగే మేనేజ్మెంట్‌లు కూడా 'మాకు ఎయిడ్ వద్ద'ని రాశాయి. ఉదాహరణకు ఉత్తరాంధ్రలో బీవీకే కళాశాల, ఎంఆర్ కళాశాల యాజమాన్యాలు మొట్టమొదట ఈ విధంగా రాశాయి. ప్రజాభీష్టం అనుకునే ప్రభుత్వం సిబ్బందిని విలీనం చేసుకుంది. అయితే కాస్త వ్యతిరేకత ప్రదర్శించగానే నాలుగు ఆప్షన్స్ ఇచ్చారు. కావాలంటే ఎయిడెడ్ కాలేజీగా నడుపుకోండి, లేదా అధ్యాపకులను అప్పజెప్పి ప్రైవేటుగా నడుపుకోండి, నడపలేమంటే కాలేజీనీ అధ్యాపకుల్నీ కూడా ప్రభుత్వానికి అప్పజెప్పండి... వంటి ఆప్షన్‌లు ప్రభుత్వం ఇచ్చింది. దీన్ని బట్టి జగన్ ఎవరినీ ఇబ్బంది పెట్టకూడదని అనుకున్నారనేది స్పష్టం. నిజానికి ఈ ప్రభుత్వం వల్లే 3,000 స్కూల్స్, ఆ స్కూళ్లలో పనిచేసే టీచర్స్ క్షేమంగా ఉన్నారనడం ఒక చారిత్రక సత్యం.

ఇక చివరిగా ఒక ముఖ్య విషయం. ముఖ్యమంత్రి జగన్ వచ్చి ఆకస్మికంగా తనిఖీలు చేసి ఏ చిరుద్యోగినో, ఆయమ్మ లాంటి వాళ్ళనో సస్పెండ్ చేయటం, భయభ్రాంతులకు గురి చేయడం లాంటివి ఎప్పుడూ చేయలేదు. ఆలోచించగలిగే ప్రతి వ్యక్తికీ ఉద్యోగులకు ప్రభుత్వం వ్యతిరేకం అనేది కేవలం ఓ దుష్ప్రచారమనే స్పష్టమవుతుంది.

– యోగేశ్వర్, విశ్రాంత ఆచార్యులు, గీతమ్ కళాశాల

సమాన అవకాశాల... విద్యా విప్లవం

అభిప్రాయం



శ్యాంమోహన్

భారతీయ సమాజంలో అసమానతలు అధికంగా ఉండటానికి ప్రధాన కారణం అవకాశాలు అందరికీ సమానంగా లేకపోవడం. ముఖ్యంగా మంచి విద్యను అభ్యసించే అవకాశం కొందరికే ఉండటం. దీన్ని గమనించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కనీవినీ ఎరుగని రీతిలో విద్యావ్యవస్థ రూపురేఖలను మార్చేశారు. దీంతో ఎక్కడో కొండ కోనల్లో నివసించే ఆదివాసీ పిల్లలు సైతం పట్టణ ప్రాంత విద్యార్థులతో సమానంగా క్వాలిటీ ఎడ్యుకేషన్ అందిపుచ్చుకుంటున్నారు. ఇదో విప్లవం. ఈ విప్లవ ఫలితాలు ఇప్పుడిప్పుడే దృశ్యమానమవుతున్నాయి. కొండబారిడి గిరిజన గ్రామానికి చెందిన బాలిక మనస్విని ఐక్యరాజ్య సమితి దాకా వెళ్లడం ఇందుకు ఒక ఉదాహరణ.

కొండబారిడి ఒక సవర ఆదివాసీ పల్లె. ఆరు దశాబ్దాల క్రితం ఇక్కడ వెంపటాపు సత్యం అనే బడి పంతులు భూమి కోసం, భుక్తి కోసం ఉద్యమించి సాయుధ విప్లవం సృష్టించాడు. నేడు అదే గ్రామంలో ఇపుడు చదువుల విప్లవం కూడా మొదలైంది. పార్వతీపురం మన్యం జిల్లాలో ఉన్నదే కొండబారిడి. ఆ పల్లెకు చెందిన ఎస్. మనస్విని ఆంగ్లంలో అరుదైన ప్రతిభ చూపడంతో తనతో పాటు మరో 9 మంది విద్యార్థులను అమెరికాలోని ఐక్యరాజ్య సమితి ఆహ్వానించగా... అక్కడ ప్రపంచ బ్యాంక్, ఐఎంఎఫ్ సంస్థల సదస్సులో పాల్గొని వచ్చింది.

'ఏపీలో విద్యావ్యవస్థపై ఐక్యరాజ్య సమితిలో మాట్లాడాను. మన రాష్ట్రంలో అమలు చేస్తున్న విద్యావిధానం, 'నాడు–నేడు'తో మా స్కూల్ స్వరూపమే మారిపోవడం గురించి వివరించాను. మన ప్రభుత్వం మాలాంటి పేదల చదువు కోసం చేస్తున్న కృషిని తెలుసుకొని వారు ఎంతో ఆశ్చర్యపోయారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను స్కూల్స్‌లో ఎలా ప్రవేశ పెడుతున్నారు? వాతావరణ మార్పుల ప్రభావం గురించి చెప్పాను. మారుమూల గిరిజన పల్లెకు చెందిన నాకు ఇదొక మరువలేని అనుభూతి' అని సంతోషంగా చెప్పింది మనస్విని. సింగిల్ పేరెంట్‌కు చెందిన ఈ ఆదివాసీ బాలిక గుమ్మలక్ష్మిపురం, కేజీబీవీ స్కూల్‌లో 9వ తరగతి చదువుతోంది.

సర్కారు బడుల్లో చదివే పేద పిల్లలకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య అందించాలనే తపనతో ఆధునిక విద్యాబోధన, మౌలిక వసతుల కల్పన కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'నాడు–నేడు' కార్యక్రమంలో 44,512 ప్రభుత్వ బడులను బాగు చేసే కార్యక్రమాన్ని మూడు దశలుగా విభజించి ముందుకెళుతోంది. 'అమ్మ ఒడి' వంటి వినూత్న



పథకాలు కూడా ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్‌ను పెంచాయి. దాదాపు 2,47,000 మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ బడులకు మారడం ఇందుకు నిదర్శనం.

అరకు నుండి డుంబ్రిగుడ వెళ్లేదారిలో జైపూర్ బస్‌స్టాప్ ఎదురుగా కొండల మధ్య ఇంద్రధనుస్సులా మెరిసిపోతున్న కోట లాంటి రెసిడెన్షియల్ గిరిజన పాఠశాల దగ్గర ఆగాం. విశాలమైన ప్లే గ్రౌండ్‌లో ఆడుకుంటున్న తమ పిల్లలను చూడడానికి వచ్చిన పేరెంట్స్‌ని పలకరించినపుడు... 'ప్రభుత్వం తన ఆలోచనలకు అనుగుణంగా చేపట్టిన పనులతో ఈ ప్రభుత్వ స్కూళ్లు కార్పొరేట్ స్కూళ్లను మించి మారిపోయాయి. మా పాపను ఈ స్కూల్‌లో చేర్పించడానికి సీట్లు లేక చాలా కష్టపడాల్సి వచ్చింది. ప్రభుత్వ ప్రయత్నం బాగుంద'ని అన్నారు.

'గిరిజన గ్రామాల్లో బడులను ఏకపక్షంగా ఇంగ్లిష్ మీడియంలోకి మార్చడం లేదు. ప్రతిదీ పద్ధతి ప్రకారం, శాస్త్రీయ విధానంలో సాగుతోంది. ప్రతి పుస్తకాన్నీ బైలింగ్యువల్ పద్ధతిలో... అంటే ఒక పేజీ ఇంగ్లిష్, పక్క పేజీ తెలుగులో ముద్రించారు . దీని వల్ల పిల్లలు తెలుగును మర్చిపోకుండా ఇంగ్లిషును నేర్చుకుంటున్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం వల్ల బడి మానేసే పిల్లల సంఖ్య పూర్తిగా తగ్గిపోయింద'ని పార్వతీపురం మన్యం జిల్లా, చాపరాయి బిన్నిడి పాఠశాల ఉపాధ్యాయుడు వివరించారు.

రాష్ట్రవ్యాప్తంగా 40 వేల తరగతి గదుల్లో ఐఎఫ్‌బీలు ఏర్పాటు చేసినట్టు అమర్త్య ఒక ఆంగ్ల ఛానెల్ జర్నలిస్టుకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సీఎం వై.ఎస్. జగన్ చెప్పినపుడు అవి విద్యార్థులకు ఎలా ఉపయోగపడుతున్నాయో తెలుసుకుందామని, గుమ్మలక్ష్మీపురం గ్రామంలోని ఒక స్కూల్‌కి వెళ్లాం. అక్కడ విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో ఉన్న ట్యాబ్స్ ఇచ్చారు. ఆరో తరగతి నుంచి, ఆపై తరగతుల్లోని ప్రతి క్లాస్‌రూమ్‌లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ఏర్పాటు చేశారు. గుండె పనిచేసే విధానాన్ని డిజిటల్ స్క్రీన్ మీద విద్యార్థులకు టీచర్లు బోధించడం చూశాం.

ఇలా ఒక ప్రణాళికా బద్ధంగా పాఠశాల విద్యారంగంలో వినూత్న మార్పులు మొదలై టీచర్లలో నైపుణ్యం, సామర్థ్యం పెంపుకు కూడా సర్కారు కృషి చేస్తున్నది. ఏపీ విద్యారంగం సరికొత్త మార్పు దిశగా అడుగులు వేస్తోంది. ఇందువల్ల సమాన విద్యావకాశాలకు నోచుకుంటున్నారు బడుగులు. ఇంతకంటే కావలసినదేముంది?

వ్యాసకర్త కార్టూనిస్ట్, జర్నలిస్ట్
మొబైల్: 94405 95858

విధికి అసాధ్యమే లేదు!

కౌరవ పాండవుల మధ్య కురుక్షేత్రంలో జరిగిన యుద్ధాన్ని ఏరోజు కారోజు ధృతరాష్ట్రుడికి వివరించి చెబుతాడు సంజయుడు. యుద్ధంలో చివరి రోజైన పద్దెనిమిదవ రోజున, రణరంగం నుండి బిగ్గరగా ఏడ్చుకుంటూ వచ్చి, భీముడితో జరిగిన గదాయుద్ధంలో దుర్యోధనుడు ఓడిపోయి, తొడలు విరిగి మట్టి గొట్టుకుపోయిన శరీరంతో పడి ఉన్నాడని చెప్పాడు. దీంతో రాజమహలులో ఒక్కసారిగా హాహాకారాలు చెలరేగాయి. 'హా కుమారా!' అని పెద్దపెట్టున నిట్టూర్చి ధృతరాష్ట్రుడు మూర్ఛపోయాడు. ముఖం మీద నీళ్ళు చల్లి, మరికొన్ని సపర్యలు చేసి

జ్యోతిర్మయం

తెలివిలోకి తెచ్చిన తరువాత, కొంతసేపటికి పూర్తిగా తేరుకున్న ధృతరాష్ట్రుడు 'రణభూమి నుండి వచ్చిన నీవు పాండవులైదుగురూ మరణించలేదు సరికదా, వారికి చిన్న గాయం కూడా కాలేదు అని చెప్పే మాటలు నాకు భరించ శక్యం కాకుండా ఉన్నాయి. మనసు, శరీరం దహించుకు పోతూ ఉన్నాయి ఆ మాటలు వింటూ ఉంటే! నా గుండె నిజానికి వజ్రంతో చేసినదై యుండాలి. లేకుంటే నా కుమారులందరూ చనిపోయారనే మాట విన్న తరువాత కూడా ఈ పాడు గుండె వెయ్యి ముక్కలు కాకుండా ఇంకా గట్టిగానే ఎలా ఉంటుంది చెప్పు?' అంటాడు సంజయుడితో! ధృతరాష్ట్రుడి నిజ ప్రవృత్తిని, తన సొంత తమ్ముడి కొడుకులే అయినప్పటికీ, ధర్మరాజాదుల పట్ల అతడి వైఖరిని, ఈ మాటలు స్పష్టం చేస్తాయి. భరించలేని అసహనంతోను, నిరాశతోను ఉన్న ఆ స్థితిలో ధృతరాష్ట్రుడి నోటి నుండి తాను జీర్ణించుకోలేని ఒక చేదు నిజాన్ని ఇలా చెప్పించాడు తిక్కన మహాకవి, శల్యపర్వం ఆరంభంలో!

క. అమరనదీతనయుడు సిం
హము గాక నరుండె? పార్థుడట్టి మహాత్మున్
సమయించెనట్లు జంబుక
సముని శిఖండిగొని, విధి కసాధ్యముగలదే!

"గంగాపుత్రుడైన భీష్ముడు మామూలు వీరుడా? సింహము వంటి వీరుడు కదా! అంతటి వీరుడిని అర్జునుడు, నక్క వంటి శిఖండిని ముందుంచుకుని, గెలిచాడు. విధికి సాధ్యం కానిది ఉంటుందా!" అన్నది భీష్ముడి మరణానికి ధృతరాష్ట్రుడి విశ్లేషణ! భీష్ముడిని దాటి కురుక్షేత్ర సంగ్రామం ముందుకు వెళుతుందని ఊహించని ధృతరాష్ట్రుడికి... విధి తలచుకుంటే జరగనిది ఏదీ ఉండదని ఆలస్యంగా అర్థమైన నిజం!

– భట్టు వెంకటరావు

గ్రహం అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు, చైత్ర మాసం, **తిథి:** బ.చతుర్దశి ఉ.10.58 వరకు, తదుపరి అమావాస్య, **నక్షత్రం:** అశ్వని ప.3.14 వరకు, తదుపరి భరణి, **వర్జ్యం:** ఉ.11.28 నుండి 12.57 వరకు, తిరిగి రా.12.23 నుండి 1.54 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.8.06 నుండి 8.57 వరకు, తదుపరి రా.10.57 నుండి 11.33 వరకు, **అమృతఘడియలు:** ఉ.8.26 నుండి 9.54 వరకు; **రాహుకాలం:** ప.3.00 నుండి 4.30 వరకు, **యమగండం:** ఉ.9.00 నుండి 10.30 వరకు, **సూర్యోదయం:** 5.35, **సూర్యాస్తమయం:** 6.17.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 425 9899

క్లుప్తంగా...

బీజేపీ తొత్తు పార్టీలైన టీడీపీ, జనసేనను ఓడించాలి

మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు



నరసాపురం: బీజేపీ తొత్తు పార్టీలైన టీడీపీ, జనసేనలను ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు ఓటర్లకు పిలుపునిచ్చారు. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం పట్టణంలోని అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో 'భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం' పేరిట రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. బీజేపీ ఏపీకి తీవ్ర ద్రోహం చేసిందని విమర్శించారు. విభజన చట్టంలోని అంశాలను పూర్తిగా పక్కకు పెట్టిందన్నారు. ప్రత్యేక హోదా ఊసే లేకుండా చేసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో కొన్ని పార్టీలు బీజేపీకి తొత్తుగా వ్యవహరించడం దారుణమన్నారు. వేదిక కో కన్వీనర్ కె.విజయరావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టును అటకెక్కించిన బీజేపీకి టీడీపీ, జనసేన మద్దతు పలకడం దారుణమన్నారు.

మాలమహానాడు మద్దతు జగన్‌కే..



గుడివాడటౌన్: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాల మహానాడు శాఖలన్నీ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి మద్దతు ఇస్తున్నట్లు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ఫ్రాన్సిస్ స్పష్టం చేశారు. సోమవారం కృష్ణాజిల్లా గుడివాడలోని వైఎస్సార్ సీపీ ఎన్నికల కార్యాలయంలో ఆ పార్టీకి మద్దతుగా ఏర్పాటు చేసిన బ్రోచర్లను నాయకులు ఆవిష్కరించారు. ఫ్రాన్సిస్ మాట్లాడుతూ ఒకే కుటుంబంలా జీవిస్తున్న మాలమాదిగలను విడదీసి అధికారంలోకి రావచ్చనే దురాలోచనతో దళితులను విడదీసిన ఘనుడు చంద్రబాబునాయుడన్నారు. దళితులకు అమరావతిలో ఇళ్ల స్థలాలు కేటాయిస్తే వాటిని అడ్డుకున్న కుసంస్కారి చంద్రబాబుఅని విమర్శించారు. ప్రత్యేక హోదా ఇస్తామని దానిని గాలికి వదిలేసిన మతతత్వ బీజేపీతో కలసిన చంద్రబాబు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ద్రోహి అని మండిపడ్డారు. మాలమహానాడు నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు బాసటగా నిలవాలని కోరారు.

మీకో దండం.. మాఊరు రావొద్దు

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బగ్గు రమణమూర్తికి నిరసన సెగ



జలుమూరు: 'మీకో దండం.. మీరు మా ఊరు ఓట్లు అడగడానికి రావొద్దు.. దయ చేసి వచ్చిన తోవన వెనక్కి వెళ్లిపోండి..' అంటూ జలుమూరు మండలం సైరిగాం పంచాయతీ లింగన్నాయుడుపేట గ్రామస్తులు టీడీపీ అభ్యర్థి బగ్గు రమణమూర్తిని వెనక్కు పంపించేయడం నరసన్నపేట నియోజకవర్గంలో హాట్‌టాపిక్‌గా మారింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో అభివృద్ధితో పాటు సంక్షేమ ఫలాలు అందించిన ఎమ్మెల్యే కృష్ణదాస్‌తోపాటు ఎంపీగా పేరాడ తిలక్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తేల్చిచెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యే కృష్ణదాస్ చొరవతో గ్రామంలో పలువురికి పింఛన్లు మంజూరయ్యాయి. దీనిని ఓర్వలేని టీడీపీ నాయకులు పింఛన్లు తొలగించేందుకు అధికారులకు ఫిర్యాదు చేసి నోటీసులు జారీ చేయించారు. ఇదే విషయమై గ్రామానికి చెందిన అల్లు గోపాలరావు, రావాడ సత్యం, ధర్మాన కృష్ణమూర్తి, తోనంగి మురళీ తదితరులు రమణమూర్తిని ప్రశ్నించారు. దీంతో ఆయన వెనుదిరిగారు.

టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని కుల అహంకారం

అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేయమన్నందుకు ఆగ్రహం

తాడికొండ: గుంటూరు పార్లమెంటు టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలతో నోటి దురుసుతనాన్ని ప్రదర్శించారు. అంబేడ్కర్ విగ్రహం వద్ద పూలమాల వేయమని కోరినందుకు దళితులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే.. గుంటూరు జిల్లా తాడికొండ మండలం మోతడకలో సోమవారం రోడ్ షో చేస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్ ప్రచార రథాన్ని ఎస్సీ కాలనీలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిలిపి పూలమాలలు వేయాలని పలువురు టీడీపీ కార్యకర్తలు కోరారు. ఆయన ససేమిరా అంటూ వాహనాన్ని ముందుకు పోనివ్వాలని ఆదేశించడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన దళితులు నిరసనకు దిగగా అసలు ఇక్కడ వాహనం నిలుపుదల చేయమని నీకెవరు చెప్పారంటూ ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్ ప్రచార రథం డ్రైవర్‌నుద్దేశించి మైకులో అనడం మరింత ఆగ్రహం తెప్పించింది. దీంతో అందరూ హెచ్చరిస్తూ నిరసన తెలపడంతో చేసేదేమీ లేక ఆయన ప్రచార రథం దిగి విగ్రహానికి పూలమాలలు వేసి వెళ్లారు.

నీకే దిక్కు లేదు..

నా కూతురికి సీటు ఇస్తావా?

జనసేన అధినేత పవన్‌పై కాపు ఉద్యమ నేత ముద్రగడ ఫైర్

- కుటుంబం, వ్యక్తిగత విషయాలను నేనెప్పుడూ ప్రస్తావించలేదే
- మీ భార్యలను వేదిక మీద పరిచయం చేయండి
- మెగా ఫ్యామిలీలో పిల్లల పరిస్థితి ఏమిటో మీరే చెప్పాలి
- కుమార్తెను అడ్డుపెట్టుకుని మాట్లాడితే బెదిరేది లేదు
- పిఠాపురంలోనూ తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి



సాక్షి ప్రతినిధి, కాకినాడ: రాజకీయాల్లో నీకే దిక్కు లేదు. అటువంటి నువ్వు నా కుమార్తెకు సీటు ఇస్తావా? అంటూ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌పై కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం నిప్పులు చెరిగారు. పవన్ కుటుంబ విషయాలు, వ్యక్తిగత విషయాలు తానెప్పుడూ ప్రస్తావించకపోయినా.. తన కుమార్తెను రోడ్డు మీదకు తీసుకు వచ్చారని అన్నారు. భీమవరం, గాజువాకల్లో తరిమేస్తే పిఠాపురం వచ్చి పడ్డారని, ఇప్పుడు పిఠాపురం నుంచి కూడా తరిమేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని పవన్‌పై ధ్వజమెత్తారు. ఇటీవల ముద్రగడ కుమార్తె క్రాంతి వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడం, తాజాగా తుని సభలో పవన్‌ను క్రాంతి కలిసినప్పుడు ఆయన చేసిన వ్యాఖ్యలపై ముద్రగడ ఘాటుగా స్పందించారు. తన కుమార్తెను తుని వేదికపై పరిచయం చేసినప్పుడు తన పేరు ఎందుకు ప్రస్తావించారని, ఆమె మామ పేరు ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. ఇది ఎదుటివారిని అవమానపరచాలనే ఉద్దేశంతో చేసినదే అని అన్నారు. తుని సభలో తన కుమార్తెను తన ఇంటి పేరుతో పరిచయం చేసి తన కుటుంబంలో చిచ్చు పెట్టారని మండిపడ్డారు. ఆడపిల్లకు వివాహమైన తరువాత తండ్రి ఇంటి పేరు ఉండదనే విషయం తెలియదా అని ప్రశ్నించారు. తన ప్రతిష్టకు భంగం కల్గించేందుకు కుట్ర పన్నారని పవన్‌పై మండిపడ్డారు. ఇదంతా మీ గురువు ఆదేశాలతో పెట్టిన చిచ్చు కాదా? అని నిలదీశారు. తన కుటుంబంలో చిచ్చు పెట్టి, మళ్లీ సానుభూతిగా మాట్లాడటం సిగ్గుగా లేదా అని మండిపడ్డారు. రాజకీయాల్లో నటించడం మానేసి సినిమాల్లో మాత్రమే నటించాలని పవన్‌కు హితవు పలికారు. పైకి అతిగా గౌరవిస్తున్నట్టు నటిస్తూ, లోపల కుళ్లు, కుతంత్రాలతో తమ కుటుంబాన్ని విడదీయాలని పవన్ చూస్తున్నాడన్నారు. తన కుమార్తెను పిఠాపురంలో పాదయాత్రకు, ప్రచారానికి, అలాగే టీవీ డిబేట్లకు, స్టూడియోల్లో ఇంటర్వ్యూలకు తీసుకువెళ్లి ప్రచారానికి ఉపయోగించుకోండని సలహా ఇచ్చారు.

వారాహి సభలో నన్నెందుకు దూషించారు

పవన్‌ను కానీ, ఆయన అన్నయ్యను కానీ ఏ రోజూ ఒక్క మాట అనని తనను కాకినాడ వారాహి సభలో ఎందుకు దూషించారో చెప్పాలని ముద్రగడ నిలదీశారు. పవన్ కుటుంబ విషయాలు, వ్యక్తిగత విషయాలను తానెప్పుడూ ప్రస్తావించలేదన్నారు. మెగా ఫ్యామిలీలో మీ పిల్లల పరిస్థితి ఏమిటో పవన్ చెప్పాలన్నారు. ఆయన కుటుంబం నుంచి వచ్చి పబ్‌లో మద్యం సేవించి పట్టుబడిన అమ్మాయి, ప్రేమించి పెళ్లి చేసుకున్న అమ్మాయి విషయాలు కూడా చెప్పాలన్నారు. పవన్ పెళ్లి చేసుకున్న ఇద్దరు భార్యలను పరిచయం చేసి, మూడో భార్యను సభలో పరిచయం చేసి ఉండాల్సిందంటూ ఎద్దేవా చేశారు. నా కుమార్తెకు జనసేనలో టికెట్ ఇస్తామంటున్నారు.. అప్పటి ఎన్నికల వరకూ అసలు మీ పార్టీ ఉంటుందా? అని ముద్రగడ ప్రశ్నించారు. అబద్ధాలు చెప్పడానికి పవన్ సిగ్గు పడడం లేదన్నారు. తనకు, తన భార్యకు అనారోగ్య పరిస్థితి వచ్చినా తన కుమార్తెను తన ఇంటికి పంపవద్దని పెద్దలకు మనవి చేస్తున్నానని అంటూ ముద్రగడ భావోద్వేగానికి గురయ్యారు.

భూముల కేటాయింపులో విచక్షణాధికారం ప్రభుత్వానిదే

సీజే నేతృత్వంలోని హైకోర్టు ధర్మాసనం కీలక తీర్పు

సాక్షి, అమరావతి: భూములు లేదా ఇతర సహజ వనరుల కేటాయింపులో విచక్షణాధికారం రాష్ట్ర ప్రభుత్వానిదేనని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ నేతృత్వంలోని ధర్మాసనం కుండబద్దలు కొట్టింది. అలాగే సహజ వనరుల బదలాయింపు లేదా వేలం తదితర ప్రక్రియల్లో ఏది ఉత్తమమైనదో నిర్ణయించే విచక్షణాధికారం కూడా ప్రభుత్వానిదేనని తేల్చిచెప్పింది. ప్రభుత్వ కేటాయింపుల ప్రధాన ఉద్దేశం గరిష్ట ఆదాయ సముపార్జనే కానక్కర్లేదని.. పారిశ్రామికాభివృద్ధిని ఆశించి కూడా చేయొచ్చని స్పష్టం చేసింది. ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోపరేటివ్ లిమిటెడ్ (ఇఫ్కో)కు కేటాయించిన భూములను బహిరంగ వేలం ద్వారా కేటాయించి ఉంటే ప్రభుత్వానికి మరింత ఆదాయం సమకూరి ఉండేదన్న పిటిషనర్ల వాదనను తోసిపుచ్చింది. యూరియా ప్లాంట్ ఏర్పాటు నిమిత్తం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం కొత్తూరు పరిధిలో ఉన్న శ్రీ కోదండరామస్వామి దేవస్థానానికి చెందిన 1,009.91 ఎకరాలతో పాటు కొడవలూరు మండల పరిధిలోని నాలుగు గ్రామాలకు చెందిన 1,767 ఎకరాల వ్యవసాయ భూమిని ఇఫ్కోకు ప్రభుత్వం కట్టబెట్టిందని, దీనిపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ దాఖలైన వ్యాజ్యాలను హైకోర్టు కొట్టేసింది. ఈ మేరకు సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందనరావు ధర్మాసనం సోమవారం కీలక తీర్పు వెలువరించింది.

ఇఫ్కోకు భూముల కేటాయింపు రైతుల ప్రయోజనాల కోసమే..

ఈ సందర్భంగా 1,009.91 ఎకరాల భూమి దేవస్థానానికి చెందిన భూమి కాదని, అది ప్రభుత్వ భూమని ఈ ఏడాది ఫిబ్రవరిలోనే తాము తీర్పునిచ్చిన విషయాన్ని ధర్మాసనం గుర్తు చేసింది. 'రైతుల ప్రయోజనాల నిమిత్తం నెల్లూరు ప్రాంతంలో ఎరువుల ప్లాంట్ ఏర్పాటుకు 2,672 ఎకరాల భూమిని ఇఫ్కోకు కేటాయించారు. ఇఫ్కో కోసం కేటాయించిన భూమిని ప్రైవేటు ప్రయోజనాలకు చేసిన కేటాయింపుగా చెప్పడానికి వీల్లేదు. రైతుల సంక్షేమం కోసం చేసిన కేటాయింపులు ప్రజాప్రయోజన నిర్వచన పరిధిలోకే వస్తాయి. ప్రైవేటు పట్టాదారుల నుంచి భూములను సేకరించేందుకు భూసేకరణ చట్టాన్ని ప్రజల ప్రయోజనం కోసమే అమలు చేశారు. ఈ విషయంలో పిటిషనర్ల వాదన చెల్లదు. ఇఫ్కోకు భూ కేటాయింపుల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం స్విస్ చాలెంజ్ విధానాన్ని అనుసరించి ఉండాల్సిందని పిటిషనర్లు వాదిస్తున్నారు. వాస్తవానికి 1997లో భూ కేటాయింపులు చేసే సమయంలో ఈ విధానం అమల్లో లేదు' అని ధర్మాసనం స్పష్టం చేసింది.

ప్రభుత్వ నిర్ణయం ఏకపక్షం కాదు..

'భారీ రాయితీలు ఇవ్వాల్సి రావడంతో ఇఫ్కో ఎరువుల ప్లాంట్‌కు కేంద్రం అనుమతి ఇవ్వలేదు. దీంతో ప్రజాప్రయోజనాలను ఆశించి తీసుకున్న భూముల్లో వ్యవసాయ ఉత్పత్తులు, వాటి ప్రాసెసింగ్ కోసం కిసాన్ సెజ్‌ను ఏర్పాటు చేశారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం సైతం అనుమతినిచ్చింది. ప్రభుత్వ నిర్ణయం ఏకపక్షం, రాజ్యాంగవిరుద్ధమైతే, ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగితేనే న్యాయస్థానాలు అందులో జోక్యం చేసుకోగలవు. అయితే ప్రభుత్వం అనుమతించడంలో ఎలాంటి ఏకపక్షత కనిపించడం లేదు. ఇఫ్కో, కిసాన్ సెజ్‌లకు ప్రభుత్వం ఎలాంటి ప్రత్యేక ఉపకారం చేయలేదు. సెజ్ భూముల్లో కోకా కోలా, సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనుమతినివ్వడాన్ని పిటిషనర్లు తప్పుపట్టారు. వాస్తవానికి సెజ్ పరిధిలో లేని భూమినే వీటికి కేటాయించారు.

సీఎం జగన్ జనరంజక పాలన

- అమలు చేసేలా వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో
- గత ఐదేళ్లలో రాష్ట్రం అభివృద్ధి బాట
- దేశంలో ఎక్కడా లేని విధంగా విద్య, వైద్యానికి ప్రాధాన్యం
- ఎన్ఆర్ఐ టీం వెల్లడి



వైఎస్సార్‌సీపీ ప్రచార బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న ఎన్ఆర్ఐ బృందం

డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): గత ఐదేళ్లలో రాష్ట్రం అభివృద్ధి బాట పట్టిందని, ఇటు సంక్షేమం, అటు అభివృద్ధిలో ఏపీ దూసుకుపోతోందని రాష్ట్ర వ్యాప్తంగా తాము చేపట్టిన బస్సు యాత్రలో అన్ని వర్గాల ప్రజలు చెప్పారని ఎన్ఆర్ఐ టీం మేడపాటి వెంకట్(యూఎస్ఏ), నక్కా మనోహర్(యూకే), రామ్(యూరోప్), మహ్మద్ జిలాన్(దుబాయ్), వేణు(కెనడా), సంతోష్‌రెడ్డి(సింగపూర్)లు కొనియాడారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం వారు మీడియాతో మాట్లాడారు. సీఎం జగన్ పాలనపై రాష్ట్ర వ్యాప్తంగా 4 బస్సుల్లో 250 మంది ఎన్ఆర్ఐ బృందం సభ్యులు గత ఐదు రోజులుగా సర్వే చేపట్టారు. 2014–2019 మధ్య కంటే 2019–2024 మధ్య అనూహ్య రీతిన రాష్ట్రం అభివృద్ధి చెందినట్టు ప్రజలే చెప్పారని తెలిపారు. సీఎం జగన్ రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన, జనరంజక పాలన అందిస్తున్నారని కొనియాడారు. ఆయన మేనిఫెస్టో అమలు చేసేలా ఉందన్నారు. దేశంలోనే ఏపీ అగ్రగామిగా నిలవాలన్నా, సుస్థిర అభివృద్ధి జరగాలన్నా మళ్లీ జగన్‌ను సీఎంను చేయాలని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు పారిశ్రామిక ప్రగతి, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, ప్రతి జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు అర్థవంతంగా జరిగాయన్నారు. గత 58 నెలల్లో సామాజిక వర్గాల ప్రజలకు అవసరమైన అవకాశాలు అందించి, సామాజిక న్యాయం చేశారన్నారు. ప్రజల డబ్బును ప్రజలకే అందించిన ఘనత జగన్ ప్రభుత్వానిదేనన్నారు. వైద్య రంగంలో ఐదేళ్లలో తీసుకొచ్చిన మార్పు అనూహ్యమన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 17 మెడికల్ కళాశాలలు రాష్ట్రంలో నిర్మిస్తుండటం హర్షణీయమని కొనియాడారు.

దేశంలో మరెక్కడా చూడలేదు..

నాడు–నేడు ద్వారా విద్యా వ్యవస్థలో జగన్ తీసుకొచ్చిన మార్పులు దేశంలో ఎక్కడా చూడలేదన్నారు. తాము ఆంధ్రప్రదేశ్ వచ్చినప్పుడు ప్రభుత్వ బడులను చూసి ఆశ్చర్యపోయామని, నాణ్యమైన విద్య, వరల్డ్ క్లాస్ ఎడ్యుకేషన్, టీచర్లకు శిక్షణ, ఇంగ్లిష్–తెలుగు బైలింగ్వల్ పుస్తకాలు.. ఇలా చెప్పుకొంటూ పోతే బడుల గతినే తిరగరాశారని సంతోషం వ్యక్తం చేశారు. గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం సాధించే క్రమంలో 15 వేల సచివాలయాలు, 10,778 రైతు భరోసా కేంద్రాలు, 10,032 విలేజ్ క్లినిక్‌లు 542 యూపీహెచ్‌సీల ఏర్పాటు అభినందనీయమన్నారు. శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో జరిగిన అభివృద్ధి మరువలేనిదన్నారు. 4 పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల ఏర్పాటు, పారిశ్రామికంగా ఎన్నో పరిశ్రమల ఏర్పాటు సీఎం జగన్ పాలనలోనే సాధ్యమయ్యాయని చెప్పారు. సమావేశంలో రామ్ తవనం (యూరోప్), అస్లామ్(కెనడా)తో పాటు మేధావులు రవికాంత్, జగదీష్, అవినాష్, సాయి, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

బాబును నమ్మితే మళ్లీ బానిస బతుకులే..

సామాజికన్యాయ సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం జగన్

- అధికారకాంక్షతోనే టీడీపీ, జనసేన, బీజేపీ కలిశాయి
- పేదలకు, పెత్తందారులకు మధ్యే ఈ ఎన్నికలు
- జగన్ సంక్షేమ పాలనను బడుగులు కాపాడుకోవాలి
- అఖిల భారత బీసీ సమాఖ్య అధ్యక్షుడు జస్టిస్ ఈశ్వరయ్య పిలుపు



మాట్లాడుతున్న జస్టిస్ ఈశ్వరయ్య

తిరుపతి కల్చరల్: సామాజికన్యాయం పాటిస్తూ బడుగు, బలహీన, అణగారినవర్గాల అభ్యున్నతే లక్ష్యంగా దేశంలో సంక్షేమ పాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అఖిల భారత బీసీ సమాఖ్య అధ్యక్షుడు, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య చెప్పారు. చంద్రబాబును నమ్మితే ప్రజలు మరోసారి తీవ్రంగా మోసపోతారని, ఇది చరిత్ర చెబుతున్న సత్యమని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు మళ్లీ బానిస బతుకులు తప్పవని ఆయన హెచ్చరించారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో జస్టిస్ ఈశ్వరయ్య సోమవారం మీడియాతో మాట్లాడుతూ '2014 ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో కూటమి కట్టిన చంద్రబాబు అనేక ఉచిత పథకాల హామీలు ఇచ్చి మోసంచేశారు. మళ్లీ నేడు అధికారం కోసం అదే బీజేపీ, జనసేనతో చంద్రబాబు జట్టు కట్టారు. అడ్డగోలు హామీలు, అసత్య ప్రచారంతో ప్రజలను మరోసారి మోసం చేసేందుకు కుట్రలు పన్నారు. ప్రస్తుత ఎన్నికలు పేదలకు, పెత్తందారులకు మధ్య జరుగుతున్నాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు కూటమి కల్పించే భ్రమలను నమ్మితే మళ్లీ బానిస బతుకులు తప్పవు. 2019లో అధికారంలోకి వచ్చిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో 99శాతం అమలుచేశారు. ప్రజలకు అత్యంత అవసరమైన విద్య, వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి సామాజికన్యాయం చేశారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూల్స్ స్థాయిలో అభివృద్ధి చేశారు. ఇంగ్లిష్ మీడియం అందుబాటులోకి తీసుకువచ్చి పేదల పిల్లలకు మెరుగైన విద్యావసతులు కల్పించారు. కరోనా సమయంలో దేశంలోనే ఏ రాష్ట్రంలో చేయనివిధంగా ప్రజలకు అండగా నిలిచి వారి ఆరోగ్య పరిరక్షణకు సీఎం జగన్ భరోసా కల్పించారు.' అని జస్టిస్ ఈశ్వరయ్య చెప్పారు.

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ఒక సాహసోపేత నిర్ణయం

'భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తీసుకురావడం ఒక సాహసోపేతమైన నిర్ణయం. దీనిపై దుష్ప్రచారం చేయడం దుర్మార్గం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు సమన్యాయం చేసిన సీఎం జగన్‌మోహన్ రెడ్డిపై కూటమి నేతలు తప్పుడు ప్రచారం చేస్తుంటే పచ్చపత్రికలు వారికి వంతపాడుతూ తప్పుడు రాతలతో ప్రజలను మభ్యపెడుతున్నాయి.' అని జస్టిస్ ఈశ్వరయ్య అన్నారు.

ఉత్తరాదిలో బీజేపీ హవా తగ్గడంతోనే దక్షిణాదిలో అడ్డగోలు పొత్తులు

'వెనుకబడిన వర్గాలను నమ్మించి పదేళ్లు అధికారంలో ఉన్న బీజేపీ ఆయా వర్గాలను నట్టేట ముంచి కార్పొరేట్లకు ఊడిగం చేస్తోంది. మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెడుతూ పబ్బంగడుపుతోంది. ముస్లిం రిజర్వేషన్లు రద్దు, రాజ్యాంగం మార్పు వంటి కుట్రలకు పాల్పడుతోంది. ప్రజాసంక్షేమాన్ని పూర్తిగా విస్మరించింది. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా అమ్మేస్తోంది. అందువల్లే ప్రస్తుతం ఉత్తర భారతదేశంలో బీజేపీ హవా తగ్గింది. దీంతో అధికారం కోసం దక్షిణ భారతదేశంలో అడ్డగోలుగా పొత్తులు పెట్టుకుంది. అధికారం కోసం పచ్చి అబద్ధాలతో మభ్యపెడుతున్న బీజేపీ, టీడీపీ, జనసేన విషయంలో రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీవర్గాలు చైతన్యంతో ఆలోచించి చిత్తుగా ఓడించాలి. సామాజికన్యాయం చేసే జగన్ ప్రభుత్వానికి అండగా నిలిచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు మరింత అభివృద్ధి పథంలో పయనించాలి.' అని జస్టిస్ ఈశ్వరయ్య అన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ అధ్యయన కమిటీ జాతీయ మాజీ చైర్మన్ కృష్ణయ్య, సీనియర్ న్యాయవాది వందాడి వెంకటేశ్వర్లు, రాయచోటి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ శశిరేఖ, వివిధ సంఘాల నాయకులు లక్ష్మీ వెంకటేష్, బుసగాని లక్ష్మయ్య, నాగరాజు, సదాశివ, వెంకటేష్ యాదవ్, మాసమయ్య పాల్గొన్నారు.

ఏలూరు వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థిపై టీడీపీ కార్యకర్తల దాడి

కారు అద్దాలు ధ్వంసం • అసభ్యపదజాలంతో దూషణలు

లింగపాలెం: వైఎస్సార్‌సీపీ ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌పై టీడీపీ కార్యకర్తలు దాడిచేశారు. కర్రలు, రాళ్లతో కొట్టి కారు అద్దాలు ధ్వంసం చేశారు. అసభ్య పదజాలంతో దూషించారు. సునీల్‌కుమార్ జంగారెడ్డిగూడెంలో ఎన్నికల ప్రచారం ముగించుకొని ఆదివారం రాత్రి 9.30 గంటల సమయంలో నూజివీడు నియోజకవర్గంలోని ముసునూరు మండలానికి వెళుతున్నారు. మార్గంమధ్యలో లింగపాలెం మండలం రంగాపురంలో ప్రధాన రహదారిపై టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పుట్టా మహేష్, సొంగా రోషన్ ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. అదేమార్గంలో వచ్చిన వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి సునీల్‌కుమార్ వాహనాలకు టీడీపీ కార్యకర్తలు దారి ఇవ్వకుండా అడ్డుకున్నారు. రోడ్డుపై టీడీపీ జెండాలు ఊపుకుంటూ కార్లకు దారి ఇవ్వకుండా రెచ్చిపోయి అసభ్యపదజాలంతో దూషణలకు దిగారు. కొందరు మరింత బరితెగించి సునీల్‌కుమార్ కారుపై కర్రలు, రాళ్లతో దాడిచేసి అద్దాలు పగులగొట్టారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు ఎంత రచ్చచేసినా సునీల్‌కుమార్ సంయమనంతో వ్యవహరించారు. ఎవరినీ ఏమీ అనకుండా చాలా సమయం వరకు ఓపికతో వేచి ఉండి తన కార్ల కాన్వాయ్‌ని నెమ్మదిగా టీడీపీ కార్యకర్తల నుంచి తప్పుకొని అక్కడినుంచి వెళ్లిపోయారు.



రంగాపురంలో సునీల్ కుమార్ యాదవ్ కారు అద్దాలు పగులగొట్టిన టీడీపీ కార్యకర్తలు

వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై టీడీపీ అల్లరిమూకల దాడి

తవణంపల్లె (చిత్తూరు జిల్లా): తెల్లగుండ్లపల్లెలో టీడీపీకి చెందిన రౌడీ మూకలు ఆదివారం రాత్రి 11 గంటలకు వైఎస్సార్‌సీపీ కార్యకర్త రమేష్‌నాయుడు ఇంటిపై దాడి చేశారు. ఇంటిలోని రమేష్‌నాయుడు, అక్క, భార్య, కుమార్తెపై దాడి చేసి పిడిగుద్దులు గుద్దారు. రమేష్‌నాయుడు గట్టిగా కేకలు వేయడంతో అదే గ్రామంలో దగ్గరలో ఉన్న కృష్ణమూర్తి యాదవ్ మరో ముగ్గురితో కలసి రమేష్‌నాయుడు ఇంటికి చేరుకున్నారు. అయినా రమేష్‌నాయుడుపై కర్రలతో దాడి చేస్తుండగా అడ్డువచ్చిన కృష్ణమూర్తియాదవ్‌ను తీవ్రంగా గాయపరిచారు. తవణంపల్లె ఎస్ఐ సుధాకర్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకోగా టీడీపీ రౌడీలు పారిపోయారు. టీడీపీ మూకల మూకుమ్మడి దాడిలో గాయపడిన కృష్ణమూర్తియాదవ్‌ను చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. హాస్పిటల్ దగ్గర మండలంలోని పట్నంకు చెందిన నిరంజన్‌రెడ్డి గడ్డంపై టీడీపీ మూకలు రాయితో గుద్దడంతో బలమైన గాయం అయ్యింది. ప్రస్తుతం నిరంజన్‌రెడ్డి, కృష్ణమూర్తియాదవ్ చిత్తూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్సపొందుతున్నారు.



ఆస్పత్రిలో నిరంజన్‌రెడ్డి, కృష్ణమూర్తియాదవ్

చంద్రబాబు కిరాతకుడు

- తెలుగు అకాడమీ చైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి
- బాబుతో కలిసి పవన్ పార్టీని నాశనం చేసుకున్నారు



పిఠాపురం: రాజకీయ భిక్ష పెట్టిన సొంత మామనే మట్టుబెట్టిన కిరాతకుడు చంద్రబాబని తెలుగు అకాడమీ చైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి నిప్పులు చెరిగారు. చంద్రబాబు పచ్చి అబద్ధాలకోరు, విలువలు లేని వ్యక్తి అని ధ్వజమెత్తారు. ప్రజలంతా ఆయనకు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాకినాడ జిల్లా పిఠాపురంలో సోమవారం లక్ష్మీపార్వతి మీడియాతో మాట్లాడారు. ఎలాంటి మానవత్వం లేని చంద్రబాబు తన కుమారుడిని కూడా తనకులాగానే తయారుచేసుకున్నారన్నారు. విలువలున్న చిరంజీవి కుటుంబం నుంచి వచ్చిన పవన్ కళ్యాణ్.. చంద్రబాబుతో జత కలిసి విలువలు లేని వ్యక్తిగా మిగిలారని విమర్శించారు. పార్టీని నిలబెట్టుకుంటే కాపులంతా పవన్‌కు మద్దతుగా నిలిచేవారన్నారు. కానీ దుర్మార్గుడైన చంద్రబాబుతో కలిసి తన పార్టీని నాశనం చేసుకున్నారన్నారు. ఒకప్పుడు ఆయనను పవన్ తీవ్రంగా విమర్శించారని గుర్తు చేశారు. అంతటి దుర్మార్గుడు ఒక్కసారిగా ఎలా మంచి వాడయ్యాడో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. హైదరాబాద్ నుంచి స్పెషల్ ఫ్లైట్లు, హెలికాప్టర్లలో తిరిగి భోగాలు అనుభవించే పవన్.. ఎలా అందుబాటులో ఉంటారో పిఠాపురం ప్రజలే తెలుసుకోవాలని కోరారు. ఎవరికైనా కష్టం వస్తే తానున్నానని ముందుకు వచ్చే వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వంగా గీతను గెలిపించుకోవాలన్నారు. ఇప్పటికైనా పవన్ సొంత నిర్ణయాలు తీసుకోవాలని హితవు పలికారు.

పింఛన్ నగదు కోసం వెళ్తూ వృద్ధురాలు దుర్మరణం

కృష్ణాజిల్లా గన్నవరంలో ఘటన • ఇది టీడీపీ కుట్ర రాజకీయాల ఫలితమేనని విమర్శలు

గన్నవరం: టీడీపీ కుట్ర రాజకీయాలకు ఓ వృద్ధురాలు బలైంది. ప్రతి నెలా ఒకటో తేదీ గ్రామ వలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే వచ్చే పింఛను ఎన్నికల కమిషన్‌కు టీడీపీ మద్దతుదారుల ఫిర్యాదులతో రాకపోవడంతో పింఛను డబ్బుల కోసం బ్యాంకుకు వెళ్తూ రోడ్డు ప్రమాదానికి గురై అక్కడికక్కడే దుర్మరణం చెందిన ఘటన కృష్ణాజిల్లా గన్నవరంలో సోమవారం జరిగింది. పోలీసుల సమాచారం ప్రకారం.. గన్నవరం మండలంలోని గోపవరపుగూడెం గ్రామానికి చెందిన పలగాని నాగమ్మ(75) భర్తతో కలిసి కుమారుడు రాంబాబు వద్ద ఉంటున్నారు. బ్యాంక్ ఖాతాలో జమ అయిన ఈ నెల వృద్ధాప్య పింఛన్ డబ్బులు తీసుకునేందుకు ఉదయం ఆటోలో గన్నవరం బయలుదేరింది. స్థానిక ఉషోదయ సూపర్ మార్కెట్ వద్ద ఆటో దిగి రాయ్‌నగర్‌లోని ఎస్‌బీఐ బ్రాంచ్‌కు వెళ్లేందుకు జాతీయ రహదారి దాటుతున్న సమయంలో విజయవాడ నుంచి ఏలూరు వైపుగా వేగంగా వెళ్తున్న బైక్ ఢీకొట్టి ఆగకుండా వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నాగమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వృద్ధురాలి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గన్నవరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు ఆస్పత్రికి చేరుకుని నాగమ్మ మృతదేహాన్ని చూసి భోరున విలపించారు. ప్రతి నెలా ఇల్లు కదలకుండా హాయిగా ఇంటివద్దే పింఛన్ తీసుకుంటున్న నాగమ్మ టీడీపీ కుట్ర రాజకీయాలకు బలైపోయిందని పలువురు విమర్శించారు. వలంటీర్ల సేవలు అందుబాటులో ఉంటే ఈ ఘోరం జరిగేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు.





గన్నవరంలోని ఘటనా స్థలంలో నాగమ్మ మృతదేహం (ఇన్‌సెట్‌లో) నాగమ్మ(ఫైల్)



● పొలం రిజిస్ట్రేషన్‌కు రూ.25 వేల లంచం తీసుకుంటుండగా చిత్తూరు జిల్లా కుప్పం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ మోహన్, సబ్ రిజిస్ట్రార్ వెంకట సుబ్బయ్యను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
ANDHRA PRADESH MEDICAL SERVICES RECRUITMENT BOARD, MANGALAGIRI.
NOTIFICATION No.12 of 2024, Dated : 03-05-2024
Applications are invited from the eligible candidates for the post of Tutors on contract basis in five new Government Medical Colleges under Director of Medical Education. Eligibility criteria and other detailed guidelines are available on the website https://dme.ap.nic.in/ https:apmsrb.ap.gov.in/msrb/ Interested candidates are requested to submit their online application through https://dme.ap.nic.in from 04-05-2024 to 15-05-2024 upto 11.59 pm.
Sd/- Member Secretary, A.P.M.S.Recruitment Board, Mangalagiri.
DIPR RO No.3003PP/CL/ADVT/1/1/2021-22, Dt: 06/05/2024



రాంచీలోని మంత్రి ఆలంగీర్ పీఎస్ పనిమనిషి ఇంట్లో బయటపడిన నోట్ల కట్టలను లెక్కబెడుతున్న అధికారులు

మంత్రి పీఎస్ పనిమనిషి ఇంట్లో కోట్లు

- జార్ఖండ్ రాజధాని రాంచీలో ఈడీ సోదాల్లో గుర్తింపు
- ఇప్పటి వరకు తేలిన సొత్తు రూ.35.23 కోట్లు
- నోట్ల లెక్కింపు కొనసాగుతోందన్న అధికారులు
- తనకు సమాచారం లేదంటున్న మంత్రి ఆలంగీర్ ఆలం

రాంచీ: కాంగ్రెస్ నేత, జార్ఖండ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఆలంగీర్ ఆలం వ్యక్తిగత కార్యదర్శి(పీఎస్) పనిమనిషి ఇంట్లో బ్యాగుల కొద్దీ నోట్ల కట్టలు బయటపడటం సంచలనం రేపుతోంది. సోమవారం రాంచీలోని గడీఖానా చౌక్‌లోని పనిమనిషి జహంగీర్ ఆలం ఫ్లాట్‌లో సోదాలు జరిపిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను బయటపెట్టారు. మంత్రి ఆలం వ్యక్తిగత కార్యదర్శి సంజీవ్ లాల్ కూడా ఇదే ప్రాంతంలో నివసిస్తున్నారని చెబుతున్నారు. దాదాపుగా అన్నీ రూ.500 నోట్ల కట్టలు కాగా, కొన్ని ఆభరణాలు కూడా ఉన్నాయని అధికారులు తెలిపారు. సోమవారం రాత్రి వరకు 17 గంటలపాటు లెక్కించిన సొమ్ము రూ.35.23 కోట్లుగా తేలిందన్నారు. ఆరు యంత్రాలతో లెక్కింపు కొనసాగుతోందని చెప్పారు. మొత్తం ఆరు చోట్ల సోదాలు జరపగా మరో చోట రూ.3 కోట్ల నగదు బయటపడినట్లు ఈడీ వర్గాలు తెలిపాయి. ఎన్నికల వేళ చోటుచేసుకున్న ఈ పరిణామంపై కాంగ్రెస్‌కు చెందిన మంత్రి ఆలం స్పందిస్తూ.. ప్రభుత్వం నాకు సమకూర్చిన ప్రైవేట్ కార్యదర్శికి చెందిన ఇంట్లో సోదాలు జరుగుతున్నట్లు టీవీల్లో చూశానన్నారు. దీనిపై అధికారికంగా ఎటువంటి సమాచారం లేదని తెలిపారు. గత ఏడాది అరెస్ట్ చేసిన రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ రిటైర్డు చీఫ్ ఇంజినీర్ వీరేంద్రకుమార్ రామ్‌పై ఉన్న మనీ లాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగానే తాజాగా దాడులు జరిపినట్లు ఈడీ తెలిపింది. ఈ కేసులో రామ్‌కు చెందిన రూ.39 కోట్ల ఆస్తులను సైతం అటాచ్ చేసింది.



ఎన్నికల విచిత్రం

పశ్చిమబెంగాల్‌లోని బీర్భూమ్ జిల్లా సైంథియాలో సోమవారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ధంసా అనే డ్రమ్మును వాయిస్తున్న ముఖ్యమంత్రి మమత

మల్లికార్జున ఖర్గే 'ఇంట' గెలిచేనా..?'

- గుల్బర్గా నుంచి బరిలో అల్లుడు
- ఆయన విజయం ఖర్గేకు ప్రతిష్టాత్మకం

సాక్షి, న్యూఢిల్లీ: కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సొంత లోక్‌సభ స్థానం గుల్బర్గాలో బీజేపీ నుంచి మరోసారి గట్టి సవాలు ఎదురవుతుతోంది. కాంగ్రెస్ కంచుకోటగా పేరుగాంచిన గుల్బర్గాలో 2009, 2014ల్లో వరుసగా నెగ్గిన ఖర్గే 2019లో బీజేపీ అభ్యర్థి ఉమేశ్ జాదవ్ చేతిలో ఖర్గే ఓటమి చవిచూసి హ్యాట్రిక్‌కు దూరమయ్యారు. ఈసారి కాంగ్రెస్ నుంచి ఖర్గే అల్లుడు రాధాకృష్ణ దొడ్డమణిని బరిలో ఉన్నారు. బీజేపీ నుంచి మరోసారి ఉమేశ్ జాదవ్ పోటీ చేస్తున్నారు. కలబురిగికి చెందిన దొడ్డమణికి పలు విద్యాసంస్థలున్నాయి. ఇంతకాలం ఖర్గే ఎన్నికల ప్రచారం, వ్యూహరచన తదితరాల్లో తెర వెనక దన్నుగా ఉన్నారు. వైద్యుడైన ఉమేశ్ పూర్వాశ్రమంలో కాంగ్రెస్ నాయకుడే. 2013, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీదర్‌లోని చించోలి నుంచి కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా గెలిచారు. ఖర్గేతో విభేదాల కారణంగా 2019 లోక్‌సభ ఎన్నికల ముందు బీజేపీలో చేరారు. తన గురుతుల్యుడైన ఖర్గేపైనే గెలుపొందారు. గుల్బర్గాలోలో 65 శాతం కంటే ఎక్కువ గ్రామీణ ఓటర్లే. మొత్తమ్మీద 20 శాతం మంది ముస్లిం ఓటర్లు, 24 శాతానికి పైగా దళితులున్నారు. వీరి ఓట్లపై కాంగ్రెస్ నమ్మకం పెట్టుకుంది. గుల్బర్గా లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ కేవలం మూడుసార్లు మాత్రమే ఓడింది. బీజేపీ రెండుసార్లు మాత్రమే గెలిచింది. మూడో విడతలో భాగంగా మంగళవారం ఇక్కడ పోలింగ్ జరుగనుంది.

ఎన్‌డీఏకు 150 సీట్లూ కష్టమే

రాజ్యాంగాన్ని మేం రక్షిస్తుంటే వాళ్లు కూలదోసే కుట్రకు తెగించారు ● బీజేపీ కూటమిపై రాహుల్ గాంధీ నిప్పులు

అలీరాజ్‌పూర్/ఖర్‌గోన్: బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమి ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో కనీసం 150 స్థానాలను కూడా గెల్చుకోదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకే కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో పోరాడుతుంటే కమలంపార్టీ, ఆర్‌ఎస్‌ఎస్‌లు రాజ్యాంగాన్ని మార్చేందుకు కంకణం కట్టుకున్నాయని రాహుల్ ఆరోపించారు. సోమవారం మధ్యప్రదేశ్‌లోని అలీరాజ్‌పూర్ జిల్లాలోని జోబాట్, సేగోన్ పట్టణాల్లో రాహుల్ ఎన్నికల ప్రచారంచేశారు. రాత్లాం-ఝబువా, ఖర్‌గోన్ లోక్‌సభ నియోజకవర్గాల అభ్యర్థుల తరపున ఎన్నికల ర్యాలీల్లో ప్రసంగించారు.

హక్కుల్ని లాగేద్దామని మోదీ ఆశపడుతున్నారు

''కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుతీరాక ప్రజా ప్రయోజనాల కోసం 50 రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేస్తుంది. కులగణన అనేది ప్రజల జీవన స్థితిగతులపై వాస్తవ గణాంకాలను అందిస్తుంది, దీంతో దేశంలో రాజకీయ గతే మారిపోతుంది. రాజ్యాంగాన్ని మార్చేస్తామని బీజేపీ నేతలు ఇప్పటికే ప్రకటించేశారు. ఈసారి 400 ఖాయం అని బడాయిలుపోతున్నారుగానీ కనీసం వారికి 150 సీట్లుకూడా రావు. రాజ్యాంగాన్ని పరిరక్షించేది విపక్షాల 'ఇండియా' కూటమి మాత్రమే. రాజ్యాంగంలో ఉంది కాబట్టే గిరిజనులు, దళితులు, ఓబీసీలు లబ్ధిపొందగల్గుతున్నారు. జలం, జమీన్(భూమి), జంగల్(అడవి)పై గిరిజనులకు హక్కులున్నాయి. ప్రజల హక్కులను లాగేసుకోవాలని ప్రధాని మోదీ ఆశపడుతున్నారు. ఆ ఆశలు నెరవేరకుండా మేం అడ్డుకుంటాం'' అని రాహుల్ అన్నారు.



మేం చేయబోయే విప్లవాత్మకమైన పని ఇదే

''వాళ్లు ఇప్పుడున్న రిజర్వేషన్లను లాక్కోవడం సంగతి పక్కనబెట్టండి. మేం ఆ రిజర్వేషన్లను 50 శాతం దాటేలా చేస్తాం. కోర్టులు రిజర్వేషన్ల పరిమితిని 50 శాతం దగ్గరే నిలిపేశాయి. భూమి, అడవికి తొలి యజమానులైన మిమ్మల్ని ఆదివాసీలుగా మేం గుర్తిస్తున్నాం. బీజేపీ వాళ్లు మిమ్మల్ని వనవాసీలంటున్నారు. మీ హక్కుల పరిరక్షణ కోసమే అటవీ హక్కుల చట్టం, పేసా చట్టాలు అమల్లో ఉన్నాయి. మీ అందరికీ చేకూరిన లబ్ధిని మీకు దూరం చేయాలని వారు కుట్ర పన్నారు. విపక్షాల కూటమికి ఓటేసి అధికారం కట్టబెడితే కులగణన చేసి గిరిజనులు, దళితులు, ఓబీసీలు, జనరల్ కేటగిరీ పేదల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుస్తాం. మేం చేయబోయే విప్లవాత్మకమైన పని ఇదే. ఏటా 2 కోట్ల ఉద్యోగాలిస్తామని మోదీ అబద్ధాలు చెప్పారు. మేం కోట్లాది మంది పేదలను లఖ్‌పతిలుగా మారుస్తాం'' అని చెప్పారు.

పాతికమందికే అన్నీ ఇచ్చే కుట్ర

''రాజ్యాంగం, రిజర్వేషన్లు, గిరిజనుల అటవీభూములు, ప్రభుత్వరంగాన్ని కాపాడేందుకు మేం కష్టపడుతుంటే వీటిపై సర్వాధికారాన్ని అదానీ సహా ఓ పాతికమంది కుబేరులకు ధారాదత్తం చేద్దామని మోదీ ఆశపడుతున్నారు. మేం ఆ పని జరగనివ్వం'' అని ప్రకటించారు.

ఉపాధి కూలీ వేతనం రూ.400కు పెంచుతాం

''మహాలక్ష్మీ యోజన ద్వారా పేద మహిళల ఖాతాలో ఏటా రూ.1 లక్ష జమచేసి పేదరికం నుంచి బయటపడేస్తాం. పథకంలో భాగంగా మహిళకు నెలకు రూ.8,500 అందుతాయి. మేం గెలిస్తే రైతుల పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తాం. అందుకోసం చట్టం తెస్తాం. మా ప్రభుత్వం ఏర్పడ్డాక వీలైనంత త్వరగా రైతుల రుణాలను మాఫీచేస్తాం. గత 45 ఏళ్ల గరిష్ట స్థాయికి నిరుద్యోగిత పెరిగింది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రోజువారీ వేతనంను రూ.250 నుంచి రూ.400కు పెంచుతాం. పెహ్లీ నౌకరీ పక్కా పథకం కింద యువతకు కంపెనీల్లో అప్రెంటిస్‌షిప్ కింద ఏటా రూ.1లక్ష జమచేస్తాం. తర్వాత ఉద్యోగాలిస్తాం'' అని హామీ ఇచ్చారు.

ఎలక్షన్ బీట్

గెలిచేందుకు బీజేపీ అబద్ధాల బ్లూప్రింట్

పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ వ్యాఖ్యలు

సైంథియా: లోక్‌సభ ఎన్నికల్లో విజయం కోసం బీజేపీ అబద్ధాల బ్లూప్రింట్ తయారు చేసుకుందని పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. బీర్భూమ్ జిల్లా సైంథియాలో సోమవారం ఆమె టీఎంసీ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రసంగించారు. దేశం మొత్తాన్ని దోచుకుంటున్న బీజేపీ అత్యున్నత నేతలిద్దరు ఆ పాపాలను దాచిపెట్టేందుకు బెంగాల్‌పై ఆరోపణలు చేస్తున్నారన్నారు. అల్లర్లకు కుట్రదారైన ప్రధానికి మీరు ఓటేస్తారా?అని ప్రజలను ఆమె ప్రశ్నించారు. సందేశ్‌ఖాలిపై బీజేపీ అసత్యాలను ప్రచారం చేస్తోందన్నారు. డబ్బులు వెదజల్లి బెంగాల్‌లోని కోట్లాదిమంది తల్లులు, సోదరీమణులకు అగౌరవం, అమర్యాదను ఆ పార్టీ అంటగడుతోందని ఆరోపించారు. డబ్బు కంటే ఆత్మగౌరవమే మహిళలకు ముఖ్యమన్న విషయం బీజేపీకి తెలియదని ఆమె వ్యాఖ్యానించారు. బెంగాల్‌లోని పేదలకు చెందాల్సిన నిధులను ఆపేసి, ప్రింట్, డిజిటల్ మీడియాలో ప్రచారానికి మోదీ ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తోందని మండిపడ్డారు.

బీజేపీకి మహిళలే బుద్ధి చెబుతారు

న్యూఢిల్లీ: కర్ణాటకలో జేడీఎస్ నేత ప్రజ్వల్ రేవణ్ణపై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో బీజేపీపై కాంగ్రెస్ పార్టీ మరోసారి విరుచుకుపడింది. మహిళలపై నేరాలకు పాల్పడేవారికి మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగానే ఉంటోందని, ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి మహిళలు బుద్ధి చెప్పడం ఖాయమని పేర్కొంది. బేటీ బచావో, బేటీ పఢావో వంటి వాగ్దానాలను ఇస్తున్న బీజేపీ అసలు స్వరూపం ప్రజలకు తెలిసిపోయిందని అఖిల బారత మహిళా కాంగ్రెస్ చీఫ్ నెట్టా డిసౌజా సోమవారం మీడియాతో అన్నారు. వేధింపుల బాధితులైన మహిళా రెజ్లర్లు సహా ఏ ఒక్కరికీ ప్రధాని న్యాయం చేకూర్చే ప్రయత్నం చేయలేదని అన్నారు. 'ప్రజ్వల రేవణ్ణ అఘాయిత్యాలు బయటపడటంతో దేశంలోని మహిళలంతా ఆగ్రహంతో ఉన్నారు. వేరెవరైనా ఇవే నేరాలకు పాల్పడితే ప్రధాని మోదీ దేశమంతటా ప్రచారం చేసి ఉండేవారు. సొంత వ్యక్తి కావడంతో ప్రధాని వైఖరేమిటో తేటతెల్లమైంది'అని ఆమె వ్యాఖ్యానించారు.

శ్రీకళా రెడ్డి టికెట్ క్యాన్సిల్

జౌన్‌పూర్: ఉత్తరప్రదేశ్‌లోని జౌన్‌పూర్ నియోజకవర్గం నుంచి బహుజన్ సమాజ్‌పార్టీ తమ అభ్యర్థిని మార్చింది. శ్రీకళా రెడ్డి బదులుగా సిట్టింగ్ ఎంపీ శ్యామ్‌సింగ్ యాదవ్‌కు టికెటిచ్చింది. శ్రీకళా రెడ్డి తెలంగాణకు చెందిన వారు. మాజీ ఎంపీ ధనంజయ్ సింగ్‌ను పెళ్లాడారు. జౌన్‌పూర్ జెడ్పీ ఛైర్‌పర్సన్‌గా ఉన్న శ్రీకళా రెడ్డిని లోక్‌సభ బరిలోకి దింపుతున్నట్లు బీఎస్పీ ఏప్రిల్ 16న ప్రకటించింది. తాజాగా సోమవారం ఆమె అభ్యర్థిత్వాన్ని మార్చి శ్యామ్‌సింగ్ యాదవ్ బీఎస్పీ తరపున పోటీలో ఉంటారని ప్రకటించింది. దీనిపై ధనంజయ్ సింగ్ స్పందిస్తూ ' నా భార్య ఎంతో క్షోభ పడుతున్నారు. నన్ను అవమానించడానికే ఈ నిర్ణయం తీసుకున్నారని' ఆరోపించారు. శ్రీకళా రెడ్డి స్వయంగా టికెట్‌ను తిరిగి ఇచ్చేశారనే వార్తలు పూర్తిగా నిరాధారమని కొట్టిపారేశారు. ఒక కేసులో ఏడేళ్ల జైలు శిక్ష పడ్డ ధనంజయ్ సింగ్‌కు ఏప్రిల్ 27న అలహాబాద్ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. మరోవైపు శ్యామ్‌సింగ్ యాదవ్ మాట్లాడుతూ బీఎస్పీ అధినేత్రి మాయావతి తనను పిలిచి జౌన్‌పూర్ నుంచి పోటీచేయాలని కోరారని అన్నారు. ఈ నియోజకవర్గానికి మే 25న ఎన్నిక జరగనుంది.

ఫేక్ కంటెంట్‌ను మూడు గంటల్లో తొలగించండి: ఈసీ

న్యూఢిల్లీ: ఫేక్ కంటెంట్ ఉందని రాజకీయ పార్టీల దృష్టికి వచ్చిన వెంటనే.. మూడు గంటల్లోగా తమ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్స్ నుంచి సదరు కంటెంట్‌ను తొలగించాలని ఎన్నికల కమిషన్ సోమవారం రాజకీయ పార్టీలకు ఆదేశాలు జారీచేసింది. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా, నైతికంగా వాడాలని సూచిస్తూ... ఒకరిని అనుకరించకూడదని, మహిళలను కించపరిచేలా ఉన్న కంటెంట్‌ను పోస్ట్ చేయకూడదని, డీప్‌ఫేక్ వీడియోలను ప్రచారంలో పెట్టకూడదని నిర్దేశించింది. డీప్‌ఫేక్ ఆడియోలు, వీడియోలు ఉన్నట్లు పార్టీ దృష్టికి వచ్చిన వెంటనే మూడుగంటల్లో వాటిని తొలగించాలని, అందుకు బాధ్యులైన తమ పార్టీ వ్యక్తులను హెచ్చరించాలని సూచించింది. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ను దుర్వినియోగం చేస్తూ డీప్‌ఫేక్ వీడియోలను ప్రచారంలో పెట్టవద్దని, సోషల్ మీడియా ద్వారా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయవద్దని ఈసీ రాజకీయ పార్టీలను కోరింది.

ఆప్‌కు ఖలిస్తానీ నిధులు..

కేజ్రీవాల్‌పై ఎన్ఐఏ విచారణకు ఢిల్లీ ఎల్జీ సిఫారసు

న్యూఢిల్లీ: ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ 'సిఖ్స్ ఫర్ జస్టిస్'అనే నిషేధిత ఉగ్ర సంస్థ నుంచి పార్టీ నిధులు అందుకున్నారన్న ఆరోపణలపై ఎన్ఐఏ (జాతీయ దర్యాప్తు సంస్థ)తో దర్యాప్తు జరిపించాలని లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్జీ) వీకే సక్సేనా కేంద్రానికి సిఫారసు చేశారు. దేవేంద్ర పాల్ భుల్లార్ అనే వ్యక్తిని జైలు నుంచి విడుదలయ్యేలా చేసేందుకు కేజ్రీవాల్ సారథ్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీకి ఖలిస్తానీ గ్రూపుల నుంచి 1.6 కోట్ల అమెరికన్ డాలర్ల నిధులు అందినట్లు తనకు ఫిర్యాదు అందిందని ఎల్జీ కేంద్ర హోం శాఖకు లేఖ రాశారని 'రాజ్ నివాస్'సోమవారం వెల్లడించింది. 2014–2022 మధ్య ఖలిస్తానీ గ్రూపులు కేజ్రీవాల్ సారథ్యంలోని ఆప్ పార్టీకి 1.6 కోట్ల డాలర్ల నిధులిచ్చినట్లు ఖలిస్తానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ పేర్కొన్నట్లుగా కూడా ఫిర్యాదులో ఉందని తెలిపింది. 2014లో అమెరికా పర్యటన సమయంలో కేజ్రీవాల్ ఖలిస్తానీ నేతలతో రహస్య సమావేశం జరిపినట్లు కూడా ఆరోపణలున్నాయని ఎల్జీ తెలిపారని వెల్లడించింది.



అస్సాంలో ఈవీఎంలతో వెళ్తున్న ఎన్నికల సిబ్బంది

నేడే మూడో దశ పోలింగ్

11 రాష్ట్రాల్లో 93 స్థానాలు

జనరల్ 72 | ఎస్టీ 11 | ఎస్సీ 10

ఓటర్లు 17.24 కోట్లు | పురుషులు 8.85 కోట్లు | మహిళలు 8.39 కోట్లు

అహ్మదాబాద్/బెంగళూరు: పరస్పర వివాదాస్పద ఆరోపణలు, ఈసీకి ఫిర్యాదులతో రాజకీయ పార్టీలు పెంచిన ప్రచారవేడి చల్లారాక నేడు కేంద్ర ఎన్నికల సంఘం మూడో దశ పోలింగ్‌కు సిద్ధమైంది. 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 93 లోక్‌సభ స్థానాల్లో పోలింగ్ ఏర్పాట్లు పూర్తిచేసింది. ఈ దశతో గుజరాత్, కర్ణాటక, మధ్యప్రదేశ్‌లోని అన్ని స్థానాలకూ పోలింగ్ పూర్తి కానుంది. ఈ రాష్ట్రాల్లో 2019 ఎన్నికల్లో బీజేపీ హవా కొనసాగిన విషయం తెల్సిందే. ఈసారి మూడో దశలో 120 మంది మహిళలుసహా 1,300కు పైగా అభ్యర్థులు పోటీపడు తున్నారు.

రాష్ట్రం	సీట్లు
గుజరాత్	25
కర్ణాటక	14
మహారాష్ట్ర	11
ఉత్తరప్రదేశ్	10
మధ్యప్రదేశ్	9
ఛత్తీస్‌గఢ్	7
బిహార్	5
అస్సాం	4
బెంగాల్	4
గోవా	2
దాద్రానగర్, హవేలీ, డయ్యూడామన్	2

బరిలో అగ్రనేతలు, ప్రముఖులు

కేంద్రమంత్రులు అమిత్ షా(గాంధీనగర్), జ్యోతిరాదిత్య సింధియా(గుణ), మన్‌సుఖ్ మాండవీయ(పోర్‌బందర్), పురుషోత్తం రూపాలా(రాజ్‌కోట్), ప్రహ్లాద్ జోషి (ధార్వాడ్), ఎస్పీ సింగ్ బఘేల్(ఆగ్రా), మధ్యప్రదేశ్ మాజీ సీఎంలు శివరాజ్‌సింగ్ చౌహాన్(విదిశ), దిగ్విజయ్‌సింగ్(రాజ్‌గఢ్), ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ భార్య డింపుల్, కర్ణాటక మాజీ సీఎం బసవరాజ్ బొమ్మై (హవేరీ), బారామతిలో వదినా, మరదళ్లు సునేత్రా పవార్, సుప్రియా సూలే తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.

283 చోట్ల పోలింగ్ పూర్తి

ఇప్పటికే గుజరాత్‌లోని సూరత్ నియోజక వర్గంలో బీజేపీ ఏకగ్రీవంగా గెల్చింది. గతంలో వాయిదాపడిన బైతుల్ నియోజకవర్గంలో ఈరోజే పోలింగ్ నిర్వహిస్తు న్నారు. మూడోదశలో 11 కోట్లకుపైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పశ్చిమబెంగాల్‌లో ఈరోజు పోలింగ్ ఉన్న నాలుగు స్థానాల్లోనూ ముస్లిం ఓటర్లే అత్యధికంగా ఉన్నారు. కర్ణాటకలో ఈరోజు పోలింగ్ ఉన్న 14 స్థానాలనూ 2019 ఎన్నికల్లో బీజేపీ క్లీన్‌స్వీప్ చేసింది. మూడో దశ ముగిస్తే మొత్తం 543 స్థానాలకుగాను ఇప్పటిదాకా పోలింగ్ పూర్తయిన స్థానాల సంఖ్య 283కి చేరుకుంటుంది. నాలుగో దశ మే 13న, ఐదో దశ మే 20న, ఆరో దశ మే 25న, ఏడో దశ జూన్ ఒకటో తేదీన నిర్వహిస్తారు. అన్ని స్థానాలకు ఓట్ల లెక్కింపును జూన్ 4న చేపడతారు.

బీజేడీ సర్కార్.. జూన్ 4తో సమాప్తం

ఒడిశాలో తొలి ఎన్నికల సభలో ప్రధాని మోదీ

బరంపూర్/నబారంగ్‌పూర్: ఒడిశా శాసనసభ ఎన్నికల ఫలితాలు వెలువడే జూన్ 4వ తేదీన రాష్ట్రంలో బిజూజనతాదళ్ (బీజేడీ) ప్రభుత్వం అంతర్ధానమవుతుందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల హడావిడి మొదలయ్యాక మొదటిసారిగా ప్రధాని మోదీ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం చేశారు. దేశంలోనే అగ్రరాష్ట్రంగా ఒడిశాను తీర్చిదిద్దే సదవకాశాన్ని బీజేపీకి ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తిచేశారు. ఒరియా భాష, సంస్కృతులను అర్థంచేసుకునే ముఖ్యమంత్రే రాష్ట్రానికి అవసరమని బీజేడీ చీఫ్, సీఎం నవీన్ పట్నాయక్‌పై మోదీ విమర్శలు గుప్పించారు. పట్నాయక్‌కు ఒరియా భాషపై పట్టులేదని ఓ అపవాదు ఉంది. గిరిజనుల జనాభా ఎక్కువగా ఉండే నబారంగ్‌పూర్, బరంపూర్‌లలో సోమవారం ఎన్నికల ర్యాలీల్లో మోదీ ప్రసంగించారు.



ఎన్నికలయ్యాక డబుల్ ఇంజన్ సర్కార్

''మోదీ నాయకత్వంలో పదేళ్ల అభివృద్ధిని మీరు కళ్లారాచూశారు. గత ప్రభుత్వాలతో పోలిస్తే మోదీ ప్రభుత్వం గిరిజనులకు కేటాయింపులను ఐదు రెట్లు పెంచింది. గిరిజన ప్రాంతాల్లో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్లను 400కు పెంచాం. ఒక్క నా మంత్రిత్వశాఖలోనే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ ఉద్యోగులు 7 శాతం దాకా ఉన్నారు. బీజేడీ సర్కార్ కేంద్ర ఆయుష్మాన్ భారత్ యోజన పథకాన్ని రాష్ట్రంలో అమలుచేయని కారణంగా ఇక్కడి ప్రజలు ఆ పథక ప్రయోజనాలకు దూరమయ్యారు. జల్‌జీవన్ మిషన్ కింద ఒడిశాకు రూ.10,000 కోట్లు ఇచ్చాం. కానీ పట్నాయక్ సర్కార్ వాటిని సద్వినియోగం చేయలేదు'' అని ఆరోపించారు.

మాకు ఐదేళ్లు ఇవ్వండి

'' రాష్ట్రాన్ని పాలించే అవకాశాన్ని మీరు కాంగ్రెస్‌కు 50 ఏళ్లు ఇచ్చారు. బీజేడీకి 25 సంవత్సరాలు ఇచ్చారు. బీజేపీకి కేవలం ఐదు సంవత్సరాలు ఇచ్చి చూడండి. దేశంలోనే నంబర్‌వన్ రాష్ట్రంగా ఒడిశాను తీర్చిదిద్ది చూపిస్తాం'' అని అన్నారు.

కాల్పుల విరమణకు హమాస్ ఓకే!

జెరూసలెం: ఈజిప్టు- ఖతార్ ప్రతిపాదించిన యుద్ధ విరమణ ప్రతిపాదనను తాము ఆమోదించామని హమాస్ సోమవారం ప్రకటించింది. గాజాలో ఏడు నెలలుగా హమాస్–ఇజ్రాయెల్‌ల మధ్య యుద్ధం కొనసాగుతున్న విషయం తెలిసిందే. తమ అగ్రనేత ఇస్మాయిల్ హనియే కాల్పుల విరమణకు తాము అంగీకరిస్తున్నామనే విషయాన్ని ఖతారు ప్రధాని, ఈజిప్టు ఇంటలిజెన్స్ మినిస్టర్‌లకు తెలియజేశారని హమాస్ ఒక ప్రకటనలో తెలిపింది. పూర్తి యుద్ధ విరమణ, గాజా నుంచి ఇజ్రాయెల్ సైన్యం వెనక్కి మళ్లడం లాంటివి ఈ శాంతి ప్రతిపాదనలో ఉన్నాయో, లేదోననే విషయంపై స్పష్టత లేదు. లక్ష మంది పాలస్తీనియన్లు రఫా నగరం నుంచి వెళ్లిపోవాలని ఇజ్రాయెల్ హుకుం జారీచేసిన కొద్ది గంటల్లోనే హమాస్ ప్రకటన వెలువడటం గమనార్హం. హమాస్ నుంచి ఈ ప్రకటన వెలువడగానే రఫాలోని శిబిరాల్లో తలదాచుకుంటున్న పాలస్తీనియన్లు ఆనందోత్సాహాన్ని వెలిబుచ్చారు. రఫాపై ఇజ్రాయెల్ దాడి ముప్పు తప్పినట్లేనని వారు భావిస్తున్నారు. అయితే హమాస్ ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు ఇజ్రాయెల్ తెలిపింది.

కర్కరే మృతిపై దర్యాప్తు జరపాలి

శశిథరూర్ డిమాండ్

న్యూఢిల్లీ: మహారాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారి హేమంత్ కర్కరే మృతిపై సమగ్ర దర్యాప్తు జరపాలని కాంగ్రెస్ నేత శశిథరూర్ డిమాండ్‌చేశారు. పాక్ ఉగ్రవాది అజ్మల్ కసబ్ షూట్ చేయడం వల్ల యాంటీ టెర్రరిజం స్క్వాడ్ చీఫ్ కర్కరే చనిపోలేదని, ఆర్‌ఆర్‌ఎస్ భావజాలమున్న ఒక పోలీస్ అధికారి బుల్లెట్ తగలడం వల్లే కర్కరే మరణించారని మహారాష్ట్ర కాంగ్రెస్ నేత విజయ్ వడెట్టివార్ ఆరోపించడంతో శశిథరూర్ సోమవారం స్పందించారు. '' ఇది నిజంగా తీవ్రమైన అంశం. విజయ్ ఆరోపణల్లో నిజం ఉందని నేను అనట్లేను. కానీ దర్యాప్తు చేస్తే నిజాలు బయటికొస్తాయి. 2008 ముంబై దాడుల ఘటన రాత్రి అసలేం జరిగిందనేది యావత్ భారతానికి తెలియాలి. మాజీ పోలీస్ ఐజీ ముష్రిఫ్ రాసిన పుస్తకంలోని అంశాలనే విపక్షనేత విజయ్ ప్రస్తావించారు. కసబ్ షూట్‌చేసిన గన్‌లోని బుల్లెట్‌తో కర్కరే శరీరంలోని బుల్లెట్ సరిపోలలేదని పుస్తకంలో రాశారు. శరీరంలోని బుల్లెట్ పోలీస్ రివాల్వర్‌లో వాడేదానిలా ఉందని పేర్కొన్నారు. అందుకే కర్కరే మృతిపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి'' అని థరూర్‌డిమాండ్ చేశారు. బీజేపీ అభ్యర్థిగా బరిలో దిగిన మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉజ్వల్ నికమ్ మీదా థరూర్ ఆరోపణలు గుప్పించారు. ''నాడు కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు కసబ్‌కు జైలులో బిర్యానీ పెట్టారని నికమ్ చెప్పారు. అది అబద్ధమని తేలింది. ఇప్పుడు బీజేపీ తరపున బరిలో దిగడం చూస్తుంటే ఆనాడే ఆయన తన పక్షపాత వైఖరిని బయటపెట్టినట్లు తెలుస్తోంది. ముంబై దాడుల కేసులో మాత్రమే ఈయన ఇలా పక్షపాతంగా వ్యవహరించారా లేదంటే ఇతరకేసుల్లోనూ ఇలాగే చేశారా అనే సందేహాలు తలెత్తుతున్నాయి'' అని అన్నారు. మరోవైపు కర్కరేపై ఆర్‌ఎస్‌ఎస్ రగిలిపోయేదని శివసేన(యూబీటీ) నేత సంజయ్ రౌత్ ఆరోపించారు. మాలేగావ్ పేలుడు కేసులో ఆర్‌ఎస్‌ఎస్‌తో సంబంధాలున్న సాధ్వీ ప్రజ్ఞా ఠాకూర్, కల్నల్ పురోహిత్‌లను కర్కరే పోలీస్ టీం అరెస్ట్‌చేయడంతో ఆయనపై ఆర్‌ఎస్‌ఎస్ ద్వేషం పెంచుకుందని రౌత్ అన్నారు.



ఈసారి ఉల్లంఘిస్తే జైలే: ట్రంప్‌కు కోర్టు హెచ్చరిక

న్యూయార్క్: నీలిచిత్రాల తార స్టార్మీ డేనియల్‌తో సంబంధం విషయం బయటకు పొక్కకుండా ఉండేందుకు ఆమెకు తన లాయర్ ద్వారా అనైతిక మార్గంలో నగదు పంపించిన(హష్ మనీ) కేసులో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ కోర్టు ఆగ్రహానికి గురయ్యారు. జడ్జీలు, సాక్షులపై వ్యాఖ్యానాలు చేయొద్దని, సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టొద్దన్న గ్యాగ్ ఉత్తర్వులను మళ్లీ ఉల్లంఘించినందుకు 1,000 డాలర్ల జరిమానాను న్యాయస్థానం విధించింది. మరోసారి ఉల్లంఘిస్తే జైల్లో పడేస్తామని సోమవారం జడ్జి జువాన్ ఎం.మెర్చాన్ హెచ్చరించారు. ఇప్పటికే తొమ్మిదిసార్లు ఉల్లంఘించినందుకు గత వారమే ట్రంప్‌నకు 9,000 డాలర్ల జరిమానా విధించడం విదితమే.

16 స్కూళ్లకు బాంబు బెదిరింపు

అహ్మదాబాద్: లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న వేళ గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లోని 16 వరకు స్కూళ్లను బాంబులతో పేల్చేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి. దీంతో, అధికార యంత్రాంగం హుటాహుటిన బాంబు డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో పాటు క్రైం బ్రాంచి పోలీసు బృందాలను రంగంలోకి దించింది. పూర్తి స్థాయిలో సోదాలు చేపట్టింది. ఎక్కడా ఎటువంటి అనుమానాస్పద వస్తువులు, పేలుడు పదార్థాలు వంటివి కనిపించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

సెమీ క్రయోజనిక్ ఇంజిన్ పరీక్ష సక్సెస్

సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా): భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఎల్‌వీఎం3 లాంటి భారీ ప్రయోగ వాహనాల్లో పంపించే పేలోడ్ సామర్థ్యాన్ని పెంచుకోవడానికి, భవిష్యత్తు ప్రయోగ వాహనాల కోసం ఎల్‌ఓఎక్స్ కిరోసిన్ ప్రపొలెంట్ కలయికతో 2000 కేఎన్ థ్రస్ట్ సెమీ క్రయోజనిక్ ఇంజిన్ రూపొందించింది. ఈనెల 2న ఈ ఇంజిన్ సామర్థ్యాన్ని పరీక్షించి విజయం సాధించామని సోమవారం అధికారికంగా ప్రకటించింది. ఈ కిరోసిన్ సెమీక్రయోజనిక్ ఇంజిన్ పూర్తిస్థాయిలో రూపాంతరం చెందితే రాకెట్ ప్రయోగాల్లో ఇంధన ఖర్చును బాగా తగ్గించుకునే వీలు కల్పించినట్టవుతుంది.

బీజేపీ నేతలు నేత్ర వైద్యుడ్ని సంప్రదించాలి

కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం ఎద్దేవా

న్యూఢిల్లీ: సంపదను సృష్టిస్తామంటూ తాము ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొనగా బీజేపీ నేతలు దానిని సంపద పునఃపంపిణీ అంటూ రాద్ధాంతం చేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఆర్థిక మంత్రి పి.చిదంబరం ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ నేతలు మళ్లీ స్కూలుకెళ్లి చదువు కోవడమో, నేత్ర వైద్యుడిని సంప్రదించడమో చేయాలని ఎద్దేవా చేశారు. ఇందులోని సంపద సృష్టి అనే మాటలను బీజేపీ నేతలు సంపద పునఃపంపిణీగా అర్థం చేసుకున్నారని ఆయన విమర్శించారు.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా

మంగళవారం । 7 । మే । 2024



భవిష్యత్తుకు ఓటు వేద్దాం.. వైఎస్సార్ సీపీ ఎన్నికల గుర్తు ఫ్యాన్‌ను చూపిస్తున్న సీఎం వైఎస్ జగన్, చిత్రంలో బందరు ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి

‘గుర్తు’ంచుకోండి.. రెండు బటన్లు నొక్కాలి



బందరు నగరి.. జన ఝరి.. కృష్ణా జిల్లా బందరు రాజావారి సెంటర్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచార సభకు హాజరైన జనసందోహంలో ఓ భాగం



ఆత్మీయ ఆహ్వానం.. సీఎం జగన్‌కు స్వాగతం పలుకుతున్న పేర్నినాని, పెనమలూరు ఎమ్మెల్యే అభ్యర్థి జోగి రమేష్

తూర్పు తీరంలో..
జన సునామీ

పోటెత్తిన ప్రజాభిమానం.. హోరెత్తిన జగన్నినాదం

- బందరులో సీఎం వైఎస్ జగన్ ఎన్నికల ప్రచారం
- జనంతో కిక్కిరిసిన ప్రధాన రహదారులు
- మధ్యాహ్నం నుంచే సభా ప్రాంగణానికి చేరిన కార్యకర్తలు
- సీఎం ప్రతి మాటను ఆసక్తిగా విన్న ప్రజలు.. ప్రశ్నలకు మంచి స్పందన

నీతి, నిజాయితీ ఇటువైపు.. అవినీతి, అక్రమం అటువైపు..
విలువలు, విశ్వసనీయత మనవైపు.. నియంతృత్వం, నిరంకుశత్వం అవతలి వైపు..
సమన్యాయం, సామాజిక స్పృహ ఒకవైపు.. దౌర్జన్యం, దమననీతి ఇంకోవైపు..
ఇచ్చిన మాట తప్పని తత్వం, దాతృత్వం జగన్‌వైపు.. అవకాశవాద రాజకీయం, అణచివేత ధోరణి మరోవైపు..
ఎన్నికల రణరంగంలో సైనికులు మీరే.. న్యాయ నిర్ణేతలు మీరే.. ఆలోచించండి.. ఆశీర్వదించండి..

అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం చారిత్రక నగరి మచిలీపట్నంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రజలను కోరారు. బందరు బ్రాండ్ ఇమేజ్ పెంచేందుకు ఈ ఐదేళ్ల కాలంలో చేపట్టిన సంస్కరణలు, అభివృద్ధి పనులను జ్ఞప్తికి తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సాక్షి, మచిలీపట్నం: ‘మచిలీపట్నం.. సిద్ధమా!’ అంటూ సీఎం జగన్ గొంతెత్తగానే.. ‘జగనన్నా మేమంతా సిద్ధమే అంటూ బదులుగా సమాధానం ఇచ్చిన బందరు ప్రజలు.. జై జగన్.. జై జగన్.. సీఎం.. సీఎం అంటూ అరుపులు, కేకలతో హోరెత్తించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సాయంత్రం కృష్ణా జిల్లా మచిలీపట్నంకు వచ్చారు. స్థానిక రాజావారి సెంటర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాల నుంచి వేల మంది తరలి వచ్చారు. జగన్ అభిమానులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఎండను సైతం లెక్క చేయకుండా మధ్యాహ్నం 12 గంటల నుంచే ప్రాంగణం వద్దకు చేరుకున్నారు. సభా ప్రాంగణం నుంచి కోనేరు సెంటర్ వరకు రోడ్డు రెండు వైపులా కిటకిటలాడాయి. స్థలం చాలకపోవడంతో లింకు రోడ్లన్నీ జనమయం అయ్యాయి. జనం తమ అభిమాన నేత వైఎస్ జగన్‌ను చూసేందుకు మిద్దెలు ఎక్కారు. ప్రజాభిమానులతో కిక్కిరిసిన సాగరతీరం జనసంద్రమైంది.

బందరు బ్రాండ్.. కళ్లకు కట్టినట్లు..

తన ఐదేళ్ల పాలనలో మచిలీపట్నంలో జరిగిన అభివృద్ధిని సీఎం జగన్ వివరించారు. ప్రధాన ప్రాజెక్టులకు తాను మంజూరు చేసిన నిధుల వివరాలు, వాటి వల్ల కలిగే మంచి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ముఖ్యంగా బందరు పోర్టు మచిలీపట్నంలో రూ.5,100 కోట్లతో వాయువేగంగా నిర్మాణం జరుగుతోందన్నారు. రూ.550 కోట్లను ఖర్చు చేసి బందరులో ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్మించడంతో మీ పిల్లలు ఇక్కడే వైద్య విద్యలో చేరారని, మత్స్యకారుల కోసం రూ.350 కోట్లతో ఫిషింగ్ హార్బర్ నిర్మించి ఈ ప్రాంత అభివృద్ధికి గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధికి బాటలు వేసినట్లు చెప్పడంతో ప్రజలు ఎంతో ఆసక్తిగా విన్నారు.



అభివందనం.. సభా ప్రాంగణానికి చేరుకుంటున్న సీఎం వైఎస్ జగన్ వెంట కదిలొస్తున్న జన కెరటం

భూ సమస్యలకు పరిష్కారం..

ఈ ప్రాంతంలో నెలకొన్న భూముల సమస్యను పరిష్కరించానని, అన్నింటికీ కూడా సొల్యూషన్ చూపింది మీ బిడ్డ.. మీ అన్న.. మీ తమ్ముడు.. మీ జగన్ అని సగర్వంగా చెబుతున్నానన్నారు. బందరు తీరప్రాంతంలోని 14 గ్రామాల్లో 30–40 ఏళ్లుగా పేద రైతులు ఆ భూములను అనుభవిస్తున్నారని, ఆ భూ హక్కు వారికి కల్పించే కార్యక్రమానికి సంబంధించిన ఫైల్‌ను చంద్రబాబు ఆపారన్నారు. వాటికి సంబంధించి రైతులకు మంచి చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టానని, మళ్లీ తాను గెలిచి, ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మళ్లీ ఇదే బందరుకు వచ్చి ఆ భూములు మీ అందరికీ పంచిపెడతానని పేర్కొన్నారు.

చంద్రబాబు అబద్ధాలకోరు

కిరాణా దుకాణాల్లో గంజాయి అమ్ముతున్నారని చంద్రబాబు మరో దుష్ప్రచారానికి తెరలేపారని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కిరాణా దుకాణాల్లో గంజాయి అమ్ముతున్నారని దుర్మార్గమైన ప్రచారం చేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడుకి ఓటు అనే అస్త్రంతో గట్టిగా సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు.

మా నమ్మకం.. నువ్వే జగన్



మామయ్య కోసం.. భుజంపైకెక్కి జై కొడుతున్న చిన్నారి



నేనున్నా.. మహిళ సమస్యను వింటున్న సీఎం జగన్



పూల వర్షంతో ఘన స్వాగతం

సీఎం వైఎస్ జగన్‌కు బందరు గడ్డలో ఘన స్వాగతం లభించింది. సోమవారం సాయంత్రం 5గంటలకు మచిలీపట్నం చేరుకున్నారు. వేల మంది వైఎస్ జగన్ బస్సుకు ఎదురుగా నిలిచి జననేతను చేతులు పైకెత్తి పలకరించారు. కొందరు షాపులు, మిద్దెలపై నుంచి సీఎం జగన్ బస్సుపై పూల వర్షం కురిపించారు.



ఆదరించండి.. ఎంపీ అభ్యర్థి చంద్రశేఖరరావుకు ఓటు వేయాలని కోరుతున్న సీఎం జగన్



గెలిపించండి.. బందరు ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కిట్టును ఆదరించాలని విజ్ఞప్తి చేస్తున్న సీఎం





జై జగన్.. సీఎంను చూసిన ఆనందంలో కేరింతలు కొడుతున్న అభిమానులు



సంఘీభావం.. సీఎం జగన్ ప్రసంగానికి ప్రతి స్పందిస్తున్న ప్రజానీకం

నినాదాలు.. కేరింతలు..

సీఎం జగన్ పర్యటన ఆద్యంతం నినాదాలు, కేరింతలతో సాగింది. సీఎం.. సీఎం.. జై జగన్.. మళ్లీ నువ్వే అంటూ కేకలు, ఈలలతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. బందరు సభలో మాట్లాడినంత సేపు కేకలు, ఈలలతో దద్దరిల్లింది. తాను చేసిన మంచిని, చంద్రబాబు మోసాలను జగన్ వివరించారు. తాను అమలు చేసిన ఒక్కొక్క స్కీము, చేకూర్చిన లబ్ధిని వివరించడంతో మూడు సార్లు సీఎంగా ఉన్న చంద్రబాబు అమలు చేశారా అని అడిగారు. దీంతో సభకు వచ్చిన జనం రెండు చేతులు పైకెత్తి ‘లేదు.. లేదు’ అంటూ నినదించారు. సంక్షేమ పథకాలు ఆగిపోకుండా ఉండేందుకు, అభివృద్ధి మరింత చేసేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని జగన్ కోరగా.. అన్నా మళ్లీ నీవే వస్తావ్.. నిన్నే గెలిపిస్తామని సమాధానం చెప్పారు.

సభ గ్రాండ్ సక్సెస్..

మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన సీఎం వైఎస్ జగన్ ఎన్నికల ప్రచార బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ అయింది. వేలాది మంది ప్రజలు చేరుకోవడంతో బందరు వీధులు జనంతో కిక్కిరిశాయి. రహదారులు జనసంద్రమయ్యాయి. అభిమానులు, కార్యకర్తలు జగనన్న, వైఎస్సార్ సీపీ పాటలకు డ్యాన్సులు, ఈలలతో హోరెత్తించారు.



ఆసక్తిగా.. సీఎం ప్రసంగాన్ని శ్రద్ధగా వింటున్న జనాలు

క్లుప్తంగా

10 నుంచి కళాపీఠంలో వేసవి శిక్షణ తరగతులు

కూచిపూడి(మొవ్వ): నాట్యక్షేత్రం కూచిపూడిలోని శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి నాట్య కళాపీఠంలో మే 10వ తేదీ నుంచి వేసవి శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నట్లు కళాపీఠం ప్రిన్సిపాల్ వేదాంతం రామలింగ శాస్త్రి తెలిపారు. రిజిస్ట్రార్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మీ ద రూ.3,500 డీడీ చెల్లించి ప్రవేశం పొందవచ్చునని ఈ మేరకు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ రమేష్ నుంచి ఉత్తర్వులు అందినట్లు వెల్ల డించారు. పూర్తి వివరాలకు మొబైల్ నంబరు 94404 70753కి సంప్రదించాల్సిందిగా పిలుపునిచ్చారు.

ఆధారాలు లేని రూ.10లక్షల నగదు స్వాధీనం



ఇబ్రహీంపట్నం:ఎటువంటి ఆధారం లేకుండా కారులో తరలిస్తున్న రూ.10 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ ఎం.సత్యన్నారాయణ తెలిపారు. పట్టుబడిన నగదుతో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. గుంటుపల్లి చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా కంచికచర్లకు చెందిన కొమర నాగేంద్రబాబు అనే వ్యక్తి కారులో నుంచి దిగి బ్యాగుతో పారిపోయే ప్రయత్నం చేశారు. పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. బ్యాగులో రూ.10లక్షల నగదు ఉన్నట్లు గుర్తించారు. కారులో ఉన్న జొన్నాల రాంబాబు, పిడక అచ్యుతరామయ్యలను అదుపులోకి తీసుకుని విచారించారు. జొన్నాల రాంబాబు తన హౌసింగ్ లోన్ విజయవాడలో చెల్లించేందుకు నగదు తీసుకువెళ్తున్నట్లు చెప్పారు. అయితే నగదుకు తగిన పత్రాలు ఏమీ లేకపోవడంతో స్వాధీనం చేసుకుని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగించారు. ఎస్‌ఐ అనూష తదితరులు పాల్గొన్నారు.

సంతోష్ హోండా లక్కీ డ్రాలో బహుమతులు అందజేత



భవానీపురం(విజయవాడపశ్చిమ): నగరంలోని సంతోష్ హోండా పది సంవత్సరాలు పూర్తి చేసుకుని 11వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న శుభసందర్భంగా సోమవారం తమ షోరూమ్‌లో కస్టమర్లకు లక్కీ డ్రా నిర్వహించింది. సంతోష్ హోండా మేనేజింగ్ డైరెక్టర్ చుక్కపల్లి శ్రీకాంత్, చైర్మన్ చుక్కపల్లి జగన్‌మోహన్‌రావు విజేతలకు అద్భుతమైన అనేక బహుమతులను అందజేశారు. ఈ లక్కీ డ్రా కార్యక్రమంలో బంపర్ ప్రైజులుగా మారుతి ఆల్టో కారు, రిఫ్రిజిరేటర్, ఏసీ, ల్యాప్‌టాప్, టీవీ బహూకరించారు.

ఓటమి భయంతో టీడీపీ అరాచకాలు

- పెనమలూరులో పెట్రేగిపోతున్న పచ్చ మూకలు
- కవ్వింపులు, రెచ్చగొట్టే చర్యలతో శాంతి భద్రతలకు విఘాతం
- భయాందోళనలో పెనమలూరు ప్రజలు



ఉయ్యూరు సెంటరులో వైఎస్సార్‌సీపీ ప్రచారంలో వెనుక రచ్చ చేస్తూ రెచ్చగొడుతున్న టీడీపీ శ్రేణులు

కంకిపాడు: వైఎస్సార్‌సీపీ శ్రేణులే లక్ష్యంగా కవ్వింపు, రెచ్చగొట్టే చర్యలకు పచ్చమూకలు తెగబడుతున్నాయి. ఇష్టానుసారంగా దాడులకు పాల్పడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నాయి. ఎన్నికల ప్రచార సమయంలోనే టీడీపీ, మిత్ర కూటమి శ్రేణులు సృష్టిస్తున్న అరాచకం, అకృత్యాలకు పెనమలూరు నియోజకవర్గ ప్రజలు భీతిల్లిపోతున్నారు. ఎన్నికల వేళ నియోజకవర్గంలో టీడీపీ, మిత్ర కూటమి ఆగడాలకు హద్దూ అదుపూ లేకుండా పోతోంది. వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ ఎన్నికల బరిలో ఉన్నారు. టీడీపీ నుంచి బోడె ప్రసాద్ పోటీ చేస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో జోగి రమేష్ అన్ని వర్గాలకూ చేరువ అయ్యారు. అన్ని వర్గాల ప్రజల నుంచి వైఎస్సార్‌సీపీకి విశేష ఆదరణ లభిస్తోంది. ప్రజాక్షేత్రంలో తిరస్కరణ అంకం మొదలు కావటంతో టీడీపీ, మిత్ర కూటమి తట్టుకోలేకపోతోంది. పింఛన్ల పంపిణీకి వలంటీర్లు దూరం కావటంతో గంగూరులో తొలి మరణం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన జోగి బాధితులకు అండగా నిలిచారు. దాన్ని రాజకీయం చేసేందుకు ప్రయత్నించిన బోడె ప్రసాద్, ఆయన అనుచరగణానికి అక్కడి మహిళల నుంచి చేదు అనుభవం ఎదురైంది. సహించలేని టీడీపీ శ్రేణులు యనమలకుదురులో వైఎస్సార్‌సీపీ ప్రచార వాహనాలను ధ్వంసం చేశారు. ఉయ్యూరు మండలం ఆకునూరు గ్రామంలో టీడీపీ ప్రచారం సమయంలో అటుగా వెళ్తున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తను కవ్వించి, అతనిపై దాడికి దిగారు. గండిగుంట ప్రచారంలో టీడీపీ యువత కావాలని కార్లు, ద్విచక్రవాహనాల్లో ప్రచార ప్రాంతానికి చేరుకుని పార్టీ శ్రేణులను రెచ్చగొట్టే యత్నం చేశారు. విసిగి వేసారిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు వెంబడించేసరికి పలాయనం చిత్తగించారు. ఉయ్యూరు ప్రధాన సెంటరులో ప్రచారం సాగిస్తున్న వైఎస్సార్‌సీపీకి లభిస్తున్న ఆదరణ చూసి అటుగా వెళ్తున్న టీడీపీ, జనసేన శ్రేణులు కావాలని రచ్చ చేశాయి. పార్టీ శ్రేణులను కవ్వించి, దాడులకు సన్నద్ధమయ్యాయి. ప్రచారంలో ఉన్న మంత్రి జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్ కార్యకర్తలకు అండగా నిలవటంతో టీడీపీ, జనసేన శ్రేణులు తోక ముడిచాయి. తాజాగా టీడీపీ కార్యకర్త గుమ్మడి కిరణ్ ఓ మహిళపై దాడి చేసిన ఘటన సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారంలో ఉంది.

దాడులు, అరాచకాలు తట్టుకోలేం

కొద్ది రోజులుగా నియోజకవర్గంలో చోటుచేసుకుంటున్న ఘటనలను చూసి ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఇష్టానుసారంగా దాడులకు తెగబడుతూ, శాంతిభద్రతల సమస్యకు ఆజ్యం పోస్తుండటాన్ని ప్రజలు సహించలేకపోతున్నారు. సంక్షేమాన్ని అందిస్తూ, అభివృద్ధికి పునాదులు వేసే పార్టీకే తమ మద్దతు అంటూ ముక్తకంఠంతో చెబుతున్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే బ్రాహ్మణుల అభివృద్ధి

- జీవో నంబర్ 76తో బ్రాహ్మణుల అభివృద్ధికి బాటలు వేసిన జగన్
- ఎమ్మెల్యే సీట్లతో పాటు పలు నామినేటెడ్ పదవుల కల్పన
- 40 ఏళ్ల రాజకీయ జీవితంలో బ్రాహ్మణులను పట్టించుకోని వ్యక్తి చంద్రబాబు
- ఎన్నికల సమయంలో చంద్రబాబు బూటకపు నాటకాలు నమ్మొద్దు
- దేవదాయ శాఖ ప్రభుత్వ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దేవదాయ శాఖ ప్రభుత్వ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్

విజయవాడస్పోర్ట్స్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంలో బ్రాహ్మణుల అభివృద్ధి జరిగిందని దేవదాయ శాఖ ప్రభుత్వ సలహాదారు, బ్రాహ్మణ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు జ్వాలాపురం శ్రీకాంత్ అన్నారు. పలువురు బ్రాహ్మణ సంఘ రాష్ట్ర నాయకులతో కలిసి విజయవాడలోని కేశినేని భవన్‌లో సోమవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణులకు ఎమ్మెల్యే సీట్లతో పాటు అనేక నామినేటెడ్ పదవులు ఇచ్చారని, వంశపారంపర్య అర్చకత్వ హక్కులు కల్పించారని, కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి ఆదుకున్నారన్నారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో చంద్రబాబు బ్రాహ్మణులకు ఎలాంటి సాయం చేయలేదని, రాజకీయంగా ఎలాంటి గుర్తింపు ఇవ్వకుండా ఎంతో మంది బ్రాహ్మణుల ఆత్మహత్యలకు కారణమయ్యాడని దుయ్యబట్టారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బ్రాహ్మణుల ఓట్ల కోసం చంద్రబాబు చేస్తున్న కుయుక్తులను బ్రాహ్మణ సామాజిక వర్గం గుర్తించిందని, ఓటుతో బుద్ధి చెప్పేందుకు బ్రాహ్మణులు సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. 2019 ఎన్నికల్లో నలుగురు బ్రాహ్మణులకు ఎమ్మెల్యే సీట్లు ఇచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. నలుగురిలో ఓడిపోయిన ఇద్దరికి విశాఖ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో పదవులు ఇచ్చారని గుర్తు చేశారు. గడిచిన 58 నెలల కాలంలో ఆరుగురిని ప్రభుత్వ సలహాదారులుగా నియమించడంతో పాటు, 18 మందికి కార్పొరేటర్ పదవులు, అనేక మందిని డైరెక్టర్లుగా నియమించి బ్రాహ్మణ సామాజిక వర్గానికి గుర్తింపు తీసుకొచ్చారన్నారు. వంశపారంపర్య అర్చకత్వ హక్కులు కల్పించడంతో పాటు వయోపరిమితితో సంబంధం లేకుండా శరీరంలో శక్తి ఉన్నంత వరకు దేవుడిని పూజించుకునే హక్కును జీవో నంబర్ 76 ద్వారా కల్పించిన సీఎం జగన్‌కు బ్రాహ్మణ సామాజిక వర్గం ఎంతో రుణపడి ఉంటుందన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ తీసుకొచ్చేందుకు కృషి చేసిన ఐవైఆర్ కృష్ణారావును ఎల్లో మీడియా, టీడీపీ సోషల్ మీడియా అసభ్యకరంగా చిత్రీకరించిందని గుర్తు చేశారు. టీడీపీ హయాంలోనే దేవాలయ సదావర్తి భూములను కొల్లగొట్టారని, విజయవాడలో 30 దేవాలయాలను కూల్చి అనేక బ్రాహ్మణ కుటుంబాలను రోడ్డున పడేశారన్నారు. సత్రాల భూముల కబ్జా చేసింది టీడీపీ నాయకులేనని, ధార్మిక పరిషత్‌ను తీసేసి దేవదాయ శాఖ అభివృద్ధిని కుంటుపర్చారన్నారు. ఒంటిమిట్టలో వెయ్యి కాళ్లమండపం కడతానని చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో తిరుమలలో వెయ్యి కాళ్ల మండపాన్ని కూల్చేసిన వ్యక్తి చంద్రబాబు అని గుర్తు చేశారు. ఆ పాపం చేయడం వల్లే అలిపిరిలో చంద్రబాబుకు ఆ గతి పట్టిందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఓట్ల కోసం చంద్రబాబు ఆడుతున్న నాటకాలను నమ్మొద్దని బ్రాహ్మణులకు హితవు పలికారు. వైఎస్సార్‌సీపీకి అండగా ఉండేందుకు అందరూ ఏకీకృతం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పేరి కామేశ్వరశర్మ మాట్లాడుతూ సీఎం జగన్ బ్రాహ్మణ కార్పొరేషన్‌కు రూ.750 కోట్లు కేటాయించి ఆదుకున్నారని చెప్పారు. సమావేశంలో బ్రాహ్మణ సంఘం నాయకులు కృత్తివెంటి చంద్రశేఖర్, గండూరి మహేష్, చల్లా సుధాకర్, ఎల్లాప్రగడ విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు



నందిగామలో పీఓ, ఏపీవోలకు సూచనలు చేస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

నందిగామ: సార్వత్రిక ఎన్నికలు అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్టు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. నందిగామ పట్టణంలోని కేవీఆర్ కళాశాలలో పీఓ, ఏపీఓలకు రెండవ విడత జరుగుతున్న శిక్షణ తరగతులను, పోస్టల్ బ్యాలెట్ ద్వారా జరుగుతున్న పోలింగ్ ప్రక్రియలను సోమవారం ఆయన పరిశీలించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం పీవో, ఏపీవోలకు కొద్దిసేపు కలెక్టర్ స్వయంగా శిక్షణ తరగతులు నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈనెల 7, 9 తేదీలలో ప్రత్యేక బృందాల ద్వారా హోమ్ ఓటింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా నిబంధనలు ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లాలో అన్నిచోట్ల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతోందన్నారు. జిల్లాలో దాదాపు 18 వేల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో 1,052 మంది హోమ్ ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.రవీంద్రరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ ఖోఖో పోటీలకు గన్నవరం విద్యార్థులు



పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పీఈటీ మీరాసాహెబ్

గన్నవరం: స్థానిక జెడ్పీ బాలురోన్నత పాఠశాలకు చెందిన ఇరువురు విద్యార్థులు జాతీయ స్థాయిలో సౌత్ జోన్ ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు ఎస్.రవీంద్రభవాని సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల తోటపల్లిలో హెచ్‌సీఎల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ రాష్ట్ర స్థాయి ఖోఖో ప్రతిభ పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన డి.నాగబాలాజీ, కె.వాసులను సెలక్టర్లు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. త్వరలో బెంగళూరులో జరగనున్న సౌత్ జోన్ పోటీల్లో వీరిరువురు రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు వివరించా రు. వీరిరువురితో పాటు వీరికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు షేక్ మీరాసాహెబ్‌ను సీనియర్ పీఈటీ దనియాల నాగరాజు, ఉపాధ్యాయ బృందం అభినందించినట్లు తెలిపారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో భూములకు భద్రత

వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు సాయిరామ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న న్యాయవాది సాయిరామ్

విజయవాడస్పోర్ట్స్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ భూములకు అత్యంత భద్రత కల్పిస్తుందని వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సాయిరామ్ అన్నారు. ఈ చట్టానికి గతంలో స్వాగతం పలికిన టీడీపీ నాయకులు ప్రస్తుతం ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని దుష్ప్రచారం చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. విజయవాడలోని కేశినేని భవన్‌లో వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ నాయకులు సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో న్యాయవాది సాయిరామ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 67 శాతం భూ వివాదాల కేసులు కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయని, దీంతో ఎందరో విదేశీ పారిశ్రామిక వేత్తలు కంపెనీలు స్థాపించేందుకు విముఖత చూపుతున్నారన్నారు. కోర్టుల్లో కేసులు త్వరగా తేలకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం నీతి అయోగ్ సూచనలతో ఈ చట్టాన్ని రూపొందించిందన్నారు. అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టినపుడు టీడీపీ నాయకుడు పయ్యావుల కేశవ్ సైతం ఈ చట్టాన్ని పొగిడారని గుర్తు చేశారు. ఇప్పుడు ఎన్నికల తరుణంలో ప్రజలను తప్పుదోవ పట్టించి, ఓట్లు రాబట్టుకునేందుకు ఎల్లో మీడియాతో కలిసి చంద్రబాబు చేస్తున్న కుట్రలను నమ్మొద్దని ప్రజలకు సూచించారు. గతంలో టీడీపీ నాయకులు ఆక్రమించిన ఇరిగేషన్, బీఫాం, దేవాలయ, ఇతర ప్రభుత్వ భూములను కాపాడుకునేందుకే ఇప్పుడు ఈ చట్టంపై బురద జల్లుతున్నారన్నారు. ఈ చట్టంపై దుష్ప్రచారం చేస్తున్న చంద్రబాబునాయుడుపై సీబీసీఐడీ స్కీనింగ్ ఆఫ్ ఎవిడెన్స్ కింద కేసు నమోదు చేసిందని, ఏ1గా చంద్రబాబుపై, ఏ2గా లోకేష్‌పై కేసు నమోదయిందన్నారు. సీబీసీఐడీ దర్యాప్తు తరువాత వీరిద్దరిపై చర్యలు తీసుకుంటారన్నారు. సమావేశంలో లీగల్‌సెల్ నాయకులు, న్యాయవాదులు నరహరిశెట్టి శ్రీహరి, బసవరెడ్డి, పి.హెచ్.అబ్రహాంలింకన్, నరహరిశెట్టి జ్యోతి, ఎం.విఠల్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ నృత్య కళా పోటీలు

గుడివాడటౌన్: స్థానిక బంటుమిల్లి రోడ్డులోని అలంకృత ఫంక్షన్ హాలులో శివజ్యోతి నృత్యాలయ నృత్య పాఠశాల ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం జాతీయస్థాయి నృత్య పోటీలు ఘనంగా ప్రారంభమయ్యా యి. రాష్ట్రం నుంచే కాకుండా కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 250 మంది పైబడి నృత్య కళాకారులు ఈ పోటీలో పాల్గొన్నారు. ప్రముఖ కళాకారిణి రేవతీ ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో కళాకారులు పాల్గొన్నారని, ప్రతి ఒక్కరికీ పోటీలో పాల్గొనే అవకాశం కల్పిస్తామని నిర్వాహకులు అన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

- శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940

DANCE CLASSES

- Summer Special Dance Classes. 10, 20, 30, 40, 50, 60 days. Nani Ultimate Dance Institute, Patamata, Vijayawada. ✆ 81432 99993

REAL ESTATE

PLOT FOR SALE

- Plot for sale. House site plot with LRS 209 Square Yards. Near: Ganguru, Vijaywada. Contact: ✆ 94419 80827

SERVICES

GOLD FINANCE

- బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

FOR SALE

- అమ్మబడును: పామర్రులో 25 ఎకరముల వరిగడ్డి అమ్మబడును. వివరాలకు సంప్రదించగలరు ✆ 87900 87182

WANTED

- రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో విద్యా బోధన నిర్వహించుటకు తోడ్పాటు అందించే ప్రముఖ విద్యా సంస్థ అయిన MENTORS Academy తాడిగడప, విజయవాడకు అర్హులైన టెలీకాలర్స్‌గా / DTP ఆపరేటర్స్‌గా (బుక్ వర్క్‌కు) కావలెను. ✆ 77300 73333
- Wanted Teachers 10th Hindi, 10th English, 10th PS, 10th Chemistry, 10th Social. 6, 7th P.S., Computer in Vuyyuru 81798 80374
- Wanted Office Assistant Male/ Female. Qual: Inter Pass/Fail, Age: 30-45 years. Cont: Sai Prabhu Arts, Devinagar, VJA. ✆ 93484 82263
- Lady English, Mathematics Teacehr / Leturer needed for a School / College in Vijayawada. Qual: M.Sc/B.Sc/MA English. Salary: Rs. 27,000/- Contact: 85230 58441
- విజయవాడలో ఇంటి వద్దనే ఉండి Male పేషెంట్‌ని చూసుకొనుటకు అనుభవం గల నర్సు (M) మరియు వార్డ్ బాయ్ కావలెను. వసతి + భోజనం + మంచి జీతం ✆ 98850 25559, 78158 35561
- ఫోటోషాప్ అనుభవం కలిగిన DTP ఆపరేటర్ మరియు డిగ్రీ చదివి తెలుగు, ఇంగ్లీష్, తెలిసిన ఫీమేల్ మేనేజర్ కావలెను. సంప్ర : ✆ 94 09 66 33 33, 63 00 67 66 87
- World First Courier నందు పికప్ & డెలివరీ, ఫుల్ / పార్ట్ టైం పని చేయుటకు బాయ్స్ కావలెను. మంచి జీతం. ✆ 77027 70544, 77027 70217
- Wanted Male Marketing Vice Principals and Course Incharges Qualification Any Degree/ P.G. Age Limit: 25 to 45 years. Salary upto: 25000/- and Female Telecallers Qualification Any Degree. Age Limit: 21 to 45 years. Salary: 9000/- to 12000/-. Location: Vijayawada. Contact: 89781 80832, 89784 80434
- మీ ప్రాంతంలో పని చేయుటకు టీచర్స్ కావలెను. ఉచిత ట్రైనింగ్ ఇవ్వబడును. ఎటువంటి రుసుము లేదు. Whatsapp. 7013518449
- లేడి టెలికాలర్స్ (అర్హత ఏదైన డిగ్రీ) మరియు సోషల్‌మీడియా ఇన్‌చార్జ్ (లేడి) కావలెను. ఆసక్తి గల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటాతో సంప్రదించగలరు. 88839 48666
- రామవరప్పాడులో గల ప్రముఖ విద్యా సంస్థ కొత్త బ్రాంచ్‌కు నర్సరీ నుండి టెన్త్ క్లాస్ వరకు బోధించుటకు లేడీ టీచర్స్ మరియు లేడీ ఇంచార్జ్ 5 ప్రిన్సిపల్ కావలెను. ✆ 9246294795, 9291294795
- కన్సల్టెన్సీ కాదు VIP ఇండ్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ: 15000-40000, ఫ్రీ రూమ్+భోజనం. Hyd. Ph: 7993583999
- ప్రముఖ ఎయిర్‌పోర్టులో పనిచేయుటకు లోడింగ్ సూపర్‌వైజర్స్, హౌస్ కీపింగ్ సూపర్‌వైజర్స్, డ్రైవర్స్, కార్గో లోడర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. జీతం: 25000/- 35000/-, రూమ్ + భోజనం ఫ్రీ. ఫోన్: 9642261084
- త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ : 18K. Ph: 9640400073, 9160900024
- ప్రముఖ హౌస్ కీపింగ్ సంస్థలో పనిచేయుటకు ఫీల్డ్ ఆఫీసర్స్, సూపర్‌వైజర్స్, హౌస్‌కీపింగ్, పికర్స్, పేకర్స్, లోడర్స్, ఎలక్ట్రీషియన్స్ కావలెను. కన్సల్టెన్సీ కాదు. Ph: 7671954016, 9989806121

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

7995092112 | 9010131135 | 9505507329 | 9010210382 | 9010577706

మహిళలపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు



మహిళా కమిషన్ చైర్‌పర్సన్ లక్ష్మి

కంకిపాడు: మహిళలపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గజ్జల వెంకట లక్ష్మి స్పష్టం చేశారు. కంకిపాడుకు చెందిన టీడీపీ కార్యకర్త గుమ్మడి కిరణ్ ఓ మహిళ పట్ల అనుచితంగా ప్రవర్తించటాన్ని మహిళా కమిషన్ తీవ్రంగా పరిగణించింది. ఈ నేపథ్యంలో కమిషన్ చైర్‌పర్సన్ సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. టీడీపీ కార్యకర్త గుమ్మడి కిరణ్ మహిళపై దాడికి దిగటాన్ని సుమోటాగా స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని, పూర్తి వివరాలను వెల్లడించాలని జిల్లా ఎస్పీకి లేఖ రాశారు. నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాజకీయం పేరుతో టీడీపీ కార్యకర్తలు, నేతలు మహిళలపై అరాచకాలకు పాల్పడుతున్నారని, ఈ చర్యలపై ఉక్కుపాదం మోపాలని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. బాధిత మహిళ వివరాలను గోప్యంగా ఉంచి మహిళకు రక్షణ కల్పించాలని సూచించారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం



దాత కుటుంబానికి అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందిస్తున్న వేద పండితులు

భవానీపురం(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై గల శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో ప్రతి రోజూ జరిగే నిత్యాన్నదాన పథకం నిమిత్తం విజయవాడ సెంట్రల్ ఎక్సైజ్ కాలనీకి చెందిన అనుమంచి విజయలక్ష్మి, కుటుంబసభ్యులు రూ.1,11,116లను విరాళం ఇచ్చారు. సోమవారం ఇంద్రకీలాద్రి పైకి చేరుకున్నవారు ఆలయ అధికారులను కలిసి ఆ మొత్తానికి చెక్ అందజేశారు. అనంతరం దాత కుటుంబానికి ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం కల్పించగా, వేద పండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు.

రెడ్డి అధికారులపై కక్షసాధింపు చంద్రబాబుకు తగదు

కృష్ణలంక(విజయవాడతూర్పు): రెడ్డి సామాజికవర్గానికి చెందిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై చంద్రబాబు కక్ష సాధిస్తూ వారిని విధుల నుంచి తొలగించేలా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం తగదని ఓసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఓటమి తప్పదని గ్రహించిన చంద్రబాబు నిజాయితీపరులైన డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, డీఐజీ అమ్మిరెడ్డి లాంటి అధికారులపై నిందలు వేసి ఎన్నికల విధులకు దూరం చేశారని తెలిపారు. గతంలో రవిశంకర్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, రిషాంత్‌రెడ్డి తదితర అధికారులను కూడా బదిలీ కోరుతూ ఆరోపణలు చేశారన్నారు. కేవలం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అధికారులను మాత్రమే లక్ష్యంగా చేసి ఆరోపణలు చేయడం టీడీపీకి తగదన్నారు. రాబోయే రోజుల్లో రెడ్ల ఓట్లు తొలగించాలని కూడా ఎన్నికల సంఘానికి చంద్రబాబు ఫిర్యాదు చేసే అవకాశం ఉందన్నారు. రెడ్డి సామాజికవర్గంపై చంద్రబాబు అవలంబిస్తున్న వ్యతిరేక ధోరణితోనే గత ఎన్నికల్లో టీడీపీ నుంచి ఒక్క రెడ్డి ఎమ్మెల్యే కూడా గెలుపొందలేకపోయారని పేర్కొన్నారు. టీడీపీ రెడ్ల వ్యతిరేక విధానాలపై పార్టీలోని రెడ్డి ప్రజాప్రతినిధులు చంద్రబాబును నిలదీయాలని డిమాండ్ చేశారు. టీడీపీ రెడ్డి సామాజిక వర్గాన్ని అణచివేసే విధానం మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

Saptagiri Grameena Bank సప్తగిరి గ్రామీణ బ్యాంక్ सप्तगिरि ग्रामीण बैंक

(Public Sector RRB : Sponsored by Indian Bank)

HEAD OFFICE::CHITTOOR-AP

AUDITED FINANCIAL RESULTS FOR THE YEAR ENDED 31st MARCH 2024

BALANCE SHEET AS ON 31.03.2024 (Amt in 000s)

LIABILITIES	As on 31-03-2024	As on 31-03-2023
Capital	1,77,705	1,77,705
Share Capital Deposits	-	-
Reserves & surplus	1,75,75,722	1,40,72,687
Deposits	13,14,60,168	11,93,71,278
Borrowings	3,51,92,894	3,64,29,838
Other Liabilities	64,04,295	51,74,695
TOTAL	19,08,10,784	17,52,26,203
ASSETS		
Cash and Balances with RBI	39,66,510	33,43,207
Balances with Banks and Money at Call & Short Notice	5,81,43,206	7,22,88,243
Investments	1,39,70,248	1,19,19,994
Advances (excluding IBPC)	11,00,04,155	8,42,93,360
Fixed Assets	2,50,143	1,76,621
Other Assets	44,76,522	32,04,778
TOTAL	19,08,10,784	17,52,26,203
Contingent Liabilities	23,85,915	2,29,474

PROFIT AND LOSS ACCOUNT FOR THE YEAR ENDED 31.03.2024 (Amt in 000s)

I INCOME		
Interest Earned	1,74,61,356	1,36,52,264
Other Income	15,61,335	14,05,134
Provisions Written Back	-	-
TOTAL	1,90,22,691	1,50,57,398
II EXPENDITURE		
Interest Expended	1,10,82,517	80,19,136
Operating Expenses	18,65,268	16,62,007
Provisions and Contingencies	12,72,951	18,62,186
Provision for Investments and Others	-	-
TOTAL	1,42,20,736	1,15,43,329
III PROFIT & LOSS		
Net profit for the year	48,01,955	35,14,069
Provision for Income Tax	13,74,000	9,52,500
Deferred Tax Liability/[DTA]	75,080	78,596
TOTAL	35,03,035	26,40,165
IV APPROPRIATIONS		
Transfer to Statutory Reserves	7,00,607	5,28,033
Transfer to Other Reserves	-	-
Balance carried over to Balance Sheet	28,02,428	21,12,132
TOTAL	35,03,035	26,40,165

Growth	
Gross Profit Rs.607.49 Cr YoY Growth 12.99%	↑
Net Profit Rs.350.30 Cr YoY Growth 32.68%	↑
Business per Branch Rs.105.97 Cr YoY Growth 12.41%	↑
Business per Employee Rs. 22.08 Cr YoY Growth 1.61%	↑
Owned Funds Rs. 1775.34 Cr YoY Growth 24.58%	↑
Deposits Rs. 13146.02 Cr YoY Growth 10.13%	↑
Advances Rs. 12816.57 Cr YoY Growth 26.63%	↑
Total Business Rs. 25962.59 Cr YoY Growth 17.70%	↑
Gross NPA of Total Advances is 0.46% YoY growth 15 bps	↓
Net NPA 0 %	

Notes: 1. The above financial results have been audited by the statutory central auditors of the bank in line with the guide lines issued by NABARD and are approved by the Board of Directors in their meeting held on 06.05.2024
2. The financial results have been prepared following same accounting polices and practices as those followed in the previous financial year ended 31.03.2023.
3. The financial results have been arrived at, after considering provisions for standard assets, Non performing Assets as per prudential norms issued by RBI and provisions for Gratuity, Leave encashment, depreciation on assets, deferred tax and income tax, pension Fund etc.

CHITTOOR 06.05.2024 | M/s Niranjan & Narayan CHARTERED ACCOUNTANTS | J RAMAKRISHNA Asst. Gen. MANAGER (A & I) | D PRABAHARAN GENERAL MANAGER | A S N PRASAD CHAIRMAN

Net Banking, Mobile Banking & UPI services have been introduced to our Customers during FY 2023-24

క్లుప్తంగా

కాపులంతా అవినాష్‌ను ఆశీర్వదించాలి



కృష్ణలంక(విజయవాడ తూర్పు):కాపుల సంక్షేమం కోసం వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ విశేష కృషి చేస్తున్నారని, త్వరలో జరిగే సాధారణ ఎన్నికల్లో ఆయనకు కాపులందరూ అండగా నిలవాలని కాపునాడు తూర్పు నియోజకవర్గ అధ్యక్షుడు సింహాద్రి రాఘవేంద్రరావు అన్నారు. కృష్ణలంకలోని ఓ హోటల్‌లో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కాపునాడు తరఫున అవినాష్‌కు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా రాఘవేంద్రరావు మాట్లాడుతూ గత పదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న గద్దె రామ్మోహన్ కాపులకు చేసిందేమీ లేదన్నారు. కాపులకు అండగా అవినాష్ మాత్రమే ఉన్నారన్నారు. తూర్పు నియోజకవర్గంలో 40 వేల మంది కాపులున్నారని తెలిపారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో కాపులందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అవినాష్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఇది నా ఒక్కడి అభిప్రాయం కాదని కాపునాడు అభిప్రాయమన్నారు.

సైబర్ నేరాల నివారణపై అవగాహన



ఆటోనగర్(విజయవాడతూర్పు):సైబర్ నేరాల నివారణపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ ఏజీఎం వీఎస్ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. వన్‌టౌన్‌లోని స్టేట్‌బ్యాంకు మెయిన్ బ్రాంచ్‌లో సైబర్ సెక్యూరిటీపై ఖాతాదారులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల సైబర్ నేరాలు తీవ్రంగా నెలకొన్నాయని చెప్పారు. ఈ విషయమై ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా కెవైసీ, క్రెడిట్ అండ్ డెబిట్ కార్డ్, ఎలక్ట్రిసిటీ బిల్లులతో పాటు ఆధార్ తంబ్‌తో డబ్బులను డ్రాచేయడం లాంటివి జరుగుతున్నాయన్నారు. అంతే కాకుండా 24 గంటలు లోను ఇస్తామని ఆన్‌లైన్ మోసాల గురించి ఆయన అర్థమయ్యే రీతిలో వివరించారు. కార్యక్రమంలో చీఫ్ మేనేజరు సుకుమార్, మేనేజరు పి.శ్రీకాంత్, లోకల్ కార్యదర్శి ఎంటీవీ రమణ సిబ్బంది పాల్గొన్నారు.

కొండ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి పనులు

వైఎస్సార్ సీపీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్

లబ్బీపేట(విజయవాడతూర్పు): కొండ ప్రాంతాల్లో నాలుగున్నరేళ్లలో అనేక అభివృద్ధి పనులు చేసినట్లు వైఎస్సార్ సీపీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో శిథిలమైన మెట్లు మార్గాలు, అరకొరగా మంచినీటి సరఫరాతో తీవ్ర ఇబ్బందులు పడేవారని చెప్పారు. వాటిని గుర్తించి అన్ని సమస్యలు పరిష్కరించామని పేర్కొన్నారు. తన ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం 2వ డివిజన్‌లో విస్తృతంగా పర్యటించారు. వాణి విద్యానికేతన్ వద్ద ప్రారంభమైన ప్రచారం కొండ చివరి అంచు వరకూ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ప్రతి ఒక్కరినీ పలుకరిస్తూ, ఆ ప్రాంతంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ మంచి చేసిన వారిని ఆదరించాలని కోరారు. ఈ ప్రాంతంలో అనేక అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. రెండో డివిజన్‌లో రూ. వంద కోట్లు సంక్షేమ పథకాలు అందించామని వెల్లడించారు. పథకాలు నిరాటంకంగా కొనసాగాలన్నా, మన ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్నా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నియోజకవర్గానికి పదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి ఏమి అభివృద్ధి చేశాడో చెప్పలేని అసమర్థుడని ఎద్దేవా చేశారు. ఎన్నికల ప్రచారంలో అన్నీ అబద్ధాలు చెబుతూ, అసత్య ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. అలాంటి వారికి తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మంచి చేసిన వారికి అండగా నిలవాలని కోరారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆ డివిజన్ కార్పొరేటర్ అంబడిపూడి నిర్మలకుమారి, ఎస్సీసెల్ జోనల్ ఇన్‌చార్జి చందా కిరణ్‌తేజ తదితరులు పాల్గొన్నారు.



మాచవరం కొండ చివరి వరకూ వెళ్లి ప్రచారం చేస్తున్న దేవినేని అవినాష్

భారీ మెజార్టీతో విజయం ఖాయం


వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్

ఆటోనగర్(విజయవాడతూర్పు): లోకేష్ రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) ఆగ్రహం వ్యక్తం చేశారు. 16వ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో సోమవారం తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్, ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా మహిళలు హారతులు ఇచ్చారు. సుమారు మూడు గంటలకు పైగా ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీకి అండగా నిలబడాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ ల్యాండ్ టైటిల్ యాక్ట్ అనేది గొప్ప చట్టం అని అసెంబ్లీ సాక్షిగా టీడీపీ నేతలు అన్నారని గుర్తు చేశారు. అసలు ఈ చట్టాన్ని ప్రవేశపెట్టింది బీజేపీయేనని తెలిపారు. ఎన్టీఆర్ స్థాపించిన పార్టీలో లోకేష్‌లాంటి అసమర్థులు ఉండటం బాధాకరమన్నారు. వ్యాపారం చేసుకొని జీవించాల్సిన లోకేష్ రాజకీయాల్లో పనికిరాడన్నారు. తూర్పు నియోజకవర్గంలో రూ.674 కోట్లతో అభివృద్ధి చేయడమే కాకుండా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి పథకం ప్రజల గడపకు చేరిందని చెప్పారు. బంపర్ మెజార్టీతో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలు విజయం సాధించడం ఖాయమని చెప్పారు. ఈ నియోజకవర్గంలో అవినాష్ ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేశారన్నారు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ మాట్లాడుతూ డివిజన్‌లోని ప్రతి గడపలో మహిళలు జగన్ ప్రభుత్వంపై ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ డివిజన్‌లో రూ.75 కోట్లతో సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందాయని తెలిపారు. రిటైనింగ్‌వాల్‌తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశామని వెల్లడించారు. డివిజన్‌లో సుమారు రూ.10 కోట్లకు పైగా అభివృద్ధి జరిగిందన్నారు. ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రజలకు భద్రత కల్పించామన్నారు. జగనన్న ప్రభుత్వానికి మరోసారి అవకాశం ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వివరించారు. గద్దె తూర్పు నియోజకవర్గాన్ని గాలికి వదిలేశారని విమర్శించారు. ఎన్నికల దగ్గర పడుతున్నాయని మరోసారి ప్రజలను నట్టేట ముంచేందుకు వస్తున్నాడని ధ్వజమెత్తారు. ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో 16వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడిశెట్టి రాధిక, బహదూర్, బదిరీ జయప్రకాష్, మద్దాల విజయ్‌మోహన్, డివిజన్ అధ్యక్షుడు రామకృష్ణ, శివశంకర్, శివ, శ్రీను, శేషగిరి, కందికట్ల శ్రీనివాసరావు, బి.మాధవి, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్

12న ఆదిశంకరుల జయంతి ఉత్సవం



విజయవాడ కల్చరల్: శృంగేరీ పీఠపాలిత శివరామ కృష్ణ క్షేత్రంలో శృంగేరీ పీఠాధిపతులు భారతీ తీర్థ మహాస్వామి, విదుశేఖర భారతి ఆదేశంతో శివరామ కృష్ణ క్షేత్రంలో ఈ నెల 12వ తేదీ ఆదివారం ఆదిశంకరుల జయంతి ఉత్సవాలు నిర్వహిస్తునట్లు ధర్మాధికారి శిష్టా హనుమత్ ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోజు ఆదిశంకరులకు ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక వేత్త శ్రీపాద సుబ్రహ్మమణ్యశాస్త్రితో ఆదిశంకరులు రచించిన ప్రస్థాన త్రయ భాష్యం, బ్రహసూత్రములు, శ్రీమద్ భగవద్గీత ఉపనిషత్‌లు అంశంగా ప్రసంగాలు ఉంటాయని పేర్కొన్నారు. 13వ తేదీ ఆదిశంకరుల చిత్రపటంతో శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

శారదా చంద్ర మౌళీశ్వర స్వామి దేవస్థానంలో..

కృష్ణామండల వేద విద్వత్ ప్రవర్థక సభ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీ నుంచి మూడురోజులపాటు శంకర జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వేద సభ అధ్యక్షుడు మాగంటి వేణుగోపాల్, దేవాలయ మేనేజర్ శర్మ సోమవారం ఒక ప్రటనలో తెలిపారు. 10 , 11, 12 తేదీల్లో వేద విద్యార్థులకు పరీక్షలు, 76వ వేద సభ వార్షిక సమావేశాలు, నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముగింపు సభలో తిరుపతి వేద విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ గుళ్లపల్లి శ్రీ రామకృష్ణమూర్తి, దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి కేఎస్ రామరావు పాల్గొంటారని తెలిపారు.

మల్లేశ్వరస్వామి గుడి అభివృద్ధి పనుల పరిశీలన

భవానీపురం(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై ఉన్న మల్లేశ్వరస్వామి ఆలయం వద్ద శరవేగంతో జరుగుతున్న ఆలయ అభివృద్ధి పనులను సోమవారం ఆలయ కార్యనిర్వహణాధికారి కేఎస్ రామారావు పరిశీలించారు. అభివృద్ధి పనుల పురోగతి గురించి ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. మల్లేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా పనులను మరింత వేగవంతం చేయాలని సూచించారు.

జగనన్నతోనే సంక్షేమ పథకాలు సాధ్యం

లబ్బీపేట(విజయవాడతూర్పు): నాలుగున్నరేళ్లుగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేసిన వారిని ఆదరించాలని, రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని వైఎస్సార్ సీపీ విజయవాడ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ సోదరి దేవినేని క్రాంతి అన్నారు. ఆమె సోమవారం 19 డివిజన్‌లోని బృందావనకాలనీలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ప్రజలకు మంచి చేసిన వారిని ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. మోసపూరిత హామీలు ఇవ్వకుండా, ఇచ్చిన హామీలు నెరవేర్చే వారిని ఆదరించాలన్నారు. ఆమె వెంట ప్రచారంలో కార్పొరేటర్ ఎండీ రెహానా నాహీద్, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అలీం, పార్టీ జిల్లా కార్యదర్శి చింతగుంట విజయ్, మండల పార్టీ అధ్యక్షుడు బుర్రి జగ్జీవన్‌రావు, నాగలత తదితరులు పాల్గొన్నారు.

నాలుగున్నరేళ్లుగా నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తూ మంచి చేసిన వారిని రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలని దేవినేని అవినాష్ సతీమణి సుధీర ఓటర్లను కోరారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్, పార్లమెంటు అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం 5వ డివిజన్‌లోని అమ్మ కళ్యాణ మండపం ప్రాంతంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఏ సమస్య వచ్చినా అండగా ఉండే వారిని మంచి మనస్సుతో ఆదరించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి, వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 5 డివిజన్ కార్పొరేటర్ కలపాల అంబేడ్కర్, ఇతర నేతలు పాల్గొన్నారు.

కృష్ణలంక(విజయవాడతూర్పు):రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే దేవినేని అవినాష్‌ను, ఎంపీగా కేశినేని శ్రీనివాస్ (నాని)ను ఆశీర్వదించాలని అవినాష్ సోదరి దేవినేని క్రాంతి, కేశినేని నాని కుమార్తె హైమా ఓటర్లను అభ్యర్థించారు. కృష్ణలంక, 20వ డివిజన్‌లోని పలు వీధుల్లో సోమవారం దేవినేని అవినాష్, కేశినేని శ్రీనివాస్ విజయాలను కాంక్షిస్తూ పార్టీ శ్రేణలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి వివరించారు. కరపత్రాలు పంపిణీ చేసి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. ఈ సందర్భంగా క్రాంతి, హైమా మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో జగనన్న ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలను కూడా నెరవేర్చారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పల్లెం రవి, సుభానీ, భాషా, శాస్త్రి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్న దేవినేని క్రాంతి, కేశినేని హైమా



5వ డివిజన్ అమ్మ కళ్యాణ మండపం ప్రాంతంలో ప్రచారం నిర్వహిస్తున్న దేవినేని సుధీర

శతక పుస్తకాల ఆవిష్కరణ

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఉప్పులూరి భారతీ దేవి ద్వితీయ వర్ధంతి పురస్కరించుకుని ముత్యాలంపాడు శ్రీమారుతీగ్యాస్ కంపెనీ ప్రాంగణంలో సోమవారం శతకశ్రీ ఉప్పులూరి లక్ష్మీనారాయణ రచించిన కాశీ అక్షయ మోక్షము, శ్రీసుందర బాలరామ అఖండ వాత్సలి శతక పుస్తకాలను మారుతీగ్యాస్ కంపెనీ అధినేత డాక్టర్ చెట్లపల్లి మారుతీ ప్రసన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన లక్ష్మీనారాయణ రచనలను అభినందించారు. రిటైర్డ్ బీఎస్ఎన్ఎల్ డీఈ ఎస్.నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన శతకముల ఆవిష్కరణ కార్యక్రమంలో పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ పాల్గొని సుందర బాలరామ శతక, వైశిష్ట్యం, రామ ధర్మం, నీతి, పరిపాలన, పితృ, మాతృ, వాక్పాలన, గురు భక్తి, భాతృప్రేమ, దుష్ట శిక్షణ, ముని రక్షణ, ఏక పత్నీ వ్రత విశేషాలు, హృద్యంగా వివరించారు. జంధ్యాల పరదేశిబాబు కాశీ క్షేత్ర అక్షయ మోక్ష శతక సమీక్ష, రమణీయంగా వర్ణించారు. కాశీ విశిష్టత, గంగా ప్రాభవం, విశ్వనాథవైభవం, అన్నపూర్ణ, విశాలక్ష్మి మాతల, విభవం, తదితర, అంశాలు, బహు, హృదయ రంజకంగా వర్ణించారు. అనంతరం అయోధ్య సుందర బాలరామ పద్య శతకాన్ని భారతి మాతకు అంకితం చేశారు. రచయిత ఉప్పులూరి లక్ష్మీనారాయణను సత్కరించారు. మాడుగుల రామకృష్ణ, రమణమూర్తి డాక్టర్ బ్రహ్మ ఏడు కొండలు, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.



కాశీ అక్షయ మోక్షము, శ్రీసుందర బాలరామ అఖండ వాత్సలి శతకాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం



మీలో ఎవరేంటో తేల్చుకురండి

● ఎవరు నిఖార్సయిన నాయకుడో మాకు తెలియాలి ● ఓటు వేయాలో, వద్దో మేం నిర్ణయించుకుంటాం ● వసంత, దేవినేనిలను నిలదీస్తున్న మైలవరం ఓటర్లు ● పేదలు, వెనుకబడిన వర్గాల వారంటే మీకు అంత అలుసా?

సాక్షి ప్రతినిధి, విజయవాడ/ జి.కొండూరు
దేవినేని: వసంత రాజకీయ వ్యభిచారి.
వసంత: ఉమ ఒక లుచ్చా, లఫంగి, జీవన్మృతుడు.
దేవినేని: వాడొక పందికొక్కు. తోదేలు. ఇసుకాసురుడు.
వసంత: ఆ వెధవొక బురదపంది. శవాల వెంట చిల్లర పెంకులు ఏరుకునే సన్నాసి. ప్లాట్ ఫారం గాడు. నీ అయ్య ఒక సోడాబుడ్డి. 0.01 సెంటు పట్టా ప్రభుత్వం ఇస్తే బతికినోడివి. ఎలా పైకి వచ్చావో, రూ.వేల కోట్లు ఎలా సంపాదించావో అందరికీ తెలుసు.
దేవినేని: కిట్టప్రసాద్ హైదరాబాద్‌లో ప్రభుత్వ స్థలాలు కొట్టేసి విల్లాలు, అపార్టుమెంట్లు కట్టినోడు. డబ్బు ఉందనే అహంకారి.
వసంత: నేను కిట్టప్రసాద్ అయితే వాడు ఉమాగాడు. ఉమక్కాయ్‌గాడు. ఉప్మాగాడు. లంగా హరి, భగవాన్‌దాస్. పోరంబోకు.
దేవినేని: ఇప్పుడు కులం (కమ్మ) గుర్తుకొచ్చి కులానికి మద్దతుగా అబ్బా (నాగేశ్వరరావు) కొడుకులిద్దరూ సన్నాసుల్లా సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. కడప నుంచి రౌడీలను తీసుకొచ్చి నన్ను హత్య చేయిస్తానన్నాడు.
వసంత: మతి తప్పి మాట్లాడుతున్నాడు. నేను కడప రౌడీలను తీసుకొచ్చి హత్య చేయిస్తానంటే నువ్వు మంత్రివి. నీ నాయకుడు సీఎం. మరి ఏం పీకారు అప్పుడు.
దేవినేని: కిట్టప్రసాద్ తండ్రి నాగేశ్వరరావు మంత్రి పదవి కోసం, ఆర్టీసీ డైరెక్టర్ పదవి కోసం జై ఆంధ్ర ఉద్యమాన్ని తాకట్టు పెట్టాడు. నేడు ఇతను అమరావతి రాజధానిని తాకట్టు పెట్టాడు. బయటి వ్యక్తులతో మైలవరంలో ఒక దళితుడి మీద, ఒక మైనారిటీ వ్యక్తి మీద దాడి చేయించాడు.
వసంత: అరే నీ అయ్య, నీ బాబు సినిమా హాల్లో ఆడోళ్లకి టికెట్లు ఇచ్చే దగ్గర వెకిలి వేషాలు వేసినోడు. నా బాబు మాజీ హోం మంత్రి రా. గుర్తుపెట్టుకో.
దేవినేని: కొండపల్లి బొమ్మలకు ముడి సరుకు కోసం వాడే పునికి చెట్లను వందల ఎకరాల్లో తొలగించి అక్రమంగా గ్రావెల్‌ను తరలించి సొమ్ము చేసుకున్న దొంగోడు.
వసంత: చంద్రబాబుకు పోలవరం ఏటీఎంలా ఎలా మారిందో అలా ఉమాకి మైలవరం నియోజకవర్గంలో క్రషర్‌లు, క్వారీలు ఏటీఎంలా మారాయి. క్రషర్‌లు, క్వారీల యజమానులపై కేసులు పెట్టించి బెదిరించి డబ్బులు వసూళ్లు చేసిన దొంగ.
దేవినేని: మట్టి, ఇసుక, వీటీపీఎస్ డస్టుని దోచుకున్న మైలవరం వీరప్పన్. కిట్టప్రసాద్. రూ.వందకోట్లు ఇచ్చి మరీ టీడీపీలో చేరుతున్నాడు.
వసంత: మైలవరం మాయలోడు. హత్యారాజకీయాలు అతని నైజం.

ఇలా మాట్లాడుకుంది మతి తప్పిన వాళ్లో, మద్యం తాగేసి విచక్షణ కోల్పోయిన ఇద్దరో, వీధి రౌడీలో, గూండాలో కాదు. ఒకరేమో ఇంజినీరింగ్ చేశారు. మరొకరు పదో తరగతి వరకు చదివారు.

ఇద్దరూ ఇద్దరే...

..దేవినేని ఉమామహేశ్వరరావు ప్రత్యక్ష రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడు. నందిగామ, మైలవరం నుంచి ఎమ్మెల్యేగా, మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షుడిగా ఏళ్ల తరబడి కొనసాగారు. సొంత సోదరుడు దేవినేని వెంకట రమణ సైతం మాజీ మంత్రే. వసంత వెంకట కృష్ణ ప్రసాద్ రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చారు. మాజీ హోం మంత్రి వసంత నాగేశ్వర రావు కుమారుడు. ప్రస్తుతం కృష్ణ ప్రసాద్ పోటీలో ఉన్నారు.

నందిగామ నుంచి మైలవరం వరకు...

..దేవినేని, వసంత కుటుంబాల రాజకీయాలు నందిగామలో మొదలయ్యాయి. ఎన్నికల్లో తలపడ్డాయి. ఆ స్థానం రిజర్వుడు కావడంతో మైలవరం చేరాయి. ఉమా సోదరుడు దేవినేని వెంకట రమణ, కృష్ణప్రసాద్ తండ్రి వసంత నాగేశ్వర రావు ఇద్దరూ టీడీపీ నుంచి గెలుపొంది మంత్రి పదవులు నిర్వర్తించిన వారే. వారసత్వంగా మైలవరం చేరుకున్న ఉమ టీడీపీ నుంచి, కృష్ణ ప్రసాద్ వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా 2019 ఎన్నికల్లో పోటీపడ్డారు.
వసంత విజయం సాధించారు. అంతకుముందు రాజకీయంగా ఎవరేమి అనుకున్నప్పటికీ.. గత 55 నెలల వ్యవధిలో రాజకీయాలను ఎంతగా భ్రష్టుపట్టించారో, పరస్పరం ఎంత హీనంగా మాట్లాడుకున్నారో వివిధ సందర్భాలే గుర్తు చేస్తాయి. వ్యక్తిగత దూషణలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు చెప్పలేనన్ని. చెప్పుకోలేనన్ని. ఇద్దరూ ఎంతెంత అవినీతిపరులో, ఎంతటి అక్రమార్కులో వారంతట వారు మీడియా ఎదుట వెల్లడించినవే నిదర్శనాలు. ఇప్పటికీ అవన్నీ ఆడియోలు, వీడియోల రూపంలో సాక్ష్యంగా నిలుస్తున్నాయి. కేసులు పెట్టుకోవడం పరాకాష్ఠ.



ఇటీవల చేతులు కలిపిన వసంత కృష్ణప్రసాద్, దేవినేని ఉమ (ఇన్‌సెట్‌లో) ఓ టీవీ చానల్‌లో పరస్పర ఆరోపణలు చేసుకుంటున్న ఉమ, కృష్ణప్రసాద్

నాయకులు, కార్యకర్తలే బకరాలా?

..మైలవరం నియోజకవర్గానికి చెందిన టీడీపీ నాయకులు వసంత, దేవినేనిలకు అప్పుడు, ఇప్పుడు బకరాల్లా కనిపిస్తున్నట్లుంది. వైఎస్సార్ సీపీ నుంచి గత ఎన్నికల్లో గెలుపొంది ఆ పార్టీకి వెన్నుపోటు పొడిచి ప్రస్తుతం టీడీపీ మైలవరం అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్న వసంత ఇరుపార్టీల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. డబ్బు ఉందనే అహంకారంతో పేదలు, బడుగు వర్గాల ఓటర్లను కొనుగోలు చేసేయవచ్చనే అంచనాలతో ఇష్టారీతిన ప్రలోభాలకు ప్రయత్నిస్తున్నారు. నోట్ల కట్టలను పరిచేయవచ్చనే భావజాలంతో తమను చిన్నచూపు చూస్తున్నారని స్థానిక నేతలు గుర్తుచేస్తున్నారు.

రాజకీయం కోసం దేనికైనా.. ఎంతవరకైనా..

..గడిచిన ఐదేళ్లలో వసంత, దేవినేని ఆయా పార్టీల నాయకులను, కార్యకర్తలను తమ ఇష్టానుసారం వాడేసుకున్నారు. ఇప్పుడు తామిరువురం ఒక్కటేనని చేయిచేయి కలుపుకొని, పచ్చ చొక్కాలు తొడుక్కుని అదే నియోజకవర్గంలో తిరుగుతున్నారు. ఉమ్మడిగానూ మాట్లాడుతున్నారు. పైగా వసంతను గెలిపించాలని దేవినేని ఉమా అభ్యర్థిస్తుండటమే అత్యంత హాస్యాస్పదమని, ఇంతకన్నా దివాళాకోరుతనం ఉంటుందా? అని ఇరువర్గాల నాయకులు నొరెళ్లబెడుతున్నారు. మనిషన్నాక కాస్త అయినా సిగ్గూ శరం ఉంటుందని వీరికి అలాంటి వేమీ లేవని స్వపక్షీయులే అసహ్యించుకుంటున్నారు. 'ఉమా మా నాయకుడని, మాకు అత్యంత సన్నిహితుడని చెప్పుకోవడానికి మాకిప్పుడు సిగ్గేస్తోంది. వాళ్ల అన్నయ్య వెంకటరమణ స్నేహితులుగా గడచిన అన్ని ఎన్నికల్లో ఉమకు తోడుగా నిలిచాం. అన్నిటికీ తెగించి తలపడ్డాం. ఉమ్మడిగా కష్టపడ్డాం. గెలిపించాం కూడా. ఇలా నేను ఒక్కడినే కాదు. పది మందికి పైగా మేమంతా జట్టుగా ఉన్నాం. ఇప్పుడు ఒక్కరంటే ఒక్కరం ఉమ వెంట నడవడం లేదు. పార్టీ కూడా అతనికి సీటు ఇవ్వలేదులెండి' అని విజయవాడ గాయత్రీనగర్‌లో ఉంటున్న వారు 'సాక్షి'కి చెప్పారు. ఇప్పటి వరకు ఉమ ఒక్కడినే తప్పుడోడు అనుకున్నాం. అతని కన్నా పనికిమాలిన వాడు, పచ్చిమోసగాడుగా వసంత కనిపిస్తున్నాడు' అని ముక్తాయించారు. గత ఐదేళ్లలో పార్టీని, కులాన్ని అడ్డుపెట్టుకుని చాలా అరాచకాలే చేశాడు. ఇప్పటికి వైఎస్సార్ సీపీకి కృష్ణ ప్రసాద్ అనే చీడ పోయిందని నియోజకవర్గ ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. వారిద్దరి గురించి మా వద్ద చాలా విషయాలు, వివరాలే ఉన్నాయని, అటు వెళ్లడానికి ఇష్టంలేకే ఇప్పుడు విజయవాడ నగరంలో, ముఖ్యంగా వెస్ట్‌లో పార్టీ తరపున తిరుగుతున్నాం. మైలవరాన్ని విడిచి ఇలా రావాల్సి వస్తుందని మేమెప్పుడూ అనుకోలేదని పంటకాలవ ప్రాంతంలోని ఓ నాయకుడు ఆవేదన వ్యక్తంచేశారు. మేం అంతా టీడీపీ వీరవిధేయులమైనప్పటికీ మైలవరం ఓటర్లు వసంతకు తగిన బుద్ధి చెప్పాలని, ఉమకు ఇంకా గుణ పాఠం నేర్పాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అభిప్రాయపడటాన్ని చూస్తుంటే వసంత కృష్ణ ప్రసాద్, దేవినేని ఉమల స్థితిగతులు ఎలాంటివో తేటతెల్లమవుతున్నాయి.

ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి



పెనమలూరు: ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని, అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఎన్నికల పరిశీలకుడు నరహరసింగ్ బంగర్ అన్నారు. ఆయన పెనమలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బ్యాలెట్ ఓటింగ్‌కు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరిశీలకుడు మాట్లాడుతూ ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు సమకూర్చాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో ఓటర్లు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఆర్‌ఓలు ఎం.వెంకటేశ్వరరావు, ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయాన్ని కాంక్షిస్తూ మొక్కు



గణపేశ్వరం(నాగాయలంక): వైఎస్సార్ సీపీ మళ్లీ అధికారంలోకి వచ్చి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా గద్దెనెక్కాలని, అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబు, బందరు ఎంపీ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్ ఘనవిజయం సాధించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు గణపేశ్వరం దుర్గమ్మకు మొక్కుకున్నారు. వైఎస్సార్ సీపీ రైతు నేత, డీసీ మాజీ చైర్మన్ బీసాబత్తుని ప్రసాద్ నాగాయలంక నుంచి తొమ్మిది కిలోమీటర్ల దూరంలోని గణపేశ్వరం గ్రామానికి కాలినడకన వెళ్లి మొక్కుకున్నారు. గుడికి చేరాక ప్రసాద్, ఆయన సతీమణి శ్రీలక్ష్మి ఆలయ అర్చకుడు పోతుకూచి సత్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో పూజలు జరిపారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రెడ్డి భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించే వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో ప్రతులను దుర్గమ్మ మూల విరాట్ పాదాల చెంత ఉంచి కుంకుమ పూజ చేయించారు. తొలుత కాలినడక కార్యక్రమాన్ని మండల పార్టీ రైతు విభాగం అధ్యక్షుడు భీమా బాబూరావు, బర్రంకు పీఏసీఎస్ అధ్యక్షుడు తోట సాయిబాబు ప్రారంభించారు. ఎదురుమొండి ఎంపీటీసీ సభ్యుడు మోకా నాగప్రసాద్, మండల బీసీ సెల్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెన్ను రంగారావు, తానంకి వేణు, రేమాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు స్లిప్పులతో టీడీపీ ప్రచారం



కంకిపాడు: ఎన్నికల ప్రవర్తనా నియమావళిని టీడీపీ, మిత్ర కూటమి యథేచ్ఛగా ఉల్లంఘిస్తోంది. ఎన్నికలు సమీపిస్తుండటంతో ఓటర్లకి అందించే స్లిప్పుల్లోనూ టీడీపీ, మిత్ర కూటమి అడ్డగోలు ప్రచారాన్ని సాగిస్తోంది. ఎన్నికల నిబంధనావళి మేరకు అధికారులు ముద్రించిన ఓటరు స్లిప్పులే ఓటర్లకు చేరాలి. టీడీపీ, జనసేన కూటమి కోడ్ ఉల్లంఘించి నియోజకవర్గం వ్యాప్తంగా ఓటర్లకు ఓటరుస్లిప్పులు పంపిణీ చేస్తోంది. దీంతో పాటుగా దీర్ఘ సుమంగళీభవ అంటూ బొట్టు బిళ్లల అట్ట అంటించి ప్రచార కరపత్రాలను అందిస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తోంది.

కాంగ్రెస్, టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరికలు



వంశీ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన నేతలు



పార్టీలో చేరిన అర్చకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెలంపల్లి, పక్కన కార్పొరేటర్ శర్వాణిమూర్తి



పార్టీలో చేరిన యువతతో ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు, ప్రజాప్రతినిధులు

గన్నవరం: మండలంలోని కేసరపల్లి బాబుజగ్జీవన్‌రామ్‌నగర్‌కు చెందిన 40 మంది కాంగ్రెస్, టీడీపీ నేతలు సోమవారం వైఎస్సార్ సీపీలో చేరారు. గొల్లనపల్లిలో జరుగుతున్న ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ వీరికి వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వంశీ మోహన్ మాట్లాడుతూ.. పేదలకు మరింత మేలు జరిగేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. వైస్ ఎంపీపీ కాలగడ్డ శివ నాగరాజకుమారి, సర్పంచి చేబ్రోలు లక్ష్మీమౌనిక, నాయకులు మెండెం రాంబాబు, బొడ్డు అంజనేయవరప్రసాద్, మేడూరి పుష్పనాథం, మరీదు రాంబాబు, పలగాని శివాజీ, కాటూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం అభ్యర్థి వంశీ ఆధ్వర్యంలో..
హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలం రంగన్నగూడెంనకు చెందిన మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకురాలు కె.ఝాన్సీరాణి నేతృత్వంలో తెలుగు యువత నాయకుడు కోమర్తి సాయిరాంతో పాటు టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి 80 మంది మహిళలు వైఎస్సార్ సీపీలో చేరారు. గన్నవరం మండలం గొల్లనపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీ సమక్షంలో వీరంతా పార్టీలో చేరారు. వీరికి వల్లభనేని వంశీ వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ గోసుల శివభరత్‌రెడ్డి, పార్టీ నేతలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన 100 మంది అర్చకులు
అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): అర్చకులు, పురోహితులకు అసలైన గౌరవం ఇచ్చి వారి అభ్యున్నతికి కృషిచేసిన ఏకైక ప్రభుత్వం తమదని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. అర్చకులు, పురోహితులు 100 మంది టీడీపీని వీడి కార్పొరేటర్ శర్వాణి మూర్తి ఆధ్వర్యంలో సోమవారం వైఎస్సార్ సీపీలో చేరారు. సింగ్‌నగర్ ఆంధ్రప్రభ కాలనీలోని సెంట్రల్ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వారికి వెలంపల్లి శ్రీనివాసరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం అర్చకులు, పురోహితులు వెలంపల్లిని వేద మంత్రాలతో ఆశీర్వదించారు. ప్రకాష్ శర్మ, మురళి శ్రీనివాస అవధాన్, షణ్ముఖ శర్మ, డాక్టర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే యువతకు బంగారు భవిష్యత్తు
మైలవరం: వైఎస్సార్ సీపీతోనే యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందని మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు తెలిపారు. మైలవరం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి సమీపంలోని వైఎస్సార్ కాలనీకి చెందిన 70 మంది యువత సోమవారం తిరుపతిరావు సమక్షంలో పార్టీలో చేరారు. వారికి తిరుపతిరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. యువత కలలు సాఫల్యం కావాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా అధికారంలోకి తీసుకురావాలని ఆయన కోరారు.

సైకత శిల్పం స్ఫూర్తి.. ఓటర్ల చైతన్య దీప్తి



బందరు రోడ్డులోని సామాజిక న్యాయ శిల్పం వద్ద ఓటర్లను చైతన్యపరుస్తూ రూపొందించిన సైకత శిల్పం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఓటర్లను జాగృతం చేసేందుకు రూపొందించిన సైకత శిల్పం చూపరులను ఆకట్టుకుంటుంది. ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బందరు రోడ్డులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ఎదుట కైకలూరు మండలం పల్లెవాడకు చెందిన సైకత శిల్పి ఆకునూరి బాలాజీ వరప్రసాద్ సైకత శిల్పాన్ని రూపొందించారు. 'ఓటు అమ్మకానికి కాదు.. నేను కచ్చితంగా ఓటు వేస్తాను.. డబ్బు, మద్యం, బహుమతులు వంటి ప్రలోభాలకు లొంగొద్దు..' అన్న సందేశాలతో శిల్పాన్ని తీర్చిదిద్దారు. దీనిని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. సైకత శిల్పి బాలాజీ వరప్రసాద్‌ను సత్కరించారు. జిల్లా స్వీప్ కార్యక్రమాల నోడల్ అధికారి యు.శ్రీనివాసరావు, ప్రజా గాయకుడు ఆర్.పిచ్చయ్య, కళాకారుడు అరవ రమేష్, గాంధీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం హోరు.. ఫ్యాన్ జోరు



విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం న్యూరాజరాజేశ్వరిపేటలో ఓట్లు అభ్యర్థిస్తున్న వెలంపల్లి శ్రీనివాసరావు, కార్పొరేటర్ దేవి



విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వించిపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ అభ్యర్థి ఆసిఫ్



గన్నవరం నియోజకవర్గం బీబీ గూడెంలో ఎమ్మెల్యే అభ్యర్థి వంశీని కలిసి మద్దతు తెలుపుతున్న గిరిజన సంఘ నాయకులు

- సమీపిస్తున్న సార్వత్రిక ఎన్నికల తేదీ
- ప్రచారానికి మిగిలి ఉంది ఐదు రోజులే
- వైఎస్సార్ సీపీ అభ్యర్థుల ప్రచారం ఉధృతం
- ఆత్మీయ స్వాగతం పలుకుతున్న ఓటర్లు
- ప్రజాస్పందన లేక టీడీపీ అభ్యర్థులు బేజారు

సాక్షి ప్రతినిధి, విజయవాడ: సార్వత్రి ఎన్నికల తేదీ సమీపిస్తోంది. ప్రచారానికి మరో ఐదు రోజుల గడువు మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఉధృతంగా ప్రచారం చేస్తున్నారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా తమ నియోజకవర్గాలను చుట్టేస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి తమను గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు గడప గడపలోనూ అపూర్వ ఆదరణ లభిస్తోంది. సంక్షేమ ప్రభుత్వం కోసం వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపిస్తామని ప్రజలు స్పష్టంచేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు పగలు ప్రచారం చేస్తూ ఓటరు దేవుళ్లను ప్రసన్నం చేసుకొనేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. రాత్రిళ్లు నాయకులను కలిసి తమకు మద్దతు ఇవ్వాలని వేడుకొంటున్నారు.

గడప గడపలో అపూర్వ ఆదరణ
వైఎస్సార్ సీపీ అభ్యర్థులు వివిధ కార్యక్రమాల ద్వారా ఇప్పటికే తమ నియోజకవర్గాల్లోని ప్రతి గడపను మూడు సార్లకు పైగా సందర్శించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రతి కుటుంబానికి వ్యక్తిగతంగా సంక్షేమ పథకాల రూపంలో చేకూరిన లబ్ధి వివరాలతో కూడిన కరపత్రాలను అందించారు. దీంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మేలు జరిగి ఉంటేనే ఓట్లు వేయాలని కోరుతున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఆయా నియోజకవర్గాల్లో జరిగిన అభివృద్ధిని వివరిస్తున్నారు. ప్రతి గ్రామంలో సచివాలయం, ఆర్‌బీకే, రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్.. ఇలా కళ్లెదుటే కనిపిస్తున్న భవనాలను చూపిస్తున్నారు. సచివాలయాల ద్వారా ప్రజల వద్దకే సుపరిపాలనను తెచ్చిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ప్రజలు సైతం ప్రచారంలో భాగంగా తమ ఇంటికి వచ్చిన వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు సాదరంగా స్వాగతం పలుకుతున్నారు. హారతులు ఇచ్చి విజయీభవ అంటూ దీవిస్తున్నారు. తమ మేలు కోరి, పాలన అందిస్తున్న ప్రభుత్వాన్ని గెలిపిస్తామని భరోసా ఇస్తున్నారు. ప్రజల ఆదరణతో ఉమ్మడి కృష్ణా జిల్లాలోని విజయవాడ, మచిలీపట్నం లోక్‌సభ, అసెంబ్లీ అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు.

టీడీపీ ప్రచారాలకు ప్రజాస్పందన కరువు
ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని టీడీపీ సర్వశక్తులూ ఒడ్డుతోంది. జనసేన, బీజేపీలతో పొత్తు పెట్టుకుంది. ఎన్నికల్లో గెలుపు కోసం మూడు పార్టీల అభ్యర్థులు వాడవాడనా ప్రచారం చేస్తున్నా ప్రజల నుంచి స్పందన కనిపించడంలేదు. క్షేత్రస్థాయిలో పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో పక్కదారులు చూస్తున్నారు. ఓటర్లను బుట్టలో వేసుకొనేందుకు మాయ మాటలు, అలవికాని హామీలు గుప్పిస్తున్నారు. ప్రచారంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనకపోవడంతో అడ్డాకూలీలను తెచ్చుకుంటున్నారు. పార్టీలో ఉన్న గ్రూపు తగాదాలు అభ్యర్థులకు తలనొప్పిగా మారాయి. టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో సమన్వయం కొరవడింది. దీంతో అభ్యర్థులకు తిప్పలు తప్పటం లేదు. చంద్రబాబు బూటకపు హామీలను ప్రజలు నమ్మడం లేదని గుర్తించిన అభ్యర్థులు చివరి అస్త్రంగా ప్రలోభాల పర్వానికి తెరలేపారు. పట్టణాలు, గ్రామాల్లో ద్వితీయ శ్రేణి నాయకులను తమవైపు తిప్పుకొనేందుకు డబ్బు సంచులతో ఆశచూపుతున్నారు. పగలైతే అందరికీ తెలుస్తుందని గుట్టుగా రాత్రివేళ ఈ బేరసారాలు సాగిస్తున్నారు. క్షేత్రస్థాయిలో అభ్యర్థుల ప్రచారానికి ఆశించిన మేర స్పందన లేకపోవడంతో ఓటర్లను తమ వైపు తిప్పుకొనేందుకు సామదానదండోపాయలను సైతం ప్రయోగిస్తున్నారు.

సకుటుంబ సపరివార సమేతంగా..
ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తమ వంతు సాయం చేస్తున్నారు. దీంతో సకుటుంబ సపరివార సమేతంగా అభ్యర్థుల ఎన్నికల ప్రచారం సాగుతోంది. ప్రధాన పార్టీలకు చెందిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల తరఫున కుటుంబ సభ్యులు, బంధువులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి తమ వారికి ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు. వారంతా అలుపెరగకుండా శ్రమిస్తున్నారు. ఓటర్లను ఆకట్టుకొనేందుకు ప్రయత్నిస్తున్నారు.

కూటమి నేతలకు మల్లాది సెల్ఫీ చాలెంజ్



మధురానగర్ ఆర్‌యూబీ వద్ద సెల్ఫీ చాలెంజ్ చేస్తున్న మల్లాది విష్ణు

మధురానగర్(విజయవాడసెంట్రల్): విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం, రోడ్డు పనులపై చర్చకు ఎమ్మెల్యే మల్లాది విష్ణు సెల్ఫీ చాలెంజ్ చేశారు. మధురానగర్ ఆర్‌యూబీ వద్ద ఆయన సోమవారం ఫొటో దిగి దమ్ముంటే చర్చకు రావాలని కూటమి నేతలను సవాల్ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో ఆశించిన దాని కంటే సెంట్రల్ నియోజకవర్గం మెరుగైన ప్రగతిని సాధించిందని మల్లాది విష్ణు స్పష్టంచేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులు, 14వ ఆర్థిక సంఘం, 15వ ఆర్థిక సంఘం, వీఎంసీ జనరల్ ఫండ్స్.. ఇలా పెద్దఎత్తున నిధులను సమీకరించుకుని ప్రజావసరాలను తీరుస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా రోడ్లను ఎప్పటికప్పుడు ఆధునీకరించినట్లు వెల్లడించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక సెంట్రల్ నియోజకవర్గంలో అక్షరాలా రూ.200 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. రూ.22 కోట్లతో మధురానగర్ రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి, ఆ ప్రాంత ప్రజల కల సాకారం చేశామని పేర్కొన్నారు. మధురానగర్ సాయిబాబా గుడి నుంచి రైల్వే గేట్ వరకు రూ.కోటితో రోడ్డును ఆధునీకరించామన్నారు. రూ.2.50 కోట్లతో చేపట్టిన విజయవాడ – నూజివీడు రహదారి నియోజకవర్గానికే మణిహారంగా మారిందన్నారు. అజిత్‌సింగ్ నగర్ ప్రాంత ప్రజలు రాకపోకలకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ఆర్‌యూబీని పునరుద్ధరించుకున్నామని మల్లాది విష్ణు తెలిపారు. చంద్రబాబు హయాంలో చెరువును తలపించిన లోటస్ ప్రాంతాన్ని రూ.6 కోట్ల మోడల్ ప్రాంతంగా తీర్చిదిద్దామని వివరించారు. సత్యనారాయణపురంలో కొత్తగా రోడ్ల నిర్మాణంతో ఆ ప్రాంత ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామన్నారు. అనుమానం ఉంటే ఈ పనులను పరిశీలించుకోవచ్చని కూటమి నేతలకు సూచించారు. 96 వార్డు సచివాలయాల పరిధిలో విడుదలైన రూ.19.20 కోట్ల గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో 21 డివిజన్లలోని అనేక రహదారులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని తెలిపారు. 95 శాతానికి పైగా పనులు పూర్తి చేసి.. ప్రజావసరాలను తీర్చినట్లు మల్లాది విష్ణు వివరించారు.

బహిరంగ చర్చకు సిద్ధమా?
రోడ్లపై మాట్లాడే నైతిక అర్హత కూటమి నేతలు, పచ్చ పత్రికలకు ఏమాత్రం లేదని మల్లాది విష్ణు స్పష్టంచేశారు. ధైర్యం ఉంటే ఎవరి హయాంలో రోడ్ల నిర్మాణానికి ఎంత ఖర్చు చేశారో బహిరంగ చర్చకు రావాలని సవాలు విసిరారు. టీడీపీ హయాంలో 2014 నుంచి 2019 వరకు ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రాజ్, జాతీయ రహదారులకు కలిపి రూ.23,792.19 కోట్లు మాత్రమే ఖర్చు చేయగా, వైఎస్సార్ సీపీ పాలనలో 2019 నుంచి 2024 వరకు ఏకంగా రూ.46,383.20 కోట్లు వెచ్చించినట్లు వెల్లడించారు. రోడ్ల అభివృద్ధిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధికి ఇదొక నిదర్శనమన్నారు. ఈ వాస్తవాలను గుర్తించి ప్రజలను తప్పుదోవ పట్టించే కార్యక్రమాలను కూటమి నేతలు మానుకోవాలని హితవుపలికారు. ప్రజావసరాలను గుర్తించి పరిష్కరించడంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి మరెవరూ సాటిరారని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి.. వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావును అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



రేపల్లెలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల బహిరంగ సభకు హాజరైన భారీ జనసందోహంలో ఓ భాగం



మాచర్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల బహిరంగ సభకు హాజరైన అశేష జనవాహినిలో ఓ భాగం

కూటమి కుట్రలు

ఇప్పటికే కొనసాగుతున్న పథకాలనూ అడ్డుకుంటారా? ● ఎన్నికల కమిషన్‌పై తీవ్ర ఒత్తిడి తెచ్చి ఆపేస్తారా?

● అక్కచెల్లెమ్మల ఖాతాలకు పోవాల్సిన డబ్బులను దిక్కుమాలిన చంద్రబాబు ఆపుతున్నాడు

● రేపల్లె, మాచర్ల, మచిలీపట్నం ఎన్నికల సభల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ధ్వజం

మన అభ్యర్థులను ఆశీర్వదించండి

బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్, రేపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి ఈవూరి గణేష్, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, మాచర్ల ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, బందరు ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కిట్టు (కృష్ణమూర్తి), ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును మీరంతా ఆశీర్వదించి గొప్ప మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నా.







ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్, రేపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి ఈవూరి గణేష్, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్, మాచర్ల ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు, ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి(కిట్టు)లను గెలిపించాలని కోరుతున్న సీఎం వైఎస్ జగన్

మీ కళ్లెదుటే కనిపిస్తున్న విప్లవాలు..

గ్రామంలోనే 600 రకాల సేవలు అందిస్తున్న సచివాలయం, 60–70 ఇళ్లకు వలంటీర్ సేవలు, ఆర్బీకేలు, విలేజ్ క్లినిక్స్, నాడు–నేడుతో బాగుపడ్డ ఇంగ్లిష్ మీడియం స్కూళ్లు, గ్రామానికే ఫైబర్ గ్రిడ్, నిర్మాణంలో డిజిటల్ లైబ్రరీలు, మహిళా పోలీస్, దిశ యాప్.. లాంటి మన కళ్లెదుటే కనిపిస్తున్న విప్లవాలను ఇంతకు ముందెప్పుడైనా చూశారా? 14 ఏళ్లు అధికారంలో ఉండి మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు పేరు చెబితే ఏ పేదవాడికీ ఒక్క మంచి కూడా గుర్తురాదు. ఈ ఎన్నికల్లో పేదల శత్రువులంతా.. పేదలకు అండగా నిలబడిన ఒక్క మీ జగన్ మీద ఎంత దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారో మీరే చూస్తున్నారు. మళ్లీ వలంటీర్లు మీ ఇంటికే రావాలన్నా, పేదవాడి భవిష్యత్ మారాలన్నా, పథకాలన్నీ కొనసాగాలన్నా, లంచాలు, వివక్ష లేని పాలన జరగాలన్నా, పిల్లల చదువులు, బడులు బాగుండాలన్నా, మన హాస్పిటళ్లు, వ్యవసాయం మెరుగ్గా ఉండాలన్నా ఫ్యాను గుర్తు మీద రెండు బటన్లు నొక్కాలి. మంచి చేసిన ఫ్యాను ఇంట్లో ఉండాలి. చెడు చేసిన సైకిల్ ఇంటి బయటే ఉండాలి. తాగేసిన టీ గ్లాస్ సింక్‌లోనే ఉండాలి.

2014లో బాబు ముఖ్యమైన మోసాలివీ..

- రూ.87,612 కోట్ల రైతు రుణాలు మాఫీ అయ్యాయా?
- రూ.14,205 కోట్ల పొదుపు సంఘాల రుణాలు మాఫీ చేశాడా?
- ఆడబిడ్డ పుడితే మహాలక్ష్మి పథకం కింద రూ.25 వేలు కాదు కదా.. ఒక్క రూపాయైనా ఎవరి ఖాతాలోనైనా జమ చేశాడా?
- ఇంటికో ఉద్యోగం లేదంటే రూ.2వేలు నిరుద్యోగ భృతి ఇస్తామన్నాడు. మరి ఐదేళ్లలో రూ.1.20 లక్షలు ఏ ఇంటికైనా ఇచ్చాడా?
- అర్హులందరికీ మూడు సెంట్ల స్థలం, కట్టుకునేందుకు పక్కా ఇళ్లు అన్నాడు. ఏ ఒక్కరికైనా సెంటు స్థలం ఇచ్చాడా?
- రూ.10 వేల కోట్లతో బీసీ సబ్ ప్లాన్, చేనేత, పవర్ లూమ్స్ రుణాల మాఫీ జరిగిందా?
- ఉమెన్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఏర్పాటు చేశాడా?
- సింగపూర్‌కి మించి అభివృద్ధి, ప్రతి నగరంలోనూ హైటెక్ సిటీ నిర్మాణం జరిగిందా? రేపల్లె, మాచర్ల, మచిలీపట్నంలలో ఎవరికైనా కనిపిస్తోందా?
- ప్రత్యేక హోదా తేకపోగా అమ్మేశాడు.
- మరోసారి వంచనకే ముగ్గురూ కొత్త మోసాలతో వస్తున్నారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్, ఇంటింటికీ కేజీ బంగారం, బెంజి కార్లు అంటూ నమ్మబలుకుతున్నారు.

వదినమ్మ బంధువులే...!

ఇవాళ వాళ్ల అబద్ధాలు ఏ స్థాయికి వెళ్లిపోయాయంటే.. కొద్ది వారాల క్రితం ఓ ప్రైవేట్ ఆక్వా కంపెనీ కంటైనర్‌లో విశాఖకు ఏకంగా రూ.2లక్షల కోట్ల విలువైన డ్రగ్స్ తెచ్చారని, అదంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పనే అంటూ ఇదే చంద్రబాబు, ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ 5, దత్తపుత్రుడు దుష్ప్రచారం చేశారు. తీరా చూస్తే ఆ కంటైనర్ బుక్ చేసింది ఎవరంటే... చంద్రబాబు వదినమ్మ బంధువులే. తమవారేనని ఎప్పుడైతే బయటకు వచ్చిందో... అప్పుడు అందరూ గప్‌చుప్! అది బయటకు వచ్చేదాకా రూ.రెండు లక్షల కోట్ల డ్రగ్స్ అంట... తెచ్చింది వైఎస్సార్‌సీపీ అంట... అని బురద చల్లేయడమే!

\- మచిలీపట్నం సభలో సీఎం జగన్

ఈసీపై ఒత్తిడి తెచ్చి..

వీళ్ల కుట్రలు ఏ స్థాయికి వెళ్లాయంటే.. మనం బటన్లు నొక్కిన ఆన్ గోయింగ్ స్కీమ్స్‌ను కూడా ఎన్నికల కమిషన్‌పై తీవ్ర ఒత్తిడి తెచ్చి అక్కచెల్లెమ్మల ఖాతాలకు పోవాల్సిన డబ్బులను దిక్కుమాలిన చంద్రబాబు ఆపుతున్నాడు.

\- బందరు సభలో సీఎం జగన్

జగన్ అనే రైతు చల్లిన విత్తనాలు..

జగన్ అనే రైతు.. రాష్ట్రం అనే పంటపొలంలో విప్లవాత్మక మార్పులు, సంక్షేమ పథకాలు, మంచి భవిష్యత్తు అనే విత్తనాలను నాటాడు. ఇవాళ్టికి ఐదేళ్లు అయింది. ప్రతి గ్రామం, పట్టణం, సామాజికవర్గాల్లో మొక్కలు ఏపుగా ఎదుగుతున్నాయి. మరో 15 ఏళ్లలో అవి మహా వృక్షాలు అవుతాయి. పిల్లలు క్వాలిటీ చదువులతో బయటకు వస్తారు. ఐబీ సిలబస్ చదువులతో స్టాన్‌ఫర్డ్, హార్వర్డ్ నుంచి 25 శాతం కరిక్యులమ్‌తో డిగ్రీ పూర్తి చేసి ఆ కోర్సులకు సంబంధించిన సర్టిఫికెట్లు అందుకుంటారు. అనర్గళంగా ఇంగ్లిష్‌లో మాట్లాడుతూ అత్యుత్తమ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకుంటారు. వారి బతుకులు, పేద కుటుంబాల తలరాతలు మారతాయి. పేదరికం అన్నది మటుమాయం అయిపోతుంది. మీ బిడ్డ ప్రతి ఆలోచనా పేదవాడి బతుకులు ఎలా మార్చాలన్నదే.

\- రేపల్లె సభలో సీఎం జగన్

సాక్షి ప్రతినిధి, గుంటూరు/
సాక్షి, నరసరావుపేట/సాక్షి ప్రతినిధి, విజయవాడ:

ఎన్నికల కమిషన్ మీద తీవ్ర ఒత్తిళ్లు తెచ్చి ఇప్పటికే అమలవుతున్న పథకాలను (ఆన్ గోయింగ్) సైతం అడ్డుకుంటూ పేదలు, రైతులు, మహిళలు, అవ్వాతాతల పట్ల చంద్రబాబు రాక్షసంగా ప్రవర్తిస్తున్నారని ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గతంలోనే ప్రవేశపెట్టి, కొనసాగుతున్న పథకాలకు సంబంధించి బటన్లు నొక్కినా కూడా అక్కచెల్లెమ్మల ఖాతాలకు డబ్బులు జమ కాకుండా కావాలనే ఆపుతున్నారని మండిపడ్డారు. ప్రజలకు అందాల్సిన మంచికి అడ్డుపడుతూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. 'ఇన్ని కుట్రలు పన్నుతున్నారు. ఇష్టాను సారంగా అధికారులను మారుస్తున్నారు. ఎన్నికలు బాగా జరుగుతాయనే నమ్మకం సన్నగిల్లుతోంది. కేవలం పేదలకు మంచి చేసే మీ జగన్ ఉండకూడదనే ఇవన్నీ చేస్తున్నారు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత అన్నది చాలా అవసరం. అలాంటి వారికే ఓటు వేస్తామని గట్టి సందేశం ఇవ్వాలి. మనం ఓటు వేస్తే ఢిల్లీ దాకా ఆ మెసేజ్ వినిపించాలి' అని రాష్ట్ర ప్రజలకు సీఎం జగన్ విజ్ఞప్తి చేశారు. కిరాణా దుకాణాల్లో గంజాయి అమ్ముతున్నారంటూ చంద్రబాబు, దత్తపుత్రుడు సంస్కారహీనంగా, పరమ దుర్మార్గంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి దుష్ప్రచారాలతో రాష్ట్రం పరువు ఏమవుతుందనే కనీస ఇంగిత జ్ఞానం లేకుండా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా కిరాణా షాపులు నడుపుకొంటున్న అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలు గంజాయి విక్రయిస్తున్నారంటూ వ్యాఖ్యలు చేసిన చంద్రబాబుకు ఓటు అనే అస్త్రంతో గట్టిగా బుద్ధి చెప్పాలని సూచించారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పైనా దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం జగన్ ఆగ్రహం వ్యక్తంచేశారు. భూ వివాదాలు పెరిగిపోయి కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా ఎలాంటి వివాదం లేదని ప్రభుత్వమే గ్యారెంటీ ఇస్తూ టైటిల్ ఇన్సూరెన్స్‌తో సంస్కరణ తేవాలన్నది మీ బిడ్డ ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సర్వే పూర్తి అయిన 6 వేల రెవెన్యూ గ్రామాల్లో ఏ ఒక్క రైతు అయినా తన భూమి లాక్కున్నట్లు చెప్పారా? అని చంద్రబాబు, ఎల్లో మీడియాను నిలదీశారు. చంద్రబాబును నమ్మడం అంటే మరోసారి మోసపోవడం, కొండ చిలువ నోట్లో తలకాయ పెట్టడమేనని ప్రజలను హెచ్చరించారు. ఇది చరిత్ర చెబుతున్న సత్యమన్నారు. సోమవారం ఉదయం బాపట్ల జిల్లా రేపల్లెలో, మధ్యాహ్నం పల్నాడు జిల్లా మాచర్లలో, సాయంత్రం కృష్ణా జిల్లా మచిలీపట్నంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభల్లో సీఎం జగన్ ప్రసంగించారు. మూడు సభల్లో సీఎం ఏమన్నారంటే...

గతంలో ఎప్పుడైనా జరిగాయా?

వారం రోజుల్లో కురుక్షేత్ర మహా సంగ్రామం జరగబోతోంది. ఇవి కేవలం ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎన్నుకునేవి కావు. ఈ ఎన్నికలు రాబోయే ఐదేళ్ల ఇంటింటి భవిష్యత్తు, పథకాల కొనసాగింపును నిర్ణయించేవి. మీ జగన్‌కు ఓటేస్తే పథకాలు, ఇంటింటి అభివృద్ధి కొనసాగింపు. పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నీ ముగింపు, మళ్లీ మోసపోవడమే. చంద్రముఖి మళ్లీ నిద్ర లేచి లకలక లకలకా.. అంటూ ఐదేళ్లు మీ రక్తం తాగేందుకు మీ గడప తొక్కుతుంది. చంద్రబాబుకు ఏ రోజూ మాట మీద నిలబడ్డ చరిత్ర లేదు. సాధ్యం కాని హామీలతో బాబు విడుదల చేసిన మేనిఫెస్టో ఆయన మోసాలను కళ్లకు కడుతుంది. మరోవైపు అక్కచెల్లెమ్మల బాగు కోసం మీ బిడ్డ 59 నెలల వ్యవధిలో ఏకంగా రూ.2.70 లక్షల కోట్లు పారదర్శకంగా నేరుగా అందించి 130సార్లు బటన్లు నొక్కాడు. రాష్ట్రంలో గతంలో నాలుగు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే ఉంటే మీ బిడ్డ ఏకంగా మరో 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాడు. ఏ సచివాలయానికి వెళ్లినా నా తమ్ముళ్లు, చెల్లెమ్మలు 1.31 లక్షల మంది చిరునవ్వుతో ఉద్యోగాలు చేస్తూ కనిపిస్తారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎక్కడా సిబ్బంది కొరత లేకుండా పోస్టులను భర్తీ చేశాం. ఇలాంటివి గతంలో ఎప్పుడైనా జరిగాయా?

పథకాల విప్లవం.. గడగడా చెబుతా

నాడు–నేడుతో బాగుపడ్డ గవర్నమెంట్ స్కూళ్లు, ఇంగ్లిష్ మీడియం, 6వ తరగతి నుంచే డిజిటల్ బోధన, ఐఎఫ్‌పీలు, 8వ తరగతికి రాగానే పిల్లల చేతుల్లో ట్యాబ్‌లు, 3వ తరగతి నుంచే టోఫెల్ క్లాసులు, సబ్జెక్ట్ టీచర్లు నుంచి ఏకంగా ఐబీ దాకా మన ప్రయాణం కొనసాగుతోంది. పిల్లల చేతుల్లో తొలిసారిగా బైలింగ్వల్ టెక్ట్స్ బుక్స్ (ద్వి భాషా పాఠ్యపుస్తకాలు) కనిపిస్తున్నాయి. బడులు తెరవగానే విద్యాకానుక, రోజుకో రుచికరమైన మెనూతో గోరుముద్ద, పిల్లలను చదివించేలా తల్లులను ప్రోత్సహిస్తూ అమ్మఒడి లాంటి గొప్ప కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఉన్నత చదువులు అభ్యసించే 93 శాతం మంది విద్యార్థులకు విద్యాదీవెనతో పూర్తి ఫీజులు చెల్లిస్తున్నాం. ఖర్చులకు ఇబ్బంది పడకుండా వసతి దీవెన అందిస్తున్నాం. విద్యారంగంలో ఇలాంటి విప్లవాలు గతంలో ఉన్నాయా?

అక్కచెల్లెమ్మల సాధికారత..

చరిత్రలో ఏ ప్రభుత్వమూ చేయని రీతిలో మహిళా సాధికారతపై మీ బిడ్డ చిత్తశుద్ధితో వ్యవహరించాడని గర్వంగా చెబుతున్నా. నా అక్కచెల్లెమ్మలు సొంత కాళ్లపై నిలదొక్కుకునేలా ఓ ఆసరా, సున్నా వడ్డీ, చేయూత, కాపునేస్తం, ఈబీసీ నేస్తంతోపాటు ఏకంగా 31లక్షల ఇళ్ల పట్టాలు, 22లక్షల గృహ నిర్మాణాలు చేపట్టాం. అవ్వాతాతలు ఇబ్బంది పడకూడదని గతంలో ఏ ప్రభుత్వమైనా ఆలోచన చేసిన పరిస్థితులు ఉన్నాయా? వారి కష్టాలను గుర్తించి ఇంటికే రూ.3 వేల పెన్షన్, ఇంటివద్దకే పౌర సేవలు, పథకాలు, రేషన్ డెలివరీ చేస్తున్నాం.

రైతన్నకు అండగా...

పదిమందికి పట్టెడన్నం పెట్టే రైతన్నలకు గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా పెట్టుబడి సాయంగా రైతుభరోసా, ఉచిత పంటల బీమా, సీజన్ ముగిసేలోగా ఇన్‌పుట్ సబ్సిడీ, పగటిపూటే 9 గంటలపాటు నాణ్యమైన ఉచిత విద్యుత్, చేయి పట్టుకుని నడిపించేలా ఆర్బీకే వ్యవస్థ తెచ్చాం. స్వయం ఉపాధికి తోడుగా ఉంటూ వాహనమిత్ర, నేతన్న నేస్తం, మత్స్యకార భరోసా, తోడు, చేదోడు, లా నేస్తం లాంటివి తీసుకొచ్చాం. పేదలెవరూ వైద్యం కోసం అప్పులపాలు కాకుండా విస్తరించిన ఆరోగ్యశ్రీతో రూ.25 లక్షల దాకా ఉచిత వైద్యం అందిస్తూ భరోసా కల్పించాం. కోలుకునే సమయంలో జీవనభృతికి ఇబ్బంది లేకుండా ఆరోగ్య ఆసరా, గ్రామానికే ఫ్యామిలీ డాక్టర్, విలేజీ క్లినిక్స్, ఇంటికే వచ్చే ఆరోగ్య సురక్షతో అండగా నిలిచిన ప్రభుత్వాలను గతంలో ఎప్పుడైనా చూశారా?

అవ్వాతాతల పెన్షన్ అడ్డుకున్నదీ బాబే

అవ్వాతాతలకు మొన్నటిదాకా ఇంటికే వచ్చిన పెన్షన్‌ను అడ్డుకున్నది ఎవరు? తన మనిషి నిమ్మగడ్డ రమేష్ ద్వారా సాక్షాత్తూ చంద్రబాబే ఎన్నికల కమిషన్‌కు లేఖ రాయించాడు. వలంటీర్లు ఇంటికి రాకూడదంటూ పెన్షన్‌ను అడ్డుకున్నాడు. అవ్వాతాతలకు ఇచ్చే పెన్షన్‌ను బ్యాంక్ అకౌంట్లలో వేయాలని ఎన్నికల కమిషన్‌తో ఉత్తర్వులు ఇప్పించాడు. అవ్వాతాతలు చంద్రబాబును తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతుంటే ఆ నెపాన్ని మీ బిడ్డ జగన్‌పై వేస్తున్నాడు.



మచిలీపట్నంలో ఎన్నికల బహిరంగ సభకు హాజరైన అశేష జనవాహినిని ఉద్దేశించి ప్రసంగిస్తున్న సీఎం వైఎస్ జగన్



మన మచిలీపట్నం అభివృద్ధి...

- మన మచిలీపట్నంలో రూ.5,100 కోట్లతో పోర్టు నిర్మాణం వాయువేగంగా జరుగుతోంది. దీన్ని సాయంత్రం అలా వెళ్లినప్పుడు మీరే చూస్తున్నారు.
- ఇదే మచిలీపట్నంలో రూ.550 కోట్లతో మెడికల్ కాలేజీ నిర్మాణం చేపట్టి పూర్తి చేసింది మీ బిడ్డ పాలనలోనే.
- ఇదే బందరులో పక్కనే రూ.350 కోట్లతో ఫిషింగ్ హార్బర్‌తో ఈ ప్రాంతం అభివృద్ధికి బాటలు వేసింది ఎవరంటే మీ బిడ్డ జగన్.
- ఈ ప్రాంతంలో భూముల సమస్యను పరిష్కరించింది ఎవరు? ఎవరు ఉంటే సమస్యలు పరిష్కారం అవుతాయో ఆలోచించండి. అన్నింటికీ సొల్యూషన్ మీ జగన్.
- నాని ఇప్పుడే చెబుతున్నాడు.. బందరు తీర ప్రాంతంలోని 14 గ్రామాల్లో 30–40 ఏళ్లుగా భూములను అనుభవిస్తున్న పేద రైతులకు భూ హక్కులు కల్పించే ఫైల్‌ను చంద్రబాబు ఆపారు. మళ్లీ మీ బిడ్డ గెలిచి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఇదే బందరుకు వచ్చి అవే భూములు మీ అందరికీ పంచిపెడతాడని హామీ ఇస్తున్నా.


మచిలీపట్నంలో సీఎం జగన్‌ను చూసేందుకు..


మాచర్లలో సీఎం జగన్‌ను చూసిన ఆనందంలో యువత


రేపల్లెలో ఉత్సాహంగా అభిమానులు


మాచర్లలో వైఎస్ జగన్‌ను చూసిన ఆనందంలో మహిళలు

భూమి లాక్కున్నట్లు

ఒక్క రైతయినా చెప్పాడా?

చంద్రబాబు, ఎల్లో మీడియాకు బందరు సభలో సీఎం జగన్ సూటి ప్రశ్న

- 6 వేల రెవెన్యూ గ్రామాల్లో ఇప్పటికే సర్వేలు పూర్తి చేశాం
- రైతులు, భూ యజమానులకు సంపూర్ణ హక్కులే ఈ యాక్ట్ లక్ష్యం
- వివాదాలు లేని టైటిళ్లతో మీ భూములకు ప్రభుత్వం గ్యారెంటీ.. ఇన్సూరెన్స్ కూడా
- ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై ఇళ్లకు ఫోన్లు చేసి మరీ దుష్ప్రచారం
- అసెంబ్లీలో నాడు పయ్యావుల పొగడ్తలు.. బిల్లుకు టీడీపీ మద్దతు
- రైతన్నలకు మంచి జరుగుతుందంటూ ఈటీవీలో సైతం కథనం
- ఇప్పుడు యూట్యూబ్ నుంచి తొలగించి దుష్ప్రచారం



సాక్షి ప్రతినిధి, విజయవాడ: ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై అడ్డగోలుగా దుష్ప్రచారం చేస్తున్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సర్వే పూర్తి అయిన 6 వేల రెవెన్యూ గ్రామాల్లో ఏ ఒక్క రైతు అయినా తన భూమి లాక్కున్నారని చెప్పారా? అని సూటిగా ప్రశ్నించారు. సర్వే చేసి రికార్డులన్నీ అప్‌డేట్ చేస్తున్నామని, రైతన్నలకు భూ హక్కు పత్రాలను పదిలంగా అందిస్తున్నామని గుర్తు చేశారు. ఎలాంటి వివాదాలు లేకుండా ఎవరి భూములపై వారికి సంపూర్ణ హక్కులు కల్పించటమే ఈ యాక్ట్ ఉద్దేశమని స్పష్టం చేశారు. భూ వివాదాలు పెరిగి కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకూడదన్నారు. సంబంధిత భూమిపై ఎలాంటి వివాదం లేదని ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తూ సంస్కరణ తేవాలన్నది మీ బిడ్డ ప్రభుత్వం ఆలోచన అని వెల్లడించారు. సోమవారం మచిలీపట్నంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సీఎం జగన్ మాట్లాడుతూ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై పూర్తి స్పష్టతనిచ్చారు. ఈ యాక్ట్ చాలా గొప్పదని స్వయంగా టీడీపీ నేత పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో చెప్పాడని, బిల్లుకు టీడీపీ సైతం సభలో మద్దతు ఇచ్చిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఎన్నికలు రావడంతో చంద్రబాబు నాలుక మడతేసి మంచి సంస్కరణను ఆపేందుకు కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. సజావుగా ఇంటికొచ్చే పింఛన్లను సైతం చంద్రబాబు అడ్డుకున్నారని మండిపడ్డారు. చంద్రబాబు కుట్రల వల్ల పింఛనర్లు నానా అగచాట్లు పడుతున్నారన్నారు. సీఎం ల్యాండ్ టైట్లింగ్ చట్టంపై ఏమన్నారంటే..

వివాదాలు లేకుండా సంపూర్ణ హక్కులే లక్ష్యం..

ఈ మధ్య కాలంలో బాబు బృందం ఇంకో దుష్ప్రచారం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ మీద. ప్రతి ఒక్కరికీ ఫోన్లు చేసి అబద్ధాలు చెబుతున్నారు. అసలు ల్యాండ్ టైట్లింగ్ అనేది ఏమిటో మీలో ఎవడికైనా తెలుసా? అని ఈ దుష్ప్రచారం చేసేవాళ్లను అడుగుతున్నా. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అంటే.. వారి భూముల మీద సంపూర్ణ హక్కులు రైతులకు, భూ యజమానులకు ఎల్లవేళలా ఉండేలా చట్టం చేయడమని ఈ మూర్ఖులకు తెలియజేస్తున్నా. ఈ రోజుల్లో ఎక్కడ భూమి కొనాలన్నా కూడా ఏదో ఒక వివాదాలు కనిపిస్తుంటాయి. భూములు అమ్మాలనుకునేవారికి, కొనాలనుకునేవారికి తెలియని భయం ఉంటుంది. కాగితం మీద ఉన్న భూమి కంటే ఎక్కువ, తక్కువగా ఉండటం, సబ్ డివిజన్ జరక్కపోవడం, రికార్డులన్నీ అప్‌డేట్ కాకపోవడం, మ్యుటేషన్ జరగకపోవడం.. ఇలాంటి వాటి కారణంగా భూ వివాదాలు పెరిగి అమ్ముకునే వారికి, కొనుక్కునే వారికి మనశ్శాంతి లేకుండా అధికారుల చుట్టూ, కోర్టుల చుట్టూ దశాబ్దాలుగా తిరుగుతున్నారు. మీ బిడ్డ తీసుకొచ్చిన సంస్కరణ వల్ల ఇటువంటి వివాదాలకు తావు వుండదు. ప్రతి ఒక్కరికీ వాళ్ల భూముల మీద సంపూర్ణ హక్కులు ఉండాలి, ఆ హక్కులకు గ్యారెంటీ ఇస్తూ గవర్నమెంట్ వాళ్లకు తోడుగా ఉండేలా చేయడమే ఈ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌కు అర్థం. రైతులు, భూ యజమానులు కోర్టుల చుట్టూ, అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, ఆ భూముల మీద యజమానులకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ, ఎలాంటి వివాదం లేదని గ్యారెంటీ ఇచ్చే ఒక సంస్కరణే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్. రేపు వివాదం తలెత్తితే టైటిల్ ఇన్సూరెన్స్ ద్వారా ఆ భూ యజమానులకు కాంపన్‌సేషన్ ఇచ్చే విధంగా కూడా చేస్తున్నాం. ఇది కూడా చట్టంలో చేర్చాం.

లాక్కున్నారని ఒక్కరైనా చెప్పారా?

భూమికి సంబంధించిన మ్యాప్‌తో కూడిన భూ హక్కు పత్రాలను కూడా రైతన్నలకు పదిలంగా అందించే కార్యక్రమం చేస్తున్నాడు మీ జగన్. మరి ఇంత మంచి కార్యక్రమం చేస్తుంటే సమర్థించాల్సింది పోయి ఎంత దుష్ప్రచారం చేస్తున్నారో గమనించాలని ప్రజలను కోరుతున్నా. రాష్ట్రవ్యాప్తంగా సర్వే పూర్తి అయిన 6 వేల రెవెన్యూ గ్రామాల్లో ఏ ఒక్క రైతు అయినా తన భూమి లాక్కున్నారని చెప్పారా? అని చంద్రబాబు, ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ 5ను అడుగుతున్నా. ఒక మంచి సంస్కరణను ఆపడానికి వీరంతా ప్రయత్నం చేస్తున్నారు.

నాడు టీడీపీ, ఈటీవీ ప్రశంసలు..

నిజంగా వీళ్ల మాటల్లో ఎంత డొల్లతనం ఉందంటే.. ఇదే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ఎంతో మంచిదంటూ శాసనసభలో చర్చ సందర్భంగా టీడీపీకి చెందిన పయ్యావుల కేశవ్ ఎంత పొగిడాడో అసెంబ్లీ రికార్డులు చూసుకోండి. చివరకు దుష్ప్రచారం చేస్తున్న ఇదే ఈటీవీలో నాలుగు నెలల క్రితం ఇది మంచి యాక్ట్, రైతన్నలకు మంచి జరుగుతుందని ప్రచారం చేశారు. ఇవాళ ఎన్నికలు రాగానే యూట్యూబ్ నుంచి వాళ్లు ప్రసారం చేసిన ఆ కథనాన్ని తొలగించి అడ్డగోలుగా అబద్ధాలు చెబుతున్నారు. రాజకీయాలు ఏ స్థాయికి దిగజారిపోయాయో మీరే చూడండి.

రైతులపై పైసా భారం పడకుండా..

ఇలా ఒక సంస్కరణ తెచ్చి భూ యజమానులు, రైతులకు రక్షణ కల్పించే కార్యక్రమం జరగాలంటే రాష్ట్రంలో ఉన్న మొత్తం 17 వేల రెవెన్యూ గ్రామాల్లో జరుగుతున్న సర్వే పూర్తి కావాలి. ప్రతి భూయజమానికి సంబంధించిన రికార్డులు అప్‌డేట్ కావాలి. మీ బిడ్డ ఒక యజ్ఞంలా ఈ పని చేస్తున్నాడు. ప్రతి గ్రామ సచివాలయంలో ఒక సర్వేయర్ చొప్పున 15,000 మంది సర్వేయర్లను నియమించాం. రోవర్లను కొనుగోలు చేశాం. కోర్ స్టేషన్స్ ఏర్పాటు చేశాం. జీపీఎస్‌తో సరిహద్దు రాళ్లు సైతం పాతిస్తున్నాం. ఇందుకోసం రూ. 2వేల కోట్లకు పైగా ఖర్చు అవుతోంది. మీ బిడ్డ ఈ ఖర్చును చిరునవ్వుతో భరాయిస్తున్నాడు. కేవలం నా రైతన్నలకు మేలు జరగాలి.. భూ యజమానులకు మంచి జరగాలి.. వారి చేతుల్లో ఉన్న టైటిల్స్ ఎవరికైనా స్వేచ్ఛగా అమ్ముకునేందుకు సర్వహక్కులూ ఉండాలి.. ఎలాంటి వివాదాలు రాకూడదు.. ఏ కోర్టు చుట్టూ, అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం రాకూడదని మీ బిడ్డ ఈ కార్యక్రమం చేస్తున్నాడు. 17 వేల రెవెన్యూ గ్రామాలకుగానూ 6 వేల రెవెన్యూ గ్రామాల్లో ఇప్పటికే సర్వేలు పూర్తి అయ్యాయి. ఇంకా ఒకటిన్నర నుంచి రెండు సంవత్సరాల్లో మిగతా గ్రామాల్లో కూడా సర్వేలన్నీ పూర్తిచేసి రికార్డులన్నీ అప్‌డేట్ చేస్తాం. అవసరమైన చోట సబ్ డివిజన్, మ్యుటేషన్ కూడా మీ బిడ్డే చేయిస్తున్నాడు. ఇవన్నీ కూడా భూ యజమానులకు, రైతన్నలకు ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా మొత్తం మీ బిడ్డే చేయిస్తున్నాడు.

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ ముఖ్య నేత మాడా సుబ్రహ్మణ్యం


మాడా సుబ్రహ్మణ్యంకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎం జగన్. పక్కన కోన రఘుపతి

కర్లపాలెం/బాపట్ల: సీఎం వైఎస్ జగన్ సమక్షంలో టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎంపీపీ మాడా వెంకటరత్నం కుమారుడు బాపట్ల జిల్లా నల్లమోతువారిపాలెం సర్పంచ్ మాడా సుబ్రహ్మణ్యం సోమవారం రేపల్లెలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కాపు సామాజికవర్గానికి చెందిన మాడా సుబ్రహ్మణ్యం టీడీపీ తరఫున బాపట్ల ఎమ్మెల్యే టికెట్ ఆశించారు. కానీ చంద్రబాబు మోసం చేయడంతో సోమవారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే కోన రఘుపతి ఆధ్వర్యంలో రేపల్లె వెళ్లి సీఎం జగన్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు.

నేడు సీఎం జగన్ ఎన్నికల ప్రచారం ఇలా..

- ఉదయం 10 గంటలకు రాజానగరం నియోజకవర్గం కోరుకొండ జంక్షన్‌లో సీఎం వైఎస్ జగన్ సభ
- మధ్యాహ్నం 12.30 గంటలకు ఇచ్ఛాపురంలో.. 3 గంటలకు పాత గాజువాక సెంటర్‌లో..

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం మూడు నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం చేస్తారని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం 10 గంటలకు రాజమండ్రి లోక్‌సభ స్థానం పరిధిలోని రాజానగరం నియోజకవర్గంలో ఉన్న కోరుకొండ జంక్షన్‌లో జరిగే ప్రచార సభలో సీఎం పాల్గొంటారు. మధ్యాహ్నం 12.30 గంటలకు శ్రీకాకుళం లోక్‌సభ స్థానం పరిధిలోని ఇచ్ఛాపురం మున్సిపల్ ఆఫీస్ సెంటర్‌లో జరిగే సభకు ముఖ్యమంత్రి హాజరవుతారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు విశాఖపట్నం లోక్‌సభ పరిధిలో గాజువాక నియోజకవర్గంలో ఉన్న పాత గాజువాక సెంటర్‌లో జరిగే ప్రచార సభలో సీఎం జగన్ పాల్గొని ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు.

చంద్రబాబుది పైశాచిక ఆనందం

- సంక్షేమ పథకాలు ఆపేయాలని ఈసీకి ఫిర్యాదు చేయడం దుర్మార్గం
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల ధ్వజం



భవానీపురం (విజయవాడ పశ్చిమ): డీబీటీ ద్వారా ప్రభుత్వం ఇంకా చెల్లించాల్సిన సంక్షేమ పథకాల మొత్తాలను ఆపేయాలని చంద్రబాబు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం దుర్మార్గమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. ఇప్పటికే వలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీ చేయనీయకుండా కుట్రలు పన్ని అవ్వాతాతలు, దివ్యాంగులను ఇబ్బందిపెట్టారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 58 నెలలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో ఇంకా ఇవ్వాల్సిన ఒకటి రెండు పథకాల మొత్తాలను ఇవ్వనీయకుండా చంద్రబాబు అండ్ కో ఎన్నికలను అడ్డుపెట్టుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది వారి పైశాచిక ఆనందానికి పరాకాష్ట అని నిప్పులు చెరిగారు. చంద్రబాబు వ్యవహార శైలిని ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడిలో సోమవారం వైఎస్సార్‌సీపీ ఆత్మీయ సమావేశంలో సజ్జల పాల్గొన్నారు. అబద్ధాలు-వాస్తవాలు, పెత్తందార్లు-పేదలు, అధర్మం-ధర్మం మధ్య జరిగే ఎన్నికల యుద్ధంలో ప్రతి నాయకుడు, కార్యకర్త సీఎం జగన్ పక్షాన నిలబడాలని కోరారు..

తెలంగాణలో రైతు భరోసా నిధులు విడుదల

- 6.65 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.2,423 కోట్ల జమ

సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో యాసంగి సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా నిధులు విడుదలయ్యాయి. లోక్‌సభ ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఈ నిధులు విడుదల చేయడం గమనార్హం. ఇప్పటివరకు ఐదెకరాలలోపు రైతులకే నిధులు విడుదల కాగా, సోమవారం ఐదెకరాలకు పైగా ఉన్న 6.65 లక్షల మంది రైతులందరి ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్టు వ్యవసాయశాఖ వర్గాలు వెల్లడించాయి. ఆ మేరకు ఐదెకరాలకు పైగా వ్యవసాయ భూమి కలిగిన రైతుల ఖాతాల్లో రూ.2,423 కోట్లు జమయ్యాయి. ఈ మేరకు రైతుల ఫోన్లకు మెసేజ్‌లు కూడా వచ్చాయి.

ఎన్నికల కమిషనా...

ఎన్‌డీఏ కమిషనా?

▶ మొదటి పేజీ తరువాయి

ఎన్నికల కమిషన్‌కు గానీ పట్టవా? ఎవరేమైపోయినా మాకు రాజకీయాలే ముఖ్యమనుకుంటే ఎలా చంద్రబాబూ?

విత్తన సబ్సిడీ అందకపోతే ఎలా?

నిజానికి రబీ కోతలు పూర్తి కావడంతో ఖరీఫ్ సాగుకు సన్నద్ధమవుతున్న అన్నదాతలు విత్తనాల కోసం ఎదురుచూస్తున్నారు. అలాంటి విత్తన సబ్సిడీపై ఎన్నికల కమిషన్ ఆంక్షలు విధించటం వారికి మింగుడుపడటం లేదు. నిజానికి గతంలో మాదిరే సీజన్‌కు ముందే సబ్సిడీపై పంపిణీ కోసం 6.19 లక్షల క్వింటాళ్ల విత్తనాన్ని సిద్ధం చేసి... కోడ్ నేపథ్యంలో పంపిణీకి అనుమతినివ్వాల్సిందిగా ఈసీకి అధికారులు లేఖ రాశారు. ఐదేళ్లుగా ఏ విత్తనాలు ఏయే తేదీల్లో పంపిణీ చేసారో ఆ లేఖలో స్పష్టంగా పేర్కొన్నారు. ఏటా కోతలు పూర్తయిన వెంటనే పచ్చిరొట్ట విత్తనాలను సబ్సిడీపై పంపిణీ చేస్తున్నామని, అదును దాటి పోయాక పంపిణీ చేస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారని అధికారులు లేఖలో పేర్కొన్నా... ఈసీ తిరస్కరించింది.

ఈసీపై ఒత్తిళ్లు...

ఎన్‌డీఏ భాగస్వామి కనక ఓకే

నిజానికి ఇన్‌పుట్ సబ్సిడీ, విద్యా దీవెన చెల్లింపులు గత ఐదేళ్ల నుంచీ అమలవుతున్నాయి. ఇవేమీ కొత్తవి కావు. లబ్ధిదారుల ఎంపిక కూడా ఎప్పుడో చేశారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చాక చేసిందేమీ లేదు. కొనసాగుతున్న పథకాలకు ఎన్నికల కోడ్ వర్తించదని నియమావళిలో స్పష్టంగా ఉంది. కాబట్టి వీటికి కేంద్ర ఎన్నికల సంఘం సహజంగానే అనుమతివ్వాలి. మరో చిత్రమేంటంటే మిగతా రాష్ట్రాల్లో ఇలా ఏ పథకాన్నీ అడ్డుకోవటం లేదు కూడా. ఉదాహరణకు తెలంగాణలో పంటలు దెబ్బతిన్న రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేందుకు గత నెల 23వ తేదీన కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించింది. దీంతో తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 4న ఇన్‌పుట్ సబ్సిడీని విడుదల చేస్తూ జీవో ఇచ్చింది. అంతేకాదు. రైతు బంధు నిధులను విడుదల చేస్తూ సోమవారమే జీవో ఇచ్చింది. మంగళ, బుధ వారాల్లో ఇవి రైతుల ఖాతాల్లోకి పడతాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పారు కూడా. నిజానికి 2019 ఎన్నికల్లో చూసుకున్నా... అప్పుడు అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు ఎన్నికలకు కేవలం మూడు రోజుల ముందు 'పసుపు కుంకుమ' పేరిట మూడో విడత నిధులను మహిళల ఖాతాల్లో వేశారు. అప్పుడు చంద్రబాబు ప్రభుత్వానికి గానీ, ఇప్పుడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి గానీ లేని నిబంధన ఒక్క వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే ఎందుకు వర్తింపజేస్తున్నారు? దీన్ని బట్టి చంద్రబాబు తనకు అలవాటైన కుట్రను ఎంత లోతుగా కొనసాగిస్తున్నారో... ఈసీపై తన 'బీజేపీ మిత్రుల' ద్వారా ఎంత ఒత్తిడి చేయిస్తున్నారో ఈజీగానే అర్థం చేసుకోవచ్చు.

పింఛన్లపైనా ఇలాంటి దారుణాలే...

కేంద్ర ఎన్నికల కమిషన్‌పై అటు చంద్రబాబు, బీజేపీలోని ఆయన మిత్రులు, ఎల్లో మీడియా, నిమ్మగడ్డ రమేశ్... ఇలా పచ్చ మంద మొత్తం కలిసి దారుణంగా ఒత్తిడి తెచ్చి సామాజిక పింఛన్లు తీసుకునే అవ్వా తాతలను, దివ్యాంగులను రాచిరంపాన పెట్టారు. వృద్ధులు, వికలాంగులు, వితంతవుల ఇంటికి పింఛను రాకుండా అడ్డుకుని... వాళ్లను మండుటెండల్లో సచివాలయాల చుట్టూ, బ్యాంకులు చుట్టూ తిప్పుతూ కొంత మంది వృద్ధులు మరణానికి కూడా కారణమయ్యిందీ ముఠా. మొదటి నెల సచివాలయాల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేయగా.. ప్రతి ఊరికీ సచివాలయం ఉండటంతో వృద్ధులు కొంత ఊపిరి పీల్చుకున్నారు. కానీ అది కూడా నచ్చని పచ్చ ముఠా... నిధుల్ని నేరుగా వారి ఖాతాల్లో వెయ్యాలని ఈసీపై ఒత్తిడి తెచ్చాయి. ఈసీ అలాగే చేయటంతో... బ్యాంకులకు వెళ్లలేక, ఏటీఎంల వద్ద ఎండల్లో నిల్చోలేక వృద్ధులు నరకయాతన అనుభవించారు. చంద్రబాబును ప్రతి ఒక్కరూ నోరారా తిట్టుకున్నారు. జనం ఆగ్రహం తమ మీదకు మళ్లుతోందని భయపడ్డ బాబు... అదంతా జగన్ వల్లే అయిందంటూ తన రామోజీరావు చేత దుర్మార్గపు కథనాలు రాయించాడు. ఈ కుట్రలన్నిటికీ ప్రజలే జబాబు చెబుతారు బాబూ!!.


ఇన్‌పుట్ సబ్సిడీ విడుదలను ఆపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ ఎన్నికల సంఘం జారీ చేసిన ఉత్తర్వులు


OFFICE OF THE CHIEF ELECTORAL OFFICER
ANDHRA PRADESH

In this regard, the Election Commission of India vide letter 4th cited have stated that "the proposal be deferred till the completion of election process".

The Social Welfare Department is therefore requested to take action accordingly.

MUKESH KUMAR MEENA
CHIEF ELECTORAL OFFICER

ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు విద్యా దీవెన నిధులను విడుదల చేయడానికి వీలు లేదంటూ ఎన్నికల సంఘం ఇచ్చిన ఉత్తర్వులు

రబీ కరువు పంట నష్టం అంచనాలకూ బ్రేకు


వర్షాభావ పరిస్థితుల కారణంగా రబీ సీజన్‌లో 84 మండలాలను కరువు మండలాలను ప్రకటిస్తూ మార్చి రెండోవారంలో ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. తాజాగా ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పంట నష్టం అంచనా వేసేందుకు అనుమతివ్వాలని కోరుతూ ఈసీకి అధికారులు లేఖ రాశారు. ఇన్నాళ్లూ మిన్నకున్న ఈసీ... నష్టం అంచనాపై ఆంక్షలు విధించింది. అనుమతి ఇవ్వలేమని తేల్చిచెప్పేసింది. దీంతో రబీ కరువు సాయం అందుతుందో లేదో అనే ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతోంది.

'విద్యా దీవెన' నిధులపైనా విషమే!

పేద విద్యార్థులకు చెల్లించే 'విద్యా దీవెన' నిధులనూ చంద్రబాబు కూటమి నిలుపు చేయించింది. ఈసీకి పదేపదే ఫిర్యాదులు చేయటంతో... ఎన్‌డీఏ భాగస్వామి కనక బాబుకు అనుకూలంగానే ఈసీ నిర్ణయం తీసుకుంది. ఈ నిధుల చెల్లింపునూ నిలిపేసింది. నిజానికి విద్యార్థులు ఇప్పుడు కాలేజీలు మారాల్సి ఉంటుంది. విద్యా దీవెన నిధులు చెల్లిస్తే గానీ కాలేజీలు వారికి సర్టిఫికెట్లు ఇవ్వలేమని చెబుతున్నాయి. ప్రభుత్వం ఇప్పటికే రూ.610.79 కోట్లు విడుదల చేసినా... కూటమి కుట్ర కారణంగా పేద విద్యార్థులు బయట అప్పులు చేసి కాలేజీలకు చెల్లింపులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. లేదంటే వారి భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. ఇన్ని దారుణాలు జరుగుతున్నా... చంద్రబాబు, పవన్ కల్యాణ్ నీరో చక్రవర్తుల మాదిరి తమాషా చూస్తున్నారు తప్ప రైతుల గురించి గానీ, విద్యార్థుల గురించి గానీ ఆలోచిస్తే ఒట్టు.

ఆసరా, చేయూత, ఈబీసీ నేస్తం నిధులకూ అడ్డంకే...

స్వయం సహాయక సంఘాల రుణాలు మాఫీ చేస్తానని 2014లో చంద్రబాబు హామీనిచ్చి ఆ హామీని అమలు చేయకపోవటంతో ఆ సంఘాలన్నీ రుణాలు చెల్లించలేక ఎన్‌పీఏలుగా మారిపోయిన సంగతి తెలిసిందే. 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ ఆ బాధ్యతను తీసుకుని... 78.94 లక్షల మంది మహిళలకు మొత్తం రూ.25,571 కోట్లను చెల్లించే ప్రక్రియ పూర్తిచేశారు. నాలుగో విడతగా చెల్లించిన నిధుల్లో ఇంకా రూ.1,839 కోట్లు మహిళల ఖాతాల్లోకి వెళ్లాల్సి ఉంది. కోడ్ రావటంతో ఈసీ వీటిని నిలిపేయటంతో ఆగిపోయాయి. ఇది కొనసాగుతున్న పథకం కనక నిధులను నిలిపేయవద్దని వైఎస్సార్‌సీపీ ఇప్పటికే ఈసీని కోరింది. దీనిలానే మహిళలకు అందజేస్తున్న చేయూత, అగ్రకులాల్లో ఆర్థికంగా వెనకబడిన మహిళలకు ఇచ్చే ఈబీసీ నేస్తం నిధులనూ బాబు ఫిర్యాదులు, ఒత్తిడితో ఈసీ అడ్డుకుంది. వీటిపైనా పార్టీ అభ్యర్థనలు చేస్తున్నా.. ఇప్పటికీ అనుమతివ్వకుండా, నిరాకరించకుండా పెండింగ్‌లో పెట్టడం గమనార్హం.



కులాల మధ్య అగాధం సృష్టిస్తున్న చంద్రబాబు

- చంద్రబాబుపై ఎన్నికల కమిషన్‌కు కాపు ఐక్యవేదిక ఫిర్యాదు

సాక్షి, అమరావతి: ఎన్నికల్లో లబ్ధి పొందడానికి రిజర్వేషన్ల పేరుతో ఆచరణ సాధ్యంకాని హామీలను ఇస్తూ కులాల మధ్య అగాధాన్ని సృష్టిస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబుపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి కాపు ఐక్యవేదిక ఫిర్యాదు చేసింది. ఈ మేరకు వివరాలను కాపు ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ పెద్దిరెడ్డి మహేష్, రాష్ట్ర కో-చైర్మన్లు మెర్ల నాగసత్యనారాయణ, వంగా ఆంజనేయులు, కో-కన్వీనర్ పంచాది రంగారావులు సోమవారం తెలిపారు. 'ఈడబ్ల్యూఎస్, బీసీ రిజర్వేషన్లపై అలవికాని హామీలు ఇస్తున్న చంద్రబాబు తన అనుకూల మీడియాలో అవాస్తవాలను రాయిస్తూ రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈడబ్ల్యూఎస్ కోటా 10శాతం రిజర్వేషన్లను కేంద్రం కేటాయిస్తే.. అందులో కాపులకు 5 శాతం సబ్ కోటాగా రిజర్వేషన్లను బాబు ఇచ్చినట్లు... వాటిని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రద్దు చేసినట్లు చంద్రబాబు ప్రచారం చేసుకోవడం దుర్మారమన్నారు. తమ ఫిర్యాదును ఈసీఐకు రాష్ట్ర ఎన్నికల సంఘం పంపినట్లు తెలిపారు.

చంద్రబాబుపై చర్యలు తీసుకోవాలి

- బాబు, ఎల్లో మీడియాపై ఈసీకి వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు

సాక్షి, అమరావతి: ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వివిధ బహిరంగ సభల్లో మాట్లాడుతున్న చంద్రబాబుపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని (ఈసీ) వైఎస్సార్‌సీపీ కోరింది. ఈ మేరకు సోమవారం వెలగపూడి సచివాలయంలో సీఈఓ ముకేష్‌కుమార్ మీనాను కలిసి ఫిర్యాదు చేసింది. అనంతరం ఎమ్మెల్యే మల్లాది విష్ణు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి సీఎం జగన్‌పైన, రాష్ట్ర ప్రభుత్వంపైన కూటమి పార్టీలు విషం కక్కుతున్నాయని ఆయన మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఇసుక, మద్యం, గంజాయి, గొడ్డలి అంటూ బహిరంగ సభలలో నోటికొచ్చినట్లు మాట్లాడుతూ, ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్నారన్నారు. వీటిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామన్నారు. పచ్చ పత్రికలలో టీడీపీ పెయిడ్ ఆర్టికల్స్‌పై.. పులివెందుల నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల నియమావళికి విరుద్ధంగా కూటమి అభ్యర్థులతో కలవడంపై ఈసీకి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా వస్తున్న ఫేక్ సర్వే రిపోర్టులనూ ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లామన్నారు.

రైతులపట్ల బాబుకు చిత్తశుద్ధి లేదు..

రైతులపట్ల బాబుకు ఏమాత్రం చిత్తశుద్ధిలేదని మల్లాది విష్ణు ఆరోపించారు. పట్టాదారు పాసు పుస్తకాన్ని చించి తగులబెట్టారంటే రైతాంగం, వ్యవసాయంపట్ల బాబుకున్న గౌరవం అర్థమవుతోందన్నారు. రాజకీయ ప్రయోజనాలు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు ఆయనకు ఏమాత్రం పట్టవన్నారు.

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
మంగళవారం ॥ 7-5-2024



కన్యాకుమారిలో సృష్టి బక్షి పాదయాత్ర మొదలుపెట్టినప్పటి చిత్రం

డాక్యుమెంటరీ



తమిళనాడులోని ఒక బామ్మతో మాట్లాడుతూ...

కలిసి నడిచే గొంతులు

కన్యాకుమారి నుంచి
శ్రీ నగర్ వరకూ
260 రోజుల పాటు
3,800 కిలోమీటర్లు
దేశమంతా నడిచింది
సృష్టి బక్షి.
ఎందుకు?
స్త్రీలపై జరిగే దురాగతాలపై
చైతన్యం కలిగించడానికే కాదు
స్త్రీల శక్తియుక్తులను వారికి గుర్తు చేయడానికి.
ఆ సుదీర్ఘ ప్రయాణం ఇప్పుడు
'విమెన్ ఆఫ్ మై బిలియన్' పేరుతో
అమెజాన్‌లో స్ట్రీమ్ అవుతోంది.
నటి ప్రియాంకా చోప్రా నిర్మాత.

తాను నడిచి చేరుకున్న ఊరిలో ఏదైనా స్కూల్‌లోగాని, పబ్లిక్ హాల్‌లో కాని మహిళలను పోగు చేస్తుంది సృష్టి బక్షి. 'అందరూ కళ్లు మూసుకుని దీర్ఘంగా శ్వాస పీల్చి వదలండి' అంటుంది. 'ఇప్పుడు మీ కళ్ల ఎదురుగా మీ 11 ఏళ్ల వయసున్న మీ రూపాన్ని గుర్తు చేసుకోండి. ఆ 11 ఏళ్ల అమ్మాయిలో ఉండే విశ్వాసం, ఆనందం ఎన్ని విధాలుగా ధ్వంసమైందో గుర్తుకు తెచ్చుకోండి. ఆ అమ్మాయికి సారీ చెప్పండి. ఎందుకంటే ఆ విధ్వంసమంతా మీ అనుమతితోనే జరిగింది' అంటుంది. చాలామంది ఆ మాటలకు ఏడుస్తారు. గడిచివచ్చిన జీవితాన్ని తలుచుకుని బాధలో మునిగిపోతారు. అప్పుడు సృష్టి బక్షి ఒక బోర్డు మీద స్త్రీ శరీర నిర్మాణం గీచి 'ఇదిగో ఈ అవయవాల రీత్యా మీరు మగవారి కంటే భిన్నంగా పుట్టారు. ప్రకృతి ఈ అవయవాలను మీకు ఇస్తే సమాజం అదుపు, ఆంక్షలు, వివక్ష, కుటుంబ హింస, ఆర్థిక బానిసత్వం, ఇంటి పని... ఇన్ని ఇచ్చింది. మనం ఎందుకు మగవారితో సమానం కాము?' అని ప్రశ్నిస్తుంది.

మార్పు కోసం

సృష్టి బక్షిది ముంబై. ఆమె హైదరాబాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో చదువుకుంది. హాంగ్‌కాంగ్‌లో మార్కెటింగ్‌లో పెద్ద సంస్థల్లో పని చేసింది. తండ్రి ఆర్మీలో పని చేయడం వల్ల ఆమెకు దేశం పట్ల ఒక ఉద్వేగం ఉండేది. అయితే తాను ప్రేమించే దేశంలో స్త్రీలపై జరిగే అన్యాయాలను చూసి చలించి పోయేది. '2017లో హాంకాంగ్‌లో సిటీ బస్ ఎక్కి ఇంటికి వెళుతున్నప్పుడు నా ఫోన్‌లో ఇండియాలో తల్లీ కూతుళ్లపై తండ్రి ఎదుటే అత్యాచారం చేసి చంపేశారన్న వార్త చదివాను. చాలా నిస్పృహ కలిగింది. నాలాంటి వాళ్లు సౌకర్యంగా పడక్కుర్చీలో కూచుని చింతించడం సరికాదని రంగంలో దిగాలని అనుకున్నాను. అలా నా ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి, ఇండియా వచ్చి దేశంలోని స్త్రీలందరితో మాట్లాడాలని 2018 మే నెలలో పాదయాత్ర ప్రారంభించాను' అని చెప్పింది సృష్టి.

రోజూ వేలాది మంది

'ఉమెన్ ఆఫ్ మై బిలియన్' పేరుతో సృష్టి బక్షి మే 2018లో కన్యాకుమారి నుంచి పాదయాత్ర ప్రారంభించింది. ఈ యాత్ర రికార్డు అయ్యేలా టీమ్‌ను ఏర్పాటు చేసుకుంది. 260 రోజుల పాటు దాదాపు 4 వేల కిలోమీటర్ల పాటు సాగే ఈ యాత్రకు కోటి రూపాయలు ఖర్చవుతాయి. 50 లక్షలను క్రౌడ్ ఫండింగ్ ద్వారా పోగు చేసింది.

'ఈ యాత్రలో స్త్రీల కలలు, ఆకాంక్షలు, వారి హక్కులు, సంఘర్షణలు. విజయాలు వినదలుచుకున్నాను. వారు ఎటువంటి సమస్యలు ఎదుర్కొంటున్నారో తెలుసుకోవాలనుకున్నాను. నా సుదీర్ఘ యాత్రలో మన దేశంలో వరకట్నం ఇంకా పెద్ద సమస్యగా ఉందని అర్థమైంది. వరకట్నం స్త్రీలను మానసికంగా పురుషులతో సమానం అనుకోనివ్వడం లేదు. స్త్రీలను అసభ్యంగా తాకడం, హింసించడం, అణిచి పెట్టడం కొనసాగుతూనే ఉంది. ఒక దశలో నేను యాత్ర చేయలేననుకున్నాను. కాని ఆ మరుసటి రోజు నా మీటింగ్‌కు హాజరైన ఒక ఆశా వర్కర్– ''రాత్రి నన్ను నా భర్త కొట్టాడు. నీ మాటలు విన్నాక ఇక ఇలాంటిది జరగనివ్వకూడదని నిశ్చయించుకున్నాను. నేను నా భర్తను నిలువరించడానికి నలుగురి సాయం తీసుకుంటాను'' అని చెప్పింది. నా యాత్ర వల్ల జరుగుతున్న మేలు అర్థమయ్యాక కొనసాగాను' అని తెలిపింది సృష్టి.

డాక్యుమెంటరీ విడుదల

సృష్టి చేసిన యాత్ర అంతా 'విమెన్ ఆఫ్ మై బిలియన్' పేరుతో డాక్యుమెంటరీగా రూపొందింది. మే 3 నుంచి అమెజాన్‌లో స్ట్రీమ్ అవుతోంది. ఈ డాక్యుమెంటరీ మీద మంచి రివ్యూలు వస్తున్నాయి. 'ఎందరో స్త్రీలు. వారి జీవితానుభవాలను ఈ డాక్యుమెంటరీలో పంచుకున్నారు. వారు సమస్యలు వారి తెచ్చుకున్నవి కాదు. వారికి తెచ్చిపెట్టినవి. అందుకే నటి ప్రియాంకా చోప్రా నా డాక్యుమెంటరీని చూసి తాను నిర్మాతగా మారి విడుదల చేయడానికి ముందుకు వచ్చారు. ఒక స్త్రీగా, ఆడపిల్ల తల్లిగా ఆమెకు స్త్రీల సాధికారత, ఆత్మగౌరవం గురించి అక్కర ఉంది. జెండర్ ఈక్వాలిటీ గురించి స్త్రీ, పురుషుల్లో చైతన్యం రావడానికి ఈ డాక్యుమెంటరీ ఉపయోగపడుతుందని ఆమె విశ్వసిస్తున్నారు' అని తెలిపింది సృష్టి బక్షి.

కళను రాశి పోస్తోంది!





రాశి అగర్వాల్

ఒక తావు పేపర్ తయారు కావాలంటే పది లీటర్ల నీళ్లు కావాల్సి వస్తుంది. రాసుకోవడానికి ఒక రీము పేపర్ సిద్ధం అవ్వాలంటే పాతికేళ్లు పెరిగిన చెట్టు కొమ్మలను సమూలంగా నరకాలి. చెట్టును నరక్కుండా, నీటిని వృథా చేయకుండా ఒక డైరీ తయారయితే? అంతకంటే ఇంకేం కావాలి? ఇంతే కాదు, టెక్స్‌టైల్ ఇండస్ట్రీ వృథాను హరాయించుకోవడానికి భూమాత పడే యాతన కూడా తగ్గిపోతుంది. ఇలాంటి వినూత్న ప్రయత్నానికి తెర తీసింది సూరత్‌లో ఓ ఆర్కిటెక్ట్. స్టేషనరీ వస్తువులు, ఇంటీరియర్ డెకరేషన్‌ని కలగలుపుతూ చేసిన ప్రయోగమే రుహానీ రంగ్. ఆ ప్రయోగం వెనుక దాగిన నేపథ్యాన్ని వివరించింది రాశి అగర్వాల్. ఆమె మదిలో వెలిగిన ఈ ఆలోచన తొమ్మిది వేల కిలోల పత్తికి పుస్తక రూపాన్నిచ్చింది.

మనదేశంలో కళ ఉంది!

''నేను ఆర్కిటెక్చర్ ఫైనలియర్‌లో ఉన్నప్పుడు మన సంప్రదాయ నిర్మాణాలు, కళలు, చేతివృత్తుల అధ్యయనం కోసం విస్తృతంగా పర్యటించాను. ఢిల్లీ నుంచి జైపూర్, అహ్మదాబాద్, కచ్, పాండిచ్చేరి నుంచి పూనా వరకు పరిశీలిస్తే మనదేశంలో రకరకాల కళలు, కళా నైపుణ్యాలున్న పని వాళ్లున్నారని తెలిసింది. వాళ్ల చేతుల్లో ఉన్న ప్రతిభను ప్రదర్శించే వేదికలు తగినంతగా లేవు. అలాంటి ఒక వేదికను ఏర్పాటు చేసి, నా వృత్తిలో ఇంటీరియర్ డిజైనింగ్‌కు దోహదం చేసే విధంగా ఒక ప్రయోగం చేశాను. అది విజయవంతమైంది. రకరకాల కళలను ఒక వేదిక మీదకు తీసుకురావాలనే ఉద్దేశంతో 'రుహానీ రంగ్' పేరుతో ఆర్ట్ స్టార్టప్ మొదలు పెట్టాను. ప్లానర్ బుక్ కవర్ పేజీ మీద మధుబని ఆర్ట్ ఉంటే ఇంట్లో అందమైన షో పీస్ ఉన్నట్లే. ప్లానర్ బుక్‌ని కార్నర్ స్టాండ్‌లో అందంగా అమరిస్తే డ్రాయింగ్ రూమ్ కళాత్మకంగా ఉంటుంది. ఇలాంటి ఎన్నో హస్త కళలను పునరుద్ధరించగలుగుతున్నాను.

రుహానీ రంగ్‌ను ఐదు వేల రూపాయలతో మొదలు పెట్టాను. నాతో కలిసి 50 మంది కళాకారులు, 40 మంది ఇతర ఉద్యోగులు పని చేస్తున్నారు. వస్త్రాలను తయారు చేసే భారీ పరిశ్రమలకు పెద్ద సంఖ్యలో పత్తి బేళ్లు వస్తుంటాయి. ప్రతి బేలులోనూ మెషీన్‌లో అమరికకు తగినట్లు ఉపయోగించగా మిగిలిన పత్తి వృథా అవుతూ ఉంటుంది. అది భూమిలో కలిసి పోవాల్సిందే తప్ప మరో పనికి ఉపయోగించేవారు కాదు. ఎందుకూ పనికి రాదని వదిలేస్తున్న ఆ పత్తే నా కుటీర పరిశ్రమకు ముడిసరుకు. నాకు కోవిడ్ సమయం కూడా మంచే చేసింది. ఆ టైమ్‌లో పెద్ద చిన్న పరిశ్రమలన్నీ మూత పడ్డాయి. హస్తకళాకారులు పని లేక ఆర్థికంగా మానసికంగా దెబ్బతిని ఉన్నారు. ఆ సమయంలో నేను ఒక్కొక్కరిని కలిసి నా ఆలోచన చెప్తుంటే వాళ్లు ఉత్సాహంగా నాకు మరికొన్ని ఐడియాలు చెప్తూ తమ అనుభవాన్ని జోడించారు. అలా 2020లో మొదలు పెట్టిన నా కుటీర పరిశ్రమ ఇంత వరకు హ్యాండ్ మేడ్ పేపర్‌తో ప్లానర్స్, క్యాలెండర్‌లు, నోట్‌బుక్స్, జర్నల్స్, స్కెచ్ బుక్స్ వంటి 15 వేల ఉత్పత్తులకు రూపమిచ్చింది. వాటిని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేస్తే నలభై వేల ఫాలోవర్స్‌ను తెచ్చి పెట్టింది. ఆర్ట్ పీస్ కేవలం కళాభిరుచి, కళారాధన కోసమే కాదు. అది మన దైనందిన జీవితంలో భాగంగా మారాలి. అప్పుడే కళ ఎప్పటికీ నిలిచి ఉంటుంది'' అని వివరించింది రాశి అగర్వాల్.



సన్ బర్న్ ముప్పు!



- పండ్ల తోటలు, కూరగాయ తోటలకు ముప్పుగా మారిన ప్రచండమైన ఎండ
- అధిక ఉష్ణోగ్రతలతో పాటు తార స్థాయికి చేరిన లైట్ ఇంటెన్సిటీ, యు.వి. రేడియేషన్
- మామిడి, జామ కాయలు పక్వానికి రాక ముందే ఎర్రగా మారి రాలిపోవటం లేదా నాణ్యత కోల్పోతున్నాయని వాపోతున్న రైతులు
- రోజూ సాయంత్రం నీటిని, వారానికోసారి పోషకాలను చల్లమంటున్న 'ఆంగ్రూ' మాజీ డీన్ డా. పి.వి. రావు

ఈ వేసవిలో ఎల్‌నినో పుణ్యాన సాధారణం కన్నా ఐదారు డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రాంతాల్లోనూ ఉద్యాన తోటలు సాగు చేసే రైతులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ముఖ్యంగా సీజనల్ పండ్ల తోటలైన మామిడి, జామతో పాటు కూరగాయలు, డ్రాగన్ వంటి తోటలకు నిప్పుల కుంపటి వంటి వేడి ఒత్తిడి తీవ్ర సమస్యగా మారింది.

47 డిగ్రీలకు చేరిన పగటి గరిష్ట ఉష్ణోగ్రత వల్ల భూమి విపరీతంగా వేడెక్కి రాత్రి 7-8 గంటల వరకు శగలు కక్కుతూ ఉంది. దీన్నే 'రిఫ్లెక్టెడ్ రేడియేషన్' అంటారు. పొలాల్లో కన్నా కాంక్రీటు అరణ్యాలుగా మారిన నగరాల్లో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. చెట్లు, మొక్కలు వేర్ల ద్వారా తీసుకునే నీటి కన్నా ఎక్కువగా నీరు ఆవిరైపోతుండటం వల్ల లేత ఆకుల చివర్లు ఎండిపోతున్నాయి. లేత కణాలు ఉంటాయి కాబట్టి లేత ఆకుల చివరలు మాడిపోతున్నాయి.

పగటి గరిష్ట ఉష్ణోగ్రత 25 నుంచి 35 డిగ్రీల సెల్షియస్ వరకు ఉన్న వాతావరణం పంటల పెరుగుదలకు అనుకూలంగా ఉంటుంది. 40 డిగ్రీలు దాటిన తర్వాత పంటలు, తోటలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఇప్పుడు 47-48 డిగ్రీల సెల్షియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతూ ఉండటంతో కూరగాయ పంటలు, పండ్ల తోటలు సన్ బర్న్‌తో సతమతమవుతూ ఉన్నాయని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం మాజీ డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ పీవీ రావు 'సాక్షి సాగుబడి'తో చెప్పారు.

సాధారణంగా ఎండను రక్షణకు కొన్ని పంటలపై 50% సూర్యరశ్మిని ఆపే గ్రీన్ షేడ్‌నెట్‌ను వాడుతుంటారు. అయితే, ఉష్ణోగ్రతలు బాగా పెరిగిపోవటం వల్ల 80% ఎండను ఆపే గ్రీన్ షేడ్‌నెట్‌లు వేసుకోవాల్సి వస్తోందని డా. పివి రావు అన్నారు.



సన్‌బర్న్‌కు గురైన మామిడి కాయ



సన్‌బర్న్‌కు గురైన జామ కాయ



సన్‌బర్న్‌కు గురైన డ్రాగన్ పంట

సూర్యకాంతి తీవ్రత

పంటలపై ప్రతికూల ప్రభావం ఎంతగా ఉందన్నది ఉష్ణోగ్రతతో పాటు సూర్యకాంతి తీవ్రత (లైట్ ఇంటెన్సిటీ)పై కూడా ఆధారపడి ఉంటుందని డా. రావు వివరించారు. సాధారణ ఉష్ణోగ్రతలు ఉన్న రోజుల్లో చదరపు మీటరుకు 20,000 – 25,000 కిలో లక్స్ వరకు సూర్యకాంతి ఉంటుంది. వేసవిలో సాధారణంగా ఇది 80,000 కిలో లక్స్‌కు పెరుగుతూ ఉంటుంది. అయితే, ఈ ఏడాది ఇది విపరీతంగా పెరిగి, ఏకంగా 1,20,000 కిలో లక్స్‌కు చేరటం పండ్ల తోటలకు, కూరగాయల పంటలకు ముప్పుగా మారిందని డాక్టర్ పి వి రావు తెలిపారు.

ఫొటో ఆక్సిడేషన్ వల్ల ఆకులలో కిరణజన్య సంయోగ క్రియ సజావుగా జరగటం లేదు. లేత ఆకుల్లో క్లోరోఫిల్ మాలిక్యూల్ చిట్లిపోవటం వల్ల ఆకుపచ్చగా ఉండాల్సిన ఆకులు జీవం కోల్పోయి పసుపు రంగుకు మారి ఎండిపోతున్నాయన్నారు.

తారస్థాయికి చేరిన యువి రేడియేషన్

అతినీలలోహిత కిరణాల (యువి) రేడియేషన్ సూచిక సాధారణంగా 3-4 వరకు ఉంటుంది. వేసవిలో ఈ సూచిక 8-9 వరకు పెరుగుతుంది. అయితే, ఈ ఏడాది మాత్రం ఇది 12కు పెరగటంతో సూర్యరశ్మిని పంటలు, తోటలు తట్టుకోలేకుండా ఉన్నాయని డా. పి వి రావు వివరించారు. మామిడి, జామ తదితర కాయలు ఎండ పడిన చోట ఎర్రగా మారి దెబ్బతింటున్నాయి. వెనుక వైపు పచ్చిగానే ఉంటూ ఎండ సోకిన దగ్గర రంగు మారుతుండటంతో పండ్లు నాణ్యతను కోల్పోతున్నాయి. అల్ఫాన్సో, పచ్చడి రకాల మామిడి కాయలు బాగా రాలిపోతున్నాయని రైతులు వాపోతున్నారు.

నీరు, పోషకాలు పిచికారీ చేయాలి



విపరీత ఉష్ణోగ్రతలకు తోడైన వడగాడ్పులకు కూరగాయ తోటలు, పండ్ల తోటల్లో లేత ఆకులు మాడిపోతున్నాయి. ఉష్ణోగ్రత, అతినీలలోహిత వికిరణాలతో పాటు సూర్యరశ్మి తీవ్రత చాలా పెరిగిపోయింది. ప్రతి రోజూ సాయంత్రం 3 గంటల తర్వాత నీటిని పిచికారీ చేయటం ద్వారా పంటలకు రక్షించుకోవచ్చు. వారం, పది రోజులకోసారి ఇంటిపంటలపై నానో యూరియా/ వర్మీవాష్ / జీవామృతం / ఆవు మూత్రంను ఒకటికి పది (1:10) పాళ్లలో నీటిలో కలిపి పిచికారీ చేసుకొని, అతి వేడి వత్తిడి నుంచి తోటలకు ఉపశమనం కలిగించాలి.

– **డాక్టర్ పి.వి. రావు** (94901 92672), రిటైర్డ్ డీన్ ఆఫ్ అగ్రికల్చర్, ఏకలవ్య గ్రామీణ వికాస ఫౌండేషన్ అధ్యక్షులు, హైదరాబాద్

యు.వి. రేడియేషన్ పండ్లను దెబ్బతీస్తోంది!

అతి నీలలోహిత వికిరణాల (యు.వి. రేడియేషన్) తీవ్రత బాగా పెరిగిపోయి మామిడి, జామ పండ్లు ఎండదెబ్బకు గురవుతున్నాయి. యు.వి. రేడియేషన్ ఏప్రిల్ ఆఖరి, మే మొదటి వారాల్లో తీవ్రస్థాయికి చేరింది. యు.వి. ఇండెక్స్ ఇప్పుడు 12-13కి పెరిగిపోయింది. మామిడి, జామ వంటి పండ్ల తోటల్లో కాయలపై ఎండ మచ్చలు ఏర్పడుతూ పండ్ల నాణ్యతను తీవ్రంగా దెబ్బ తీస్తున్నాయి. టొమాటోలు వంటి కూరగాయలపై కూడా ఈ ఎండ మచ్చలు సమస్యగా మారాయి. ఎండ తగిలిన వైపు పండినట్లు రంగు మారుతుంది. వెనుకవైపు పచ్చిగానే ఉంటుంది. నాణ్యత కోల్పోయిన ఈ కాయలను కొయ్యలేక, చెట్లకు ఉంచలేక రైతులు ఇబ్బంది పడుతున్నారు. అధిక వేడికి అనేక పోషకాలు అందక కొన్ని కాయలు రాలిపోతున్నాయి. యు.వి. రేడియేషన్ ఉద్యాన తోటల రైతులను ఈ ఏడాది చాలా నష్టపరుస్తోంది. నత్రజని కోసం ఫిష్ అమినో యాసిడ్ లేదా పంచగవ్యలను ద్రవజీవామృతంతో కలిపి చల్లాలి. బోరాన్ కోసం జిల్లేడు+ఉమ్మెత్త కషాయం, పొటాష్ కోసం అరటి పండ్ల (తొక్కలతో కలిపి తయారు చేసిన) కషాయాన్ని పిచికారీ చేయాలి.

– **ఎం.ఎస్.సుబ్రహ్మణ్యం రాజు** (76598 55588), తెలంగాణా గోఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం

అల్ఫాన్సో, పచ్చడి కాయలు 80% రాలిపోతున్నాయి



ఈ ఏడాది ఉష్ణోగ్రతలు చాలా ఎక్కువగా ఉండటం వల్ల అల్ఫాన్సో, దేశీ పచ్చడి రకాల చిన్న కాయలు రాలిపోతున్నాయి. ఆర్గానిక్ మామిడి తోటల్లో గతంలో 10-20% రాలే కాయలు ఈ సీజన్‌లో 70-80% రాలిపోతున్నాయి. ఇతర రకాల్లో కూడా జనవరిలో వచ్చిన ఆఖరి పూత ద్వారా వచ్చిన చిన్న కాయలు ఎక్కువగా ఎండదెబ్బకు రాలిపోతున్నాయి. ఎండలు ముదిరే నాటికి నిమ్మకాయ సైజు ఉన్న కాయలకు ప్రాబ్లం లేదు. సన్‌బర్న్ సమస్య వల్ల కాయలు ఒకవైపు అకాలంగా రంగు మారిపోతుంటే, వెనుక వైపు మాత్రం పచ్చిగానే ఉంటున్నాయి. బంగినపల్లి పూత రాలిపోవటంతో ఈ ఏడాది 20% కూడా కాయ మిగల్లేదు. దశేరి కాపు మాత్రం అన్నిచోట్లా బాగుంది. మామిడి చెట్లకు రోజూ నీరు స్ప్రే చేస్తున్నాం. చెట్ల కింద మల్చింగ్ చేసి నీటి తేమ ఆరిపోకుండా కాపాడుకుంటున్నాం. ఇదిలా ఉంటే, మధ్యప్రాచ్య దేశాల్లో యుద్ధం వల్ల నౌకల్లో వెళ్లే సరుకు విమానాల ద్వారా ఎగుమతి అవుతోంది. దీనికితోడు, దుబాయ్‌లో భారీ వరదల వల్ల అమెరికా తదితర దేశాలకు మామిడి పండ్ల ఎగుమతి ఈ ఏడాది బాగా దెబ్బతింది. గత 15 రోజుల్లో 350 ఎమిరేట్స్ విమానాలు రద్దయ్యాయి. దీంతో ఖతర్ తదితర దేశాల విమానాలు ధరలు పెంచేశాయి. అమెరికాకు కిలో మామిడి రవాణా చార్జీ రూ. 180 నుంచి 600కు పెరిగిపోయింది. అమెరికాలో 4 కిలోల మామిడి పండ్ల బాక్స్ గతంలో 40 డాలర్లకు అమ్మేవాళం. ఇప్పుడు 60-70 డాలర్లకు అమ్మాల్సివస్తోంది. దీంతో అమెరికాకు మామిడి ఎగుమతులు బాగా తగ్గిపోయాయి.

– **రఫీ** (98480 02221), సేంద్రియ మామిడి రైతు, ఎగుమతిదారు, ఏఆర్4మ్యాంగోస్, హైదరాబాద్

సాగుబడి
కృత్తిక కార్తె : మే 11 నుంచి

పోషకాలు, హార్మోన్ అసమతుల్యత

వేసవిలో టొమాటో, మిర్చి వంటి కూరగాయ పంటల మొక్కలు నాటుకునేటప్పుడు వీటికి ఉత్తర, దక్షిణ వైపున నీడనిచ్చే మొక్కలను వేసుకుంటే ఎండ బారి నుంచి కొంత మేరకు కాపాడుకోవచ్చు. ఉదాహరణకు.. టొమాటో మొక్కలు ఉత్తర దక్షిణాల్లో మొక్కజొన్న లేదా ఆముదం మొక్కలు వత్తుకోవాలి. వడగాలుల నుంచి పంటలను రక్షించుకోవటానికి పొలం సరిహద్దుల్లో విండ్ బ్రేకర్‌గా పనికొచ్చే ఎత్తయిన చెట్లు పెంచుకోవాలి. ఈ ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్న వారి తోటలు ఉపశమనం పొందుతాయి.

దాదాపు మరో నెల రోజులు మండే ఎండలు కొనసాగే పరిస్థితి ఉండటంతో తోటలకు చాలినంతగా నీటి తడులు ఇవ్వటంతో పాటు, చెట్లపైన కూడా సాయంత్రం 3 గంటల తర్వాత నీటిని పిచికారీ చేయాలి. వాతావరణంలో వేడి పెరిగే కొద్దీ నేల నుంచి వేర్ల ద్వారా పోషకాలను తీసుకునే సామర్థ్యం తగ్గుతుందని, అందుకు తగినట్లు నీరు, పోషకాలు సైతం అందిస్తే తోటలకు ఉపశమనం కలుగుతుందని డాక్టర్ పివి రావు సూచిస్తున్నారు. అధిక ఉష్ణోగ్రతల కాలంలో పంటలు పోషకాలను నేల నుంచి తీసుకోవటంలో ఇబ్బంది వస్తుంది. జింక్ లోపం ఏర్పడుతుంది. హార్మోన్లను కూడా చెట్లు, మొక్కలు తయారు చేసుకోలేవు. హార్మోన్ అసమతుల్యత ఏర్పడుతుంది.

ఎండ తీవ్రతకు రెస్పిరేషన్ రేటు ఎక్కువ అవటం వల్ల కిరణజన్య సంయోగ క్రియ ద్వారా తయారయ్యే పిండి పదార్థం మొక్క/చెట్టు నిర్వహణకే సరిపోతాయి. పెరుగుదల లోపిస్తుంది. అదనపు పిండిపదార్థం అందుబాటులో వుండక పూలకు, కాయలకు పోషకాలను అందించలేని సంక్షోభ స్థితి నెలకొంటుంది. అందువల్ల పూలు, కాయలు రాలిపోయే పరిస్థితి ఎదురవుతుంది.

అతి వేడి వత్తిడి ఎదుర్కొంటున్న మామిడి తోటలపై జింక్, ప్లానోఫిక్స్, బోరాన్‌లను సాయంత్రం 3 గంటల తర్వాత పిచికారీ చేయాలి. టొమాటో, మిరప, వంగ తదితర కూరగాయ మొక్కలపైన నాఫ్తలిన్ అసిటిక్ యాసిడ్‌ను 5 లీటర్ల నీటికి 1.5 నుంచి 2 ఎం.ఎల్. మోతాదులో కలిపి పిచికారీ చేయాలని డా. రావు తెలిపారు.



టొమాటో పంటకు షేడ్‌నెట్

సేంద్రియ సేద్యం, వ్యాపార నైపుణ్యాలపై 6 రోజుల శిక్షణా శిబిరం

తెలుగు రాష్ట్రాలకు చెందిన ఔత్సాహికులను సేంద్రియ వ్యవసాయంలో మెళకువలు నేర్పటంతో పాటు.. సేంద్రియ ఆహారోత్పత్తుల వ్యాపార అవకాశాలను సృష్టించటంలో నిపుణులైన ఫెసిలిటేటర్‌గా మారడానికి నైపుణ్యం, విజ్ఞానాభివృద్ధి శిక్షణా కోర్సును నిర్వహించనుంది కృష్ణ సుధా అకాడమీ ఫర్ అగ్రోఎకాలజీ. 20 ఏళ్లుగా సేంద్రియ వ్యవసాయ శిక్షణలో విశేష కృషి చేస్తున్న సుస్థిర వ్యవసాయ కేంద్రం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ జీవీ రామాంజనేయులు సారథ్యంలో నూజివీడుకు సమీపంలోని కొండపర్వలో సకల వసతులతో కృష్ణ సుధా అకాడమీ ఫర్ అగ్రోఎకాలజీ అంతర్జాతీయ స్థాయి వసతులతో ఇటీవలే ప్రారంభమైంది. సేంద్రియ వ్యవసాయంలో క్షేత్రస్థాయిలో లోతైన పరిశోధనలు చేయటంతో పాటు సేంద్రియ వ్యవసాయం, వ్యాపారం తదితర అంశాలపై ప్రామాణికమైన శిక్షణ ఇవ్వటమే ఈ అకాడమీ లక్ష్యంగా పెట్టుకుంది. అగ్రికల్చర్ స్కిల్ కౌన్సెల్ ఆఫ్ ఇండియా తదితర సంస్థల తోడ్పాటుతో మే 22 నుంచి 27 వరకు తెలుగులో నిర్వహించనున్న ఉచిత రెసిడెన్షియల్ శిక్షణా శిబిరానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డా. రామాంజనేయులు తెలిపారు. గుగుల్ ఫామ్ ద్వారా అభ్యర్థులు విధిగా ముందుగా పేర్లు నమోదు చేసుకోవటం తప్పనిసరి. 30-35 మందికి మాత్రమే అవకాశం.

ఇతర వివరాలకు.. 85002 83300.
www.krishnasudhaacademy.org

నిర్వహణ: **పంతంగి రాంబాబు**, సాగుబడి డెస్క్



మహిళల టి20 ప్రపంచకప్ క్రికెట్ టోర్నీకి శ్రీలంక, స్కాట్లాండ్ అర్హత

బంగ్లాదేశ్ వేదికగా ఈ ఏడాది అక్టోబర్‌లో జరిగే మహిళల టి20 ప్రపంచకప్ క్రికెట్ టోర్నీకి శ్రీలంక, స్కాట్లాండ్ జట్లు అర్హత సాధించాయి. అబుదాబిలో జరుగుతున్న క్వాలిఫయింగ్ టోర్నీలో ఈ రెండు జట్లు ఫైనల్లోకి ప్రవేశించి మిగిలిన రెండు బెర్త్‌లను సొంతం చేసుకున్నాయి. సెమీఫైనల్స్‌లో చమరి అటపట్టు నాయకత్వంలోని శ్రీలంక జట్టు 15 పరుగుల తేడాతో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) జట్టును ఓడించగా... కేథరీన్ బ్రైస్ సారథ్యంలోని స్కాట్లాండ్ ఎనిమిది వికెట్ల తేడాతో ఐర్లాండ్‌పై గెలిచింది. తొలిసారి టి20 ప్రపంచకప్ టోర్నీకి అర్హత పొందిన స్కాట్లాండ్ ఈరోజు జరిగే క్వాలిఫయింగ్ టోర్నీ ఫైనల్లో శ్రీలంకతో ఆడుతుంది. టి20 ప్రపంచ కప్ అక్టోబర్ 3 నుంచి 20 వరకు ఢాకా, సిల్హెట్‌లో జరుగుతుంది. గత టి20 ప్రపంచ కప్‌లో టాప్-6లో నిలిచిన ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, భారత్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, వెస్టిండీస్ నేరుగా ఈ టోర్నీకి అర్హత పొందాయి. ఆతిథ్య దేశం హోదాలో బంగ్లాదేశ్, ఐసీసీ ర్యాంక్ ప్రకారం పాకిస్తాన్ ఈ టోర్నీలో ఆడనున్నాయి.


ఎదురులేని భారత్

- నాలుగో టి20 మ్యాచ్‌లో 56 పరుగులతో బంగ్లాదేశ్‌పై విజయం
- రాణించిన హర్మన్‌ప్రీత్, ఆశా శోభన



సిల్హెట్: బంగ్లాదేశ్ పర్యటనలో భారత మహిళల టి20 జట్టు జైత్రయాత్ర కొనసాగుతోంది. సోమవారం జరిగిన నాలుగో టి20 మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని టీమిండియా డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 56 పరుగుల తేడాతో గెలిచింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 4–0తో ముందంజ వేసింది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌ను 14 ఓవర్లకు కుదించారు. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత జట్టు 14 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 122 పరుగులు సాధించింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' హర్మన్‌ప్రీత్ కౌర్ (26 బంతుల్లో 39; 5 ఫోర్లు), రిచా ఘోష్ (15 బంతుల్లో 24; 3 ఫోర్లు, 1 సిక్స్), హేమలత (14 బంతుల్లో 22; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించారు. డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం బంగ్లాదేశ్ లక్ష్యాన్ని 14 ఓవర్లలో 125 పరుగులుగా నిర్ణయించారు. బంగ్లాదేశ్ 14 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 68 పరుగులు చేసి వరుసగా నాలుగో ఓటమి చవిచూసింది. భారత బౌలర్లలో ఆశా శోభన (2/18), దీప్తి శర్మ (2/13) రాణించారు. ఈ మ్యాచ్‌తో భారత్ తరఫున టి20ల్లో అరంగేట్రం చేసిన పెద్ద వయస్కురాలిగా ఆశా శోభన (33 ఏళ్ల 51 రోజులు) గుర్తింపు పొందింది. సిరీస్‌లో చివరిదైన ఐదో టి20 గురువారం జరుగుతుంది.

'మయామి' విజేత నోరిస్



ఫ్లోరిడా: ఫార్ములావన్ సీజన్‌లోని ఆరో రేసు మయామి గ్రాండ్‌ప్రిలో కొత్త విజేత అవతరించాడు. మెక్‌లారెన్ జట్టు డ్రైవర్ లాండో నోరిస్ తన కెరీర్‌లో తొలి విజయాన్ని అందుకున్నాడు. నిర్ణీత 57 ల్యాప్‌ల రేసును నోరిస్ (బ్రిటన్) ఒక గంటా 30 నిమిషాల 49.876 సెకన్లలో ముగించి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. ప్రపంచ చాంపియన్, ఈ సీజన్‌లో నాలుగు విజయాలు సాధించి జోరు మీదున్న వెర్‌స్టాపెన్ (రెడ్‌బుల్) రెండో స్థానంతో సరిపెట్టుకున్నాడు. 'పోల్ పొజిషన్'తో రేసును ఆరంభించిన వెర్‌స్టాపెన్ ఒక గంటా 30 నిమిషాల 57.488 సెకన్లలో గమ్యానికి చేరాడు.

ముంబై ఆశలకు సూర్య ఊపిరి

- 7 వికెట్ల తేడాతో హైదరాబాద్‌పై గెలుపు
- సూర్యకుమార్ వీరోచిత శతకం
- రాణించిన తిలక్, హార్దిక్, చావ్లా


సూర్యకుమార్

ముంబై: ఐపీఎల్ నుంచి 'ఫైవ్ స్టార్' చాంపియన్ ముంబై ఇండియన్స్ అందరికంటే ముందుగా నిష్క్రమించే ముప్పును సూర్యకుమార్ యాదవ్ (51 బంతుల్లో 102 నాటౌట్; 12 ఫోర్లు, 6 సిక్స్‌లు) తప్పించాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లపై విరుచుకుపడి ముంబైని రేసులో నిలిపాడు. సోమవారం జరిగిన మ్యాచ్‌లో ముంబై 7 వికెట్ల తేడాతో హైదరాబాద్‌పై ఘనవిజయం సాధించింది. మొదట సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది. హెడ్ (30 బంతుల్లో 48; 7 ఫోర్లు, 1 సిక్స్), ప్యాట్ కమిన్స్ (17 బంతుల్లో 35 నాటౌట్; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) ధాటిగా ఆడారు. హార్దిక్ పాండ్యా, పియూశ్ చావ్లా చెరో 3 వికెట్లు తీశారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన ముంబై 17.2 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 174 పరుగులు చేసి గెలిచింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' సూర్యకుమార్‌కు అండగా తిలక్ వర్మ (32 బంతుల్లో 37 నాటౌట్; 6 ఫోర్లు) నిలిచాడు.

ఆదుకున్న హెడ్

ఆరంభంలో హెడ్, ఆఖర్లో కమిన్స్ మెరుపులు మినహా సన్‌రైజర్స్ ఇన్నింగ్స్ ఈ మ్యాచ్‌లో బోర్ కొట్టించింది. పవర్‌ప్లేలో 56/1 స్కోరు చేసిన హైదరాబాద్ 10 ఓవర్ల దాకా 88/2 స్కోరుతో పటిష్టంగానే కనిపించింది. అభిషేక్ (11), మయాంక్ అగర్వాల్ (5), నితీశ్ కుమార్ రెడ్డి (15 బంతుల్లో 20; 2 ఫోర్లు), క్లాసెన్ (2)... ఇలా కీలక బ్యాటర్లందరినీ వరుస విరామంలో కోల్పోవడంతో హైదరాబాద్ కోలుకోలేదు. 16వ ఓవర్ వేసిన పాండ్యా... షహబాజ్ అహ్మద్ (10), మార్కో జాన్సెన్ (17)లను అవుట్ చేయగా, సమద్ (3)ను చావ్లా వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. దీంతో 136 పరుగులకే 8 వికెట్లు పడిపోవడంతో డెత్ ఓవర్లలో దూకుడుగా ఆడే స్పెషలిస్టు బ్యాటరే కరువయ్యాడు. అయితే కెప్టెన్ కమిన్స్ 2 ఫోర్లు, 2 సిక్సర్లతో సత్తాచాటడంతో హైదరాబాద్ 170 పైచిలుకు స్కోరు చేయగలిగింది.

'సూర్య' మేటి ఇన్నింగ్స్

నాలుగో ఓవర్లో రోహిత్ (4) అవుటవగానే సూర్యకుమార్ క్రీజులోకి వచ్చాడు. అంతకుముందే ఇషాన్ కిషన్ (9) పెవిలియన్‌లో కూర్చుకున్నాడు. ఆ తర్వాత నమన్ ధీర్ (0) డకౌటయ్యాడు. ముంబై స్కోరు 31/3. సంబరాల్లో హైదరాబాద్! ఒత్తిడిలో ముంబై... ఈ దశలో తిలక్ వర్మ అండతో ముంబైని పీకల్లోతు కష్టాల్లోంచి ఘనవిజయం దాకా సూర్యకుమార్ గ్రేటెస్ట్ ఇన్నింగ్స్ ఆడాడు. మొదట్లో బౌండరీలతో జట్టును నడిపించిన 'భారత 360' డిగ్రీ బ్యాటర్ తర్వాత భారీషాట్లతో విరుచుకుపడ్డాడు. దీంతో జట్టు స్కోరు ఆరో ఓవర్లో 50 దాటగా... 12వ ఓవర్లో వంద పరుగుల్ని అధిగమించింది. ఈ భాగస్వామ్యం మెరుపులతో లక్ష్యాన్ని చేరింది. 30 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకున్న సూర్య... శతక్కొట్టేందుకు మరో 21 బంతుల్లే అవసరమయ్యాయి. 18వ ఓవర్లో భారీ సిక్సర్‌తో 51 బంతుల్లో సెంచరీని పూర్తిచేసుకోవడంతోనే మ్యాచ్ కూడా ముగిసింది.

ఐపీఎల్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.రే
కోల్‌కతా	11	8	3	16	1.453
రాజస్తాన్	10	8	2	16	0.622
చెన్నై	11	6	5	12	0.700
హైదరాబాద్	11	6	5	12	-0.065
లక్నో	11	6	5	12	-0.371
ఢిల్లీ	11	5	6	10	-0.442
బెంగళూరు	11	4	7	8	-0.049
పంజాబ్	11	4	7	8	-0.187
ముంబై	12	4	8	8	-0.212
గుజరాత్	11	4	7	8	-1.320

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే-నెట్ రన్‌రేట్

ఐపీఎల్‌లో నేడు

ఢిల్లీ × రాజస్తాన్
వేదిక: న్యూఢిల్లీ
రాత్రి 7: 30 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో సినిమా యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం



స్కోరు వివరాలు

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్: హెడ్ (సి) తిలక్ వర్మ (బి) చావ్లా 48; అభిషేక్ (సి) ఇషాన్ (బి) బుమ్రా 11; మయాంక్ (బి) అన్షుల్ 5; నితీశ్ కుమార్ రెడ్డి (సి) అన్షుల్ (బి) హార్దిక్ 20; క్లాసెన్ (బి) చావ్లా 2; జాన్సెన్ (బి) హార్దిక్ 17; షహబాజ్ (సి) సూర్యకుమార్ (బి) హార్దిక్ 10; సమద్ (ఎల్బీడబ్ల్యూ) (బి) చావ్లా 3; కమిన్స్ (నాటౌట్) 35; సన్వీర్ (నాటౌట్) 8; ఎక్స్‌ట్రాలు 14; **మొత్తం (20 ఓవర్లలో 8 వికెట్లకు) 173. వికెట్ల పతనం:** 1-56, 2-68, 3-90, 4-92, 5-96, 6-120, 7-124, 8-136. **బౌలింగ్:** తుషార 4-0-42-0, అన్షుల్ 4-0-42-1, బుమ్రా 4-0-23-1, హార్దిక్ పాండ్యా 4-0-31-3, పియూశ్ చావ్లా 4-0-33-3.

ముంబై ఇండియన్స్ ఇన్నింగ్స్: ఇషాన్ (సి) మయాంక్ (బి) జాన్సెన్ 9; రోహిత్ (సి) క్లాసెన్ (బి) కమిన్స్ 4; నమన్ (సి) జాన్సెన్ (బి) భువనేశ్వర్ 0; సూర్యకుమార్ (నాటౌట్) 102; తిలక్ వర్మ (నాటౌట్) 37; ఎక్స్‌ట్రాలు 22; **మొత్తం (17.2 ఓవర్లలో 3 వికెట్లకు) 174. వికెట్ల పతనం:** 1-26, 2-31, 3-31. **బౌలింగ్:** భువనేశ్వర్ 4-1-22-1, జాన్సెన్ 3-0-45-1, కమిన్స్ 4-1-35-1, నటరాజన్ 3.2-0-31-0, నితీశ్ కుమార్ రెడ్డి 2-0-16-0, షహబాజ్ 1-0-11-0.

పారిస్ ఒలింపిక్స్‌కు భారత రిలే జట్లు అర్హత



అమోజ్ జేకబ్, అరోకియా రాజీవ్, అనస్, అజ్మల్



రూపల్, పూవమ్మ, దండి జ్యోతిక శ్రీ, శుభ

నసావు (బహామస్): వరల్డ్ అథ్లెటిక్స్ రిలే పోటీల్లో రాణించిన భారత పురుషుల, మహిళల 4x400 రిలే జట్లు పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించాయి. ఆంధ్రప్రదేశ్ అమ్మాయి దండి జ్యోతిక శ్రీ, రూపల్ చౌధరీ, పూవమ్మ, శుభ వెంకటేశన్‌లతో కూడిన భారత మహిళల రిలే జట్టు రెండో హీట్‌లో 3 నిమిషాల 29.35 సెకన్లలో గమ్యానికి చేరి రెండో స్థానాన్ని దక్కించుకొని పారిస్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. 4x400 మీటర్ల విభాగంలో భారత మహిళల జట్టు ఒలింపిక్స్‌కు అర్హత పొందడం ఇది ఎనిమిదోసారి కావడం విశేషం. గత టోక్యో ఒలింపిక్స్‌లో ఈ విభాగంలో భారత జట్టు అర్హత పొందలేదు. మరోవైపు అనస్ యాహియా, మొహమ్మద్ అజ్మల్, అరోకియా రాజీవ్, అమోజ్ జేకబ్‌లతో కూడిన భారత పురుషుల 4x400 మీటర్ల రిలే జట్టు కూడా పారిస్ ఒలింపిక్స్ టికెట్‌ను దక్కించుకుంది. రెండో హీట్‌లో అనస్, అజ్మల్, అరోకియా, అమోజ్ బృందం 3 నిమిషాల 3.23 సెకన్లలో లక్ష్యానికి చేరి రెండో స్థానంతో ఒలింపిక్స్ బెర్త్‌ను సొంతం చేసుకుంది. ఒలింపిక్స్‌కు అర్హత పొందడం భారత పురుషుల రిలే జట్టుకిది నాలుగోసారి. టోక్యో ఒలింపిక్స్‌లో, ప్రపంచ చాంపియన్‌షిప్‌లో భారత రిలే జట్టు పతకాలు సాధించకపోయినా కొత్త ఆసియా రికార్డులను నెలకొల్పింది. వరల్డ్ రిలే పోటీల ద్వారా మొత్తం 70 జట్లు పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించాయి.

మనిక సంచలనం

- ప్రపంచ రెండో ర్యాంకర్‌పై విజయం
- తొలి రౌండ్‌లో ఓడిన శ్రీజ, శరత్



జిద్దా: సౌదీ స్మాష్ వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) టోర్నీలో భారత క్రీడాకారిణి మనిక బత్రా పెను సంచలనం సృష్టించింది. సోమవారం జరిగిన మహిళల సింగిల్స్ రెండో రౌండ్ మ్యాచ్‌లో ప్రపంచ రెండో ర్యాంకర్ మాన్యు వాంగ్ (చైనా)పై మనిక గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. 37 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో ప్రపంచ 39వ ర్యాంకర్ మనిక 6-11, 11-5, 11-7, 12-10తో మాన్యు వాంగ్‌ను బోల్తా కొట్టించి తన కెరీర్‌లో గొప్ప విజయం నమోదు చేసింది. మరోవైపు భారత నంబర్‌వన్, ప్రపంచ 38వ ర్యాంకర్, తెలంగాణ అమ్మాయి ఆకుల శ్రీజ పోరాటం తొలి రౌండ్‌లోనే ముగిసింది. శ్రీజ 7-11, 11-13, 11-9, 12-14తో ప్రపంచ 71వ ర్యాంకర్ జియెని షావో (పోర్చుగల్) చేతిలో ఓడిపోయింది. పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో భారత నంబర్‌వన్, 37వ ర్యాంకర్ ఆచంట శరత్ కమల్ 11-8, 13-11, 8-11, 5-11, 11-13 తో ప్రపంచ 19వ ర్యాంకర్ అరునా ఖాద్రీ (నైజీరియా) చేతిలో ఓడిపోయాడు.

భారత బాక్సర్లకు ఐదు పసిడి పతకాలు

అస్తానా: ఆసియా యూత్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు ఐదు స్వర్ణ పతకాలు లభించాయి. పురుషుల విభాగంలో బ్రిజేశ్ (48 కేజీలు), ఆర్యన్ (51 కేజీలు), యశ్వర్ధన్ (63.5 కేజీలు)... మహిళల విభాగంలో నిషా (52 కేజీలు), లక్ష్మి (50 కేజీలు) పసిడి పతకాలు సొంతం చేసుకున్నారు. ఫైనల్స్‌లో బ్రిజేశ్ 5–0తో ముమినోవ్ (తజికిస్తాన్)పై, ఆర్యన్ 5–0తో కమిలోవ్ (కిర్గిస్తాన్)పై, యశ్వర్ధన్ 4–1తో రుస్లాన్ (తజికిస్తాన్)పై గెలిచారు. నొముందారి (మంగోలియా)పై లక్ష్మి, బజ్‌గాన్ (కజకిస్తాన్)పై నిషా నెగ్గారు. సాగర్ (60 కేజీలు), ప్రియాంశు (71 కేజీలు), రాహుల్ (75 కేజీలు), ఆర్యన్ (92 కేజీలు), తమన్నా (54 కేజీలు), నికిత (60 కేజీలు), సృష్టి (63 కేజీలు), రుద్రిక (75 కేజీలు), ఖుషి (81 కేజీలు) రజత పతకాలు దక్కించుకున్నారు.

సినిమా

లాక్ డౌన్‌లో ఏం జరిగింది?


అనుపమ

ఇప్పటికే తెలుగు, తమిళ, మలయాళం భాషల్లో నాలుగైదు సినిమాలు అంగీకరించి, ఫుల్ ఫామ్‌లో ఉన్నారు అనుపమా పరమేశ్వరన్. తమిళంలో విక్రమ్ తనయుడు ధ్రువ్ సరసన అనుపమ నటిస్తున్న చిత్రానికి 'బైసన్' టైటిల్ ఖరారు చేసినట్లు సోమవారం యూనిట్ ప్రకటించింది. అనుపమ లీడ్ రోల్‌లో రూపొందనున్న మరో చిత్రం 'లాక్ డౌన్' ప్రకటన కూడా వచ్చింది. ఈ చిత్రాన్ని ప్రకటించి, ''భావోద్వేగాలతో కూడిన కథను చూడ్డానికి సిద్ధం అవ్వండి'' అంటూ అనుపమా పరమేశ్వరన్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ని విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో అనుపమ బాధతో అరుస్తున్నట్లుగా కనిపిస్తున్నారు. 'లాక్ డౌన్'లో ఆమె పాత్ర ఎలా ఉంటుంది? ఈ రేంజ్‌లో ఎందుకు బాధపడుతున్నారనే విషయాలు తెలియాల్సి ఉంది. ఏఆర్ జీవా దర్శకత్వంలో లైకా ప్రొడక్షన్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించనుంది.

శ్రీకాంత్ కథలో నటించడం గౌరవంగా ఉంది - జ్యోతిక


రాజ్‌కుమార్ రావు, జ్యోతిక

''పుట్టుకతోనే అంధుడైన శ్రీకాంత్ బొల్లా తన లోపాన్ని ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొని పారిశ్రామికవేత్తగా ఎలా ఎదిగారు? అనేది 'శ్రీకాంత్' సినిమా కథ. కళ్లు లేకుండా జీవితాన్ని గెలవడమన్నది చాలా పెద్ద విషయం. అందుకే శ్రీకాంత్‌లాంటి గొప్ప వ్యక్తి కథతో రూపొందిన 'శ్రీకాంత్' మూవీలో నటించడం గౌరవంగా ఉంది'' అని నటి జ్యోతిక అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నానికి చెందిన శ్రీకాంత్ బొల్లా (అంధ పారిశ్రామికవేత్త) బయోపిక్‌గా రూపొందిన హిందీ చిత్రం 'శ్రీకాంత్'. శ్రీకాంత్ పాత్రలో రాజ్‌కుమార్ రావు నటించారు. తుషార్ హీరానందని దర్శకత్వం వహించారు. టీ సిరీస్, ఛాక్ అండ్ ఛీస్ ఫిల్మ్ ప్రొడక్షన్స్‌పై భూషణ్ కుమార్, కిషన్ కుమార్, నిధి పర్మార్ హీరానందని నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 10న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సినిమాలో కీలక పాత్రలో నటించిన జ్యోతిక హైదరాబాద్‌లో మాట్లాడుతూ– ''తుషార్‌గారు 'శ్రీకాంత్' కథ చెప్పినప్పుడు షాక్‌కి గురయ్యాను. శ్రీకాంత్ బొల్లాలాంటి వ్యక్తి ప్రపంచంలో ఉన్నాడా? అనిపించింది. పూర్తి కథ వినగానే కచ్చితంగా ఈ మూవీలో భాగమవ్వాలని వెంటనే ఒప్పుకున్నాను. శ్రీకాంత్‌గారి పాత్రలో రాజ్‌కుమార్ రావు నటన అద్భుతం. ఈ మూవీలో టీచర్ పాత్ర చేశాను. నేను ఉపాధ్యాయురాలిగా నటించిన మూడో చిత్రం ఇది (నవ్వుతూ). శ్రీకాంత్‌ని ప్రభావితం చేసే గొప్ప పాత్ర చేశాను. నా భర్త (హీరో సూర్య) తన సినిమాలతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఓ వెబ్ సిరీస్ చేస్తున్నాను. నేను తెలుగులో నటించి చాలా రోజులైంది. మంచి పాత్ర కుదిరితే నటిస్తాను'' అన్నారు.

జూన్‌లో రాయన్


ధనుష్

ధనుష్ హీరోగా నటిస్తూ, దర్శకత్వం వహిస్తున్న 'రాయన్' చిత్రం జూన్‌లో విడుదలకు సిద్ధం అవుతోంది. సన్ పిక్చర్స్‌పై కళానిధి మారన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో దుషారా విజయన్, అపర్ణా బాలమురళి, విష్ణు విశాల్, సందీప్ కిషన్, కాళిదాస్ జయరాం, ఎస్‌జే సూర్య, సెల్వ రాఘవన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. కాగా ఈ చిత్రాన్ని జూన్‌లో విడుదల చేయనున్నట్లు ప్రకటించడంతో పాటు ఈ సినిమా నుంచి తొలి పాటని ఈ నెల 9న రిలీజ్ చేస్తున్నట్లు సోషల్ మీడియా ద్వారా తెలిపారు ధనుష్. ఆ మధ్య ఈ మూవీ నుంచి విడుదలైన మటన్ కొట్టు రాయన్‌గా ధనుష్ ఫస్ట్ లుక్‌కి మంచి స్పందన వచ్చింది. ఈ సినిమా తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో రిలీజ్ కానుంది.

లండన్‌లో ఫైట్


రణ్‌వీర్ సింగ్

డాన్‌గా ఫైట్ చేయడానికి లండన్ వెళ్లనున్నారట రణ్‌వీర్ సింగ్. ఫర్హాన్ అక్తర్ దర్శకత్వంలో రణ్‌వీర్ సింగ్ హీరోగా నటించనున్న చిత్రం 'డాన్ 3'. ఈ చిత్రంలో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తారు. ఈపాటికే ఈ సినిమా చిత్రీకరణ ఆరంభం కావాల్సింది. కానీ కొన్ని కారణాల వల్ల ఆలస్యం అయింది. ఈ సినిమా చిత్రీకరణ ఈ ఏడాది చివర్లో లండన్‌లో ప్రారంభం కానుందనే టాక్ బాలీవుడ్‌లో వినిపిస్తోంది. లండన్, జర్మనీ, ఫ్రాన్స్ వంటి దేశాల్లో 'డాన్ 3' సినిమా చిత్రీకరణను ప్లాన్ చేశారట ఫర్హాన్ అక్తర్. ప్రీ ప్రొడక్షన్ వర్క్స్‌లో భాగంగా ఫర్హాన్ అక్తర్ ప్రస్తుతం లండన్‌లో ఉన్నారట. ఓ యాక్షన్ సీక్వెన్స్‌తో లండన్‌లో 'డాన్ 3' షూట్‌ని ఆరంభించేలా ప్లాన్ చేస్తున్నారట. ఈ సినిమాను 2025లో రిలీజ్ చేయనున్నట్లుగా మేకర్స్ ప్రకటించారు. అయితే చిత్రీకరణ ఇంకా ప్రారంభం కాని నేపథ్యంలో 2026 ప్రారంభంలో విడుదలయ్యే అవకాశం ఉందని టాక్.


ప్రగ్యా జైస్వాల్

పదేళ్లకు...

'కంచె, ఆచారి అమెరికా యాత్ర, అఖండ' వంటి పలు తెలుగు చిత్రాల్లో నటించిన హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్ ఖుషీగా ఉన్నారు. ఆమె ఆనందానికి కారణం అక్షయ్ కుమార్ హీరోగా నటిస్తున్న 'ఖేల్ ఖేల్ మే' సినిమాలో చాన్స్ రావడమే. పదేళ్ల క్రితం చేజారిన అవకాశం ఇప్పుడు రావడంతో ప్రగ్యా తన ఆనందాన్ని పంచుకున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ప్రగ్యా జైస్వాల్ మాట్లాడుతూ– ''అక్షయ్ కుమార్ హీరోగా దర్శకుడు క్రిష్ 'గబ్బర్ ఈజ్ బ్యాక్' సినిమా తీశారు. ఆ మూవీ కోసం 2014లో ఆడిషన్ ఇచ్చాను. కొన్ని కారణాల వల్ల ఆ సినిమాలో నటించే అవకాశం నాకు రాలేదు. అప్పుడు నిరుత్సాహపడ్డాను. అయితే పదేళ్ల తర్వాత ఇప్పుడు అక్షయ్‌గారి 'ఖేల్ ఖేల్ మే'లో నటించే చాన్స్ రావడం హ్యాపీ. ఈ చిత్రంలో కీలక పాత్ర చేస్తున్నాను'' అన్నారు. ముదాస్సర్ అజీజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో తాప్సీ, వాణీ కపూర్ నటిస్తున్నారు. ఇదిలా ఉంటే... హిందీలో 'టిటూ ఎమ్‌బీఏ' (2014) చిత్రంలో హీరోయిన్‌గా నటించారు ప్రగ్యా. బాలీవుడ్‌లో ఆమెకు అది తొలి చిత్రం. పదేళ్లకు ప్రగ్యా మళ్లీ హిందీలో అవకాశం తెచ్చుకున్నారు.

ఫాస్ట్‌లో... ఇదే లాస్ట్ అవుతుందా?


విన్ డీజిల్

హాలీవుడ్ సూపర్ హిట్ యాక్షన్ ఫ్రాంచైజీ 'ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్'కు ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ ఉంది. ఇప్పటివరకు ఈ సినిమా ఫ్రాంచైజీ నుంచి వచ్చిన పది సినిమాలు ఘనవిజయం సాధించి, మంచి వసూళ్లను రాబట్టుకోవడం ఇందుకు ఓ నిదర్శనంగా చెప్పుకోవచ్చు. తాజాగా 'ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్' ఫ్రాంచైజీ నుంచి 11వ చిత్రం రానుంది. 'ఫాస్ట్ ఎక్స్' ('ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్' పదో చిత్రం) సినిమాకు దర్శకత్వం వహించిన లూయిస్ లెటర్రియర్ పదకొండవ సినిమానూ తెరకెక్కించనున్నారు. కాగా ఈ సినిమా గురించి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో స్పందించారు లూయిస్. ''ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్ 11వ చిత్రం షూట్‌ను ఈ ఏడాదే ఆరంభిస్తాం. ప్రస్తుతం నేనో హారర్ మూవీ చేస్తున్నాను. ఈ సినిమా చిత్రీకరణ సెప్టెంబరు 15న పూర్తవుతుంది. సెప్టెంబరు 16న 'ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్' 11వ సినిమా చిత్రీకరణను ప్రారంభిస్తాను. 'ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్' సిరీస్‌లో తొలి భాగం 2001లో విడుదలైంది. సరిగ్గా పాతికేళ్ల తర్వాత 2026లో ఈ సిరీస్‌లోని 11వ చిత్రం విడుదల చేస్తాం. తొలి చిత్రాన్ని విడుదల చేసిన తేదీనే (జూన్ 18) 11వ చిత్రాన్ని కూడా విడుదల చేయాలని ఉంది. కానీ నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్స్ పరంగా కుదురుతుందో లేదో చూడాలి'' అని చెప్పుకొచ్చారు లూయిస్. కాగా 'ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్' ఫ్రాంచైజీలో ఇదే లాస్ట్ చిత్రం అవుతుందని హాలీవుడ్ టాక్.

పాఠశాలలో...


హమరేశ్, ప్రార్థన

హమరేశ్, ప్రార్థనా సందీప్ జంటగా ఆడుగలం మురుగదాస్, సాయిశ్రీ, అక్షయ ప్రధాన పాత్రల్లో రూపొందిన తమిళ చిత్రం 'రంగోలి'. వాలీ మోహన్ దాస్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని 'సత్య' పేరుతో శివమ్ మీడియాపై శివ మల్లాల తెలుగులో ఈ నెల 10న రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ వేడుకని సోమవారం నిర్వహించారు. దర్శకులు శశికిరణ్ తిక్క, సతీష్ వేగేశ్న, కృష్ణ చైతన్య, 'మధుర' శ్రీధర్, పవన్ సాదినేని, అర్జున్ ముఖ్య అతిథులుగా హాజరై 'సత్య' ట్రైలర్‌ని విడుదల చేసి, సినిమా ఘనవిజయం సాధించాలని ఆకాంక్షించారు. ''సత్య' సినిమాని తప్పకుండా చూడండి. అందరికీ నచ్చుతుంది'' అన్నారు శివ మల్లాల. ''సత్య' చిత్రాన్ని తమిళ్‌లో 'రంగోలి' పేరుతో తీశాను. పాఠశాల జీవితం నేపథ్యంలో సాగే ఫ్యామిలీ డ్రామా చిత్రమిది'' అన్నారు వాలీ మోహన్ దాస్.

సందేశంతో...


కృష్ణ భగవాన్

నవీద్ ఖాన్, స్నేహ శర్మ, ఇంద్రజ, కృష్ణ భగవాన్, రాజా రవీంద్ర ప్రధాన పాత్రల్లో 'ద స్కూల్' (ప్లేస్ ఆఫ్ లర్నింగ్ ఉపశీర్షిక) మూవీ ప్రారంభమైంది. వాల్మీకి దర్శకత్వంలో ఎల్ఎన్ క్రియేషన్స్‌పై శివ రెమిడాల నిర్మిస్తున్నారు. ప్రిన్స్ నవీద్ ఖాన్ మాట్లాడుతూ–''సమాజంలో జరిగే సహజ ఘటనలకు అద్దం పట్టేలా సందేశాత్మకంగా ఈ చిత్రం ఉంటుంది'' అన్నారు. ఈ ప్రారంభోత్సవంలో కృష్ణ భగవాన్, రాజా రవీంద్ర, టీఎఫ్‌సీసీ ఈసీ మెంబర్ పద్మిని పాల్గొన్నారు. ఈ చిత్రానికి కెమెరా: విజయ్ ఠాగూర్, సంగీతం–స్క్రీన్‌ప్లే–దర్శకత్వం: వాల్మీకి.

వాసు... విద్య... అహం


రాహుల్ విజయ్, శివాని

వాసు, విద్య.. కొత్తగా పెళ్లయిన జంట. ఈ ఇద్దరికీ ఒకరంటే మరొకరికి బోలెడంత ప్రేమ. ప్రేమకు సమానంగా ఈగో కూడా ఉంటుంది. ఇద్దరికీ ఉన్న ఈ అహం వీరి జీవితాలను ఎలా ప్రభావితం చేసింది? అనే కథాంశంతో రూపొందిన చిత్రం 'విద్య వాసుల అహం'. వాసు పాత్రలో రాహుల్ విజయ్, విద్యగా శివానీ రాజశేఖర్ నటించిన ఈ చిత్రంలో అవసరాల శ్రీనివాస్, అభినయ, శ్రీనివాస్ రెడ్డి, తనికెళ్ల భరణి తదితరులు కీలక పాత్రలు పోషించారు. మణికాంత్ గెల్లి దర్శకత్వంలో మహేశ్ దత్త మొతూరు, లక్ష్మీ నవ్య మక్కపాటి నిర్మించారు. త్వరలో ఈ చిత్రాన్ని ఆహాలో రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు.

సాక్షి

బిజినెస్

మంగళవారం
7-5-2024

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▲	నిఫ్టీ ▼
17	33
73,896	22,443

విదేశీ సూచీలు (సోమవారం రాత్రి 11.30 గంటలకు)

సూచీ	విలువ		మార్పు
నాస్‌డాక్	16,284	▲	128
డోజోన్స్	38,798	▲	118
ఎఫ్‌టీఎస్‌ఈ 100	8,213	▲	41
డాక్స్	18,175	▲	174
షాంఘై	3,141	▲	36
నికాయ్ (సోమవారం ముగింపు)	38,236	▼	38

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ రూ.లలో

ముంబై

బంగారం (99.9 స్వచ్ఛత)	71,816
బంగారం (99.5 స్వచ్ఛత)	71,528
వెండి (కేజీ)	81,292

ఫారెక్స్ రేట్లు రూ.లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	భారతీయకరెన్సీ	81.84	85.13
£	బ్రిటన్ పౌండ్	భారతీయకరెన్సీ	102.36	106.93
€	యూరో	భారతీయకరెన్సీ	87.44	91.55
¥	జపాన్ ఎన్ (100)	భారతీయకరెన్సీ	43.00	64.00
AUS	ఆస్ట్రేలియా డాలర్	భారతీయకరెన్సీ	52.71	56.97
S$	సింగపూర్ డాలర్	భారతీయకరెన్సీ	59.29	63.53
SAR	సౌదీ రియాల్	భారతీయకరెన్సీ	21.37	22.91
UAE D	యూఏఈ దిర్హామ్	భారతీయకరెన్సీ	21.85	23.62
¥	చైనా యువాన్	భారతీయకరెన్సీ	10.39	12.39

ఇండియన్ బ్యాంక్ లాభం జూమ్

క్యూ4లో రూ. 2,247 కోట్లు



ముంబై: ప్రభుత్వ రంగ దిగ్గజం ఇండియన్ బ్యాంక్ గత ఆర్థిక సంవత్సరం (2023–24) చివరి త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. జనవరి–మార్చి(క్యూ4)లో నికర లాభం 55 శాతం జంప్‌చేసి రూ. 2,247 కోట్లను తాకింది. అంతక్రితం ఏడాది(2022–23) క్యూ4లో కేవలం రూ. 1,447 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ. 14,238 కోట్ల నుంచి రూ. 16,887 కోట్లకు ఎగసింది. నికర వడ్డీ ఆదాయం 9 శాతం వృద్ధితో రూ. 6,015 కోట్లకు చేరింది. పూర్తి ఏడాదికి సైతం బ్యాంక్ నికర లాభం 53 శాతం దూసుకెళ్లి రూ. 8,063 కోట్లయ్యింది. 2022–23లో కేవలం రూ. 5,282 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 52,085 కోట్ల నుంచి రూ. 63,482 కోట్లకు బలపడింది.

ఎన్‌ఎస్‌ఈలో ఇండియన్ బ్యాంక్ షేరు ఎన్‌ఎస్‌ఈలో 1.3 శాతం క్షీణించి రూ. 537 వద్ద ముగిసింది.

అరవింద్ డివిడెండ్ రూ. 4.75

నికర లాభం రూ. 104 కోట్లు



న్యూఢిల్లీ: టెక్స్‌టైల్స్ రంగ కంపెనీ అరవింద్ లిమిటెడ్ గత ఆర్థిక సంవత్సరం (2023–24) చివరి త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు సాధించింది. జనవరి–మార్చి(క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 7 శాతంపైగా పుంజుకుని రూ. 104 కోట్లను అధిగమించింది. అంతక్రితం ఏడాది(2022–23) క్యూ4లో రూ. 97 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 1,881 కోట్ల నుంచి రూ. 2,075 కోట్లకు బలపడింది. వాటాదారులకు షేరుకి రూ. 4.75 చొప్పున తుది డివిడెండ్ ప్రకటించింది. దీనిలో రూ. 1 ప్రత్యేక డివిడెండ్ కలసి ఉంది. కాగా.. పూర్తి ఏడాదికి కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన అరవింద్ నికర లాభం రూ. 413 కోట్ల నుంచి రూ. 353 కోట్లకు క్షీణించింది. మొత్తం ఆదాయం సైతం రూ.8,382 కోట్ల నుంచి రూ. 7,738 కోట్లకు తగ్గింది.

ఎన్‌ఎస్‌ఈలో అరవింద్ షేరు 0.5 శాతం నష్టంతో రూ. 332 వద్ద ముగిసింది.

రూట్ మొబైల్.. నేలచూపు

లాభం రూ. 95 కోట్లకు పరిమితం

న్యూఢిల్లీ: ఎంటర్‌ప్రైజ్ కమ్యూనికేషన్ కంపెనీ రూట్ మొబైల్ గత ఆర్థిక సంవత్సరం (2023–24) చివరి త్రైమాసికంలో నిరుత్సాహకర ఫలితాలు ప్రకటించింది. జనవరి–మార్చి(క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర లాభం దాదాపు 9 శాతం క్షీణించి రూ. 95 కోట్లకు పరిమితమైంది. అంతక్రితం ఏడాది(2022–23) క్యూ4లో రూ. 104 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం మాత్రం రూ. 1,009 కోట్ల నుంచి రూ. 1,017 కోట్లకు స్వల్పంగా బలపడింది. కాగా.. పూర్తి ఏడాదికి రూట్ మొబైల్ కన్సాలిడేటెడ్ నికర లాభం 17 శాతం ఎగసి రూ. 389 కోట్లకు చేరింది. 2022–23లో రూ. 333 కోట్లు మాత్రమే ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 3,569 కోట్ల నుంచి రూ. 4,023 కోట్లకు పుంజుకుంది. ఐసీఐసీఐ బ్యాంక్ నుంచి రూ. 105 కోట్లకు మించని ఫిక్స్‌డ్ డిపాజిట్(సెక్యూరిటీ)పై రూ. 100 కోట్లవరకూ రుణం(ఎస్‌బీఎల్‌సీ) అందుకునేందుకు బోర్డు అనుమతించింది.

ఎన్‌ఎస్‌ఈలో రూట్ మొబైల్ షేరు 1 శాతం లాభంతో రూ. 1,538 వద్ద ముగిసింది.

మారికో లాభం అప్

రూ. 320 కోట్లుగా నమోదు



న్యూఢిల్లీ: ఎఫ్‌ఎంసీజీ దిగ్గజం మారికో లిమిటెడ్ గత ఆర్థిక సంవత్సరం (2023–24) చివరి త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు సాధించింది. జనవరి–మార్చి(క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 5 శాతం వృద్ధితో రూ. 320 కోట్లను తాకింది. అంతక్రితం ఏడాది(2022–23) క్యూ4లో రూ. 305 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 2,240 కోట్ల నుంచి రూ. 2,278 కోట్లకు స్వల్పంగా బలపడింది. అయితే మొత్తం వ్యయాలు రూ. 1,907 కోట్ల నుంచి రూ. 1,894 కోట్లకు తగ్గాయి. పూర్తి ఏడాదికి మారికో కన్సాలిడేటెడ్ నికర లాభం రూ. 1,322 కోట్ల నుంచి రూ. 1,502 కోట్లకు ఎగసింది. కాగా.. మొత్తం ఆదాయం రూ. 9,764 కోట్ల నుంచి రూ. 9,653 కోట్లకు నీరసించింది.

ఎన్‌ఎస్‌ఈలో మారికో షేరు 3 శాతం లాభంతో రూ. 532 వద్ద ముగిసింది.

ఆగస్టు నుంచి దేశవ్యాప్తంగా బీఎస్‌ఎన్‌ఎల్ 4జీ

పూర్తి స్వదేశీ టెక్నాలజీతో సర్వీసులు ప్రారంభం



న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ టెలికం దిగ్గజం బీఎస్‌ఎన్‌ఎల్ ఆగస్టు నుంచి దేశవ్యాప్తంగా 4జీ సర్వీసులను ప్రారంభించనుంది. ఇందుకు పూర్తి స్వదేశీ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఐటీ కంపెనీ టీసీఎస్, ప్రభుత్వ రంగ టెలికం రీసెర్చ్ సంస్థ సీ–డాట్ సారథ్యంలోని కన్సార్షియం రూపొందించిన దేశీ టెక్నాలజీతో బీఎస్‌ఎన్‌ఎల్ ఇప్పటికే పంజాబ్‌లో 4జీ సేవలు అందిస్తోంది. 8 లక్షల మంది పైచిలుకు సబ్‌స్క్రయిబర్స్ ఉన్నారు. 4జీ, 5జీ సేవల కోసం దేశవ్యాప్తంగా 1.12 లక్షల టవర్లను నెలకొల్పడంపై బీఎస్‌ఎన్‌ఎల్ దృష్టి పెట్టింది. 5జీకి అప్‌గ్రేడ్ చేయగలిగే 4జీ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసేందుకు టీసీఎస్, తేజస్ నెట్‌వర్క్స్, ప్రభుత్వ ఐటీఐలకు రూ. 19,000 కోట్ల విలువ చేసే ఆర్డర్లు ఇచ్చింది.

ఫండ్స్ పెట్టుబడుల జోరు..

ఎన్‌ఎస్‌ఈలో కొత్త రికార్డ్ ● ఎఫ్‌పీఐ పెట్టుబడులు డౌన్



ముంబై: స్టాక్ ఎక్స్ఛేంజీ దిగ్గజం ఎన్‌ఎస్‌ఈ లిస్టెడ్ కంపెనీలలో మ్యూచువల్ ఫండ్స్(ఎంఎఫ్‌లు) పెట్టుబడులు చరిత్రాత్మక గరిష్టానికి చేరాయి. మార్చితో ముగిసిన గతేడాది(2023–24) చివరి త్రైమాసికంలో లిస్టెడ్ కంపెనీలలో ఎంఎఫ్‌ల వాటా 9 శాతానికి ఎగసింది. ఇందుకు ఈ కాలంలో తరలివచ్చిన రూ. 81,539 కోట్ల నికర పెట్టుబడులు దోహదపడ్డాయి. ప్రైమ్ డేటాబేస్ గ్రూప్ వివరాల ప్రకారం 2023 డిసెంబర్ చివరికల్లా ఈ వాటా 8.8 శాతంగా నమోదైంది. ఈ కాలంలో దేశీయంగా అతిపెద్ద సంస్థాగత ఇన్వెస్టర్ అయిన ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం ఎల్‌ఐసీ వాటా 3.64 శాతం నుంచి 3.75 శాతానికి బలపడింది. ఎల్‌ఐసీకి 280 లిస్టెడ్ కంపెనీలలో 1 శాతానికిపైగా వాటా ఉంది. వెరసి ఎంఎఫ్‌లు, బీమా కంపెనీలు, బ్యాంకులు, ఫైనాన్షియల్ సంస్థలు, పెన్షన్ ఫండ్స్‌తోకూడిన దేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల(డీఐఐలు) వాటా మొత్తంగా 15.96 శాతం నుంచి 16.05 శాతానికి మెరుగుపడింది. ఇందుకు భారీగా తరలివచ్చిన రూ. 1.08 లక్షల కోట్ల పెట్టుబడులు తోడ్పాటునిచ్చాయి.

విదేశీ ఇన్వెస్ట్‌మెంట్.. 11ఏళ్ల కనిష్టం

2024 మార్చికల్లా విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల(ఎఫ్‌పీఐలు) పెట్టుబడుల వాటా 17.68 శాతానికి నీరసించింది. ఇది గత 11ఏళ్లలోనే కనిష్టంకాగా.. 2023 డిసెంబర్‌కల్లా 18.19 శాతంగా నమోదైంది. ఫలితంగా ఎన్‌ఎస్‌ఈ లిస్టెడ్ కంపెనీలలో డీఐఐలు, ఎఫ్‌పీఐల హోల్డింగ్(వాటాలు) మధ్య అంతరం చరిత్రాత్మక కనిష్టానికి చేరింది. ఎఫ్‌పీఐలు డీఐఐల మధ్య వాటాల అంతరం 9.23 శాతానికి తగ్గింది. గతంలో 2015 మార్చిలో ఎఫ్‌పీఐలు, డీఐఐల మధ్య వాటాల అంతరం అత్యధికంగా 49.82 శాతంగా నమోదైంది. ఇది ఎన్‌ఎస్‌ఈలో లిస్టయిన 1,989 కంపెనీలలో 1,956 కంపెనీలను లెక్కలోకి తీసుకుని చేసిన మదింపు.

సెన్సెక్స్ ప్లస్, నిఫ్టీ మైనస్

ట్రేడింగ్ ఆద్యంతం ఒడిదుడుకులు

అధిక వాల్యుయేషన్ల ఆందోళనలతో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు పాల్పడటంతో స్టాక్ సూచీలు సోమవారం మిశ్రమంగా ముగిశాయి. సెన్సెక్స్ 17 పాయింట్లు లాభపడి 73,896 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 33 పాయింట్లు నష్టపోయి 22,443 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఉదయం లాభాలతో మొదలైన సూచీలు ట్రేడింగ్ ఆద్యంతం పరిమిత శ్రేణిలో తీవ్ర ఒడిదుడుకులకు లోనయ్యాయి. కన్జూమర్ డ్యూరబుల్స్, సర్వీసెస్, యుటిలిటీ, విద్యుత్, పారిశ్రామిక



తృప్తి, కమొడిటీ షేర్లు నష్టాలను చవిచూశాయి. బీఎస్‌ఈ మిడ్, స్మాల్ సూచీలు 1% నష్టపోయాయి. అమెరికా వడ్డీరేట్ల పెంపు ఆశలతో ఐటీ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది. ఐటీ, ఆటో, రియల్టీ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది. ఆసియాలో జపాన్, దక్షిణ కొరియా, తైవాన్ దేశాల స్టాక్ మార్కెట్లు పనిచేయలేదు. చైనా, హాంగ్‌కాంగ్ సూచీలు స్వల్పంగా లాభపడ్డాయి. యూరప్ మార్కెట్లు అరశాతం లాభపడ్డాయి. నిర్మాణంలో ఉన్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు రుణాల కేటాయింపు కఠినతరం చేస్తూ రూపొందించిన ముసాయిదాను ఆర్‌బీఐ ఆమోదించడంతో ప్రభుత్వరంగ బ్యాంకులు, కంపెనీల షేర్లు తీవ్ర అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి.


కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

7-5-2024 ఫామ్ ధర...

విశాఖ	470–00
చిత్తూరు	563–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	460–00
విజయవాడ	460–00
రిటైల్ ధర (డజను)	60.00
హైదరాబాద్	480–00
వరంగల్	482–00
రిటైల్ ధర	5.40

కేకేఆర్ చేతికి హెల్దియం మెడ్‌టెక్

డీల్ విలువ రూ. 7,000 కోట్లు



న్యూఢిల్లీ: అంతర్జాతీయ ఇన్వెస్ట్‌మెంట్ దిగ్గజం కేకేఆర్ తాజాగా వైద్య పరికరాల సంస్థ హెల్దియం మెడ్‌టెక్‌లో నియంత్రణాధికారాలు ఉండే వాటాలను దక్కించుకోనుంది. ఎపాక్స్ పార్ట్‌నర్స్ అనుబంధ సంస్థ నుంచి దీన్ని కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ డీల్ విలువ రూ. 6,500 కోట్ల నుంచి రూ. 7,000 కోట్ల వరకు ఉండొచ్చని, 2024 మూడో త్రైమాసికంలో ఈ ఒప్పందం పూర్తి కాగలదని సమాచారం. 1992లో ఏర్పాటైన హెల్దియం వివిధ రకాల సర్జికల్ ఉత్పత్తులను తయారు చేస్తోంది. దీనికి అనీష్ బాఫ్నా సీఈవోగా ఉన్నారు. 2018లో హెల్దియంను ఎపాక్స్ ఫండ్స్ కొనుగోలు చేసింది. కాగా కేకేఆర్ ఇప్పటికే భారత హెల్త్‌కేర్ రంగంలో జేబీ, మ్యాక్స్ హెల్త్‌కేర్, గ్లాండ్ ఫార్మా తదితర సంస్థల్లో ఇన్వెస్ట్ చేసింది.

భారత్ సేవల రంగం నెమ్మది

ఏప్రిల్‌లో 60.8కి డౌన్



న్యూఢిల్లీ: భారత్ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో మెజారిటీ వాటా కలిగిన సేవల రంగం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటినెల ఏప్రిల్‌లో నెమ్మదించింది. హెచ్‌ఎస్‌బీసీ ఇండియా సర్వీసెస్ బిజినెస్ యాక్టివిటీ ఇండెక్స్ మార్చిలో 61.2 వద్ద ఉంటే, ఏప్రిల్‌లో 60.8కి తగ్గింది. అయితే ఈ స్థాయి కూడా 14 ఏళ్ల గరిష్ట స్థాయిలోనే కొనసాగుతుండటం గమనార్హం. కాగా, ఈ సూచీ 50పైన ఉంటే దానిని వృద్ధి బాటగా, దిగువకు పడిపోతే క్షీణతగా పరిగణించడం గమనార్హం. మరోవైపు తయారీ, సేవలు కలగలిపిన హెచ్‌ఎస్‌బీసీ ఇండియా కాంపోజిట్ పీఎంఐ అవుట్‌పుట్ ఇండెక్స్ మార్చిలో 61.8 ఉంటే, ఏప్రిల్‌లో 61.5కు తగ్గడం మరో అంశం. అయితే ఇది కూడా 14 సంవత్సరాల గరిష్ట స్థాయే కావడం గమనార్హం.

మళ్లా తెలుగుదేశం వస్తే మన భూములు మనకు కానీయకుండా చేస్తారు

- గత ఎన్నికల ప్రచారంలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్
- అప్పటి వీడియో సోషల్ మీడియాలో వైరల్

సాక్షి, అమరావతి: 'మళ్లా తెలుగుదేశం వస్తే మన భూములు మనకు కానీయకుండా చేస్తారు..' అంటూ ఆ పార్టీ మిత్రపక్షమైన జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ గతంలో చెప్పారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఐదారు రోజులుగా తమ ఎన్నికల ప్రచారంలో కేంద్ర ప్రభుత్వ పరిధిలోని నీతి ఆయోగ్ సూచనలకు అనుగుణంగా తీసుకొచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను పూర్తిగా వక్రీకరిస్తూ ప్రచారం కొనసాగిస్తున్నారు. 2019 ఎన్నికల ప్రచారంలో ఇదే తరహాలో చంద్రబాబును ఉద్దేశించి పవన్‌కళ్యాణ్ మాట్లాడిన మాటల వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. 'తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మీ (ప్రజలందరి) భూములన్నీ లాగేసుకుంటారు. మొత్తం కబ్జాలు పెడతారు. ఎస్‌ఈజడ్‌ల పేరుతో మొత్తం వాళ్ల సంబంధిత వ్యక్తులందరికీ అంటగట్టేస్తారు. అందుకని జాగ్రత్త. మళ్లా తెలుగుదేశం వస్తే మన భూములు మనకు కానీయకుండా చేస్తారు..' అని పవన్‌కళ్యాణ్ 2019లో ఎన్నికల ప్రచారంలో చెప్పారు.

హోదా హామీ ఏమైంది?

- ప్రధానికి జైరాం రమేష్ ప్రశ్న

సాక్షి, న్యూఢిల్లీ: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ మూడు అంశాలపై సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సోషల్ మీడియా వేదికగా జైరాం రమేష్ ప్రధాని మోదీకి ప్రశ్నలు సంధించారు.

- ఏపీకి ప్రత్యేక హోదాపై 2014 ఏప్రిల్ 30న తిరుపతి వేదికగా ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవడంలో ఎందుకు విఫలమయ్యారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను తన స్నేహితులకు విక్రయించడానికి ప్రధానమంత్రి ఎందుకు ఆసక్తి చూపుతున్నారు?
- పోలవరం నీటిపారుదల ప్రాజెక్టును మోదీ సర్కార్ ఎందుకు అడ్డుకుంటుంది? ఈ ప్రాజెక్టు పూర్తయితే 7.20 లక్షల ఎకరాల బీడు భూములకు సాగునీరు, 28 లక్షల మందికి తాగునీరు, 960 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసి రాష్ట్రంలోని 26 జిల్లాలకు ప్రయోజనం చేకూరుతుంది. అయితే ప్రాజెక్టును పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు ఇవ్వడానికి కేంద్రం ఎందుకు నిరాకరించింది.

కాంగ్రెస్, వైఎస్సార్‌సీపీ ఒక్కటే

▶ మొదటి పేజీ తరువాయి

ల్యాండ్ మాఫియా, ఇసుక మాఫియా, మద్యం మాఫియా రాజ్యమేలుతోంది'.. అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం సమీపంలోని వేమగిరిలో.. ఆ తర్వాత అనకాపల్లి జిల్లా కశింకోట మండలం ఉగ్గినపాలెం గ్రామంలో జరిగిన బహిరంగ సభల్లో ఆయన ప్రసంగించారు. ఉగ్గినపాలెంలో అనకాపల్లి నూకాలమ్మ తల్లికి నమస్కరిస్తూ మోదీ ప్రసంగం ప్రారంభించి ఈనెల 7న విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు వర్థంతి సందర్భంగా ఇదే వేదిక నుంచి ఆ మహనీయుడికి నివాళులర్పిస్తున్నానన్నారు. రెండేళ్ల క్రితం భీమవరంలో అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఆవిష్కరించే అవకాశం దక్కిందన్నారు. అలాగే, 'గోదావరి మాతకు ప్రణామాలు.. ఈ నేల మీదే ఆదికవి నన్నయ తొలి కావ్యం రాశారు. ఇక్కడి నుంచే కొత్త చరిత్ర లిఖించబోతున్నాం'.. అంటూ వేమగిరిలో మోదీ తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. రెండుచోట్లా మోదీ ఇంకా ఏమన్నారంటే..

ఐదో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్..

ఈరోజు ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఆవిర్భవించింది. చంద్ర మండలం దక్షిణ ధృవంపైకి అడుగుపెట్టిన మొట్టమొదటి దేశంగా భారత్ అవతరించింది. ప్రపంచంలో భారత్ గౌరవం పెరిగింది. ప్రతీ భారతీయుడు గర్వించేలా దేశం ప్రగతి సాధిస్తోంది. కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ఏపీ యువతకు ఉద్యోగ, విద్యావకాశాలు కల్పించేందుకు కృషిచేస్తోంది. విశాఖ ఐఐఎం, పెట్రోలియం విశ్వవిద్యాలయం ప్రారంభించాం. నక్కపల్లిలో రూ.వెయ్యి కోట్లతో బల్క్‌డ్రగ్ పార్క్ నిర్మాణానికి సాయం అందించాం. పూడిమడకలో గ్రీన్‌ఎనర్జీ పార్కు ఏర్పాటుచేస్తున్నాం. అనకాపల్లి నుంచి ఆనందపురం వరకు ఆరులైన్ల జాతీయ రహదారి నిర్మాణం పూర్తిచేశాం. అలాగే, రాయ్‌పూర్ నుంచి విశాఖ వరకూ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంలో ఉంది. 2014 వరకూ ఏపీలో కేవలం 4 వేల కిలోమీటర్ల జాతీయ రహదారి మాత్రమే ఉండేది. అదే ఇప్పుడు 8 వేల కి.మీ. జాతీయ రహదారులు నిర్మాణం చేపట్టాం. ఎన్డీఏ ప్రభుత్వం తొలిసారిగా మత్స్యకారుల శ్రేయస్సు కోసం ఆలోచన చేస్తోంది. దీనికోసం ప్రత్యేక మంత్రిత్వశాఖను ప్రారంభించమే కాక మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డు సదుపాయం కల్పించి వారి బీమా పరిధి పెంచాం. అంతేకాక.. మత్స్యకార ఆదాయం పెంచేందుకు సేంద్రీయ సీ ఫుడ్ సాగును కూడా ప్రోత్సహిస్తున్నాం.



రాజమహేంద్రవరం సభలో ప్రధాని మోదీ

రాజకీయ వారసత్వమే కాదు.. సుజల స్రవంతి పూర్తిచేయాలి..

ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. రాజకీయ వారసత్వంగా వచ్చిన జగన్ ఈ ప్రాజెక్టును పట్టించుకోలేదు. రాజకీయ వారసత్వమే కాదు.. వాటి నిర్మాణాలను పూర్తిచేయాలి. పోలవరం నిర్మాణానికి మేం రూ.15 వేల కోట్లిచ్చాం. కానీ, నిర్మాణాలు జరగడంలేదు. అలాగే, అయోధ్య రామమందిర్ నిర్మాణాన్ని కాంగ్రెస్ విస్మరించింది. కానీ, ఎన్డీఏ ప్రభుత్వం దాని నిర్మాణాన్ని చేపట్టింది. అలాగే, ఏపీలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయి. కాంగ్రెస్, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాలు దేవాలయాలను విస్మరించాయి. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. ఏపీలో దేవాలయాలకు రక్షణతో పాటు అభివృద్ధి జరుగుతుంది. మరోవైపు.. కాంగ్రెస్ నేతల ఇళ్లు నల్లధనం దాచుకునే గోదాములు. ఆ పార్టీ నేతల ఇళ్లలోనే ఎందుకు నోట్లు దొరుకుతున్నాయో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి. ఇలా పట్టుబడుతున్న సొమ్మును లెక్కపెట్టేందుకు యంత్రాలే అలసిపోతున్నాయి. అవినీతి డబ్బు పేదలకు దక్కేలా కొత్త చట్టం తీసుకురావాలనే ఆలోచన చేస్తున్నా.

వైఎస్సార్‌సీపీని ప్రజలు తిరస్కరిస్తారు..

సార్వత్రిక ఎన్నికల్లో ఏపీ ప్రజలు వైఎస్సార్‌సీపీని పూర్తిగా తిరస్కరిస్తారు. రాష్ట్రాభివృద్ధిని ఆ పార్టీ తిరోగమనం పట్టించి అప్పుల ఊబిలోకి నెట్టింది. నేడు రైతులు సాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. పంటలకు మద్దతు ధర కూడా లభించడంలేదు. మూడు రాజధానుల పేరుతో ప్రభుత్వం లూటీ చేయాలని భావిస్తే అప్పటికే రాష్ట్ర ఖజానా ఖాళీ అయిపోయింది. ఇక ఏపీలో మే 13 తర్వాత రాష్ట్రంలో కొత్త అధ్యాయం ప్రారంభం కానుంది. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటవుతుంది. వికసిత్ భారత్‌కు ఇదొక పెద్ద ముందడుగు.

ఎన్డీఏ విజయాన్ని ఆపలేరు : చంద్రబాబు

ఇక రాజమహేంద్రవరం సభలో పాల్గొనని చంద్రబాబు అనకాపల్లి జిల్లా ఉగ్గినపాలెం సభలో మాట్లాడుతూ.. ఎన్డీఏ కూటమికి ఏపీలో అన్ని శుభ శకునాలేనన్నారు. రాష్ట్రానికి పట్టిన పీడ వదిలించడానికి.. సైకో జగన్‌ను గద్దె దించడానికే బీజేపీ–టీడీపీ–జనసేన మూడు కలిసి ఎన్నికలకు వెళ్తున్నాయన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం విజయాన్ని ఎవరూ ఆపలేరని చెప్పారు. 'మోదీ గ్యారెంటీ ఉంది.. మన సూపర్ సిక్స్ ఉంది.. వీటికి తోడుగా పవన్‌కళ్యాణ్ జనబలం కూడా మాకు తోడయ్యాయి' అని చంద్రబాబు చెప్పారు. మా కలయికతో ఏపీలో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తిచేయడం.. అమరావతి నిర్మించడం.. పోలవరం పూర్తిచేయడమే లక్ష్యమన్నారు. జగన్ ఉత్తరాంధ్ర ద్రోహి అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో రూ.2 వేల 500 కోట్లు ఈ ప్రాంతానికి ఖర్చుచేస్తే.. ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఖర్చుచేసింది రూ.500 కోట్లు మాత్రమేనన్నారు. ఇది ధర్మానికి.. అధర్మానికి మధ్య జరుగుతున్న పోరాటమన్నారు.

దేశానికి ధైర్యం మోదీ..

రాజమహేంద్రవరం సభలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, దేశానికి ధైర్యం మోదీ అని.. భారత్ శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి ఆయనేనని కొనియాడారు. వికసిత్ భారత్ కలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. టీడీపీ నేత నారా లోకేశ్ మాట్లాడుతూ, దేశ దశ దిశ మార్చింది 'నమో' అనే నాలుగు అక్షరాలని అన్నారు. సభలో మోదీకి పవన్ శాలువా కప్పి, పాదాభివందనం చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, ఆ పార్టీ సీనియర్ నేత సోము వీర్రాజు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అనకాపల్లిలో ఇథనాల్ పరిశ్రమల ఏర్పాటు..

ఏపీలో అనకాపల్లిలో బెల్లం.. తెలుగు భాష రెండూ మధురమైనవి. జూన్ 4న ఈ తియ్యదనం మరింత పెరగనుంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చెరకు రైతులకు అన్యాయం జరుగుతోంది. ఎన్డీఏ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చెరకు రైతుల జీవితాల్లో మాధుర్యం తీసుకొస్తుంది. ఈ ప్రాంతంలో ఇథనాల్ పరిశ్రమలను ఏర్పాటుచేసి చెరకు రైతులకు మేలు చేయడమే మీ మోదీ ఆశయం. ఇక బీజేపీ మంత్రం అభివృద్ధి అయితే.. వైఎస్సార్సీపీది అవినీతి మంత్రం. కేంద్రం అందించే అభివృద్ధి పనులకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అనేక ఆటంకాలు కలిగిస్తోంది. విశాఖ రైల్వేజోన్‌ను ఆమోదిస్తే.. రాష్ట్ర ప్రభుత్వం దానికి భూమి ఇవ్వడంలేదు. ఏపీలో పేద ప్రజలకు గూడు నిర్మించడానికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద 21 లక్షల ఇళ్లు మంజూరు చేస్తే అందులో సగం కూడా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిర్మించలేదు.

టీడీపీ నేత కిరణ్‌పై చర్యలు తీసుకోవాలి

మహిళపై వేధింపుల ఘటనను సుమోటోగా స్వీకరించిన మహిళా కమిషన్

సాక్షి, అమరావతి: టీడీపీ నాయకుడు గుమ్మడి కిరణ్ ఒక మహిళపై వేధింపులకు పాల్పడిన ఘటనను ఏపీ మహిళా కమిషన్ సుమోటోగా స్వీకరించింది. కృష్ణాజిల్లా, పెనమలూరుకు చెందిన ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి సోమవారం కృష్ణాజిల్లా ఎస్పీకి లేఖ రాశారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని, పూర్తి వివరాలు వెల్లడించాలని ఎస్పీని కోరారు. మహిళను వేధించిన కిరణ్‌పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల రాజకీయం పేరిట టీడీపీకి చెందిన కొంతమంది కీచకులు మహిళలపై చేస్తున్న అరాచకాలు దారుణమన్నారు. అటువంటి వారిపై ఉక్కుపాదం మోపాలని, వారి భరతం పట్టేలా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. బాధిత మహిళ వివరాలపై గోప్యత పాటించాలని, రక్షణ కల్పించాలని ఆమె పోలీసులకు సూచించారు.

'చేదోడు'పై చంద్రబాబు, పచ్చమీడియా విషప్రచారం

వైఎస్సార్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు పూనూరు గౌతంరెడ్డి

సాక్షి, అమరావతి: ఎన్నికల్లో బీసీలంతా సీఎం జగన్‌కి అండగా నిలవాలని నిర్ణయించుకోవడంతో దిక్కుతోచని చంద్రబాబు, పచ్చమీడియా జగనన్న చేదోడు పథకంపై విషప్రచారం చేస్తున్నారని వైఎస్సార్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు పూనూరు గౌతంరెడ్డి విమర్శించారు. వృత్తిపరమైన విధానాలను ప్రోత్సహించేందుకు వైఎస్ జగన్ ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తర్వాత అమల్లోకి తెచ్చిన ఈ పథకంతో ఎంతోమంది లబ్ధిపొందారని చెప్పారు. ఆయన సోమవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ పథకం కింద అర్హులైన రజకులు, నాయీబ్రాహ్మణులు, టైలర్లకు రూ.10 వేల వంతున ఇచ్చారని చెప్పారు. ఈ పథకం ద్వారా వరుసగా నాలుగో ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 3,25,020 మందికి రూ.325 కోట్లు ఇచ్చారని తెలిపారు. ఈ నాలుగేళ్లలో మొత్తం రూ.1,252.52 కోట్లు ఇచ్చారని చెప్పారు. ఆయన ఇంకా ఏమన్నారంటే.. బీసీలంటే బ్యాక్ వర్డ్ క్లాస్ కాదు.. బ్యాక్ బోన్ క్లాస్ అని ఎప్పుడూ చెప్పే సీఎం జగన్ వారికోసమే ఈ పథకం అమలు చేస్తున్నారు. అవినీతికి తావులేకుండా ఈ పథకం లబ్ధిదారుల ఖాతాల్లోకే నేరుగా నిధులు జమచేస్తున్నారు. ఈ పథకం గురించి చంద్రబాబు, పచ్చమీడియా విషప్రచారం చేస్తుండటంపై లబ్ధిదారులు మండిపడుతున్నారు. రైతులకు ఐదేళ్లలో రైతుభరోసా కింద రూ.34,228 కోట్ల లబ్ధి చేకూరింది.

విద్యుత్ వినియోగంలో కొత్త రికార్డు

- రాష్ట్రంలో రోజుకి 259.173 మి.యూ విద్యుత్ వినియోగం
- గతేడాది కంటే 34.29 శాతం ఎక్కువ
- డిమాండ్ పెరిగినా కోతలు లేకుండా విద్యుత్ సరఫరా

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ కొత్త రికార్డులు సృష్టిస్తోంది. రాష్ట్ర చరిత్రలోనే మునుపెన్నడూ లేనంతగా వినియోగం పైపైకి పరుగులు తీస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో రోజువారీ డిమాండ్ 259.173 మిలియన్ యూనిట్లుగా నమోదవుతోంది. ఇది గతేడాది ఇదే సమయానికి జరిగిన వినియోగం 193 మిలియన్ యూనిట్ల కంటే 34.29 శాతం ఎక్కువ. పగటిపూట పీక్ డిమాండ్ 13,712 మెగావాట్లతో సరికొత్త రికార్డు నమోదు చేస్తోంది. ఇది గతేడాది ఇదే సమయానికి 8,999 మెగావాట్లు మాత్రమే ఉండేది. అంటే 52.37 శాతం పెరిగింది. అయినప్పటికీ ఎక్కడా కోతలు లేకుండా, డిమాండ్‌కు తగ్గట్టుగా రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్ సంస్థలు వినియోగదారులకు కరెంట్ సరఫరా చేస్తున్నాయి.

రెట్టింపైన సౌర విద్యుత్

రాష్ట్ర ప్రజలకు విద్యుత్ లోటు రాకుండా చూసేందుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. ప్రస్తుతం ఏపీజెన్‌కో థర్మల్ నుంచి 95.602 మి.యూ, ఏపీ జెన్‌కో హైడల్ నుంచి 6.328 మి.యూ, ఏపీ జెన్‌కో సోలార్ నుంచి 2.579 మి.యూ, సెంట్రల్ జెనరేటింగ్ స్టేషన్ల నుంచి 38.251 మి.యూ, సెయిల్, హెచ్‌పీసీఎల్, గ్యాస్ వంటి ఇండిపెండెంట్ పవర్ ప్రొడ్యూసర్ల నుంచి 34.245 మి.యూ, గ్యాస్ నుంచి 1.299 మి.యూ, విండ్ నుంచి 17.692 మి.యూ, సోలార్ నుంచి 42.977 మిలియన్ యూనిట్లు చొప్పున సమకూరుతోంది. సౌర విద్యుత్ గత వారంతో పోల్చితే దాదాపు రెట్టింపు వస్తోంది. అయితే ఇది మాత్రమే సరిపోవడం లేదు. దీంతో బహిరంగ మార్కెట్ నుంచి యూనిట్ సగటు రేటు రూ.7.556 చొప్పున రూ.33.576 కోట్లతో 44.439 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నారు.

ఆదుకుంటున్న థర్మల్ కేంద్రాలు

రాష్ట్ర విద్యుత్ డిమాండ్‌లో 45–50 శాతం జెన్‌కో థర్మల్ కేంద్రాల నుంచే వస్తోంది. ఇందుకోసం వీటీపీఎస్‌లో రోజుకి 41,593 మెట్రిక్ టన్నులు, ఆర్టీపీపీలో 30,102 మెట్రిక్ టన్నులు, కృష్ణపట్నంలో 1,44,432 మెట్రిక్ టన్నులు, హిందూజాలో 16,009 మెట్రిక్ టన్నులు, సెయిల్‌లో 2,99,380 మెట్రిక్ టన్నులు చొప్పున బొగ్గు అందుబాటులో ఉంది. ఇతర రాష్ట్రాలు ఈ విధంగా ప్రణాళికలు వేసుకోలేక, డిమాండ్‌ను అందుకోలేక విలవిల్లాడుతున్నాయి. జార్ఖండ్‌లో 0.28 మి.యూ, ఉత్తరాఖండ్‌లో 0.08 మి.యూ, బీహార్‌లో 0.75 మి.యూ, రాజస్థాన్‌లో 1.19 మిలియన్ యూనిట్ల విద్యుత్ లోటు ఏర్పడింది. వీటిలో రోజువారీ విద్యుత్ డిమాండ్ కూడా బాగా తక్కువ. జార్ఖండ్‌లో 45.3 మి.యూ, ఉత్తరాఖండ్‌లో 48.7 మి.యూ, బీహార్‌లో 137.7 మిలియన్ యూనిట్లు మాత్రమే వినియోగం ఉన్నప్పటికీ ఆయా రాష్ట్రాలు ఆ మేరకు కూడా డిమాండ్‌ను తీర్చలేకపోతున్నాయి.

క్లుప్తంగా...

25,125 మంది నిరుపేద బాలలకు ఉచిత సీట్లు

- రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ అప్పారావు వెల్లడి

సాక్షి, అమరావతి: విద్యాహక్కు చట్టం సెక్షన్ 12(సి) ప్రకారం రాష్ట్రంలోని విద్యా సంస్థల్లో పేద బాలలకు ఉచిత సీట్లు ఇస్తున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 26 జిల్లాల్లోని 25,125 మంది నిరుపేద కుటుంబాలకు చెందిన బాలలు, అనాథ బాలలకు ప్రస్తుత విద్యా సంవత్సరం(2024–25)లో సీట్లు కేటాయించారని పేర్కొన్నారు. సీట్ల కేటాయింపులో ప్రభుత్వ నియమ నిబంధనలు ఉల్లంఘించే విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉచిత విద్యలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా మంగళగిరిలోని బాలల హక్కుల కమిషన్ కార్యాలయ ఈ మెయిల్ apscpcr2018@gmailకు ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఐసెట్-2024



ఏపీ ఐసెట్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న చైర్మన్ ప్రొఫెసర్ కె.హుస్సేన్ రెడ్డి

సాక్షి, అమరావతి/అనంతపురం: రాష్ట్ర వ్యాప్తంగా ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఏపీ ఐసెట్–2024 ప్రశాంతంగా ముగిసింది. ఉన్నత విద్యా మండలి పర్యవేక్షణలో అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ వర్సిటీ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లో 113 పరీక్షా కేంద్రాల్లో రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించారు. మొత్తం 48,828 మందికి గాను 44,446 (91.02 శాతం) మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను చైర్మన్ ప్రొఫెసర్ కె.హుస్సేన్‌రెడ్డి తనిఖీ చేశారు. ప్రాథమిక కీ ఉన్నత విద్యామండలి అధికారిక వెబ్‌సైట్‌లో ఈ నెల 8వ తేదీ సాయంత్రం పొందుపరుస్తామని చైర్మన్ ప్రొఫెసర్ కె.హుస్సేన్‌రెడ్డి, కన్వీనర్ ప్రొఫెసర్ పి.మురళీకృష్ణ తెలిపారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో 'గిరిజన రాజకీయ చైతన్య యాత్ర'



కరపత్రాన్ని ఆవిష్కరించిన సజ్జల తదితరులు

సాక్షి,అమరావతి/భవానీపురం (విజయవాడ పశ్చిమ): ఏపీలోని గిరిజన ప్రాంతాల్లో పర్యటించి సీఎంగా మళ్లీ వైఎస్ జగన్‌ను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకతపై చేపట్టనున్న 'గిరిజన రాజకీయ చైతన్య యాత్ర'కరపత్రాలను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ కుంభా రవిబాబు యాత్ర లక్ష్యాన్ని సజ్జలకి తెలియజేస్తూ సంక్షేమ పథకాల ద్వారా గిరిజనులకు వైఎస్ జగన్ చేసిన మేలు, ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాల ద్వారా గిరిజన రైతులకు లక్షల ఎకరాల భూమిపై హక్కు కల్పించటం గురించి గిరిజనులకు వివరించనున్నామని తెలిపారు. ఎమ్మెల్సీ, స్టార్ క్యాంపైనర్ ఈటకుంభ రవిబాబు, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మానుపాటి నవీన్, ఎరుకల ఆత్మగౌరవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల రామకృష్ణ, ఏపీ యానాది సంక్షేమ రాష్ట్ర అధ్యక్షుడు కుడమల రామచంద్రయ్య, గిరిజన నేతలు తోకల చిన్నవిరోజీ, జగన్నాథం చంటి, కేసనం హేమంత్ పాల్గొన్నారు.

ఎన్‌డీఏకు ఓటేస్తే రిజర్వేషన్ల రద్దుకు అంగీకరించినట్టే

ఏపీ హజ్ కమిటీ చైర్మన్ గౌస్ లాజమ్ హెచ్చరిక


సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ, టీడీపీ, జనసేన కూటమిలో ఎవరికి ఓటేసినా రిజర్వేషన్ల రద్దుకు అంగీకరించినట్లేనని ఏపీ హజ్ కమిటీ చైర్మన్ బీఎస్ గౌస్ లాజమ్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన సాక్షితో మాట్లాడారు. ముస్లిం మైనార్టీల హక్కులను కాపాడుతూ పేదల సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం వైఎస్ జగన్ ఒక్కడిపై టీడీపీ, బీజేపీ, జనసేన దుష్ట కూటమిలో కాంగ్రెస్ కూడా చేరి పెత్తందార్ల కోసం పనిచేస్తోందన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం చంద్రబాబు రిమోట్ కంట్రోల్‌లో పనిచేస్తోందని చెప్పారు. రాష్ట్రంలో మైనారిటీల ప్రయోజనాలను దెబ్బతీస్తున్న శక్తుల మాయలో పడొద్దని ముస్లింలకు గౌస్ లాజమ్ పిలుపునిచ్చారు. ముస్లిం మైనార్టీ సమాజానికి మద్దతుగా నిలుస్తానని సీఎం వైఎస్ జగన్ ప్రకటించడం గొప్ప విషయమన్నారు.మైనారిటీల ప్రయోజనాల కోసం పాటుపడే వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలవాలని గౌస్ లాజమ్ విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు రిజర్వేషన్లు రద్దు చేస్తామంటున్న కూటమి, భవిష్యత్‌లో ముస్లింలు ఈ దేశంలో, రాష్ట్రంలో బతకడానికి వీలులేదని అంటారని ఆందోళన వ్యక్తం చేశారు. రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించిన బీజేపీతో పొత్తు పెట్టుకున్న చంద్రబాబు ఊసరవెల్లి రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. గోదావరి జిల్లాల్లో కాపుల ఓట్ల కోసం జనసేనతో, కేసులకు భయపడి బీజేపీతోనూ చంద్రబాబు పొత్తు పెట్టుకున్నాడని గౌస్ లాజమ్ ఎద్దేవా చేశారు.

వింటున్నావా ఈసీ.. బాబు కారుకూతలు

ఓటమి భయంతో దిగజారి బూతులు మాట్లాడుతున్న చంద్రబాబు

ఇదేమి తీరు ఈసీ?

- అధికారం దక్కదన్న అక్కసు, తీవ్ర అసహనంలో వృద్ధ నాయకుడు
- విచక్షణ కోల్పోయి దారుణ తిట్లే ప్రధానాంశంగా ప్రచారం
- సీఎం జగన్‌ను కొట్టండి నుంచి చంపండి.. నరకండి అనే స్థాయికి బాబు
- ఇప్పుడు పూర్తిగా మతి చెడి తిట్ల పురాణం, బూతుల దండకం
- చివరకు సీఎం జగన్ కుటుంబం, అమ్మమ్మలు, తాతయ్యలపైనా దిగజారి వ్యాఖ్యలు
- నీ తల్లి మొగుడిచ్చాడా, మీ అమ్మమ్మ మొగుడిచ్చాడా అంటూ దుర్భాషలు
- 14 ఏళ్లు సీఎంగా చెప్పుకోవడానికి ఏమీ లేక జగన్‌ని తిట్టడమే పనిగా బాబు
- సీఎం జగన్‌పై చేసిన దుష్ప్రచారాలను నమ్మని ప్రజలు
- సీఎం జగన్ ప్రభుత్వంపై పన్నిన కుట్రలు బూమరాంగ్‌లై ఆయనకే తగిలాయి
- దీంతో తీవ్ర అసహనంతో బజారుస్థాయి మాటలు
- అనకాపల్లి సభలో ప్రధాని ఉన్నంత వరకు మౌనం.. ఆ తర్వాత తిట్ల పురాణం
- బాబు మాటలు ఎన్నికల కోడ్‌కు విరుద్ధం.. అయినా విననట్లున్న ఈసీ
- తెలంగాణలో కేసీఆర్‌పై చర్యలు తీసుకున్న ఈసీ.. ఏపీలో అందుకు విరుద్ధం



సాక్షి, అమరావతి: అధికారం, అవినీతి మరిగిన టీడీపీ అధినేత చంద్రబాబుకు ఆ రెండూ లేక, ఇక దొరకవని తేలిపోవడంతో మతి చెడింది. ఈసారీ అధికారం దక్కదన్న అక్కసు, తీవ్ర అసహనం ఈ వృద్ధ నాయకుడిలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. మైకు దొరికితే చాలు.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కారు కూతలు కూస్తున్నారు. తిట్లే ప్రధానాంశంగా మాట్లాడుతున్నారు. అనకూడని నిందలేస్తూ తనలోని ఓటమి భయాన్ని బయటపెట్టుకుంటున్నారు. రోజురోజుకు నీచ స్థాయికి దిగజారిపోతున్నారు. మతి పూర్తిగా చెడిపోయి, గతి తప్పి బజారు భాషకు దిగిపోయారు. నోరు తెరిస్తే తిట్ల పురాణం, బూతుల దండకమే. సీఎం వైఎస్ జగన్‌ను కొట్టండి.. తిట్టండి అంటూ మొదలైన ఆయన ప్రచారం.. ఇప్పుడు చంపండి.. నరకండి అనే స్థాయికి దిగజారిపోయింది. సీఎం వైఎస్ జగన్‌నే కాకుండా, ఆయన కుటుంబాన్ని, చివరకు అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలను కూడా విచక్షణ మరిచి దూషిస్తున్నారు. ఎన్నికల నిబంధలను యధేచ్ఛగా ఉల్లంఘిస్తూ పదే పదే అనకూడని మాటలు అంటున్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం, 14 ఏళ్ల సీఎంనని చెప్పుకొంటూనే, ఆ హుందాతనమేదీ తనలో లేదని, ఉన్నదల్లా నీచ మనస్తత్వమేనని వేదికల మీదే బహిరంగ ప్రదర్శన చేస్తున్నారు. ఇలా గతి తప్పి మాట్లాడటం ఎన్నికల ప్రవర్తన నియమావళికి విరుద్ధం. అయినా చంద్రబాబు కారు కూతలను ఎన్నికల సంఘం (ఈసీ) వినీ విననట్టు ఊరుకోవడమూ ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

అన్ని ప్రయత్నాలూ విఫలమై..

ఉమ్మడి రాష్ట్రానికి తొమ్మిదేళ్లు, విభజిత ఏపీకి ఐదేళ్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబు ప్రజలకు చేసిన మేలు చెప్పుకోవడానికి ఒక్కటీ లేదు. వెన్నుపోట్లు, మోసాలు, అవినీతి, అక్రమాలు, భూకబ్జాలు తప్ప. దీంతో ఎన్నికలు మొదలైనప్పటి నుంచి సీఎం వైఎస్ జగన్ పైన, ఆయన నేతృత్వంలోని ప్రభుత్వంపై బురద చల్లడానికి, ప్రజలను పక్కదారి పట్టించి, ఓట్లు దండుకోవడానికి బాబు పన్నిన కుట్రలన్నీ విఫలమయ్యాయి. పింఛన్లు, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై పన్నిన కుట్రలు పారలేదు. అవి బూమరాంగ్‌లై తిరిగి ఆయనకే గట్టిగా తగిలాయి. టీడీపీ ఓటమిని నిర్ధారించాయి. అంతకు ముందు కూడా ప్రభుత్వంపై అనేక అసత్య ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మలేదు. రోజురోజుకూ ఆయనే దోషిగా ప్రజల ముందు నిలబడాల్సిన పరిస్థితి వస్తోంది. మరోపక్క ఓటమి భయం ఆయనలో అణువణువునా వ్యాపించింది. కంటి ముందు అవినీతి కేసులు దయ్యాల్లా కనిపిస్తున్నాయి. దీంతో వణికిపోతున్న ఈ వయసు మళ్లిన వెన్నుపోటు వీరుడు నోటికి పని చెప్పారు.

ఇలా ఉంటుంది.. చంద్రబాబు తీరు

చంద్రబాబు నక్క వినయం, తోడేలు దాడి ఎలా ఉంటాయో సోమవారం అనకాపల్లిలో జరిగిన ప్రధాని మోదీ సభే చెబుతోంది. ఈ సభలో ప్రధాని ఉన్నంతవరకు చంద్రబాబు అత్యంత జాగ్రత్తగా మెలిగారు. ఆయన వెళ్లీ వెళ్లగానే మైకందుకున్న చంద్రబాబు పూనకం వచ్చిన వాడిలా ఊగిపోయారు. సీఎం వైఎస్ జగన్, ఆయన కుటుంబ సభ్యులను తూలనాడుతూ, బూతులు తిడుతూ రెచ్చిపోయారు. 'జగనన్న భూహక్కు అంట.. నీ తల్లి మొగుడిచ్చాడా.. మీ అమ్మమ్మ మొగుడిచ్చాడా.. మీ నాన్నమ్మ మొగుడిచ్చాడా.. జేజే తాత ఇచ్చాడా.. ఎవడిచ్చాడు' అంటూ వినే వారికి రోత పుట్టించారు. మహిళలు చెవులు మూసుకునేలా చేశారు. ఆదివారం జరిగిన సభల్లోనూ ఇలాగే తీవ్ర అసహనాన్ని ప్రదర్శించారు. అంతకు ముందూ ఆయన ముఖ్యమంత్రిపై దాడులు చేయాలని, ఆయన్ని కొట్టాలంటూ మాట్లాడారు. తాడికొండ సభలో సీఎంను రాయితో కొట్టాలని కార్యకర్తలను రెచ్చగొట్టేలా మాట్లాడారు. సీఎంను దున్నపోతు అంటూ తన అక్కసు వెళ్లగక్కారు. ఈ వ్యాఖ్యల తర్వాతే సీఎం జగన్‌పై విజయవాడలో రాయి దాడి జరిగింది. ఆ తర్వాత ఆయన మాటలు దాడుల నుంచి చంపండి అనే వరకు సాగాయి. సీఎంను గాజు గ్లాసు తీసుకుని పొడవమంటూ ఓ సభలో విచక్షణ మరిచి అనడంతో పక్కనున్న నేతలే ఆశ్చర్యపోయారు. నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం బుచ్చిరెడ్డిపాళెం సభలో సీఎంను చంపితే ఏమవుతుంది అని మాట్లాడి దిగజారడంలో తనకు ఎవరూ సాటి రారని నిరూపించుకున్నారు. సీఎం జగన్‌పై కట్టలు తెగే స్థాయిలో అసూయ, ద్వేషాలను చంద్రబాబు వెళ్లగక్కుతుండడం చర్చనీయాంశంగా మారింది.

చంద్రబాబునాయుడు ఎన్నికల ప్రవర్తన నియమావళికి విరుద్ధంగా ఇష్టానుసారం నోరు పారేసుకుంటున్నా ఎన్నికల సంఘం మౌనం వహిస్తుండటం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది. బహిరంగ వేదికలపై సీఎంను కొట్టండి, గాజు గ్లాసుతో పొడవండి, చంపితే ఏమవుతుంది అంటూ పిలుపునిస్తూ కార్యకర్తలను రెచ్చగొడుతున్నా ఈసీకి వినపడటంలేదా? ఈసీ ఎందుకు మౌనం వహిస్తోంది? తెలంగాణలో మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఈసీ చర్యలు తీసుకొని, 48 గంటల పాటు ఆయన ప్రచారంపై నిషేధం విధించింది. ఏపీలో చంద్రబాబు సభా వేదికలపై ఎంతలా వీరంగం వేస్తున్నా, సీఎం జగన్ కుటుంబ సభ్యులను, మహిళలను కూడా దూషిస్తున్నా, చంపాలని బహిరంగంగానే కార్యకర్తలను రెచ్చగొడుతున్నా పట్టించుకోకపోవడం ఆశ్చర్యకరమే. తెలంగాణలో అయితే ఒకలా, ఏపీలో అయితే మరోలా ఈసీ తీరు ఉంటుందా? తెలుగుదేశం పార్టీ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏతో పొత్తు పెట్టుకొన్నంత మాత్రాన చంద్రబాబు వ్యాఖ్యల విషయంలో ఈసీ జోక్యం చేసుకోకూడదని ఏమీ లేదు. అయినా ఈసీ మౌనం వెనుక మర్మమేమిటన్నది ప్రజలకు అర్థంకావడంలేదు.

జగన్‌ది హుందాతనం.. బాబుది దిగజారుడుతనం

ఒకవైపు జగన్ తన పాలనలో మంచి జరిగిందనుకుంటేనే తనకు ఓటేయాలని హుందాగా ప్రజలను కోరుతుంటే.. చంద్రబాబు మాత్రం దిగజారిపోయి తిట్ల పురాణంతో సభలు నడిపిస్తున్నారు. సీఎం జగన్ తన మేనిఫెస్టోను, టీడీపీ మేనిఫెస్టోను పోల్చి చూపడం, అందులోని అంశాలను వివరించి చెప్పే విధానం ప్రజల్లోకి బాగా వెళుతుండడంతో చంద్రబాబు తట్టుకోలేకపోతున్నారు. దానికి కౌంటర్ ఇచ్చే పరిస్థితి లేకపోవడంతో చంద్రబాబు చవకబారు దూషణలకు దిగుతున్నారు. జగన్ ఒక పద్ధతిలో మాట్లాడుతూ ముందుకెళుతున్న వైనాన్ని, చంద్రబాబు బజారుస్థాయి మాటలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు.

సీమలో 52 సీట్లూ గెలుస్తాం

పులివెందులలో జగన్‌కు ఎదురుగాలి.. కర్నూలు జిల్లా పాణ్యంలో చంద్రబాబు

కర్నూలు (అర్బన్): రాయలసీమలో టీడీపీ 52 సీట్లనూ గెలుచుకుంటుందని ప్రతిపక్ష నేత చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. పులివెందులలో జగన్‌కు ఎదురుగాలి వీస్తోందన్నారు. సోమవారం పాణ్యం నియోజకవర్గంలోని కల్లూరు చెన్నమ్మ సర్కిల్‌లో చంద్రబాబు ప్రజాగళం సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 'గత ఎన్నికల్లో రాయలసీమలో 52 సీట్లకు 49 సీట్లను వైఎస్సార్‌సీపీ గెలిచింది. మూడు సీట్లే గెలిచారని నన్ను ఎగతాళి చేశారు. ఇన్ని పనులు చేస్తే ఓట్లు పడలేదని నేను బాధపడ్డాను. అయితే ఈసారి 52 సీట్లనూ మనమే గెలుస్తున్నాం' అని తెలిపారు. జగన్ తన పాలనలో ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. జే బ్రాండ్ మద్యం విచ్చలవిడిగా అమ్మకాలతో ప్రజల ఆరోగ్యాలు క్షీణిస్తున్నాయన్నారు. అన్న క్యాంటీన్లు, రంజాన్ తోఫా, ముస్లిం ఆడబిడ్డలకు దుల్హన్ పథకం, పండుగ కానుకలు రావాలంటే టీడీపీ ప్రభుత్వం వస్తేనే సాధ్యమని వెల్లడించారు. ఓర్వకల్లులో విమానాశ్రయాన్ని తానే తెచ్చానన్నారు. ఓర్వకల్లును ఇండస్ట్రియల్ హబ్ చేసింది తానేనని తెలిపారు. జగనన్న భూ హక్కు పత్రంపై మాట్లాడుతూ వంశపారంపర్యంగా, వారసత్వంగా వచ్చిన భూములపై ప్రభుత్వం పెత్తనం ఏమిటని అడిగితే తనపై కేసు పెడతామన్నారని మండిపడ్డారు. ఏమి పీక్కుంటారో పీక్కోవాలని.. తాను వెనక్కిపోనని చెప్పానన్నారు. ప్రజలు తమ భూమి అమ్ముకోవాలంటే జగన్ అనుమతి తీసుకోవాలా అని నిలదీశారు. జిరాక్స్ కాపీలకు ఆయన నిప్పటించారు.. ఇంతలో చేయి కాలుతోందని మండుతున్న జిరాక్స్ ప్రతులను వాహనం పక్కనే ఉన్న ప్రజలపైన వేశారు. కాగా చంద్రబాబు సభ జనం లేక వెలవెలబోయింది. డబ్బులు, మద్యం పంచి తెచ్చిన అతి కొద్దిమంది జనం కూడా ఆయన ప్రసంగం మధ్యలోనే జారుకున్నారు.

ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ

- రేపటి నుంచి జూన్ 25 వరకు దరఖాస్తులకు అవకాశం
- ఎంపికైన అభ్యర్థుల జాబితా జూలై 11న విడుదల
- ఆగస్టు తొలి వారంలో తరగతులు ప్రారంభం

నూజివీడు/వేంపల్లి: రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) పరిధిలోని నూజివీడు, ఇడుపులపాయ, శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీల్లో ఆరేళ్ల సమీకృత బీటెక్ ఇంజినీరింగ్ కోర్సులో 2024–25 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైంది. ఈ వివరాలను వర్సిటీ చాన్స్‌లర్ ఆచార్య కేసీ రెడ్డి సోమవారం తెలిపారు. ఈ నెల 8న ఉదయం 11 గంటల నుంచి జూన్ 25 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. వర్సిటీ వెబ్‌సైట్‌లో గానీ, ఏపీ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా గాని దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎంపికై న అభ్యర్థుల జాబితాను జూలై 11న విడుదల చేస్తామని, జూలై మూడో వారంలో ఎంపికైనవారి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించి ఆగస్టు మొదటి వారంలో తరగతులు ప్రారంభిస్తామని చెప్పారు. పీహెచ్‌సీ, క్యాప్, ఎన్‌సీసీ, స్పోర్ట్స్, భారత్ స్కౌట్స్ కోటా అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను జూలై 1–5 వతేదీ వరకు నూజివీడు ట్రిపుల్ ఐటీలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పదో తరగతి ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు 4 శాతం డిప్రివేషన్ స్కోర్‌ను జోడించి మెరిట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తామన్నారు. ఒక్కొక్క క్యాంపస్‌లో ఉన్న 1,000 సీట్లకు అదనంగా ఈడబ్ల్యూఎస్ సీట్లు మరో 100 ఉన్నాయని తెలిపారు. దీంతో 4 క్యాంపస్‌ల్లో కలిపి 4,400 సీట్లు భర్తీ చేయనున్నట్టు పేర్కొన్నారు. పీయూసీకి ఏడాదికి ట్యూషన్ ఫీజు రూ.45 వేలు, ఇంజినీరింగ్‌కు ఏడాదికి రూ.50 వేలు, తెలుగు రాష్ట్రాలకు చెందినవారు కాకుండా ఇతర రాష్ట్రాల వారికి 25 శాతం సూపర్ న్యూమరరీ సీట్లు అందుబాటులో ఉండగా, అలాంటి అభ్యర్థులు ఏడాదికి ట్యూషన్ ఫీజు రూ.1.50 లక్షలు చెల్లించాలని తెలిపారు. పీయూసీ చదివిన తరువాత విద్యార్థులు ట్రిపుల్ ఐటీ నుంచి బయటకు వెళ్లి చదువుకోవాలనుకుంటే అందుకు అవకాశం ఉంటుందని వివరించారు. అప్లికేషన్‌లో అభ్యర్థి మెరిట్, కేటగిరీ, వారు ఇచ్చిన ప్రాధాన్యత ప్రకారం క్యాంపస్ కేటాయించబడుతుందని తెలిపారు. ఒకసారి క్యాంపస్ కేటాయించిన తరువాత ట్రాన్స్‌ఫర్స్ అనుమతించబడవని స్పష్టం చేశారు.

ఓటమి భయంతో బరితెగిస్తున్న పచ్చమూకలు

- పోస్టల్ బ్యాలెట్ కేంద్రాల వద్ద ప్రలోభాల వల
- నరసరావుపేటలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి నిరసన
- వైఎస్సార్‌సీపీ శ్రేణులపై టీడీపీ రాళ్లదాడి.. పలువురికి గాయాలు



విశాఖలోని పోలింగ్ కేంద్రం వద్ద మహిళా ఉద్యోగుల వివరాలు సేకరిస్తున్న టీడీపీ నాయకులు

నరసరావుపేట రూరల్/మహారాణిపేట (విశాఖ దక్షిణ)/పెనమలూరు: పోలింగ్‌తేదీ సమీపిస్తున్న కొద్దీ ఓటమి తథ్యమనే విషయం తెలుస్తుండటంతో టీడీపీ నేతలు కుట్రలకు పదునుపెట్టారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్లను కొల్లగొట్టాలని అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. నిబంధనల్ని ఉల్లంఘించి ప్రలోభాల వలలు విసురుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల సోమవారం కూడా నగదు ఎర వేస్తూ, ప్రలోభాలకు గురిచేస్తూ, బెదిరిస్తూ.. ఏదో ఒకరకంగా ఓట్లు వేయించుకోవాలని బరితెగించి వ్యవహరించారు. ప్రశ్నించినవారిపై దాడిచేసి కిడ్నాప్ చేస్తున్నారు. అక్రమాలను ప్రశ్నించిన వైఎస్సార్‌సీపీ వారిపై రాళ్లదాడులకు దిగుతున్నారు.

నరసరావుపేటలో ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగి కిడ్నాప్

నరసరావుపేటలో ఎస్ఎస్ అండ్ ఎన్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రం వద్ద టీడీపీ నేతలు ప్రచారం చేశారు. ఓటర్లకు నగదు ఎర చూపారు. దీన్ని సెల్‌ఫోన్‌లో చిత్రీకరించిన ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగి సత్యనారాయణరెడ్డి అక్కడున్న పోలీసు అధికారులకు చూపించారు. పోలీసులు.. టీడీపీ నాయకుల ప్రచారానికి అభ్యంతరం తెలిపి వారిని అక్కడి నుంచి వెళ్లిపోవాలని హెచ్చరించారు. దీంతో టీడీపీ వారు సత్యనారాయణరెడ్డిపై దాడిచేసి కొట్టి బలవంతంగా కారులో ఎక్కించుకుని తీసుకెళ్లారు. విషయం తెలిసి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అక్కడికి చేరుకుని నిరసన తెలిపారు. అక్కడున్న టీడీపీ వారిని పోలీసులకు అప్పగించి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో అక్కడ నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులపై తెలుగుదేశం వర్గీయులు రాళ్లదాడి చేశారు. ఈ దాడిలో పలువురు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు గాయాలయ్యాయి. కాగా, తనపై దాడిచేసి బలవంతంగా కారులో ఎక్కించి తీసుకెళ్లారని రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి మధిర సత్యనారాయణరెడ్డి చెప్పారు. టీడీపీ నాయకులకు చెందిన ఈ విద్యాసంస్థలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడంపై వైఎస్సార్‌సీపీ వర్గీయులు కలెక్టర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

నిష్పాక్షికంగా ఉన్న ఉద్యోగులే లక్ష్యం

విశాఖపట్నంలో ఆంధ్రా యూనివర్సిటీ హైస్కూల్‌కు ఎదురుగా ఉన్న పోలింగ్ కేంద్రం సమీపంలో టీడీపీ నాయకులు పోతన్నరెడ్డి, కాళ్ల శంకర్, బొట్ట రమణ నిష్పాక్షికంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులే లక్ష్యంగా హడావుడి చేశారు. ఓటర్ల వివరాలు నమోదు చేసుకున్న కార్యకర్తలు తర్వాత ఫోన్ పే, గుగూల్ పే వంటి వాటిని ఉపయోగించినట్లు తెలిసింది.

ఉద్యోగి ఓటు వేసిన మరో వ్యక్తి

కృష్ణాజిల్లా పెనమలూరులో ఏర్పాటు చేసిన 141 పోలింగ్ కేంద్రంలో పెనమలూరు సచివాలయం–1లో డిజిటల్ అసిస్టెంట్ మట్ట కిషోర్ బాబు ఓటును గుర్తుతెలియని వారు వేశారు. సోమవారం ఓటేసేందుకు వచ్చిన కిషోర్‌బాబు తన ఓటు అప్పటికే వేసి ఉండటంతో అభ్యంతరం తెలిపారు. వైఎస్సార్ సీపీ ఏజెంట్లు కూడా నిరసన తెలిపి కిషోర్‌కు ఓటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కిషోర్‌బాబుకు మంగళవారం 140వ బూత్‌లో ఓటు కల్పిస్తామని ఏఆర్‌వో వెంకటేశ్వరరావు హామీ ఇచ్చారు. పోలింగ్ కేంద్రం హెల్ప్ డెస్కులో విధుల్లో ఉన్న ఉపాధ్యాయుడు ఎల్.గోవిందరాజులు టీడీపీకి ఓటేయాలని తమకు సూచించారని ఉయ్యూరు ఏజీ అండ్ ఎస్‌జీ కాలేజీ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు చెప్పారు. దీనిపై వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు ఏఆర్‌వోకి ఫిర్యాదు చేశారు. దీంతో గోవిందరాజులును ఎన్నికల విధుల నుంచి తప్పించారు.

ఐదేళ్లుగా రాష్ట్రంలో అవినీతి

- జగన్‌పై మోదీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?
- పీసీసీ అధ్యక్షురాలు షర్మిల



కడప వైఎస్సార్ సర్కిల్/ప్రొద్దుటూరు క్రైం: గత ఐదేళ్లుగా రాష్ట్రంలో అవినీతి జరుగుతుంటే ముఖ్యమంత్రి జగన్‌పై ప్రధాని మోదీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ప్రశ్నించారు. కడపలోని డీసీసీ భవన్‌లో సోమవారం ఆమె సీపీఐ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శులు రామకృష్ణ, శ్రీనివాసరావుతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రొద్దుటూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తాను రూ.1,000 కోట్ల పని అడిగానని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇలా మాట్లాడేవాళ్లు జగన్ పడేసే కుక్క బిస్కెట్లకు ఆశపడే వాళ్లేనని ధ్వజమెత్తారు. ముందు ఇలా మాట్లాడుతున్నవారికి ఎంత డబ్బు అందుతోందో చెప్పాలన్నారు. రూ. రూ.వెయ్యి కోట్లు ఏంటి, రూ.10 వేల కోట్ల వర్క్ కూడా అడిగానని కూడా చెబుతారని మండిపడ్డారు. తాను ఒక్క పైసా సహాయం అడగలేదన్నారు. వివేకా హత్య తర్వాత జగన్ సీబీఐ విచారణ అడిగారని, సీఎం అయ్యాక విచారణ వద్దని ఎందుకన్నారని నిలదీశారు. వైఎస్సార్ పేరును సీబీఐ చార్జిషీట్‌లో పెట్టించిన పొన్నవోలుకి అడ్వకేట్ జనరల్ పదవి ఇచ్చారని ఆరోపించారు. తండ్రి పేరును సీబీఐ చార్జిషీట్‌లో చేర్పించిన ఘనత జగన్‌దేనని ఎద్దేవా చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ ఉత్తరాది రాష్ట్రాల్లో ఓడిపోతామనే మోదీ, అమిత్ షా ఏపీలో అడుగుపెట్టారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో ఏమి మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కావడం లేదన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాల అభివృద్ధి దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ హయాంలో మాత్రమే జరిగిందన్నారు.

షర్మిలపై కేసు నమోదు

బద్వేలు అర్బన్: షర్మిలపై బద్వేలు అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ నెల 1న వైఎస్సార్ జిల్లా బద్వేలుకు వచ్చిన ఆమె ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఒక రాజకీయ పార్టీ నేతల గురించి అవమానకరంగా, అవహేళనగా మాట్లాడారని ఎంసీసీ నోడల్ ఆఫీసర్ ఎం.క్రిష్ణ ఫిర్యాదు ఇచ్చారు. దీంతో బద్వేలు అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో ఐపీసీ 188 సెక్షన్ కింద అర్బన్ సీఐ యుగంధర్ కేసు నమోదు చేశారు.

వంగవీటి రంగా కుమారుడిగా రాధా చెప్పుకోవడం సిగ్గుచేటు

- రంగాను హత్య చేసింది టీడీపీ అని రాష్ట్రంలో చిన్న పిల్లాడికీ తెలుసు
- తండ్రిని చంపిన పార్టీకి రాధా అమ్ముడుపోయాడు
- రాధా–రంగా మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షుడు వంగవీటి నరేంద్ర



రాజమహేంద్రవరం సిటీ: వంగవీటి రాధా.. దివంగత నేత వంగవీటి రంగా కుమారుడిగా చెప్పుకోవడం సిగ్గుగా ఉందని రాధా–రంగా మిత్ర మండలి రాష్ట్ర అధ్యక్షుడు వంగవీటి నరేంద్ర ధ్వజమెత్తారు. రాజమహేంద్రవరంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వంగవీటి మోహన రంగాను హత్య చేసింది టీడీపీ అనే విషయం రాష్ట్ర వ్యాప్తంగా చిన్న పిల్లవాడికి సైతం తెలుసన్నారు. తండ్రిని చంపిన పార్టీలోకి పదవులు, డబ్బులకు రాధా అమ్ముడుపోయి వెళ్లాడని ధ్వజమెత్తారు. ఇదే విషయాన్ని రాధా స్వయంగా చెప్పడం సిగ్గుచేటన్నారు. టీడీపీ వల్ల ప్రాణహాని ఉందని వంగవీటి మోహనరంగా అసెంబ్లీలో చెప్పిన రికార్డు ఇప్పటికీ ఉందన్నారు. రాష్ట్రంలో ఎన్నికల్లో ఉన్నది కూటమి కాదని, టీడీపీ మాత్రమే నన్న విషయం ఆ పార్టీ మేనిఫెస్టో చూస్తే అర్థమవుతోందన్నారు.కూటమి మేనిఫెస్టోపై ప్రధాని మోదీ, పురందేశ్వరి ఫొటోలు లేవన్నారు. అయినప్పటికీ ప్రధాని మోదీ ఏవిధంగా ప్రచారానికి వస్తున్నారో అర్థం కావడం లేదని చెప్పారు. ప్రధాని మోదీ ఫొటో లేకపోవడంతో టీడీపీ మేనిఫెస్టోను రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. టీడీపీ కనుసన్నల్లో బీజేపీ మసలుకుంటోందన్న విషయం అర్థమవుతోందన్నారు. జనసేనకు అవసరమైన సీట్లు కూడా పవన్ దక్కించుకోలేకపోయారని దుయ్యబట్టారు. రాజమహేంద్రవరం రూరల్ సీటును ఎప్పటి నుంచో పార్టీకి సేవ చేస్తున్న కందుల దుర్గేష్‌కు ఇప్పించుకోలేకపోయారని, ఈ విషయంలో చంద్రబాబును ఒప్పించలేకపోయారని ఎద్దేవా చేశారు. కాపుల కోసం పెట్టిన జనసేన పార్టీలో పవన్ ఎంతమంది కాపు సామాజిక వర్గ నాయకులకు సీట్లు కేటాయించారో ప్రజలు గమనిస్తున్నారన్నారు. సీఎం జగన్.. వైఎస్సార్‌సీపీలో కాపు సామాజిక వర్గం నుంచి 31 మందికి ఎమ్మెల్యే, ఐదుగురికి ఎంపీ సీట్లిచ్చారని గుర్తు చేశారు. జనసేన పార్టీలో నలుగురికి మాత్రమే పవన్ సీట్లు ఇచ్చారని మండిపడ్డారు. ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న వైఎస్సార్‌సీపీ సంపూర్ణ విజయం సాధించడం తథ్యమని నరేంద్ర చెప్పారు. వైఎస్సార్‌సీపీ నుంచి రాజమండ్రి ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను, రాజమండ్రి సిటీ, రూరల్ ఎమ్మెల్యేలుగా మార్గాని భరత్‌రామ్, చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణలను గెలిపించాలని వంగవీటి నరేంద్ర ప్రజలకు పిలుపునిచ్చారు.



నేడు రాష్ట్రంలో భారీ వర్షాలు!



సాక్షి, విశాఖపట్నం: నెల రోజులకుపైగా వడగాడ్పులతో సతమతమవుతున్న రాష్ట్ర ప్రజలు ద్రోణి ప్రభావంతో కాస్త ఉపశమనం పొందనున్నారు. తూర్పు విదర్భ నుంచి దక్షిణ తమిళనాడు వరకు తెలంగాణ, రాయలసీమ, దక్షిణ అంతర్గత కర్ణాటక మీదుగా సముద్ర మట్టానికి 0.9 కి.మీల ఎత్తులో ద్రోణి విస్తరించి ఉంది. దీని ప్రభావంతో కోస్తాంధ్ర, రాయలసీమల్లో రానున్న నాలుగు రోజులు కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవనున్నాయి. మంగళవారం పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, ఏలూరు, తూర్పు గోదావరి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో భారీ వర్షాలకు ఆస్కారం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) సోమవారం నివేదికలో తెలిపింది. అదే సమయంలో రానున్న నాలుగు రోజులు వానలతో పాటు ఉరుములు, మెరుపులు, పిడుగులు పడే అవకాశం ఉందని పేర్కొంది. పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున ఆయా ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐఎండీ సూచించింది.

తగ్గుముఖం పట్టిన వడగాడ్పులు

రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు క్షీణించడంతో వడగాడ్పులు కూడా తగ్గుముఖం పట్టాయి. ఇప్పటి వరకు గరిష్ఠంగా 48 డిగ్రీల వరకు నమోదైన ఉష్ణోగ్రతలు సోమవారం 45 డిగ్రీలకు పడిపోయాయి. రాష్ట్రంలో అత్యధికంగా నంద్యాల జిల్లా బనగానపల్లె, తిరుపతి జిల్లా మంగ నెల్లూరుల్లో 45.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో సోమవారం తీవ్ర వడగాడ్పులు 12 మండలాలకు, వడగాడ్పులు 112 మండలాలకే పరిమితమయ్యాయి. మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లాలో మూడు మండలాలు, కాకినాడలో మూడు, తూర్పు గోదావరిలో ఒకటి, ఏలూరులో ఒకటి, ఎన్టీఆర్‌లో రెండు, గుంటూరు జిల్లాలోని 11 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

గుసగుస

వద్దు లోకేశం



పావలా కోడికి.. ముప్పావలా మసాలా అన్నట్లుంది లోకేశ్ యువగళం తీరు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన సభలకు ఏర్పాట్లు చేయలేక స్థానిక నేతలు తలలు పట్టుకుంటున్నారు. లోకేశం ప్రచారం వల్ల వచ్చే ఫాయిదా ఏమీ లేదట. ఫైపెచ్చు సభలకు ఎక్కువగా యువతను సమీకరించాల్సి వస్తోంది. ప్రస్తుతం కళాశాలలకు వేసవి సెలవులు. 'పచ్చ'కాలేజీల విద్యార్థుల్ని తెచ్చుకునే వీల్లేని స్థితి. దీంతో ఎక్కడెక్కడి నుంచో విద్యార్థుల్ని 'పచ్చ'కాలేజీల యాజమాన్యం బతిమాలుకుని రప్పిస్తోంది. కొందరు విద్యార్థులు కావాలనే తమ వెంట ఇతర కాలేజీల్లో చదివే మిత్రుల్ని తీసుకెళ్లి, ప్రశ్నలు అడిగిస్తున్నారు. వీటికి సమాధానం చెప్పలేక మన లోకేశం నీళ్లు నములుతున్నారు. ఈపాటి దానికి ఇంత హడావుడి అవసరమా? అంటూ స్థానిక నేతలు గగ్గోలు పెడుతున్నారట.

ఏది మూలం?



సత్యవేడు టీడీపీ అభ్యర్థి కోనేటి ఆదిమూలం పరిస్థితి చాలా దారుణంగా ఉందట. మొన్నటి వరకు అధికార పార్టీలో ఉండి, ప్రజల దగ్గర గౌరవ మర్యాదలందుకున్న ఆయన పార్టీ ఫిరాయించి టీడీపీలో చేరారు. అక్కడి నుంచి కష్టాలు మొదలయ్యాయి. నియోజకవర్గంలో ఏ ఊరికి ప్రచారానికి వెళ్లినా.. ఊరి పొలిమేరలోనే అడ్డగిస్తున్నారు. నమ్మి ఓటేస్తే.. వంచన చేశావంటూ చీవాట్లు పెడుతున్నారు. ఫైపెచ్చు ఆదిమూలం కొడుకు సుమన్‌కుమార్ వ్యవహారం తలనొప్పిగా మారిందట. ప్రజల తిరుగుబాటుతో తట్టుకోలేక టీడీపీ మండల అధ్యక్షుల్ని, స్థానిక నేతల్ని కత్తితో నరికి చంపుతానంటూ బెదిరింపులకు దిగుతున్నారట. ఈ వీడియోలు పార్టీ శ్రేణుల్లో తెగ వైరల్ అవుతున్నాయి.

ఆయన కానపుడు..!



ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుంచి ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిపై టీడీపీ నేతలు అక్కసు వెళ్లగక్కుతూనే ఉన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఇష్టారీతిన పోలీసు అధికారులను వాడుకుని డబ్బు సంచుల్ని తరలించారు. ఈసారి అలాంటి వ్యవహారాలను డీజీపీ అడ్డుకుంటున్నారన్నదే వీరి భయం. దీంతో ఎలాగైనా తమకు అనుకూలమైన ఏబీ వెంకటేశ్వరరావును తెచ్చుకోవాలని తీవ్ర ప్రయత్నాలు చేశారట. అందులో భాగంగానే ప్రస్తుత డీజీపీపై వరుస ఫిర్యాదులు ఎన్నికల సంఘానికి పంపించి, ఆయన బదిలీకి కారణమయ్యారు. తీరా ఏబీపై క్యాట్ విచారణ పెండింగ్‌లో ఉండటంతో ఈసీకి పంపిన మూడు పేర్లలో అది లేకుండా పోయింది. దీంతో ఏబీ కానప్పుడు ఇక ఎవరైనా ఒకటేనని నిరాశ చెందుతున్నారట.


పేదల అక్షరంపై కక్ష

పుట్టుకతో వచ్చే మాతృభాషను చంపడం సాధ్యమా?

- పెత్తందార్ల పిల్లలే ఇంగ్లిష్‌లో చదివి పెద్ద కొలువులు చేయాలా?
- పేద బిడ్డలకు మాత్రం ఇంగ్లిష్ విద్యను దూరం చేయాలని కుట్రలు చేస్తారా?
- పేదోళ్ల బిడ్డలు ఎప్పటికీ కూలీలుగానే ఉండిపోవాలా?
- పెత్తందార్ల పోకడలను తప్పుబడుతున్న మేధావులు, విద్యావంతులు
- ఇంగ్లిష్ మీడియంపై ఇంకా కొనసాగుతున్న ఏడుపు
- ఏపీలో ఇంగ్లిష్ మీడియం సృష్టించిన ప్రభంజనంతో కుళ్లు
- పేదల పిల్లలంతా తెలుగు మీడియంలోనే చదువుకోవాలంటున్న పెత్తందార్లు
- తెలుగు భాష పరిరక్షణకు చర్యలు తీసుకుంటారట
- చంద్రబాబు మాటలను అమిత్ షా నోటితో పలికించడంపై సర్వత్రా ఆగ్రహం
- కంచ ఐలయ్య, కత్తి పద్మారావు, ఆర్ కృష్ణయ్య, జస్టిస్ ఈశ్వరయ్య తదితర మేధావుల మండిపాటు

నిరుపేదల చదువుపై ఇంకా పెత్తందార్ల కక్ష తీరడం లేదు. జగన్ ప్రభుత్వంలో వారికి ఉచితంగా ఇంగ్లిష్ మీడియం చదువు చెప్పిస్తుంటే ఓర్చుకోలేకపోతున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లోనూ ఏపీ విధానాలపై ప్రశంసలు కురిపిస్తుంటే తట్టుకోలేకపోతున్నారు. విదేశాల్లో ఉన్న ఎన్‌ఆర్‌ఐలు సైతం ఇక్కడి విద్యా విధానంలో తెచ్చిన సంస్కరణలను వేనోళ్ల పొగుడుతుంటే వీరికి గిట్టడం లేదు. ఉన్న పళంగా వారికి మాతృభాషపై ప్రేమ పుట్టుకొచ్చేసింది. దానిని జగన్ తొక్కేస్తున్నారంటూ అక్కసు వెళ్లగక్కుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఏదోలా జగన్‌ను ఇరుకున పెట్టాలని వారు లేనిపోని కుట్రలు చేస్తున్నారు. బీజేపీ అగ్రనేత అమిత్ షా సైతం ఇక్కడి పచ్చనేతల స్క్రిప్టునే వల్లె వేస్తూ నిరుపేదల చదువుపై కుట్రకు పన్నాగం పన్నుతున్నారు.

-సాక్షి, అమరావతి



మరిన్ని పేజీల కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

బడుగులు ఎదుగుతున్నారనే బాబు భయం



కత్తి పద్మారావు, కవి, సామాజిక ఉద్యమకారుడు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన విద్యా సంస్కరణలు మంచి ఫలితాలు ఇస్తుండటంతో బడుగులు ప్రపంచ మానవులుగా ఎదుగుతుండటంతో చంద్రబాబుకు భయం పట్టుకుంది. అందుకే కేంద్ర ప్రభుత్వానికి చెందిన పెద్దలు రాష్ట్రానికి వచ్చినప్పుడు మన రాష్ట్రానికి కావాల్సిన ప్రత్యేక హోదా, విభజన హామీలు అడగడం మానేసి ఇంగ్లిష్‌పై విషం నూరిపోశారు. చంద్రబాబు మొదట్నుంచి కులవాది, తన కుల ఆధిపత్యం కోరుకునే వ్యక్తి. అందుకే తన సామాజికవర్గం వారే ఇంగ్లిష్ చదువులతో విదేశాలకు వెళ్లాలని కోరుకుంటున్నారు. పేద పిల్లలు మాత్రం ఇక్కడే అరకొర వేతనాలతో ఉండిపోవాలన్నది ఆయన దురుద్దేశం. విభజనాంధ్రకు తొలి ముఖ్యమంత్రిగా ఆయన ఐదేళ్లపాటు నారాయణ, చైతన్య వంటి కార్పొరేట్ విద్యా సంస్థలను ప్రోత్సహించి, వారి ఆర్థిక సహకారంతో రాజకీయం నడిపారు. పేద పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. విద్యా వ్యవస్థను కులతత్వ పూరితంగా మార్చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఇంగ్లిష్ చదువులను దూరం చేసే కుట్ర చేశారు. సీఎం వైఎస్ జగన్ మాత్రం విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. దేశంలోనే తొలిసారిగా బైలింగ్వల్ పాఠ్య పుస్తకాలు అందించారు. ఇంగ్లిష్ మీడియంను ప్రోత్సహించారు. ఖరీదైన బైజూస్ కంటెంట్‌ను ఉచితంగా అందించారు. ట్యాబ్‌లు ఇచ్చారు. విశ్వవిజ్ఞానాన్ని అందుకునేలా పేద పిల్లలను తీర్చిదిద్దారు. దీనిపై పెత్తందార్లు కుయుక్తులు పన్నడం సరికాదు.

అమిత్ షా, బాబు పిల్లలు మాతృభాషలోనే చదివారా?

తెలుగు కోసం కాదు విద్యా వెలుగు అడ్డుకోవాలనే..

బాబొస్తే ఇంగ్లిష్ మీడియం తీసేయడం తథ్యం

పలువురి మేధావుల అభిప్రాయాలు -IIIలో

ల్యాండ్ టైట్లింగ్ చట్టంతో మీ భూమికి భద్రత

కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు

- హక్కుల కల్పన సులభతరం
- ఈ చట్టంపై చంద్రబాబు, ఎల్లో మీడియా బరితెగించి దుష్ప్రచారం
- రూ.2 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తూ చట్టాన్ని తీసుకొస్తున్న ప్రభుత్వం
- భూములకు గ్యారంటీ ఇస్తూ రైతు ప్రయోజనాల పరిరక్షణే లక్ష్యంగా రూపకల్పన
- సచివాలయాలు, వలంటీర్లు, సంక్షేమ పథకాల తరహాలోనే ఈ కొత్త భూ సంస్కరణలు
- రైతుకు రూపాయి ఖర్చు కాకుండా ఉచితంగా సర్వే.. భూ హక్కు పత్రాల ఒరిజినల్స్ అందజేత
- రైతులకు లబ్ధి చేకూర్చే చట్టం రావడం జీర్ణించుకోలేక ఎల్లో గ్యాంగ్ రోత రాతలు
- సచివాలయాలు, వలంటీర్లు, పథకాలపైనా గతంలోనూ ఎల్లో మీడియా దుష్ప్రచారం

'స్థల వివాదాల్లో కేసు ఓడిన వాడు కోర్టులో ఏడిస్తే.. నెగ్గినవాడు ఇంటికెళ్లి ఏడ్చాడట..' ఇది సామెత కాదు. నిజం.. గతంలో ఏదైనా స్థల వివాదం పరిష్కారానికి ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఈ లోగా వాద, ప్రతివాదుల ఆస్తులు తరిగిపోవడమే కాక.. వారి మానసిక, శారీరక శ్రమ అంతా ఇంతా కాదు. అలాంటి భూ వివాదాలకు సులభంగా పరిష్కారం చూపేలా, కోర్టుల చుట్టూ ఏళ్ల తరబడి తిరగాల్సిన అవసరం లేకుండా భూముల అమ్మకాలు, కొనుగోళ్లు సులభతరం చేసేలా.. ప్రజలకు వారి భూములపై సంపూర్ణ హక్కులు కల్పించేలా కేంద్రం రూపొందించిన 'ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్' అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం భూములను రీ సర్వే చేయిస్తోంది. అయితే ప్రజల భూముల్ని ప్రభుత్వం లాగేసుకుంటుందంటూ నిలువెల్లా 'పచ్చ విషం' నింపుకున్న కుహనా మేధావులతో కలిసి చంద్రబాబు, పవన్ కల్యాణ్, ఎల్లో మీడియా బరితెగించింది. -IIIలో



కాకినాడ సెజ్

కాకినాడ తీరం... విస్తరిస్తున్న పారిశ్రామికం

కేఎస్ఈజెడ్‌లో తొలి యాంకర్ ప్రాజెక్టులు / శరవేగంగా పెన్సిలిన్ జీ యూనిట్

డిసెంబర్ నాటికి ట్రయల్ రన్‌కు సిద్ధం / రూ.2,500 కోట్లతో కేజీవీ పోర్టు

సాక్షి ప్రతినిధి, కాకినాడ: కాకినాడ తీరం కళ్లు మిరుమిట్లు గొలిపే పారిశ్రామిక ప్రగతి వైపు దూసుకెళ్తోంది. కాకినాడ స్పెషల్ ఎకనమిక్ జోన్ (కేఎస్ఈజెడ్) ఏర్పాటై దశాబ్ద కాలం గడచినా చంద్రబాబు పాలనలో ఒక్కరంటే ఒక్క పారిశ్రామికవేత్తా కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. ఆయన హయాంలో సెజ్ భూముల బదలాయింపులు తప్ప తదనంతర ప్రగతి కనిపించ లేదు. అయితే.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో గడచిన రెండున్నరేళ్లుగా కోట్లాది రూపాయల పెట్టుబడులతో భారీ పరిశ్రమలు వస్తున్నాయి. కొన్ని పరిశ్రమలు ఈ ఏడాది అంతానికి పట్టాలెక్కేలా ప్రణాళికతో నడుస్తున్నాయి. ఈ పరిశ్రమలన్నీ పూర్తయితే వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. సహజ వనరులు సమృద్ధిగా ఉండి సముద్ర తీరానికి ఆనుకుని సుమారు ఏడువేల ఎకరాలను అన్ని అనుమతులతో సెజ్ కోసం సిద్ధం చేయడం వెనుక రాష్ట్ర ప్రభుత్వ సరళీకరణ పారిశ్రామిక విధానాలు దోహదం చేస్తున్నాయి.

యుద్ధ ప్రాతిపదికన 'పెన్సిలిన్ జీ గ్రీన్‌ఫీల్డ్' నిర్మాణం

తొండంగి మండలంలో అరబిందో ఫార్మా దేశంలోనే అతి పెద్ద పెన్సిలిన్ జీ గ్రీన్‌ఫీల్డ్ ఇన్‌ఫ్రా ప్లాంట్ నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం 416 ఎకరాలు కేటాయించింది. అరబిందో ఫార్మా అనుబంధ లీఫియస్ ఫార్మా ప్లాంట్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. పెన్సిలి జీ డిసెంబర్ నెలాఖరు నాటికి ట్రయల్‌రన్ నిర్వహించాలనే ప్రణాళికతో ఉంది. రూ.2,000 కోట్ల వ్యయంతో 15,000 టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యంతో ఏర్పాటువుతున్న ఈ ప్లాంట్ దేశంలోనే అతి పెద్దదిగా రికార్డును సొంతం చేసుకోనుంది. పీఎల్ఐఎస్ పథకం ద్వారా దేశంలో ఎంపికైన తొలి ప్రాజెక్టు లీఫియస్ ఫార్మా పెన్సిలిన్ జీ కావడం విశేషం. ఈ ప్రాజెక్టు ద్వారా కనీసం 4,000 మందికి ఉపాధి లభించే అవకాశం ఉంది.

చురుగ్గా మేజర్ హార్బర్ నిర్మాణ పనులు

ఉప్పాడలో మేజర్ హార్బర్ నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీ మేరకు రూ.350 కోట్లతో ప్రతిపాదించారు. సాంకేతిక కారణాలతో నిర్మాణంలో కొంత జాప్యం జరిగినా.. ఇప్పటికే 70 శాతం పూర్తి అయింది. ఏకకాలంలో 2,500 బోట్లు నిలిపే సామర్థ్యంతో 50 వేల కుటుంబాల అవసరాలను తీర్చగలిగేలా, లక్ష టన్నుల సామర్థ్యంతో గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీల నిర్మాణాలు జరుగుతున్నాయి.

రూ.2,500 కోట్లతో కాకినాడ గేట్ వే పోర్టు

రూ.2,500 కోట్ల అంచనా వ్యయంతో కాకినాడ గేట్‌వే పోర్టు లిమిటెడ్ (కేజీపీఎల్) నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఇందుకోసం సెజ్‌లో 1,650 ఎకరాలు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. డీప్ సీ పోర్టుగా 11 బెర్తుల సామర్థ్యంతో నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ పోర్టు ద్వారా 16 మిలియన్ టన్నుల కార్గోను ఏటా హ్యాండ్లింగ్ చేసే అవకాశం లభిస్తుంది. 2.70 లక్షల టన్నుల బరువును మోయగల భారీ ఓడలు నిలుపుకునేలా పోర్టు నిర్మాణం జరుగుతోంది. పోర్టు కోసం అన్నవరం నుంచి ప్రత్యేక రైల్వే లైన్ నిర్మాణానికి డీపీఆర్ కూడా సిద్ధమైంది. ఈ పోర్టు నిర్మాణంతో ప్రత్యక్షంగా 3,000, పరోక్షంగా 5,000 మందికి ఉపాధి లభించనుంది. కాకినాడ యాంకరేజ్ పోర్టులో మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.100 కోట్లు కేటాయించింది. యాంకరేజ్ పోర్టులో అంతర్గత రహదారులు, జెట్టీల నిర్మాణాలు చివరి దశకు చేరుకున్నాయి.



దశాబ్దాల భయం ... జగన్ అభయం -VIలో

అక్రమాలు కో'కొల్లు'లు

అధికారం అండతో అడ్డంగా దోచుకున్న మాజీ మంత్రి

- 2014–19 మధ్య రూ.కోట్లకు పడగలు
- ఆయన మామ కనుసన్నల్లోనే సెటిల్‌మెంట్లు
- గుట్కా వ్యాపారం నుంచి ప్రభుత్వ స్థలాల కబ్జాల వరకు
- మట్టి మేత, లిక్కర్ దందా, ఇసుక దోపిడీ దాక
- హత్యకేసులోనూ నిందితుడు
- రిమాండ్ ఖైదీగానూ సెంట్రల్ జైలులో గడిపిన వైనం



విజయవాడ: కృష్ణాజిల్లాలోని తీరప్రాంత ముఖ్య పట్టణానికి ప్రాతినిధ్యం వహించిన ఆ టీడీపీ నేత అక్రమాలు కోకొల్లలు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మంత్రి పదవీ వెలగబెట్టిన ఆయన హయాంలో ప్రజలు మౌలిక వసతులు లేక నరకం అనుభవించారు. గుక్కెడునీటికీ అంగలార్చారు. కానీ ఆయన మాత్రం భారీగా అక్రమాస్తులు మూటగట్టారు. మామ ద్వారా వసూళ్ల దందా సాగించారు. సెటిల్‌మెంట్లు చేశారు. ప్రభుత్వ స్థలాలూ కాజేశారు. అవినీతి సొమ్ముతో విజయవాడతో పాటు తీరప్రాంత మండలాలు, హైదరాబాద్‌లలో రూ.కోట్ల విలువ చేసే స్థలాలు కొన్నారు.

ఎక్సైజ్‌లో భారీగా దోపిడీ

- ఎక్సైజ్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో భారీగా దండుకున్నారు. ఒక్కో బదిలీకి రూ.20 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు వసూలు చేసినట్లు సమాచారం. మంత్రిగా ఉన్న రెండేళ్లలోనే రూ.60 కోట్ల నుంచి రూ.100 కోట్ల వరకు దోపిడీకి పాల్పడ్డారు. లిక్కర్ దందా నడిపారు.
- భీమవరంలో భార్యాభర్తల మ్యూచువల్ బదిలీ కోసం దాదాపు రూ.40 లక్షలు తీసుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.
- ఎక్సైజ్ శాఖలో డిజిటలైజేషన్ నిమిత్తం కాంట్రాక్టర్ నుంచి రూ.5 కోట్లు నాటి ప్రభుత్వ పెద్దలకు అందాయి. ఆ కాంట్రాక్టర్ నుంచి మాజీ మంత్రి రూ.2 కోట్లు తీసుకున్నట్టు ఆరోపణలు వచ్చాయి. ఎక్సైజ్ స్టేషన్ల నుంచి నెలవారీ మామూళ్లు వసూలు చేశారని సమాచారం.
- ఇసుక రవాణాలోనూ వసూళ్ల దందాకు పాల్పడ్డారు. ఈ తంతు మొత్తం మాజీ మంత్రి అనుచరుడు దగ్గరుండి

-మిగతా VIలో

ఆ 14 ఏళ్లూ అన్ని వర్గాలకూ నరకం
ఈ అయిదేళ్లూ జనరంజకం

II సాక్షి జాతీయం
ఎలక్షన్ 2024
మంగళవారం మే, 7

ఎన్నికల ఉపాధి... 9 లక్షల మందికి!




లోక్‌సభ ఎన్నికలు ఎంతోమంది ఆకలి బాధ తీరుస్తున్నాయి. తాత్కాలికంగానైనా ఉపాధి కల్పిస్తున్నాయి. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 దాకా ఏడు దశల్లో ఎన్నికలు జరుగుతుండడం తెలిసిందే. ఈ ఎన్నికల సీజన్‌లో దేశవ్యాప్తంగా కనీసం 9 లక్షల తాత్కాలిక ఉపాధి అవకాశాలు లభిస్తున్నట్టు నిపుణులు చెబుతున్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా పలు రకాల అవసరాలను తీర్చే విధంగా ఉద్యోగాలుంటాయని 'వర్క్ ఇండియా' సీఈవో సహ వ్యవస్థాపకుడు నీలేశ్ దుంగార్‌వాల్ తెలిపారు. ప్రధానంగా డేటా ఎంట్రీ ఉద్యోగాలు, బ్యాక్ ఆఫీస్, డెలివరీ, డ్రైవర్లు, కంటెంట్ రైటింగ్, సేల్స్ వంటి రూపాల్లో ఉపాధి లభిస్తోంది. ఏప్రిల్ 19న తొలి విడత దశ పోలింగ్ నాటికే 2 లక్షల తాత్కాలిక ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వచ్చినట్టు సీఐఈఎల్ హెచ్ఆర్ డైరెక్టర్ ఆదిత్య నారాయణన్ మిశ్రా తెలిపారు. డేటా విశ్లేషణ, ప్రణాళిక, ప్రజలతో సంబంధాలు, మార్కెట్ సర్వే, మీడియా సంబంధాలు, కంటెంట్ డిజైన్, కంటెంట్ మార్కెటింగ్, సోషల్ మీడియా మార్కెటింగ్, ఏఐ స్ట్రాటజీ, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్‌లో ఈ అవకాశాలు అందివచ్చినట్టు చెప్పారు. 8 నుంచి 13 వారాల ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఈవెంట్ మేనేజ్‌మెంట్, ప్రింటింగ్, రవాణా, ఫుడ్, బెవరేజెస్, క్యాటరింగ్, సెక్యూరిటీ, ఐటీ నెట్‌వర్క్ మేనేజ్‌మెంట్, అనలిటిక్స్‌లో 4 నుంచి 5 లక్షల మందిని తాత్కాలిక ప్రాతిపదికగా నియమించుకుంటున్నట్టు మిశ్రా అంచనా వేశారు.

– సాక్షి, నేషనల్ డెస్క్

దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పరిధిలో శుక్రవారం మూడో విడత లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. కీలకమైన రాష్ట్రం గుజరాత్‌లో మొత్తం స్థానాలకూ ఇదే విడతలో పోలింగ్ జరగనుంది. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాల సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో గత రెండు ఎన్నికల్లోనూ బీజేపీ క్లీన్ స్వీప్‌చేసింది. అదే ఊపులో ఈసారి హ్యాట్రిక్‌పై కన్నేసింది. లోక్‌సభతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లోనూ రాష్ట్రంలో అంతకంతకూ చిక్కిపోతున్న కాంగ్రెస్ ఈసారి ఆప్‌తో కలిసి 'ఇండియా' కూటమి కింద బీజేపీని ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో గుజరాత్‌లోని కీలక లోక్‌సభ స్థానాలపై ఫోకస్...

- సాక్షి, నేషనల్ డెస్క్



మోదీ, షా కంచుకోటలో...
కాంగ్రెస్‌కు పెనుసవాల్

గుజరాత్‌లో 25 స్థానాలకు నేడే పోలింగ్

స్టేట్ స్కాన్

వదోదర... కొత్త ముఖాలు


● హేమంగ్ జోషీ

గుజరాత్‌లో మూడో అతి పెద్ద నగరమిది. ఇక్కడ వరుసగా రెండు ఎన్నికల్లో బంపర్ మెజారిటీతో గెలుపొందిన రంజన్‌బెన్ ధనంజయ్ భట్‌ను బీజేపీ అనూహ్యంగా పక్కనబెట్టింది. డాక్టర్ హేమంగ్ జోషీని పార్టీ బరిలో నిలిపింది. కాంగ్రెస్ తరఫున పధియార్ జస్పాల్‌సింగ్ మహేంద్రసింగ్ పోటీలో ఉన్నారు. వీరిద్దరూ కొత్తవారే కావడం విశేషం. ఈ సీటు 1998 నుంచి బీజేపీ గుప్పిట్లోనే ఉంది. మోదీ ఫ్యాక్టర్, అభివృద్ధి నినాదంతో మరోసారి నెగ్గుతామని కమలనాథులు ధీమాగా ఉన్నారు. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడ 7 సెగ్మెంట్లలో 6 బీజేపీ ఖాతాలోనే పడ్డాయి. మిగతా చోట స్వతంత్ర అభ్యర్థి నెగ్గారు. 2014లో మోదీ లోక్‌సభ అరంగేట్రం వారణాసి, వదోదరల నుంచే జరగడం తెలిసిందే. ఇక్కడ ఆయనకు ఏకంగా 5.7 లక్షల మెజారిటీ లభించింది. వారణాసి నుంచి ఎంపీగా కొనసాగి వదోదరను వదులుకున్నారు.

రాజ్‌కోట్... రూపాలాకు రాజ్‌పుత్ గండం


● పురుషోత్తం రూపాలా

గుజరాత్‌లో ఎదురే లేని కమలనాథులకు కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా కొత్త చిక్కులు తెచ్చిపెట్టారు. సిట్టింగ్ ఎంపీ మోహన్ కుందరియాను కాదని బీజేపీ ఆయనకు టికెటిచ్చింది. కానీ 'మహారాజులు బ్రిటిష్‌వారికి, విదేశీ పాలకులకు లొంగిపోయారని, వారితో విందువినోదాల్లో మునగడమే గాక వాళ్లకు తమ కుమార్తెలనిచ్చి పెళ్లిళ్లు చేశా'రని రాజ్‌పుత్‌లపై రూపాలా చేసిన వ్యాఖ్యలతో ఆ సామాజికవర్గం భగ్గుమంది. ఆయన్ను రాజ్‌కోట్ బరి నుంచి తప్పించాలని, లేదంటే ఓడించి తీరుతామని బీజేపీకి వారు అల్టిమేటమిచ్చారు! ఆందోళనలు కూడా చేశారు. రూపాలా పలుమార్లు క్షమాపణలు చెప్పినా వివాదం సద్దుమణగలేదు. ఇక్కడ కాంగ్రెస్ నుంచి పరేశ్‌బాయ్ ధనాని పోటీలో ఉన్నారు. రాజ్‌పుత్‌లు, పటీదార్ల, మధ్య ఎప్పటినుంచో వైరముంది. పటీదార్ సామాజికవర్గానికి చెందిన రూపాలా దానికిలా ఆజ్యం పోయడం తమకు కలిసొస్తుందని కాంగ్రెస్ ఆశలు పెట్టుకుంది.

భావనగర్.. బరిలో ఆప్


● నింబూబెన్ బంభానియా


ఈ స్థానంపై ఆమ్ ఆద్మీ పార్టీ కన్నేసింది. కాంగ్రెస్‌తో పొత్తులో భాగంగా భావనగర్, బరుచ్‌లను ఆ పార్టీ దక్కించుకుంది. ఇక్కడ గట్టి పట్టున్న బీజేపీని ఢీకొట్టేందుకు ఉమేశ్‌బాయ్ నరన్‌బాయ్ మక్వానాను పోటీకి దించింది. బీజేపీ కూడా సిట్టింగ్ ఎంపీ భారతీబెన్ ధీరూబాయ్ శియాల్‌ను పక్కనబెట్టి నింబూబెన్ బంభానియాకు టికెటిచ్చింది. 1991 నుంచీ ఇక్కడ కాషాయ జెండానే ఎగురుతోంది. గత ఎన్నికల్లో భారతీబెన్‌కు 4.29 లక్షల మెజారిటీ లభించింది. ఈ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆరు బీజేపీ చేతిలోనే ఉన్నాయి. మిగతా స్థానం ఆప్‌ది కావడం విశేషం. గత అసెంబ్లీ ఎన్నికల్లో సొంతంగా పోటీ చేసి 5 సీట్లు నెగ్గిన ఆప్ లోక్‌సభ బరిలో బీజేపీకి సవాలు విసురుతోంది. మద్యం కుంభకోణంలో కేజ్రీవాల్‌ను అక్రమంగా అరెస్టు చేశారంటూ ప్రచారంతో హోరెత్తిస్తోంది. కేజ్రీవాల్ భార్య సునీత కూడా ప్రచారానికి దిగారు.

పోర్‌బందర్.. మన్‌సుఖ్ అరంగేట్రం


● మన్‌సుఖ్ మాండవీయ

బీజేపీకి గట్టి పట్టున్న ఈ నియోజకవర్గం నుంచి కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయ తొలిసారి లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. 2012 నుంచీ రాజ్యసభకు ఎన్నికవుతున్న ఆయన పోటీతో పోర్‌బందర్‌పై ఆసక్తి నెలకొంది. గత ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి రమేశ్‌బాయ్ ధడక్ చేతిలో 2.3 లక్షల ఓట్ల తేడాతో ఓడిన లలిత్ వసోయాకే కాంగ్రెస్ మళ్లీ టికెటిచ్చింది. ఈ స్థానం పరిధిలోని 7 అసెంబ్లీ స్థానాల్లో ఆరు బీజేపీ చేతిలోనే ఉన్నాయి. కుతియానాలో మాత్రం సమాజ్‌వాదీ పార్టీ గెలిచింది.

గాంధీనగర్.. అద్వానీ కోటలో షా పాగా!


● అమిత్ షా

ఒకప్పుడు కాంగ్రెస్ కంచుకోటైన ఈ నియోజకవర్గం 1989 నుంచి కమలనాథుల గుప్పిట్లోనే ఉంది. శంకర్ సింఘ్ వాఘేలా, అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్‌కే అద్వానీ వంటి హేమాహేమీలకు నెలవైన ఈ స్థానంలో కేంద్ర హోం మంత్రి, బీజేపీ దిగ్గజం అమిత్ షా పాగా వేశారు. గత లోక్‌సభ ఎన్నికల్లో ఏకంగా 5,57,014 ఓట్ల మెజారిటీతో విజయ ఢంకా మోగించారు. ఈసారి మెజారిటీ మరింత పెంచుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆయన్ను ఢీకొట్టేందుకు కాంగ్రెస్ అభ్యర్థులను వెతుక్కోవాల్సిన పరిస్థితి! చివరకు 62 ఏళ్ల సోనల్ పటేల్‌ను రంగంలోకి దించింది. ఆమె ఏఐసీసీ సెక్రటరీగా, ముంబై, పశ్చిమ మహారాష్ట్ర ఇన్‌చార్జిగా ఉన్నారు. గిఫ్ట్ సిటీ అభివృద్ధి, గాంధీ సబర్మతి ఆశ్రమానికి మెరుగులు, అయోధ్య రామ మందిరం, మోదీ ఫ్యాక్టర్ తదితరాలతో తనకు తిరుగులేదని షా ధీమాతో ఉన్నారు. గాంధీనగర్ పరిధిలోని మొత్తం 7 అసెంబ్లీ స్థానాలూ బీజేపీవే! సీఎం భూపేంద్ర పటేల్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఘట్లోడియా కూడా వాటిలో ఒకటి.

బనస్కాంత.. గెనీబెన్ సవాల్


రేఖా బెన్ చౌదరి ● గెనీబెన్ ఠాకోర్

ఉత్తర గుజరాత్‌లోని ఈ స్థానంలో బీజేపీకి గట్టి పోటీ ఎదురవుతోంది. 'వావ్' నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గెనీబెన్ ఠాకోర్‌ను కాంగ్రెస్ బరిలోకి దించడమే అందుకు కారణం. దాంతో బీజేపీ కూడా సిట్టింగ్ ఎంపీ పర్వత్‌బాయ్ పటేల్‌ను కాదని ఇంజనీరింగ్ ప్రొఫెసర్ రేఖా బెన్ చౌదరి రూపంలో మహిళకే టికెటివ్వాల్సి వచ్చింది. ఆమెకు రాజకీయ అనుభవం లేదు. తొలిసారి ఎన్నికల్లో పోటీ పడుతున్నారు. గుజరాత్‌లో ఇరు పార్టీల నుంచీ మహిళలే రంగంలో ఉన్న ఏకైక సీటు కావడంతో బనస్కాంత అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. దీని పరిధిలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లున్నాయి. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నాలుగు చోట్ల గెలిచింది. అయితే గెనీబెన్ కమలం హవాలో కూడా విజయం సాధించి 'వావ్' అనిపించారు. రేఖాబెన్‌కు రాజకీయ అనుభవం లేకున్నా నియోజకవర్గంతో సత్సంబంధాలున్నాయి. బనస్ డెయిరీ ఈ నియోజకవర్గంలోని 4.5 లక్షల మంది రైతుల నుంచి రోజూ పాలు సేకరిస్తుంది. దీని వ్యవస్థాపకుడు గల్బాబాయ్ చౌదరి మనుమరాలు రేఖ. ఆమె భర్త హితేశ్ చౌదరి బీజేపీ నాయకుడు. అయినా గెనీబెన్ వంటి బలమైన ప్రత్యర్థిపై రేఖ వంటి కొత్త ముఖాన్ని నిలబెట్టడంపై బీజేపీ కార్యకర్తల్లోనూ అసంతృప్తి నెలకొందని పార్టీ వర్గాలే చెవులు కొరుక్కుంటున్నాయి!

మూడో దశలో... ముమ్మర పోరు

ఛత్తీస్‌గఢ్, బెంగాల్, అసోంల్లో కీలక స్థానాల్లో హోరాహోరీ

ఒంటరి పోరుతో పశ్చిమ బెంగాల్‌లో కమ్యూనిస్టుల కోటను బద్దలు కొట్టిన మమత ఇప్పుడు బీజేపీ నుంచి రాష్ట్రంలో గట్టి పోటీ ఎదుర్కొంటున్నారు. మూడో విడతలో భాగంగా అక్కడ నాలుగు లోక్‌సభ స్థానాలకు, బీజేపీ పాలిత ఛత్తీస్‌గఢ్‌లో ఏడింటికి, అసోంలో నాలుగింటికి మంగళవారం పోలింగ్ జరగనుంది. వాటిల్లో కీలక స్థానాలను ఓసారి చూస్తే...

- సాక్షి, నేషనల్ డెస్క్

జాంగీపూర్ (పశ్చిమ బెంగాల్)


● ఖలీలుర్ రెహమాన్

మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ప్రాతినిధ్యం వహించిన ఈ స్థానంలో త్రిముఖ పోటీ నెలకొంది. 2019లో బీజేపీ అభ్యర్థి మఫుజా ఖాతూన్‌పై తృణమూల్ కాంగ్రెస్ నేత ఖలీలుర్ రెహమాన్ 2.4 లక్షలకు పైగా ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఈసారీ ఆయనే పోటీలో ఉన్నారు. బీజేపీ ధనుంజయ్ ఘోష్‌కు టికెటివ్వగా కాంగ్రెస్ ప్రణబ్ ముఖర్జీ కుమారుడు అభిజిత్‌ను పక్కనపెట్టి మొర్తజా హుస్సేన్‌ను పోటీకి దింపింది. దాంతో ఇక్కడ ముక్కోణపు పోటీ నెలకొంది.

ఉత్తర మాల్డా (పశ్చిమ బెంగాల్)


● ప్రసూన్ బెనర్జీ

ఇక్కడి ఓటర్లలో చైతన్యం ఎక్కువ. బీజేపీ సిట్టింగ్ ఎంపీ అభ్యర్థి ఖగేన్ ముర్ముకు తృణమూల్ నుంచి బరిలో దిగిన మాజీ ఐపీఎస్ అధికారి ప్రసూన్ బెనర్జీ గట్టి పోటీ ఇస్తున్నారు. కాంగ్రెస్ నుంచి ముస్తాక్ ఆలం బరిలో ఉన్నారు. ఇక్కడ 2009, 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్‌పై గెలిచిన మౌసమ్ నూర్ 2019లో తృణమూల్ నుంచి పోటీ చేశారు. ఖగేన్ చేతిలో 1.85 లక్షల ఓట్ల తేడాతో ఓడారు. ఇక్కడా ఈసారి త్రిముఖ పోటీ నెలకొంది.

గువాహటి (అసోం)


● బిజులి కలిత మేధి

ఇక్కడ బీజేపీ, కాంగ్రెస్ రెండూ మహిళలకే టికెటిచ్చాయి. బీజేపీ సిట్టింగ్ ఎంపీ క్వీన్ ఓజాను కాదని రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షురాలు బిజులి కలిత మేధిను బరిలో దింపింది. ఇక కాంగ్రెస్ అభ్యర్థి బీరా బోర్తకుమార్ గోస్వామి పూర్వాశ్రమంలో బీజేపీ నేతే! పర్వత, మారుమూల ప్రాంతాల్లోనూ ఆమె సుడిగాలి ప్రచారం చేస్తున్నారు. నిరుద్యోగం, వరదలు, తాగునీరు ఇక్కడి సమస్యలు.

డుబ్రి (అసోం)


● బద్రుద్దీన్ అజ్మల్

ఈ లోక్‌సభ స్థానం ఏకంగా 142 కిలోమీటర్ల మేర బంగ్లాదేశ్‌తో సరిహద్దును పంచుకుంటోంది. బ్రహ్మపుత్ర పొంగినప్పుడల్లా ఇక్కడి ప్రజలకు కష్టాలు తప్పవు. వరదలు, పేదరికం, బాల్య వివాహాలు ప్రధాన సమస్యలు. ముస్లింలు ఏకంగా 80 శాతమున్నారు. దాంతో వారి ఓట్లే ఫలితాన్ని నిర్దేశిస్తుంటాయి. ఏఐయూడీఎఫ్ అధినేత బద్రుద్దీన్ అజ్మల్ ఇక్కడ వరుసగా నాలుగోసారి గెలిచేందుకు శ్రమిస్తున్నారు. బీజేపీ మిత్రపక్షం ఏజీపీ నుంచి జబేద్ ఇస్లాం, కాంగ్రెస్ నుంచి రకీబుల్ హుస్సేన్ పోటీలో ఉన్నారు.

దక్షిణ మాల్డా (పశ్చిమ బెంగాల్)


● శ్రీరూప మిత్ర చౌదరి

ఉత్తర మాల్డాతో పాటు ఈ స్థానం కూడా ఒకప్పుడు కాంగ్రెస్ కంచుకోట. జమిందారీ కుటుంబీకుడు ఘనీఖాన్ చౌదరి హవా నడిచేది. రెండు దశాబ్దాలు మాల్డా రాజకీయాలను శాసించిన ఆయన మరణానంతరం పరిస్థితి మారింది. ముస్లిం ప్రాబల్య స్థానమైన దక్షిణ మాల్డాలో ముక్కోణపు పోటీ నెలకొంది. 2009, 2014, 2019ల్లో ఘనీఖాన్ సోదరుడు అబూ హసీం ఖాన్ కాంగ్రెస్ నుంచి గెలిచారు. ఈసారి ఆయన కుమారుడు ఇషా ఖాన్ బరిలో ఉన్నారు. బీజేపీ నుంచి శ్రీరూప మిత్ర చౌదరి, టీఎంసీ తరఫున షానవాజ్ అలీ రెహమాన్ పోటీ చేస్తున్నారు.

మాధేపుర (బిహార్)


● దినేశ్ చంద్ర యాదవ్

మండల్ కమిషన్ చైర్మన్ బిందేశ్వరీ ప్రసాద్ మండల్, జేడీ(యూ) దిగ్గజం శరద్ యాదవ్, మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్ వంటి రాజకీయ ప్రముఖులు ప్రాతినిధ్యం వహించిన స్థానమిది. ఆర్జేడీ సారథ్యంలోని మహా కూటమి నుంచి ప్రొఫెసర్ కుమార్ చంద్రదీప్ యాదవ్ పోటీలో ఉన్నారు. జేడీ(యూ) నుంచి సిట్టింగ్ ఎంపీ దినేశ్ చంద్ర యాదవ్ మరోసారి పోటీకి నిలబడ్డారు.

అరారియా (బిహార్)

బీజేపీ నుంచి సిట్టింగ్ ఎంపీ ప్రదీప్‌కుమార్ సింగ్ బరిలో ఉన్నారు. 2019లో ఆయన చేతిలో 1.37 లక్షల ఓట్ల తేడాతో ఓడిన మహమ్మద్ సర్ఫరాజ్ ఆలంకే ఆర్జేడీ మళ్లీ టికెటిచ్చింది. ఇద్దరు బలమైన స్వతంత్ర అభ్యర్థులూ బరిలో ఉన్నారు.


● ప్రదీప్‌కుమార్ సింగ్

రాయ్‌గఢ్ (ఛత్తీస్‌గఢ్)


● రాధేశ్యామ్ రతియా

ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయి 1999 నుంచి 2014 దాకా ఇక్కడినుంచే లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించారు. పైగా ఆయన అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్న స్థానం కూడా రాయ్‌గఢ్ లోక్‌సభ స్థానం పరిధిలోనే ఉంది. దాంతో ఇక్కడ బీజేపీని గెలిపించుకోవడం సీఎంకు ప్రతిష్టాత్మకంగా మారింది. బీజేపీ నుంచి రాధేశ్యామ్ రతియా, కాంగ్రెస్ నుంచి మేనకాదేవి సింగ్ పోటీ చేస్తున్నారు. గోండ్ రాజ కుటుంబ వారసురాలైన మేనకాదేవి డాక్టర్ కూడా.

ఈ కామర్స్ వేదికలకు ఎన్నికళ

అమెజాన్, ఫ్లిప్‌కార్టుల్లో అమ్మకానికి ఎన్నికల సామగ్రి



ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి ఈ కామర్స్ వేదికలు ఎన్నికల సీజన్‌ను సొమ్ము చేసుకునే ప్రయత్నాల్లో పడ్డాయి. పార్టీల ప్రచార సామగ్రి, వాటి అభిమానించే ఓటర్లు ధరించే ఉత్పత్తులను అమ్మకానికి పెట్టాయి. దాంతో ఎన్ని'కళ' ఈ వేదికలనూ చేరింది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో పార్టీల రంగులతో కూడిన టీ షర్టులు, క్యాప్‌లను విక్రయిస్తున్నాయి. 'నమో హ్యాట్రిక్', 'రాహుల్ ఈజ్ హోప్' (రాహులే ఆశాకిరణం) వంటి సందేశాలతో కూడిన టీ షర్టులు అందుబాటులో ఉన్నాయి. ''సుమారు 12 మంది విక్రేతలు ఈ కామర్స్ వేదికలపై ఎన్నికల సామగ్రి అమ్మకాలకు నమోదు చేసుకున్నారు. ఎన్నికల హీట్ పెరుగుతున్న కొద్దీ మరింత మంది ఆసక్తి చూపిస్తున్నారు'' అని ఓ ప్రముఖ ఈ కామర్స్ సంస్థ ఉద్యోగి వెల్లడించారు. స్వతంత్ర రిటైలర్లు, బ్రాండ్ లైసెన్స్ తీసుకున్న కంపెనీలు వినూత్న ఉత్పత్తులతో యువ ఓటర్లను ఆకర్షించేలా అమ్మకాల వ్యూహాన్ని అమలు చేస్తున్నాయి. ఖరీదైన వస్త్రాలు, కీ చైన్లు, కార్లు, ఇళ్లలో పెట్టుకోగలిగిన జెండాలు, ల్యాంపులు, క్లాక్‌ల వంటివి వీటిలో ఉన్నాయి. బ్లాక్ వైట్ ఆరెంజ్ కంపెనీ 'హౌ టు బి యాన్ ఇన్‌ఫ్లుయెన్సర్', 'ఐ వాంట్ టు వోట్ ఫర్ ఇండియా' వంటి సందేశాలతో 'ఏ47' బ్రాండ్‌పై ఖరీదైన వస్త్రాలను విక్రయిస్తోంది. అమెరికాలో ఎన్నికల సామగ్రి మార్కెట్ చాలా పెద్దది. భారత్‌లోనూ ఇప్పుడిప్పుడే విస్తరిస్తోందని బ్లాక్‌వైట్ వ్యవస్థాపకుడు భవిక్ వోరా తెలిపారు. బీజేపీ ఇప్పటికే నమో యాప్‌పై టీ షర్టులు, మగ్‌లు, స్టేషనరీని విక్రయిస్తుండడం తెలిసిందే.


● శత్రుఘ్న సిన్హా

ఆసన్‌సోల్. పశ్చిమ బెంగాల్‌లో కీలక లోక్‌సభ స్థానం. గత ఉప ఎన్నికలో బీజేపీని ఓడించిన తృణమూల్ కాంగ్రెస్ ఈసారి పట్టు నిలుపుకోవాలని చూస్తోంది. ఆ పార్టీ దూకుడుకు అడ్డుకట్ట వేయడంపై బీజేపీ ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. 'షాట్‌గన్', 'బిహారీ బాబు'గా ప్రసిద్ధుడైన బాలీవుడ్ దిగ్గజం, సిట్టింగ్ ఎంపీ శత్రుఘ్న సిన్హా టీఎంసీ నుంచి మళ్లీ బరిలో ఉన్నారు. సీనియర్ నేత సురేంద్రజీత్‌సింగ్ అహ్లువాలియాను బీజేపీ బరిలో నిలిపింది. ఈ హాట్ సీట్‌లో నాలుగో విడతలో భాగంగా మే 13న పోలింగ్ జరగనుంది...

- సాక్షి, నేషనల్ డెస్క్

పేలేది మళ్లీ షాట్ గన్నే!

ఆసన్‌సోల్‌లో టీఎంసీ, బీజేపీ హోరాహోరీ

హై ప్రొఫైల్ లోక్‌సభ స్థానమైన ఆసన్‌సోల్‌లో హిందీ మాట్లాడేవారు ఎక్కువ. జార్ఖండ్ సరిహద్దు కావడమే అందుకు కారణం. ఇక్కడ పరిశ్రమలు అధికం. రాణిగంజ్, పాండవేశ్వర్, జమురియాల్లో బొగ్గు గనులున్నాయి. దాంతో బిహార్, యూపీ వలస కార్మికులు ఎక్కువ. తాగునీటి ఎద్దడి, అక్రమ మైనింగ్ ఇక్కడి ప్రధాన సమస్యలు. ఒకప్పుడు సీపీఎం కంచుకోట. 2014లో దానికి బీటలు వారాయి. బీజేపీ నుంచి బాబుల్ సుప్రియో బరాల్ గెలుపొందారు. 2019లోనూ ఆ పరంపరను కొనసాగించారు. 2021లో బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత సుప్రియో తృణమూల్‌లో చేరడంతో ఉప ఎన్నిక జరిగింది. టీఎంసీ నుంచి శత్రుఘ్న సిన్హా గెలుపొందారు.



అహ్లువాలియాపైనే బీజేపీ ఆశలు...


● అహ్లువాలియా

ఈసారి బీజేపీ తమ తొలి జాబితాలోనే భోజ్‌పురి గాయకుడు పవన్ సింగ్‌కు ఆసన్‌సోల్ టికెటిచ్చింది. తన పాటల్లో మహిళలను అగౌరవపరిచే వ్యక్తికి టికెటిచ్చారంటూ టీఎంసీ తదితర పక్షాలు విమర్శలు గుప్పించాయి. దాంతో పవన్ స్వచ్ఛందంగా తప్పుకున్నారు. అనంతరం 'సర్దార్జీ'గా పిలుచుకునే ఎస్.ఎస్. అహ్లువాలియాకు బీజేపీ టికెట్ దక్కింది. ఆయన రాజ్యసభ మాజీ సభ్యుడు. 2014లో డార్జిలింగ్, 2019లో బర్ధమాన్–దుర్గాపూర్ లోక్‌సభ స్థానాల నుంచి గెలుపొందారు. ఆయన కచ్చితంగా నెగ్గుతారని బీజేపీ అంటోంది. ఎంపీగా పార్లమెంటు ముఖమే చూడని వ్యక్తి ప్రజా సమస్యలను ఏం పట్టించుకుంటారన్న టీఎంసీ విమర్శలను అహ్లూవాలియా తిప్పికొడుతున్నారు. ''నేను సర్దార్‌ను. ఆసన్‌సోల్ బిడ్డను. ఇక్కడే పుట్టి పెరిగా. నా మూలాలిక్కడే ఉన్నాయి. నా ప్రజలకు సేవ చేయాలన్న ఆకాంక్షే నన్నిక్కడికి నడిపించింది'' అంటున్నారు.

భారీ మెజారిటీపై శత్రుఘ్న కన్ను

శత్రుఘ్న సిన్హా పూర్వాశ్రమంలో బీజేపీ నాయకుడే కావడం విశేషం! పట్నా సాహిబ్ లోక్‌సభ స్థానం నుంచి రెండుసార్లు బీజేపీ టికెట్‌పై గెలుపొందారు. 2019 లోక్‌సభ ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో చేరారు. 2022లో టీఎంసీకి మారారు. అపారమైన ఫ్యాన్ ఫాలోయింగ్ తన బలమంటున్నారాయన. ''ఎంపీగా రెండేళ్లలో చేసిన కృషే నా తరఫున మాట్లాడుతుంది. పైగా ఆసన్‌సోల్‌లో యూపీ, బిహార్ కార్మికుల సంఖ్య చాలా ఎక్కువ. ఈసారి మరింత భారీ మెజారిటీతో గెలుస్తా'' అని ధీమాగా చెబుతున్నారు. సీపీఎం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే జహనారా ఖాన్ బరిలో ఉన్నారు. లోక్‌సభకు పోటీ చేయడం ఆమెకిదే తొలిసారి. 55 ఏళ్ల జహనారాది దిగువ మధ్యతరగతి నేపథ్యం. రెండుసార్లు జమురియా నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ''ఆసన్‌సోల్ పదేళ్లుగా ప్రాభవాన్ని కోల్పోయింది. ఈ సుప్రియోలు, సిన్హాలు నియోజకవర్గ అభివృద్ధికి చేసిందేమీ లేదు. గ్రామీణ గిరిజనులు, మైనారిటీలు తాగునీటి కొరతతో అల్లాడుతున్నారు. పదేళ్లలో ప్రభుత్వ యాజమాన్యంలోని హిందుస్తాన్ కేబుల్స్ సహా ఎన్నో కర్మాగారాలు మూతపడ్డాయి'' అంటూ జోరుగా ప్రచారం చేస్తున్నారు.

ల్యాండ్ టైట్లింగ్ చట్టంతో
మీ భూమికి భద్రత

ఈ చట్టంపై చంద్రబాబు, ఎల్లో మీడియా బరితెగించి దుష్ప్రచారం

సీఎం జగన్ పాలన అద్భుతమంటూ ప్రజలు కితాబునిస్తుంటే.. ఏం చేయాలో తెలియక జుత్తు పీక్కుంటున్న చంద్రబాబు తన వక్ర బుద్ధిని మరోసారి బయటపెట్టాడు. ఈ సారి వ్యవసాయ రంగాన్ని ఎంచుకున్నాడు. రైతులకు ఎంతో మేలు చేసే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై దుష్ప్రచారాన్ని తెర పైకి తెచ్చాడు. దానికి 'పచ్చ' మీడియా గొంతు కలిపింది. ఈ యాక్ట్‌పై ప్రజల్లో అపోహలు కలిగించి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రజల్లో విషబీజాలు నాటుతున్నారు. ప్రజల భూములకు ప్రభుత్వమే భరోసా ఉండేలా రూపొందించిన ఈ 'ల్యాండ్ టైట్లింగ్' చట్టంపై చంద్రబాబు, ఎల్లో మీడియా విష ప్రచారం చూసి భూచట్టాల నిపుణులు, రెవెన్యూ సంస్కరణలపై అవగాహన ఉన్న నిపుణులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ చట్టంలోని అంశాలు కనీసం చదవకుండా, అవగాహన లేకుండా మాట్లాడుతున్న మాటలు, రాస్తున్న రోత రాతలు చూసి ముక్కున వేలేసుకుంటున్నారు.

రూ.2 వేల కోట్లకు పైగా ఖర్చును ప్రభుత్వమే భరిస్తూ.. ఈ చట్టాన్ని తీసుకొస్తుంది. మన భూముల్ని ఉచితంగా సర్వే చేసి.. సరిహద్దు రాళ్లు వేయించి.. భూహక్కు పత్రాలు అందించి.. రైతులకు ఒక్క రూపాయి ఖర్చుకాకుండా ఈ సంస్కరణలకు జగన్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అయితే ఓట్ల కోసం బరితెగించిన ఎల్లో మీడియా, చంద్రబాబు బృందం ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పగలదా? ఒక ప్రభుత్వం ఎవరి భూమినైనా లాక్కునేందుకు మన రాజ్యాంగం అంగీకరిస్తుందా? ఒక ముఖ్యమంత్రికి భూములు లాక్కునే హక్కు ఉంటుందా? ఈ ఐదేళ్లలో ఎవరి భూములనైనా ప్రభుత్వం లాక్కుందా?

ఈ నేపథ్యంలో ప్రస్తుతం భూముల విషయంలో అమలవుతున్న రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్‌వోఆర్)-1971 చట్టం ఏం చెబుతోంది? ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్-2023 ఏం చెబుతోంది? పాత చట్టాలుండగా కొత్త చట్టం ఎందుకు అవసరం? ఇప్పటివరకు అమల్లో ఉన్న రెవెన్యూ చట్టానికి, కొత్త రెవెన్యూ చట్టానికి వ్యత్యాసమేంటి? ఈ చట్టం వల్ల నిజంగా మేలు జరుగుతుందా? అనే విషయాలను ఒక్కసారి రాష్ట్ర ప్రజలు, రాజకీయ పక్షాలు తప్పని సరిగా తెలుసుకోవాలి.

అప్పుడు పన్ను రసీదులే రికార్డులు

వందల ఏళ్ల క్రితం వరకు భూములకు సంబంధించి ఏ రికార్డు లేకపోయినా ఇబ్బంది ఉండేది కాదు. రాజ్యాలు ఏర్పడ్డాక భూములకు రికార్డుల అవసరం ఏర్పడింది. భూమిపై పన్ను వసూలు కోసం రికార్డులు అవసరమయ్యాయి. మొదట్లో రైతులు కట్టే పన్నులకు రసీదులిచ్చేవారు. దీంతో పన్ను రికార్డులు అందుబాటులో ఉండేవి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్‌వోఆర్ చట్టం అమల్లోకి వచ్చేంతవరకు పన్ను రసీదు, పన్ను వసూలు రికార్డు, భూమి కొలిచినప్పుడు తయారు చేసిన సర్వే సెటిల్‌మెంట్ రికార్డు మాత్రమే ఉండేవి. ఈ రికార్డులు యజమానులకు హక్కుల కోసం తయారు చేసినవి కావు. పన్ను వసూళ్ల కోసమే వీటిని నిర్వహించేవారు. రైతులకు ఏం అవసరమొచ్చినా వీటినే సాక్ష్యంగా చూపెట్టేవారు. బ్యాంకు రుణాలు కావాలన్నా, విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల సబ్సిడీలు అవసరమైనా ఈ రికార్డుల్లోని కాగితాల కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసేవారు.

> మహిళలు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, ఈబీసీలు, మైనారిటీలు.. ఇలా ప్రతి వర్గం ఆర్థిక చేయూత కోసం జగన్ అందిస్తున్న పథకాల్ని కాపీ కొట్టి తానూ అమలు చేస్తానంటున్నాడు.

> ప్రభుత్వ సేవలు, ధ్రువపత్రాలు, పథకాలు ప్రజలకు సులువుగా చేరేందుకు ఏర్పాటు చేసిన గొప్ప వ్యవస్థ సచివాలయం.. ఈ వ్యవస్థపై మొదట్లో చంద్రబాబు ఎంతో దుష్ప్రచారం చేశాడు? ప్రజల్లో సచివాలయ వ్యవస్థపై అపూర్వ స్పందనను చూసి భయపడి తానొస్తే ఆ వ్యవస్థను కొనసాగిస్తానంటున్నాడు.

> మగవాళ్లు ఇంటి దగ్గర లేనప్పుడు వలంటీర్లు వెళ్లి తలుపు కొడుతున్నారని చంద్రబాబు అంటే.. వలంటీర్లు మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని పవన్ దుమ్మెత్తిపోశాడు. వలంటీర్ల సేవలు అమోఘమని ప్రజలు ప్రశంసిస్తుంటే బెంబేలెత్తి తానొస్తే ఆ వ్యవస్థను కొనసాగిస్తామంటూ బాబు ఆయన దత్తపుత్రుడు కొత్త రాగం అందుకున్నారు.

> ప్రజలందరి భూములు, ఆస్తులకు రక్షణ కల్పించే చట్టమే 'ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్'.. ఈ చట్టం అమల్లోకి వస్తే దాదాపు భూ వివాదాలు పరిష్కారమై ప్రజలు జగన్‌కు జై కొడతారు. అది జీర్ణించుకోలేని ఎల్లో గ్యాంగ్ పనిగట్టుకుని ఓట్ల కోసం దుష్ప్రచారం చేస్తోంది.

1971లో ఆర్‌వోఆర్ చట్టం రూపకల్పన

అయితే రైతుకు ఇబ్బంది లేకుండా ఏదో ఒక కాగితం ఇవ్వాలన్న ఆలోచనతో ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల రికార్డు, పట్టాదారు పాసు పుస్తకాల చట్టం-1971 రూపొందించారు. దీన్నే ఆర్‌వోఆర్ అంటారు. ఈ చట్టం ప్రకారం ఇప్పటివరకు పాసు పుస్తకాలిస్తున్నారు. పాసు పుస్తకాలిచ్చేందుకు ఆర్‌వోఆర్ చట్టముండగా కొత్తగా చట్టం ఎందుకనేది కొందరు లేవనెత్తుతున్న ప్రశ్న. పాత చట్టంలోని లోపాలు, ఇబ్బందులు సరిచేసి.. కొత్త చట్టం రూపొందిస్తున్నారని భూ చట్టాల నిపుణులు చెబుతున్నారు. ఈ కొత్త చట్టం రెవెన్యూ నిబంధనల్ని అధునాతన విధానాలతో సంస్కరించేదని, రైతుకు ఎలాంటి నష్టం కలిగించేది కాదని స్పష్టం చేస్తున్నారు.

హక్కుల నిరూపణకు ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేదు

ఆర్‌వోఆర్ చట్టాన్ని 1971లో రూపొందించినా 1989లో అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం ప్రతి గ్రామానికి భూమి హక్కుల రికార్డు ఉంటుంది. ప్రతి రైతుకు ఖాతా నంబరు ఇచ్చి ఎన్ని ఖాతాల్లో ఎంత భూమి ఆ గ్రామంలో ఉందనే రికార్డు రాశారు. దీన్ని 1బీ రికార్డు(భూమి హక్కుదారుల రికార్డు) అంటారు. ఇది తయారు చేసేటప్పుడు ఏ రైతూ రెవెన్యూ అధికారుల వద్దకు వెళ్లి తమ హక్కులు నిరూపించుకోలేదు. అంతకుముందు అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగానే కొత్త రికార్డు తయారు చేశారు. ఇప్పుడు ఈ రికార్డు స్థానంలోనే కొత్తగా 'టైటిల్' రిజిస్టర్ వస్తుంది. ఏ రైతు కూడా భూములపై తమ యాజమాన్య హక్కులు నిరూపించుకునేందుకు ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండానే కొత్త చట్టం రూపొందుతోంది.

అభ్యంతరాలుంటే దరఖాస్తుకు రెండేళ్ల సమయం

పాత చట్టం ప్రకారం తయారు చేసిన రికార్డుల్లో ఏవైనా అభ్యంతరాలుంటే దరఖాస్తు చేసుకునేందుకు ఏడాది సమయం ఇచ్చారు. అభ్యంతరాలను పరిశీలించి వాటిని పరిష్కరించిన తర్వాత 1బీ రిజిస్టర్ తయారు చేసి అందులో భూ యాజమాన్య వివరాలను పొందుపరిచారు. కొత్త చట్టం ప్రకారం ఇదే పద్ధతి అమలుచేస్తారు. టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి (టీఆర్‌వో) నేతృత్వంలో జరిగే ఈ ప్రక్రియలో భూములు సర్వే చేసి, వాటి పటాల ఆధారంగా గ్రామ స్థాయిలో రికార్డు తయారు చేస్తారు. ఈ రికార్డులపై అభ్యంతరాలుంటే రెండేళ్లలోపు రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని వాటిని పరిష్కరించిన తర్వాతే ఈ రిజిస్టర్ తయారుచేస్తారు. సర్వే చేసి, అభ్యంతరాలను పరిష్కరించిన తర్వాత రూపొందించే ఈ టైటిల్ రిజిస్టర్ మరింత పకడ్బందీగా ఉంటుంది. రికార్డు తయారు చేసేటప్పుడు వెళ్లి హక్కులు నిరూపించుకోవాల్సిన అవసరం లేదు.

రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ఒకేసారి

భూమి రికార్డుల్లో ఎప్పటికప్పుడు మార్పులు జరుగుతూనే ఉంటాయి. క్రయ విక్రయాలు, వారసత్వ హక్కులు, గిఫ్ట్ రిజిస్ట్రేషన్లు, నాలా మార్పులు... ఇలా అనేక సందర్భాల్లో భూ రికార్డులు మార్చాల్సి ఉంటుంది. అలా భూమిపై లావాదేవీల సమయంలో రిజిస్ట్రేషన్ అధికారులు డీడ్ రిజిస్ట్రేషన్ మాత్రమే చేస్తారు. ఆ రిజిస్ట్రేషన్‌ను రెవెన్యూ రికార్డుల్లో మార్చుకునేందుకు పాతచట్టం ప్రకారం 45 రోజుల్లో సంబంధిత తహసీల్దార్‌కు సమాచారం ఇవ్వాలి. అప్పుడు విచారణ చేసి హక్కులు మారిన మాట వాస్తవమని భావిస్తే 1బీ రికార్డులో కొత్తగా భూమి ఎవరి పేరుమీద వచ్చిందో వారి పేరును రికార్డు చేస్తారు. అలా చేయకపోతే రిజిస్ట్రేషన్ జరిగినా రికార్డు మారదు. పాసు పుస్తకం రాదు. కొత్త చట్టం ప్రకారం భూమిపై హక్కులను సింగిల్ విండో మెకానిజం ద్వారా టీఆర్‌వోనే మార్చేస్తాడు. మళ్లీ తహసీల్దార్ల వద్దకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాల్సిన పని ఉండదు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ అక్కడే అవుతుంది. రైతుల పని మరింత సులువవుతుంది.

పాత చట్టంతో మన భూమిని సవాలు చేసే ప్రమాదం

పాత చట్టం ప్రకారం రెవెన్యూ రికార్డుల్లో పేరుండి, పాస్ పుస్తకం ఉన్నా సదరు భూమిపై ఎవరైనా ఎప్పుడైనా సవాలు చేసే వెసులుబాటు ఉంది. దశాబ్దాల నుంచి ఓ రైతు స్వాధీనంలో ఉన్న భూమిపై 20-30 ఏళ్ల తర్వాత కూడా సవాలుకు వెళ్లి ఆ భూమి తనదని ఎవరైనా క్లెయిమ్ చేసుకోవచ్చు. రికార్డులు సృష్టించి, ఫోర్జరీ చేసి, రెవెన్యూ అధికారులతో కుమ్మక్కయి ఇలాంటి చర్యలకు పాల్పడే వెసులుబాటును పాత చట్టం కల్పిస్తుంది.

కొత్త చట్టంలో రికార్డులు తారుమారు చేయలేరు

కొత్త చట్టం ప్రకారం ఇలాంటి అవకాశం ఉండదు. రైతులు నిర్భయంగా ఉండొచ్చు. ఒక్కసారి టైటిల్ వచ్చిన తర్వాత ఎన్ని సంవత్సరాలు గడిచినా ఆ భూమిని సవాలు చేసే అవకాశం ఉండదు. రెండేళ్ల గడువు ముగిసిన తర్వాత అసలు రికార్డులను మార్చే అధికారం ఏ రెవెన్యూ అధికారికీ ఉండదు. అంటే... అనవసరమైన లిటిగేషన్లను ఈ చట్టం నిరోధిస్తుంది. రెవెన్యూ అధికారుల ఇష్టారాజ్యాన్ని, రియల్ ఎస్టేట్ మాఫియాను కట్టడి చేస్తుంది. తప్పులకు అవకాశం ఉండదు.

గతంలో లాగే కోర్టుకు వెళ్లొచ్చు

భూముల విషయంలో రికార్డుల మార్పు కోసం పాత చట్టం ప్రకారం ఆర్డీవో దగ్గర అప్పీలు చేసుకోవచ్చు లేదంటే జాయింట్ కలెక్టరు దగ్గర రివిజన్ పిటిషన్ చేసుకోవచ్చు. ఆపైన హైకోర్టుకు వెళ్లవచ్చు. కొత్త చట్టం ప్రకారం కూడా టీఆర్‌వో చేసిన మ్యుటేషన్‌పై జిల్లా అథారిటీకి అప్పీలు చేసుకోవచ్చు. ఆపైన హైకోర్టుకు వెళ్లవచ్చు. కొత్త చట్టం అమల్లోకి వస్తే కోర్టుకు వెళ్లే అవకాశమే లేదన్న ప్రచారంలో వాస్తవం లేదు.

టైటిల్ సర్టిఫికెట్‌కు ప్రభుత్వమే గ్యారంటీ

కొత్త చట్టం అమల్లోకి వస్తే పాసు పుస్తకాలను ప్రభుత్వం తీసేసుకుని జిరాక్స్ కాపీలను మాత్రమే రైతులకు ఇస్తుందనేది తప్పుడు ప్రచారమని భూ చట్టాల నిపుణులు చెబుతున్నారు. ఆర్‌వోఆర్ చట్టం ప్రకారం పట్టాదారు పాసు పుస్తకం, కొత్త చట్టం ప్రకారం టైటిల్ సర్టిఫికెట్ (ఒరిజినల్) రైతులకే ఇస్తారు. రికార్డు అప్పుడూ ఇప్పుడూ ప్రభుత్వం దగ్గరే ఉంటుంది. కొత్త చట్టంలో మౌలికమైన తేడా ఏంటంటే... పాత చట్టం ఇచ్చే పాసు పుస్తకానికి గ్యారంటీ లేదు. ఇప్పుడిచ్చే టైటిల్ సర్టిఫికెట్‌కు మాత్రం ప్రభుత్వమే గ్యారంటీ ఇస్తుంది.

1971లోనే 'ల్యాండ్ టైట్లింగ్'పై చర్చ

ఆర్‌వోఆర్ చట్టం తెచ్చేటప్పుడే టైటిల్ గ్యారంటీపై చర్చ జరిగింది. కానీ, భూముల సర్వే జరగలేదు. రికార్డులు సరిగా లేవు.. దేశం సిద్ధంగా లేదన్న రకరకాల కారణాలతో అప్పటి ప్రభుత్వాలు వాయిదా వేశాయి. ఆర్‌వోఆర్ కంటే టైటిల్ గ్యారంటీనే మేలని అప్పుడే అనుకున్నారు. అమలులో ఇబ్బందులు, రాజకీయ చిత్తశుద్ధి లేకపోవడం, నాటి దేశ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వాయిదా వేశారు. అప్పుడు కూడా టైటిల్ గ్యారంటీ మంచిదేననే అభిప్రాయం ఉంది. ఇప్పుడు మాత్రం చిత్తశుద్ధి, ధైర్యంతో కేంద్రం ఆదేశాల మేరకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమల్లోకి తెస్తోంది.

కొత్త చట్టంతో సులువుగా వివాదాల పరిష్కారం

పాతచట్టం ప్రకారం ఇచ్చే పాస్ పుస్తకం పూర్తి స్థాయి హక్కు కాదు. అది ప్రిజంప్టివ్ మాత్రమే. ఆ హక్కులను ఎవరూ సవాలు చేయనంత వరకే అది రికార్డుగా మనుగడలో ఉంటుంది. ఎవరైనా సవాలు చేస్తే మళ్లీ అన్ని రికార్డులను పరిశీలించి యాజమాన్య హక్కులను నిర్ధారిస్తారు. 1బీలో పేరున్నంత మాత్రాన సరిపోదు. వివాదం వస్తే అడంగల్, రీ సర్వే రిజిస్టర్ (ఆర్ఎస్ఆర్), రికార్డ్ ఆఫ్ హోల్డింగ్స్ (ఆర్‌వోహెచ్)... ఇలా మిగిలిన అన్ని రికార్డులు సరిచూడాల్సిందే. భూమి కొనాలన్నా, అమ్మాలన్నా, వివాదాలు వచ్చినా, బ్యాంకు రుణాలు తీసుకోవాలన్నా అన్ని రికార్డులను పరిశీలించాలి. టైట్లింగ్ చట్టం అమల్లోకి వస్తే టైటిల్ రిజిస్టర్ ఒక్కటి చూస్తే చాలు. కొత్త చట్టంతో సులువుగా వివాదాన్ని పరిష్కరించవచ్చు.

ఎన్నిసార్లయినా మార్చుకోవచ్చు


ఈ చట్టం రాజ్యాంగ వ్యతిరేకమని, భూములు లాక్కుంటారని ప్రచారం చేస్తున్న ఎల్లోగ్యాంగ్‌కు అర్థం కావాల్సిన విషయం ఏంటంటే... భారతదేశంలో ఏ చట్టాన్ని ఎన్నిసార్లయినా మార్చుకోవచ్చు. రాజ్యాంగాన్నే అనేకసార్లు సవరించుకున్న దేశం మనది. అంతెందుకు ఇప్పుడు అమల్లో ఉన్న ఆర్‌వోఆర్ చట్టాన్ని 25 సార్లకు పైగా మార్చుకున్నాం. కొత్త చట్టం అమల్లో ఇబ్బందులు, అవసరాలను బట్టి ఎన్నిసార్లయినా, ఎవరు అధికారంలో ఉన్నా మార్చుకోవచ్చు.

- (మేకల కళ్యాణ్ చక్రవర్తి, సాక్షి ప్రత్యేక ప్రతినిధి, హైదరాబాద్)

మీకు తెలుసా?

2014 ఎన్నికల్లో చంద్రబాబు వైద్య ఆరోగ్యం పేరిట 14 హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ నెరవేర్చలేదు. జిల్లాకు ఓ నిమ్స్ ఆస్పత్రి అని చెప్పి వాటినీ గాలికొదిలేశారు. ప్రయివేటు ఆస్పత్రిలో ఉచిత పరీక్షలని తన హయాంలో అటకెక్కించారు.

అదే 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విలేజ్ క్లినిక్స్, ఫ్యామిలీ డాక్టర్ పేరుతో చేపట్టిన సంస్కరణలు గ్రామీణులకు ఉచిత వైద్యం చేరువ చేశారు. జిల్లాకో వైద్య కళాశాల మంజూరు చేసి అమలు చేసి చూపారు. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో తరగతులు కూడా మొదలయ్యాయి. మిగిలిన చోట్ల నిర్మాణాలు జరుగుతున్నాయి.



కాళింగుల కోట ఆమదాలవలస

శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస నియోజకవర్గంలో ఏ పార్టీ నుంచైనా ఇప్పటి వరకూ కాళింగ సామాజిక వర్గానికి చెందినవారే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎక్కువగా బొడ్డేపల్లి, తమ్మినేని కుటుంబ సభ్యులే ఇక్కడ ఎన్నికవుతూ వస్తున్నారు. తాజాగా జరుగుతున్న ఎన్నికల్లో కూడా ప్రధాన పక్షాలైన వైఎస్సార్‌సీపీ, టీడీపీ తరఫున తమ్మినేని సీతారాం, కూన రవి కుమార్ పోటీపడుతున్నారు. వీరిద్దరు కూడా అదే సామాజిక వర్గానికి చెందిన వారు కావడం గమనార్హం.

ఒకే మండలం రెండు నియోజకవర్గాలు

విజయనగరం జిల్లా జామి మండలం రెండు నియోజకవర్గాల పరిధిలో ఉంది. అక్కడ 13 పంచాయతీలు శృంగవరపుకోట నియోజకవర్గం పరిధిలోనూ, మిగిలిన పంచాయతీలు గజపతినగరం నియోజకవర్గంలోనూ ఉన్నాయి. దీనివల్ల అక్కడి ప్రజలు వేర్వేరు నియోజకవర్గాల్లో పోటీచేస్తున్న అభ్యర్థులకు ఓటేయాల్సి ఉంది. ఆ మండలం అభివృద్ధికి ఇద్దరు ఎమ్మెల్యేలు బాధ్యత వహించాల్సి ఉంది.

తొలి శాసనసభ పదవీకాలం ఏడేళ్లు

ఇప్పుడు ఎమ్మెల్యే పదవీకాలం ఐదేళ్లు. కానీ మొట్టమొదట శాసనసభ స్థానం మాత్రం ఏడేళ్లు. భాషా ప్రాతిపదికన ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం 1953 అక్టోబర్ 1న ఏర్పడింది. ఆంధ్ర రాష్ట్ర శాసనసభకు 1955 ఫిబ్రవరి 11న తొలిసారి ఎన్నికలు జరిగాయి. శాసనసభ లోని 167 స్థానాలకు 581 మంది అభ్యర్థులు పోటీ చేశారు. ఇందులో 29 ద్విసభ్య నియోజకవర్గాలు కాగా, 138 ఏకసభ్య నియోజకవర్గాలు. తొలి శాసనసభ (1955-62) సభ్యులకు ఏడేళ్ల పదవీ కాలం ఇచ్చారు. తొలి శాసనసభ ఏర్పడిన మరుసటి సంవత్సరమే (దాదాపు 20 నెలల తరువాత) 1957లో ఆంధ్ర రాష్ట్రంలో విలీనమైన తెలంగాణ ఒక్క ప్రాంతంలోనే ఎన్నికలు నిర్వహించి ఆ తర్వాత 1962లో రాష్ట్రం మొత్తానికి సాధారణ ఎన్నికలు జరిపారు.

తల్లి, తండ్రి, ఓ కొడుకు... మూడు పార్టీలు

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో మాజీ ఎమ్మెల్యే ఈలి ఆంజనేయులు కుటుంబానికి ఓ ప్రత్యేకత ఉంది. ఆంజనేయులు, ఆయన భార్య వరలక్ష్మి, వారి కుమారుడు ఈలి మధుసూదనరావు(నాని) ముగ్గురూ మూడు పార్టీల తరఫున ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. తాడేపల్లిగూడెం నుంచి ఈలి ఆంజనేయులు 1972లో స్వతంత్ర అభ్యర్థిగా, 1983లో టీడీపీ తరఫున గెలిచారు. ఆయన మృతి చెందడంతో జరిగిన ఉపఎన్నికల్లో ఆయన భార్య వరలక్ష్మి టీడీపీ తరఫున గెలిచారు. 1987లో జరిగిన ఉపఎన్నికల్లో ఈలి వరలక్ష్మి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా గెలుపొందారు. ఇలా ఆ ముగ్గురు తల్లిదండ్రులు, కొడుకు ముగ్గురు కూడా తాడేపల్లిగూడెం నుంచి మూడు పార్టీల తరఫున అసెంబ్లీలో అడుగుపెట్టారు.

పేదల అక్షరంపై కక్ష

తెలుగు కోసం కాదు విద్యా వెలుగు అడ్డుకోవాలనే..



ఏపీలో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కి దీటుగా జగన్ అభివృద్ధి చేస్తున్నారు. డిజిటల్ విద్యా బోధన కూడా అందుబాటులోకి తెచ్చారు. అదే క్రమంలో నిరుపేద విద్యార్థులు కెరీర్‌లో ఉన్నత స్థాయికి వెళ్లేందుకు వీలుగా ఇంగ్లిష్ మీడియం కూడా తీసుకువచ్చారు. వాటి ఫలితాలు కూడా ఇప్పుడిప్పుడే కనిపిస్తున్నాయి. ఇది ఇంకా పెరిగి దేశం మొత్తం అనుసరిస్తే విద్యా వ్యాపారానికి నూకలు చెల్లుతాయనే కేంద్రంలోని పెద్దల భయం. అయినా ప్రస్తుతం ఐఏఎస్, ఐపీఎస్ ఇతర ప్రభుత్వ ఉన్నతోద్యోగులు ఏ భాషలో చదివారు? తెలుగు మీడియంలో చదువుకున్నవారిలో అత్యధికులు నిరుద్యోగులుగా, లేదా చిరుద్యోగులుగా ఎందుకు మిగిలారు? అమిత్ షా పిల్లలు ఎక్కడ చదివారు? మన రాష్ట్రంలో తెలుగు భాషకు కంకణం కట్టుకున్నామని చెబుతున్న భాజాపా నేత వెంకయ్యనాయుడు, ఈనాడు రామోజీరావు, ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ, చంద్రబాబు... వాళ్ల పిల్లలు, మనవళ్లను ఏ మీడియంలో చదివించారు? అదే చదువు బడుగు బలహీన వర్గాల వారికి వద్దని ఎలా చెబుతారు? అయినా ఇక్కడ తెలుగు భాషనేమీ తీసేయడం లేదు కదా. ఇంగ్లిష్ మీడియం అదనంగా తెచ్చారు. అందరూ విద్యావంతులైతే హెచ్చుతగ్గులుండవన్నది అంబేడ్కర్ మాట. అందుకు తగ్గట్టుగా ఏపీలో అడుగులు పడుతున్నాయి. ఇది చూసి తమ ఆధిపత్యం ఎక్కడపోతుందోనని కొందరు భయపడుతూ ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నారు.

– జస్టిస్ ఈశ్వరయ్య

అమిత్ షా ఇంట పిల్లలు ఏ మీడియం చదువుతున్నారు



అమిత్‌షా పిల్లలు ఏ మీడియంలో చదువుతున్నారో చెప్పాలి. డబ్బున్నవారంతా తమ పిల్లలను ఇంగ్లిష్ మీడియంలో చదివిస్తున్నారు. కూటమిలో ఉన్న నాయకుల మాట విని తెలుగు భాష గురించి అమిత్‌షా మాట్లాడటం బాధగా ఉంది. చంద్రబాబు కొడుకు ఎక్కడ చదివాడు? ఏం మీడియంలో చదివాడు? పేద ప్రజల పిల్లలు ఇంగ్లిష్ మీడియంలో చదివితే తప్పేంటి? విద్యా వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకువచ్చిన నాయకుడు సీఎం జగన్. ఓటుకి ఇంగ్లిష్ మీడియానికి ముడిపెట్టడం సరికాదు. ఇంగ్లిష్ మీడియం తీసుకు రాను అని చెప్పే దమ్ము చంద్రబాబుకు ఉందా?

– యార్లగడ్డ వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ ఎన్ఆర్ఐ కో-ఆర్డినేటర్

అమిత్ షా,చంద్రబాబు పిల్లలు మాతృభాషలోనే చదివారా?



మాతృభాషకు మద్దతు సాకుతో జరుగుతున్న ప్రచారం వెనుక పేదల చదువులను దెబ్బతీసే కుట్ర దాగి ఉంది. మాతృభాషను చంపేస్తున్నారంటూ విమర్శలు చేస్తున్న అమిత్ షా, చంద్రబాబు, రామోజీరావు వంటి పెద్దల వారసులు, మనుమలు మాతృభాషలోనే చదివారా? మాతృభాషపై ఎంతో ప్రేమ ఉన్నట్టు నటిస్తున్న వారి పిల్లలు మాత్రం ఇంగ్లిష్‌లో చదివి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలా? ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన పేదోళ్లు మాత్రం మాతృభాషను బతికించాలనే నిబంధనతో ప్యూన్లు, క్లర్కులు, గుమాస్తాలు, కూలీలుగా మిగిలిపోవాలా? ఇదెక్కడి ఆటవిక న్యాయం. పేద పిల్లలు ఇంగ్లిష్ చదువులు చదవకూడదా? పెత్తందార్లకు మాత్రమే ఇంగ్లిష్ చదువులు రాసిపెట్టారా? ఏ బిడ్డ అయినా పుట్టినప్పటి నుంచి మాతృభాషలోనే అక్షరాభ్యాసం చేస్తారు కదా. అలాంటి మాతృభాషను ఎవరో చంపేస్తే చచ్చిపోతుందా? చంద్రబాబు చెబితే మాత్రం అమిత్ షాకు అవగాహన లేకుండా మాట్లాడితే ఎలా? ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన పేద బిడ్డలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో సీఎం జగన్ ఇంగ్లిష్‌కు అధిక ప్రాధాన్యమిస్తుంటే తట్టుకోలేకపోతున్నారు. ఆయన కృషివల్లే ఈ రోజు మన పేద బిడ్డలు అమెరికాలోని శ్వేతసౌధం, ఐక్యరాజ్యసమితి, వరల్డ్ బ్యాంకు, ఐఎంఎఫ్, కొలంబియా యూనివర్సిటీ వంటి అంతర్జాతీయ వేదికలపై ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడి సత్తా చూపారు. ఇక్కడి తల్లిదండ్రులు కూడా ఇంగ్లిష్ మీడియంనే కోరుకుంటున్నారు. ఎన్నికల వేళ దీనిపై రాజకీయం తగదు.

–ఆర్.కృష్ణయ్య, రాజ్యసభ సభ్యుడు



ఇంగ్లిష్ మీడియం పెత్తందారులకే పరిమితమా? పేదలకు ఇంగ్లిష్ వస్తే ఎదుగుతారని భయమా..

బాబొస్తే ఇంగ్లిష్ మీడియం తీసేయడం తథ్యం



భవిష్యత్తులో చంద్రబాబు తీసుకోబోయే చర్యలకు ఈ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయి. మోదీ, అమిత్ షాల మాటను బాబు తూచా తప్పరు కాబట్టి.. టీడీపీ అధికారంలోకి వస్తే ఇంగ్లిష్ మీడియం తీసేయడం తథ్యం. ఇప్పుడు ముఖ్యమంత్రి జగన్ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ప్రాంతాల్లో చదువుకునే పిల్లలకు మంచి స్కూళ్లు, మౌలిక సదుపాయాలు, భోజన వసతి, బైలింగ్వల్ బుక్స్ అందుబాటులోకి తెచ్చారు. దీని వల్ల రానున్న రోజుల్లో పెట్టుబడి దారుల పిల్లలకు పోటీపడే స్థాయిలో పేద వర్గాల పిల్లలు ఎదుగుతారు. ప్రాంతీయ భాషలోనే చదువు అంటున్న అమిత్ షా కొడుకు జయ్ షా పూర్తిగా ఇంగ్లిష్ మీడియంలో చదువుకుని చిన్న వయసులోనే నేషనల్ క్రికెట్ బోర్డ్ చైర్మన్ అయ్యాడు. మరి తన కొడుకుని అమిత్ షా గుజరాతీలో ఎందుకు చదివించలేదు? అంబానీకి ధీరూబాయ్ అంబానీ పేరుతో ముంబయిలో పెద్ద ఇంటర్నేషనల్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ ఉంది. అక్కడ గుజరాతీ, మరాఠీ సబ్జెక్టే లేదు. మరి వాటిని మరాఠీ లోకో, గుజరాతీ భాషలోకో అమిత్ షా ఎందుకు మార్పించలేదు? గుజరాత్‌లోనే అదానీ స్కూల్ ఉంది అది కూడా పూర్తిగా ఇంగ్లిష్ మీడియం స్కూల్. బిర్లా కూడా ఇంగ్లిష్ మీడియం స్కూళ్లు నడుపుతున్నారు. మరి వీటన్నింటినీ కేంద్రంలోని పెద్దలు ఎందుకు సపోర్ట్ చేస్తున్నారు? వాళ్లంతా ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా చందాలు ఇస్తున్నారనా? గ్రామీణులు, వ్యవసాయదారుల పిల్లలు అంబానీ అదానీ పిల్లలతో సమానమైపోతారేమోననే భయంతోనే ఇంగ్లిష్ వద్దంటున్నారా? ఏ మీడియంలో చదివితే పిల్లలు బాగా రాణించగలరో అదే మీడియంలో చదివించాలి కదా. తాజాగా వచ్చిన పదోతరగతి ఫలితాల్లో కూడా ఇంగ్లిష్ మీడియంలో చదువుకున్నవారు 91శాతం పాసైతే తెలుగు మీడియంలో చదువుకున్నవారు 81 శాతమే పాసయ్యారు. అంటే దీనర్థం ఏమిటి? ఇంగ్లిష్‌లో పిల్లలు మరింత సులభంగా చదువుకోగలుగుతున్నారనే కదా. ఇంగ్లిష్ మీడియంలో చదివినంత మాత్రాన తెలుగు రాకుండా ఎలా పోతుంది? పల్లెల్లో వ్యవసాయ కూలీలు, చెప్పులు కుట్టేవారు, కుండలు చేసుకునేవారికి ఇంగ్లిష్ చదువులు వస్తే తమ పిల్లలతో పోటీ పడతారని వీరి భయం. కూటమి అధికారంలోకి వస్తే విద్యావ్యవస్థను కుక్కలు చింపిన విస్తరి చేద్దామని చూస్తున్నారు. జగన్ ప్రభుత్వం, ఆయన చేపట్టిన విద్యా సంస్కరణలు ఇలాగే కొనసాగితే మరో పదేళ్లలో నిరుపేదలు ఆదివాసీలు, దళితులు దేశం గుర్తించే విజయాలు సాధిస్తారు.

-కంచ ఐలయ్య, విద్యావేత్త



ఎన్డీఏ ప్రభుత్వంలోనే తెలుగు భాష నిర్వీర్యం



రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వ హయాంలోనే తెలుగు భాషను భ్రష్టు పట్టించారు. అయినా ధర్మవరం సభలో అమిత్‌షా తెలుగును పరిరక్షిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఆయన సోమవారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ 'క్షేత్రస్థాయిలో వాస్తవాలు తెలుసుకోకుండా చంద్రబాబు రాసిచ్చిన అబద్ధాలను అమిత్‌షా వల్లెవేయడం సిగ్గుచేటు. చంద్రబాబు 2014లో ముఖ్యమంత్రి అయిన తర్వాత తెలుగు అధికార భాషా సంఘాన్ని ఏర్పాటు చేయకుండా, తెలుగు భాష ప్రోత్సాహానికి ఎలాంటి చర్యలు చేపట్టకుండా భాషా స్ఫూర్తిని నిర్వీర్యం చేశారు. ఐదేళ్లపాటు అధికారంలో ఉండి కనీసం భాషా సంఘాన్ని పెట్టలేని చంద్రబాబు తెలుగు భాషను పరిరక్షిస్తామని చెప్పడం హాస్యాస్పదం. సీఎం వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే అధికార భాషా సంఘాన్ని పూర్తిస్థాయిలో నియమించి తెలుగు వికాసానికి బాటలువేశారు. ఎన్నడూ లేనివిధంగా గిడుగు రామ్మూర్తి జయంతి ఉత్సవాలను వారంరోజులపాటు ఘనంగా నిర్వహిస్తున్నాం. వేమన శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఇంగ్లిష్ మీడియం విద్యార్థులతో వేమన పద్యాలను చదివించి ఉభయ భాషా ప్రావీణ్యాన్ని ప్రోత్సహించారు. అల్లూరి సీతారామరాజు శత జయంతి, జాషువా వంటి మహోన్నత కవుల జయంతులను అధికారికంగా నిర్వహిస్తూ తెలుగు ఖ్యాతిని వెలుగెత్తి చాటారు. అందువల్లే ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించే స్థాయికి తెలుగు విద్యార్థులు ఎదిగారు. తెలుగుభాషా పరిరక్షణ కంటే ముందుగా లోకేశ్‌కు మంచి తెలుగు నేర్పించాలి..' అని విజయబాబు అన్నారు.

-విజయబాబు, ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షుడు



పేదలు బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి

ఏ రాష్ట్రం బాగుపడాలన్నా.. పేదలు ఆర్థికంగా ఎదగాలి. పేదరికం తగ్గిందంటే రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తున్నట్లే. అది గుర్తించకుండా రాష్ట్రంలో అభివృద్ధి లేదని అబద్ధపు ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాలకు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్తారు. చంద్రబాబు చెప్పే అబద్ధాలను దేవుడు తప్పకుండా తిప్పికొడతాడు. తను ఇచ్చే బూటకపు హామీలను నమ్మి 2014లో ప్రజలు ఎంతగా మోసపోయారో ఇంకా అందరికీ గుర్తుంది. జగన్ ఒక్కడినీ ఎదుర్కొనే సత్తాలేక పొత్తులు కట్టారు. అయినా గెలుస్తామనే నమ్మకం లేకే, సాధ్యంకాని హామీలను గుప్పిస్తున్నారు.

- పేరిచర్ల రూన్సీ రవి లక్ష్మి, వినాయకనగర్, గాజువాక, విశాఖ జిల్లా

మీరూ స్పందించండి

పబ్లిక్ వాయిస్

ఎన్నికల గురించి మీరేం అనుకుంటున్నారు.. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య తేడా ఏమిటి? పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెరగాలంటే మీ సూచనలేంటి? అభివృద్ధికి మీరిచ్చే నిర్వచనం ఏమిటి? ప్రజలకు, రాజకీయ పార్టీలకు మీరేమైనా చెప్పాలనుకుంటున్నారా? ఇలా ఎన్నికలకు సంబంధించి ఏ అంశంపై అయినా సరే మీ అభిప్రాయాలను 73867 92224 నంబర్‌కు మీ ఫొటో సహా వాట్సాప్ ద్వారా పంపిస్తే ప్రచురిస్తాం.



పసుపుపతి పీడ వదిలించాలి

పసుపుపతి పీడ రాష్ట్రానికి శాశ్వతంగా వదలాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించాలి. తప్పుడు హామీలతో గద్దెనెక్కాలనుకునే వారికి విశ్వసనీయత అంటే ఎలా ఉంటుందో ప్రజలు ఈ ఎన్నికల ద్వారా నిరూపిస్తారు. రైతులు ధైర్యంగా సాగు చేస్తున్నారంటే అది సీఎం జగన్ వల్లే. రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు చాలా గొప్ప విషయం. రైతులకు విత్తనాల నుంచి పంట విక్రయాల వరకు అడుగడుగునా అన్ని విధాలా సాయపడుతోంది. రైతు భరోసా, రాయితీ విత్తనాలు, ఎరువులు అందిస్తూ సీఎం జగన్ రైతు బాంధవుడయ్యారు.

- పీవీ రామిరెడ్డి, లెక్చరర్, కోవెలకుంట్ల, నంద్యాల జిల్లా

తూర్పు గడ్డపై ఫ్యాన్ హోరు

ఉత్సాహంతో ఉరకలు వేస్తున్న శ్రేణులు • గెలుపు దిశగా అడుగులు • ఈసారి క్లీన్ స్వీప్ ఖాయం. జావగారిపోయిన టీడీపీ, జనసేన

సాక్షి ప్రతినిధి, కాకినాడ:

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఫ్యాన్ జోరుగా తిరుగుతోంది. గడచిన ఐదేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో తూర్పు గడ్డపై వైఎస్సార్‌సీపీ ప్రభంజనం సృష్టించనుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఈ జిల్లాలో బలంగా ఉందనుకున్న జనసేనపై నమ్మకం సడలి ఆ పార్టీ నేతలు జారుకోవడం, టీడీపీ ఆదరణ కోల్పోవడం తదితర పరిణామాలతో వైఎస్సార్‌సీపీ దూసుకుపోతోంది. పోలింగ్ సమయం దగ్గర పడుతున్నకొద్దీ పార్టీ గెలుపు దిశగా పరుగులు తీస్తోంది. గత ఎన్నికల్లో ఉమ్మడి తూర్పులో 19 అసెంబ్లీ స్థానాల్లో 15 వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకుంది. ఇప్పుడు అన్ని స్థానాల్లోనూ క్లీన్‌స్వీప్ చేయడం ఖాయమంటున్నారు రాజకీయ విశ్లేషకులు.



తూర్పుగోదావరి జిల్లా బొమ్మూరులో ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం జగన్ (ఫైల్)

కన్నబాబు కన్నుల్లో ఆనందమే

రెండుసార్లు ఎమ్మెల్యేగా, వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించి అభివృద్ధితో తనదైన ముద్ర వేసుకున్న కాకినాడ రూరల్ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కురసాల కన్నబాబు గెలుపు నల్లేరుపై నడకే. వివాదరహితుడు, అందరితో కలిసిపోయేతత్వం ఈయనకు సానుకూల అంశాలు. ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసినప్పుడు 40 వేల ఓట్లు పైచిలుకు సాధించిన రికార్డు ఉంది. జనసేన నుంచి పంతం వెంకటేశ్వరరావుపై పలు స్టేషన్లలో 19 కేసులున్నాయి. దీంతో ఆయనకు అన్ని వర్గాల నుంచి సహాయ నిరాకరణ ఎదురవుతోంది.

కాకినాడ మరోసారి కేక

కాకినాడ సిటీ నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి హ్యాట్రిక్ విజయం దిశగా పయనిస్తున్నారు. విద్యార్థి దశ నుంచి కాకినాడలో దాదాపు అన్ని వర్గాల సాన్నిహిత్యంతో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. స్మార్ట్ సిటీ నిధులతో సుందర నగరంగా తీర్చిదిద్దడం, ఎన్నికల మేనేజ్‌మెంట్‌లో నైపుణ్యం, ముక్కుసూటితనం ద్వారంపూడికి మూడోసారి గెలుపునకు సానుకూల పవనాలు వీస్తున్నాయి. ద్వారంపూడికి ప్రత్యర్థి టీడీపీ అభ్యర్థి వనమాడి కొండబాబు సొంత సామాజిక వర్గం నుంచి వ్యతిరేకత, టీడీపీలో గ్రూపుల గోలతో ఎదురీదుతున్నారు.

పిఠాపురంలో పవన్‌కు భంగపాటే...

అపజయం ఎరుగని రాజకీయ నాయకురాలిగా పేరున్న సిట్టింగ్ కాకినాడ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్ పిఠాపురం బరిలో నిలిచారు. 2009లో తొలిసారి ఇదే నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన గీత ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజకీయాల్లో అపారమైన అనుభవం ఉన్న ఏకైక మహిళా నాయకురాలిగా పేరుంది. నియోజకవర్గంలో ఎవరినైనా పేరు పెట్టి పిలవగలిగేటంతటి పరిచయాలున్న గీతతో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పోటీపడుతున్నారు. తనకున్న పరిచయాలు, కలుపుగోలుతనం, జడ్పీ చైర్‌పర్సన్, ఎంపీ, రాజ్యసభ సభ్యురాలు, ఎమ్మెల్యేగా విశేషమైన అనుభవంతో పిఠాపురంలో పవన్‌కు చుక్కలు చూపిస్తూ గెలుపు దిశగా అడుగులేస్తున్నారు. పవన్ కల్యాణ్ ఎన్నికలప్పుడు కనిపించి తరువాత ముఖం చాటేస్తారనే భయం ఉంది.

జగ్గిరెడ్డిని ఆపతరమా..?

కొత్తపేటలో పాత ప్రత్యర్థుల మధ్యనే మరోసారి పోరు సాగుతోంది. వైఎస్సార్‌సీపీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, ప్రత్యర్థిగా టీడీపీ నుంచి బండారు సత్యానందరావు బరిలోకి దిగారు. 2004 నుంచి వరుసగా అన్ని ఎన్నికల్లోను వీరిద్దరే ప్రత్యర్థులు. 2009లో తప్ప మిగిలిన అన్నిసార్లూ చిర్లదే గెలుపు. జగ్గిరెడ్డి వరుసగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించేందుకు సానుకూలమైన వాతావరణం స్పష్టంగా కనిపిస్తోంది. గడచిన ఐదేళ్లుగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో చిర్ల గెలుపు వాకిట ముందున్నారు. టీడీపీ అభ్యర్థి బండారు సత్యానందరావుకు పొత్తుతోనే చిత్త య్యే వాతావరణం కనిపిస్తోంది.

కమలానికి కంటి తడి తప్పదు

రాజమహేంద్రవరం పార్లమెంటు స్థానం నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ బరిలోకి దిగగా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరి పోటీపడుతున్నారు. చేయి తిరిగిన వైద్యుడిగా పేరొందిన శ్రీనివాస్‌ను బలహీనవర్గాల కోటాలో ఈ స్థానాన్ని కట్టబెట్టడంతో బీసీలతో పాటు ఇతర సామాజికవర్గాల మద్దతుతో సానుకూల పవనాలు వీస్తున్నాయి.స్థానికులను కాదని పురందరేశ్వరికి బీజేపీ సీటు కేటాయించడంతో కమళనాథుల కుమ్ములాటలతో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. దిగుమతి చేసుకునే నేతలకు పట్టంకడితే పరిస్థితి ఎలా ఉంటుందనేది గతంలో సినీ నటుడు మురళీమోహన్ విషయంలో చూసిన ఈ ప్రాంత జనం పురందరేశ్వరి అభ్యర్థిత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

'బుచ్చిబాబు'ను వెంటాడుతున్న పాపాలు

ముమ్మిడివరంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి దాట్ల బుచ్చిబాబు ఎదురీదుతున్నారు. గతంలో ఎమ్మెల్యేగా చేసినప్పుడు అతని అనుచరగణం సాగించిన అరాచకాలు, సెటిల్‌మెంట్లు ఈ ఎన్నికల్లో వెంటాడుతున్నాయి. నాడు చేసిన తప్పులు ఇప్పుడు కొద్దోగొప్పో బాగుందనుకుంటున్న పార్టీకి మైనస్‌గా మారాయి. సమస్యల పరిష్కారంలో సామాజికంగా కొన్ని పక్షాలను దూరం పెట్టిన ప్రభావం ఇప్పుడు వ్యతిరేకతగా మారి ఓటమి అంచులకు చేరుస్తోందని ఆ వర్గాలే భావిస్తున్నాయి. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్‌కుమార్‌కు బలమైన రెండు సామాజికవర్గాల మద్దతుతో ఈసారి కూడా గెలుపు సునాయసమేనని విశ్లేషిస్తున్నారు.



సునీల్..గెలుపు జిగేల్

కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ, జనసేన పార్టీల మధ్య పోటీ నెలకొంది.వైఎస్సార్‌సీపీ నుంచి బరిలో నిలిచిన ప్రముఖ పారిశ్రామికవేత్త చలమలశెట్టి సునీల్‌తో జనసేన అభ్యర్థి టీటైమ్ అధినేత తంగెళ్ల ఉదయశ్రీనివాస్ పోటీపడుతున్నారు. సునీల్‌కు మెట్ట ప్రాంత మండలాల్లో పార్టీరహితంగా నేతలతో ఉన్న బంధుత్వాలు, పరిచయాలు కలిసి వస్తున్నాయి. సునీల్‌తో పోటీపడుతోన్న జనసేన అభ్యర్థి తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ స్థానికేతరుడు, కనీస పరిచయాలు లేకపోవడం ప్రతికూలతగా మారింది. మిత్రపక్షం టీడీపీలో అంతర్గత కుమ్ములాటలు, వారి నుంచి ఎదురవుతోన్న సహాయనిరాకరణతో ఎదురీదుతున్నారు.

గొల్లపల్లి గుప్పెట్లో రాజోలు

ఎమ్మెల్యే, మంత్రిగా రాజకీయాల్లో అపారమైన అనుభవం, ఈ ప్రాంతంలో విస్తృతమైన పరిచయాలు, రాజోలులో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు విజయావకాశాలకు ఢోకా లేకుండాపోతోంది. గతంలో గొల్లపల్లి చేసిన అభివృద్ధి, గడచిన ఐదేళ్లలో చేపట్టిన పనులు, వందేళ్లుగా జరగని సఖినేటిపల్లి– నర్సాపూర్ వంతెన నిర్మాణం కోసం రూ.580 కోట్లు కేటాయింపు సానుకూల అంశాలై గెలుపు ఖాయమంటున్నారు. ఇక్కడి నుంచి ప్రత్యర్థిగా పోటీచేస్తున్న జనసేన అభ్యర్థి దేవ వర ప్రసాద్ ఈ ప్రాంతంతో పరిచయం లేకపోవడంతో ఓటమి ఖరారుగా కనిపిస్తోంది.

అనపర్తి సత్తికి కంచుకోట

అనపర్తి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ కంచుకోటగా మరోసారి నిలుస్తోంది. వైఎస్సార్‌సీపీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, టీడీపీ నుంచి బీజేపీ టికెట్‌పై పోటీ చేస్తున్న నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పోటీ పడుతున్నారు. ప్రభుత్వం అందించిన సుపరిపాలన, సంక్షేమ పాలనకుతోడు అవినీతికి తావులేకుండా పారదర్శక పాలన అందించిన సత్తికి గెలుపు సునాయసమేనంటున్నారు. ఓటమి ఖాయమనే సర్వే నివేదికలతో వెనక్కు తగ్గిన టీడీపీ, బీజేపీని బరిలోకి దింపింది. టీడీపీ అభ్యర్థి రామకృష్ణారెడ్డిని బీజేపీలోకి పంపించి పోటీకి పెట్టింది. ఈ పరిణామాలతో విస్తుపోయిన ప్రజలు వైఎస్సార్‌సీపీకే పట్టం కట్టాలని నిర్ణయించుకున్నారు.

ప్రత్తిపాడులో ఫ్యాన్ పవర్

ప్రత్తిపాడులో ఈసారి ఎన్నికలు ఆసక్తిగా మారాయి. ఎన్నికల బరిలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వరుపుల సుబ్బారావు, టీడీపీ అభ్యర్థిగా వరుపుల సత్యప్రభ నిలిచారు. వీరిద్దరూ వరుసకు తాత, మనవరాలు. సీనియర్ నాయకుడు కావడం, వివాదరహితుడనే పేరు, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సుబ్బారావుకు కలిసి వచ్చే అంశాలు. వయస్సుతో నిమిత్తం లేకుండా నిరంతరం ప్రజల్లో ఉండటం సుబ్బారావుకు ప్లస్ పాయింట్. ఈ ఎన్నికల్లోనే తొలిసారి బరిలో నిలిచిన సత్యప్రభకు రాజకీయాలు కొత్త. పార్టీలో తన భర్త దివంగత రాజాతో విభేదాలున్న వర్గం సత్యప్రభకు వ్యతిరేకంగా పనిచేస్తుండటం ప్రతికూలాంశం.

'తోట'కే విజయ ఫలం

పూర్తిగా మెట్ట ప్రాంతం జగ్గంపేట. రెండు కుటుంబాల మధ్య హోరాహోరీ పోరుకు తెరలేచింది ఇక్కడ. వైఎస్సార్‌సీపీ నుంచి మాజీ మంత్రి తోట నరసింహం, ప్రత్యర్థిగా టీడీపీ నుంచి జ్యోతుల నెహ్రూ పోటీ చేస్తున్నారు. వీరిద్దరు 2004, 2009 ఎన్నికల్లో జగ్గంపేటలో పాత ప్రత్యర్థులే. ఈ రెండుసార్లు కూడా తోటదే గెలుపు. మూడోసారి మళ్లీ తలపడుతున్నారు. మహానేత వైఎస్ కేబినెట్‌లో మంత్రిగా తోట చేపట్టిన అభివృద్ధి, గడచిన ఐదేళ్లలో చేపట్టిన పనులు నరసింహంకు సానుకూలత ఏర్పడింది. టీడీపీ అభ్యర్థి నెహ్రూకు పార్టీలోని వ్యతిరేక వర్గంతోపాటు జనసేన రెబల్‌గా బరిలో ఉన్న పాటంశెట్టి సూర్యచంద్రరావు తోడుకావడం మైనస్.

'పెద్ద'రికానికి బ్రేకు తప్పదు

పెద్దాపురం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి దవులూరి దొరబాబు టీడీపీ వరుస విజయానికి బ్రేక్ వేసే వైపు అడుగులేస్తున్నారు. గడచిన ఐదేళ్లుగా నియోజకవర్గంలో పల్లెపల్లెనా తిరుగుతూ వారి సమస్యల పరిష్కారానికి దొరబాబు చేసిన కృషి విజయం వైపు నడిపిస్తోంది. టీడీపీ అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్పకు ఈసారి ఆశాభంగం తప్పదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. నియోజకవర్గ చరిత్ర తిరగేసి చూస్తే పెద్దాపురం నుంచి వరుసగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన దాఖలాలు లేవు. ఇక్కడి నుంచి రెండుసార్లు వరుసగా ఎమ్మెల్యే అయిన చినరాజప్ప ఈ సారి తప్పకుండా ఓటమి చవిచూస్తారని అంటున్నారు.

తునిలో టీడీపీ తూర్పుకు దండమే

తూర్పు సెంటిమెంట్ నియోజకవర్గం తుని. రెండు, మూడు సందర్భాలు మినహాయిస్తే ఇక్కడ ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీనే రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందనే సెంటిమెంట్ ఉంది. మూడోసారి గెలుపుతో హ్యాట్రిక్ కొట్టాలని వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, సిట్టింగ్ మంత్రి దాడిశెట్టి రాజా ధీమాగా ఉన్నారు. చేపట్టిన అభివృద్ధి, సాయం అర్థించి వస్తే కాదనలేని మనస్తత్వం రాజాను గెలిపిస్తుంది. టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు గత్యంతరం లేని పరిస్థితుల్లో కుమార్తె దివ్యను బరిలోకి దింపినా ఎదురీదక తప్పడం లేదు. రామకృష్ణుడు మోసానికి గురైన తమ్ముడు కృష్ణుడు టీడీపీకి గుడ్‌బై చెప్పి వైఎస్సార్‌సీపీలో చేరడంతో గెలుపు మరింత సులువైంది.

అమలాపురంలో 'దేశం' సర్దుకోవలసిందే

అమలాపురం నియోజకవర్గంలో మంత్రి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పినిపే విశ్వరూప్ గెలుపు బాటలో పయనిస్తున్నారు. నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సీనియర్‌గా అన్ని వర్గాలతో మమేకం కావడం, అందరినీ కలుపుకునిపోయే మనస్తత్వం, రెండుసార్లు మంత్రిగా పనిచేసిన అనుభవంతో విశ్వరూప్ విజయానికి ఢోకా లేదు. ప్రత్యర్థిగా బరిలోకి దిగిన టీడీపీ అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు ఎమ్మెల్యేగా ప్రజలతో పెద్దగా మమేకమవకపోవడం ప్రతికూలతగా మారింది. సొంత పార్టీలోనే కాకుండా కూటమిలోని జనసేన నేతలు కూడా తెరవెనుక వ్యతిరేకంగా పనిచేస్తుండటం మైనస్.

రామచంద్రపురంలో వైఎస్సార్‌సీపీ రయ్..రయ్

రాజకీయ దురంధరుడైన రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్ర బోస్ రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకుని రామచంద్రపురం బరిలోకి దిగిన అతని తనయుడు, విద్యావంతుడు పిల్లి సూర్యప్రకాశ్ విజయానికి చేరువలో ఉన్నారు. స్థానికుడు, తండ్రి బోస్ ద్వారా గ్రామ,గ్రామాన ఉన్న విస్తృతమైన పరిచయాలు సానుకూల అంశాలు. బోస్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుకు చెందిన బలమైన సామాజిక వర్గాలు నియోజకవర్గ చరిత్రలో తొలిసారి వైఎస్సార్‌సీపీ పక్షాన నిలవడం ప్లస్ పాయింట్. టీడీపీ అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ స్థానికేతరుడు, నేరచరిత్ర, అమలాపురం పరిసరాల్లో ఉన్న కేసులు, జనసేన నుంచి సహాయ నిరాకరణ ప్రతికూల అంశాలు.



మార్పు కోరుతున్న 'రూరల్'

రాజమహేంద్రవరం రూరల్‌లో ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. పదేళ్లపాటు టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా ఉన్న సీనియర్ నాయకుడు గోరంట్ల బుచ్చయ్యచౌదరి ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. టీడీపీలో ఆధిపత్య సామాజిక వర్గానికి చెందిన గోరంట్లపై బీసీ సామాజికవర్గానికి చెందిన బీసీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ బరిలోకి దిగారు. సమస్యలు పరిష్కరించలేక చేతులెత్తేసిన గోరంట్ల ఇక్కడ మూడోసారి తలపడుతుంటే, నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా నియమితులై ప్రగతికి శ్రీకారం చుట్టడంతో వేణుకు బ్రహ్మరథం పడుతున్నారు.

వైఎస్సార్‌సీపీకి ప్రసాదమే

అమలాపురం పార్లమెంటు స్థానం నుంచి వైఎస్సార్‌సీపీ తరఫున పోటీలో ఉన్న రాజోలు సిట్టింగ్ ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్‌కు ఫ్యాన్‌గాలి బలంగా వీస్తోంది. దేశంలో ఎస్సీ సామాజికవర్గం బలంగా ఉన్న రెండో పార్లమెంటు స్థానం అమలాపురం కావడం, ఆ సామాజికవర్గం ముద్ర వైఎస్సార్‌సీపీపై బలంగా ఉండటంతో కలిసి వచ్చే అంశం. రాపాకకు ప్రత్యర్థిగా టీడీపీ నుంచి పోటీచేస్తోన్న గంటి హరీష్‌మాధుర్‌కు రాజకీయాలపై పెద్దగా అవగాహన లేకపోవడం మైనస్. దాదాపు అన్ని నియోజకవర్గాల్లోను టీడీపీ, జనసేన పార్టీ నేతల మధ్య వర్గవైషమ్యాలు హరీష్‌కు ప్రతికూలంగా ఉన్నాయి.

'రాజా'నగరమే

ఇక్కడ వైఎస్సార్‌సీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, ప్రత్యర్థిగా జనసేన నుంచి బత్తుల బలరామకృష్ణ పోటీపడుతున్నారు. రూ.1773 కోట్లతో అభివృద్ధి పనులు, రూ.1377 కోట్లతో అందించిన సంక్షేమ పథకాలే శ్రీరామ రక్షగా నిలిచి సానుకూలమైన వాతావరణం ఏర్పడింది. జనసేన అభ్యర్థి బలరామకృష్ణ ఉద్యోగాలు వేయిస్తానని పలువురిని మోసం చేయడం వంటి కేసులుండటంతో ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్నారు. జనసేనతో జత కట్టిన టీడీపీ నేతల నుంచి ఎదురవుతున్న వ్యతిరేకత బలరామకృష్ణకు ప్రతికూల అంశం. బలరామకృష్ణ ఏకైక నమ్మకం పవన్ సామాజికవర్గం.

మండపేటలో వేగుళ్ల ఎదురీత

మండపేటలో ఈ సారి వైఎస్సార్‌సీపీ దెబ్బకు బద్దలైపోవడం ఖాయంగా కనిపిస్తోంది. నియోజకవర్గంలో తొలిసారి టీడీపీలో ఆధిపత్య సామాజిక వర్గాన్ని ఢీకొట్టే సత్తా కలిగిన నాయకుడిగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు బరిలోకి దిగారు. సొంత సామాజికవర్గంతోపాటు బీసీ, ఎస్సీ సామాజిక వర్గాలు మునుపెన్నడూ లేని రీతిలో తొలిసారి టీడీపీని కాదని కలిసి వస్తుండటం సానుకూలంగా మారింది. టీడీపీ నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా చేసిన వేగుళ్ల జోగేశ్వరరావు ఈసారి ఏటికి ఎదురీదుతున్నారు.



చదువుల చందమామ ఒడి చల్లన
చేరొద్దు విద్యా వ్యాపారుల పంచన

వేణుకు 'వరమే'

మృదు స్వభావి, నీటి పారుదల ఇంజనీర్‌గా రైతులకు చేసిన సేవలు పి.గన్నవరంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, జడ్పీ చైర్‌పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావును గెలుపు తీరానికి చేరుస్తున్నాయి. వివాదరహితుడు, విద్యావంతుడు, జడ్పీ చైర్మన్‌గా ఈ ప్రాంతాభివృద్ధిలో క్రియాశీలక పాత్ర, స్థానికుడు కావడం తదితర అంశాలు గెలుపునకు సానుకూలంగా మారాయి. ప్రత్యర్థి జనసేన అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ స్థానికేతరుడు కావడం మైనస్‌గా ఉంది. పొత్తు సమన్వయం లేకపోవడం, ఆ పార్టీ నేతలు కలిసి రాకపోవడంతో గిడ్డికి ఎదురుగాలి వీస్తోంది.

రాజమండ్రి సిటీలో సీటు చిరిగిపోయినట్లే

రాజమహేంద్రవరం సిటీలో టీడీపీ ఎదురీదుతోంది. సిటీలో కోట్లాది రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులే వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, సిటింగ్ ఎంపీ మార్గాని భరత్‌రామ్‌ను గెలుపు బాటలో పయనింపచేస్తున్నాయి. కళ్లెదుట కనిపిస్తున్న సుమారు రూ.400 కోట్లతో చేపట్టిన నగర సుందరీకరణ భరత్‌కు సానుకూలంగా మారింది. నగరంలో దశాబ్దన్నర కాలంగా అధికారాన్ని చెలాయిస్తున్న ప్రత్యర్థి, టీడీపీ అభ్యర్థిగా ఆదిరెడ్డి వాసుపై నెలకొన్న అసంతృప్తే అతనికి మైనస్‌గా మారింది. తల్లి నగరపాలక సంస్థ మేయర్‌గా, భార్య భవానీ ఎమ్మెల్యేగా అధికారంలో ఉన్నప్పుడు నగరాభివృద్ధిపై కన్నెత్తి చూడకపోవడంతో వాసుకు ప్రతికూలంగా మారింది.

చిత్రం సాక్షిగా



రైతు భరోసా కేంద్రం, సచివాలయం

అనకాపల్లి జిల్లా కశింకోట మండలంలో మారుమూలనున్న ఉగ్గినపాలెంలో అభివృద్ధి పనులు పలువురిని అలరిస్తున్నాయి. ఇక్కడ అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకేచోట నిర్మించడంతో స్థానికులకు పలు సేవలు అందుతున్నాయి. 1023 ఇళ్లున్న ఈ గ్రామంలో 3,273 మంది జనాభా ఉన్నారు. ఈ గ్రామంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో గత ఐదేళ్లలో దాదాపు రూ.1.45 కోట్ల మేర అభివృద్ధి కార్యక్రమాలు ఒకదాని వెంట ఒకటి చేరాయి. సర్కారు ఇచ్చిన నిధులతోపాటు అరబిందో ఫార్మా పరిశ్రమ సమకూర్చిన నిధులు తోడవడంతో కల్యాణ మండపాన్ని పూర్తి చేసుకొని శుభ కార్యక్రమాలకు వినియోగించుకుంటున్నారు. - కశింకోట



40 వేల లీటర్ల రక్షిత మంచినీటి పథకం



మెరుగు పడిన మురికి కాలువలు



అంగన్వాడీ కేంద్రం



అరబిందో ఫార్మా పరిశ్రమ సహకారంతో రూ.40 లక్షలతో నిర్మించిన కల్యాణ మండపం



మళ్లీ జగనే సీఎం

మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలనుకునే కోట్ల మంది ప్రజల్లో నేనూ ఒకడిని. ఎందుకంటే జగన్ అధికారం చేపట్టాక జరిగిన అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ పథకాలు చాలా బాగున్నాయి. ప్రపంచంలో ఎవరూ ఊహించనంత గొప్పగా సచివాలయం, వలంటీర్ వ్యవస్థలను తీసుకొచ్చారు. అన్ని ప్రభుత్వ సేవల్నీ ప్రజల ముంగిటే అందిస్తూ.. అసలైన ప్రజాస్వామ్య ప్రభుత్వం, గ్రామస్వరాజ్యం ఎలా ఉంటుందో చూపించారు. ఒక్కడిని ఎదుర్కొనేందుకు ఇన్ని పార్టీలు పొత్తులు కట్టి వస్తున్నాయంటేనే జనాల్లో జగన్‌పై నమ్మకం ఏపాటిదో తెలుస్తోంది.

- సయ్యద్ గౌస్ అహ్మద్, వ్యాపారి, అనకాపల్లి



సంక్షేమం, అభివృద్ధి భేష్

ప్రస్తుత ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం చాలా గొప్పగా ఉంది. అభివృద్ధి కోసం అప్పులు చేయడం తప్పు కాదు. దీనిపై ప్రతిపక్షాల గగ్గోలు సరికాదు. పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేటపుడు పెద్ద ఎత్తున ధనం అవసరం అవుతుంది. కరోనా కాలంలో దాదాపు రెండేళ్ల ఖర్చులు తప్ప, ఆదాయం ఆశించినంతగా లేని పరిస్థితి. సంక్షేమ పథకాల అమలులో అనర్హుల్ని తొలగిస్తే కొంత మేర రాష్ట్ర ఖజానాకు ఆదా అవుతుంది. కార్లు, ఏసీలతో విలాసవంతమైన జీవితాలు గడిపేవారిని సంక్షేమ పథకాల నుంచి మినహాయించాలి.

- గుదిమెళ్ల శ్రీ వెంకటాచార్యులు, న్యాయవాది, విశాఖపట్నం



మోసకారి బాబును నమ్మొద్దు

మంచి అనే ముసుగులో ప్రజలను మోసం చేసేందుకు పొత్తు పార్టీలు ముందుకొస్తున్నాయి. ఉత్తరాంధ్ర కల్పవల్లి స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేస్తున్న వారితో కలిసి వస్తున్నాయి. వాళ్ల వ్యక్తిగత అజెండా, కక్షపూరిత రాజకీయాల కోసమే బూటకపు హామీలతో మభ్యపెట్టేందుకు వస్తున్నారు. మన రాష్ట్ర ప్రజలు కోరుకునేది సంక్షేమం, అభివృద్ధి మాత్రమే. మనకు కావాల్సింది కేవలం మన కోసం ఆలోచించే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలాంటి నాయకుడు. ప్రజల కోసం అనుక్షణం పరితపించే జగన్ వెంటే రాష్ట్రం ఉంది. మళ్లీ జగన్ సీఎం కావడం తథ్యం.

- గర్భాపు పైడయ్య మాదిగ, విజయనగరం

పశ్చిమలో ప్రభంజనమే

జిల్లాలో ప్రభంజనం సృష్టించనున్న వైఎస్సార్‌సీపీ

- 2019 ఫలితాలు మళ్లీ పునరావృతం
- దశాబ్దాల సమస్యలకు ఐదేళ్లలో శాశ్వత పరిష్కారం
- కొనసాగుతున్న కూటమి సీట్ల సర్దుబాటు సెగలు
- దేశం అభ్యర్థుల్లో రాజకీయ గందరగోళం
- పాజిటివ్ ఓటుతో దూసుకువెళ్తున్న ఫ్యాన్ పార్టీ

సాక్షి ప్రతినిధి, ఏలూరు: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో వైఎస్సార్‌సీపీ దూసుకువెళుతోంది. కూటమిలో సీట్ల సర్దుబాటు సెగలు, టీడీపీ అభ్యర్థులకు అసమ్మతి తలనొప్పులతో కొట్టుమిట్టాడుతుంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రెట్టించిన ఉత్సాహంతో 2019 ఎన్నికల ఫలితాలను పునరావృతం చేసేలా దూసుకువెళుతోంది. జిల్లాలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాలతోపాటు ఏలూరు, నరసాపురం ఎంపీ స్థానాలు వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకునే పరిస్థితి ఉంది. ప్రచారపర్వంలో అధికార పార్టీ ముందంజలో ఉండి.. మళ్లీ గెలుపుబాటలో పయనిస్తోంది.



భీమవరంలో సీఎం జగన్ సభకు హాజరైన అశేష జనవాహినిలో ఒక భాగం (ఫైల్)

ఏలూరులో ఎదురులేని నేత

ఏలూరులో మెడికల్ కళాశాల, తమ్మిలేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం ఈ ఐదేళ్లలోనే ఎమ్మెల్యే, ప్రస్తుత అభ్యర్థి ఆళ్ల నాని పూర్తి చేశారు. గడచిన 58 నెలల కాలంలో రూ.444 కోట్ల అభివృద్ధి పనులతో నగరం కొత్త రూపు సంతరించుకుంది. రూ.525 కోట్లతో మెడికల్ కాలేజీ మంజూరు చేయడంతో పాటు యుద్ధ ప్రాతిపదికన ఈ ఏడాది కళాశాల ప్రారంభమైంది. ఆళ్ల నాని అందరినీ కలుపుకుని ప్రచారంలో దూసుకువెళ్తున్నారు. ఇక టీడీపీ అభ్యర్థి బడేటి చంటి వ్యక్తిత్వం పూర్తి భిన్నం. ఆయన సోదరుడు బడేటి బుజ్జి ఎమ్మెల్యేగా ఉండగా నగరంలో భారీగా రియల్ ఎస్టేట్ దందాలు, సెటిల్‌మెంట్లు చేశాడని ఆరోపణలున్నాయి. ఇవన్నీ ఆయనకు ప్రతికూలాంశాలుగా మారాయి.

దెందులూరులో రౌడీయిజానికి చెల్లు చీటీ

దెందులూరు నియోజకవర్గంలో 93 కేసులున్న టీడీపీ అభ్యర్థి చింతమనేని ప్రభాకర్, ఉన్నత విద్యావంతుడైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరి తలపడుతున్నారు. గొడవలు, వివాదాలకు దూరంగా, 20 ఏళ్ల కాలంగా దెందులూరులో ఎన్నడూ జరగని రీతిలో అభివృద్ధి పనులు చేశారు. ఇక చింతమనేని ప్రభాకర్ ఎన్నికల ప్రచారంలో కూడా వరుస వివాదాలు, గొడవలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై బెదిరింపులు, జనసేన నేతలను బహిరంగంగానే దూషిస్తూ గందరగోళంగా ఉన్నారు. చింతమనేని గెలిస్తే మళ్లీ పాత గొడవలే మొదలవుతాయని, అభివృద్ధికి ఓటు వేయాలని దెందులూరు టీడీపీ కేడర్‌లో సైతం చర్చ సాగుతుండటం విశేషం.

భీమవరంలో గ్రంధి భరోసా

నియోజకవర్గం అభివృద్ధి, కొత్తగా ఏర్పడిన పశ్చిమగోదావరికి భీమవరాన్ని జిల్లా కేంద్రం చేయడంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కీలకంగా వ్యవహరించారు. జిల్లా కేంద్రం కోసం మంత్రి పదవిని సైతం వదులుకున్నారని సీఎం జగన్ చెప్పడం ప్రజల్లో ఆయన ప్రతిష్టను మరింత పెంచింది. జనసేన అభ్యర్థిగా పోటీలో ఉన్న పులపర్తి రామాంజనేయులు తరచూ పార్టీలు మారుతూ ప్యారాచూట్ నేతగా, జంపింగ్ జపాంగ్‌గా జనంలో చులకన అయ్యారు. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇప్పుడు తెరపైకి వచ్చిన పులపర్తిని ప్రజలు పెద్దగా పట్టించుకోకపోవడంతో ఎమ్మెల్యే గ్రంధి ఘన విజయం సాధించడం ఖాయమని స్థానికులు అంటున్నారు.

పాలకొల్లులో ఈ సారి టీడీపీ పాయే..!

వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) ప్రచారంలో తనదైన శైలిలో ప్రజల్లోకి చొచ్చుకుపోతున్నారు. కలుపుగోలుతనంతో మాట్లాడుతూ ప్రజలతో మమేకమవుతున్నారు. ఐదేళ్ల సంక్షేమం, అభివృద్ధితో పాటు మెడికల్ యూనివర్సిటీ పనులు చురుగ్గా సాగుతుండటం, 150 పడకల ఆస్పత్రి అభివృద్ధి చెందడం వైఎస్సార్‌సీపీకి లాభించే అంశం. మరోపక్క టీడీపీ అభ్యర్థి నిమ్మల రామానాయుడుకు హ్యాట్రిక్ గండం పట్టుకుంది. 70 ఏళ్లలో వరుసగా మూడోసారి పాలకొల్లు ప్రజలు ఎవరికీ పట్టం కట్టని చరిత్ర ఆయనకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది.

పితాని పితలాటకం

ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు తోడు కోవిడ్, వరద విపత్తులు, ఆపద సమయంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు సేవా కార్యక్రమాలతో ప్రజలకు అండగా ఉంటారని మంచి పేరుంది. టీడీపీ అభ్యర్థి పితాని సత్యనారాయణపై అవినీతి ఆరోపణలకు తోడు ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఆయన వ్యవహారశైలి ఉంటుందన్న విమర్శలున్నాయి. మంత్రిగా పని చేసిన సమయంలో ఇసుక ర్యాంపుల్లో అక్రమ దందా, పర్సంటేజీలు ముట్టజెప్పందే పనులు చేయరన్న అభిప్రాయం జనంలో ఏర్పడింది. సీఎం జగన్ జనాదరణ, శ్రీరంగనాథరాజుకు అన్ని వర్గాల నుంచీ లభిస్తున్న మద్దతుతో ఆచంటలో వైఎస్సార్‌సీపీ విజయం సునాయాసమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

నరసాపురంలో గెలుపు బాట

నియోజకవర్గ చరిత్రలో ఇప్పటివరకు లేని అభివృద్ధి ఈ ఐదేళ్లలోనే జరిగింది. కార్పొరేషన్ పదవుల్లో మత్స్యకార, ఇతర బీసీ వర్గాలకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల్లో మంచి పట్టు సంపాదించారు. జనసేన అభ్యర్థి బొమ్మిడి నాయకర్ వ్యవహారశైలి పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఉండటం, కూటమి తరపున ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు, ఎన్ఆర్ఐ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ఆధిపత్య పోరు కూటమికి చేటుచేస్తుండటం వైఎస్సార్‌సీపీకి లాభించే అంశంగా చెబుతున్నారు.

కారుమూరి విజయ ధీమా

ఐదేళ్లలో రూ.3270 కోట్ల విలువైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో హ్యాట్రిక్ విజయం సాధించే దిశగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు దూసుకుపోతున్నారు. 2014లో అవినీతి, కుటుంబ పాలనతో నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోని టీడీపీ అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణను ఓడించేందుకు సొంత వర్గం ఎదురుచూస్తోంది. సీటు ఆశించి భంగపడిన జనసేన ఇన్‌చార్జి విడివాడ రామచంద్రరావు కూటమికి దూరంగా ఉన్నారు. ఈ పరిస్థితుల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కారుమూరి విజయం దాదాపు ఖాయమైందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

ఉమాబాలకు గెలుపు పక్కా

70 ఏళ్ల నరసాపురం పార్లమెంట్ చరిత్రలో తొలిసారిగా బీసీ మహిళకు సీటివ్వడం వైఎస్సార్‌సీపీకి కలిసొచ్చే అంశమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటి వరకు అగ్రవర్ణాల వారే ప్రధాన పార్టీల అభ్యర్థులుగా ఇక్కడ పోటీ చేస్తూ వచ్చారు. మొదటిసారిగా బీసీ సామాజికవర్గానికి చెందిన మహిళా న్యాయవాది గూడూరి ఉమాబాలకు సీటు ఇవ్వడం ద్వారా వైఎస్సార్‌సీపీ బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల వారి మనస్సును దోచుకుంది. ప్రత్యర్థి బీజేపీ ఎంపీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాసవర్మతో పోలిస్తే ప్రచారంలో ఉమాబాలకు అపూర్వ స్పందన వస్తోంది. ఈ ఐదేళ్ల పాలనే ఆమెకు అఖండ విజయం అందిస్తుందని విశ్లేషకులు అంటున్నారు.

ఉండిలో టీడీపీకి గండే

ఉండిలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు ప్రచారంలో దూసుకుపోతున్నారు. టీడీపీ అభ్యర్థిగా రఘురామకృష్ణరాజు, టీడీపీ రెబల్‌గా మాజీ ఎమ్మెల్యే వేటుకూరి శివరామరాజు పోటీలో ఉన్నారు. రఘురామ అభ్యర్థిత్వాన్ని సిట్టింగ్ ఎమ్మెల్యే మంతెన రామరాజు వర్గం వ్యతిరేకిస్తూ గతంలో ఆందోళనలు నిర్వహించారు. తమను కాదని చంద్రబాబు సీటిచ్చారని రామరాజు వర్గం స్తబ్దుగా ఉన్నారు. టీడీపీలోని బలమైన వర్గం శివరామరాజు వెంటే ఉండి ఆయన గెలుపు కోసం విశేషంగా కృషి చేస్తోంది. ప్రత్యర్థుల వర్గ విభేదాలు సీఎం జగన్ పాలనలో జరిగిన అభివృద్ధి తమకు భారీ విజయాన్ని అందిస్తాయన్న ధీమాలో వైఎస్సార్‌సీపీ ఉంది.



'వనిత' గెలుపు లాంఛనమే


హోం మంత్రిగా రాష్ట్రంలో చురుకైన పాత్ర పోషించిన తానేటి వనితకు గోపాలపురంలో సానుకూల వాతావరణం స్పష్టంగా కనిపిస్తోంది. ఇక్కడి నుంచి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన తండ్రి జొన్నకూటి బాబాజీరావు రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ 2009లో ఈ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అయ్యారు. ఆ కుటుంబం నుంచి వనిత నాలుగో పర్యాయం బరిలోకి దిగారు. ప్రత్యర్థి, టీడీపీ అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు టీడీపీలో వర్గ పోరుతో ఎదురీదుతున్నారు. పైకి అంతా కలిసి పనిచేస్తున్నట్టు కనిపిస్తున్నా ముళ్లపూడి బాపిరాజు వర్గం నుంచి ఎదురవుతున్న వ్యతిరేకతతో వెంకట్రాజు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

పోలవరం కూటమికి 'రెబల్స్'

పోలవరం జనసేన అభ్యర్థి చిర్రి బాలరాజుకు కూటమి అభ్యర్థిగా టికెట్ ఇచ్చారు. టీడీపీ రెబల్ అభ్యర్థిగా మొడియం సూర్యచంద్రరావు, బీజేపీ రెబల్ అభ్యర్థిగా మొడియం శ్రీనివాస్ బరిలో నిలిచి చిర్రి బాలరాజుకు నిత్యం చికాకు తెప్పిస్తున్నారు. నియోజకవర్గంలో టీడీపీ మూడు సమావేశాలు నిర్వహిస్తే రెండు సమావేశాల్లో ఘర్షణలు, బాహాబాహీలకు దిగటం, జనసేన అభ్యర్థికి పూర్తిగా మొండిచెయ్యి చూపించారు. ఇక్కడ వైఎస్సార్‌సీపీ హవా కొనసాగుతోంది. గిరిపుత్రులకు భూ పంపిణీ, సంక్షేమ పథకాలు, సాగుకు సాయంతో పాటు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరగడం ఆ పార్టీకి కలిసొచ్చే అంశం. సిట్టింగ్ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు సతీమణి తెల్లం రాజ్యలక్ష్మి బరిలో ఉన్నారు. ప్రభుత్వ టీచర్‌గా పనిచేసి రాజకీయాల్లోకి రావడం ఆమెకు అదనంగా కలిసొచ్చే అంశం.

సునీల్ గెలుపు నల్లేరుపై నడకే

ఏలూరు ఎంపీ అభ్యర్థిగా వైఎస్సార్‌సీపీ నుంచి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ బరిలో నిలవగా, టీడీపీ నుంచి వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన దిగుమతి నేత పుట్టా మహేష్ యాదవ్ బరిలో ఉన్నారు. సునీల్ స్థానికుడు కావడం, పార్లమెంట్‌లో అన్ని నియోజకవర్గాలపై అవగాహన ఉండటం, రెండు నెలల నుంచి విస్తృత ప్రచారం నిర్వహించడం కలిసొచ్చే అంశాలు. టీడీపీ ఎంపీ అభ్యర్థి మహేష్‌కు టీడీపీ అభ్యర్థులతో పాటు జనసేన, బీజేపీ అభ్యర్థులు చుక్కలు చూపిస్తుండటం, స్థానిక సమస్యలపై నామమాత్రపు అవగాహన కూడా లేకపోవడం, నాయకులు చెప్పిన మాటలే మైక్‌లో చెబుతూ హడావిడి చేసే ప్రయత్నం చేస్తున్నా ప్రజల్లో స్పందన లేదు. దీంతో సునీల్ కుమార్ గెలుపు నల్లేరు మీద నడకే అనేది స్థానిక ప్రజల్లో ఉన్న అభిప్రాయం.



చింతలపూడిలో 'ఫ్యాన్' హవా

మెట్ట ప్రాంతమైన చింతలపూడిలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కంభం విజయరాజు దూసుకువెళ్తున్నారు. స్థానిక వ్యక్తి కావడం, ప్రభుత్వ అధికారిగా స్థానికంగా సుదీర్ఘకాలం పనిచేయడం వైఎస్సార్‌సీపీ అభ్యర్థికి కలిసొచ్చే అంశం. ఇక తెలంగాణ నుంచి దిగుమతి అయిన నాన్ లోకల్ లీడర్ సొంగా రోషన్ టీడీపీ నుంచి పోటీలో ఉన్నారు. రాజకీయాలకు, నియోజకవర్గానికి కొత్త కావడంతో టీడీపీ నేతలే రోషన్‌కు చుక్కలు చూపిస్తున్నారు. దీంతో ప్రతిరోజూ పంచాయితీలు, సర్దుబాట్లతోనే టీడీపీ క్యాంప్ ఎన్నికల రాజకీయం సాగుతోంది. ఐదేళ్లుగా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు కావడం కలిసొచ్చే అంశం.

ఉంగుటూరు గెలుపు పక్కా

ఉంగుటూరు నుంచి కూటమి అభ్యర్థిగా జనసేన నేత పత్సమట్ల ధర్మరాజు పోటీ చేస్తున్నారు. టికెట్ ఆశించి భంగపడిన గన్ని వీరాంజనేయులు ఆర్థికంగా సర్దుబాటు చేసుకుని సరిచేసుకున్నా.. ఆయన సహకారం అంతంతే. టీడీపీ కేడర్ సహకారం లేని జనసేన కేడర్ అయోమయంలో ఉండటం, స్థానికంగా బలమైన సామాజిక వర్గాల నేతలపై ఆధారపడి జనసేన అభ్యర్థి గందరగోళంగా రాజకీయాలు చేస్తున్నారు. ఇక వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పుప్పాల వాసుబాబుకు వివాదరహితుడిగా మంచిపేరు ఉండటంతో పాటు అందరికీ అందుబాటులో ఉంటారు. నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టడంతో గెలుపు సునాయాసమే.

విజయం 'కొట్టొ'చ్చినట్లు

ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రిగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కొట్టు సత్యనారాయణ నియోజకవర్గంలో ఐదేళ్లలోనూ దాదాపు రూ.మూడు వేల కోట్ల విలువైన సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారు. అరాచక శక్తుల ఆటకట్టించి పట్టణంలో ప్రశాంతత నెలకొల్పారు. పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు మంత్రి కొట్టు హయాంలో జరిగినవే. జనసేన అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఉంది. పేకాట, బెదిరింపులు తదితర పలు కేసుల్లో ఆయన నిందితునిగా ఉన్నారు. సెటిల్‌మెంట్ల వ్యవహారాలు చక్కబెట్టడంలో దిట్ట అన్న పేరుంది. జనసేనను గెలిపిస్తే మళ్లీ పట్టణంలో అరాచక శక్తులు రాజ్యమేలుతాయన్న ప్రచారం జోరుగా సాగుతోంది. బొలిశెట్టి పట్ల ప్రజల్లో సానుకూలత లేకపోవడం తమకు లాభించే అంశమని వైఎస్సార్‌సీపీ నాయకులు అంటున్నారు.

నిడదవోలులో దూకుడు

వైఎస్సార్‌సీపీ నుంచి శ్రీనివాసనాయుడు రెండోసారి నిడదవోలు నియోజకవర్గంలో బరిలో నిలిచారు. అవినీతికి తావులేని నేతగా, కోవిడ్ సమయంలో సొంత నిధులతో చేపట్టిన సేవా కార్యక్రమాలతో ప్రజలకు దగ్గరైన నాయుడు గెలుపుబాటలో పయనిస్తున్నారు. గత ఎన్నికల్లో మెజార్టీ 23 వేలు. అంతకుమించి సాధించే సానుకూల వాతావరణం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రత్యర్థి, జనసేన అభ్యర్థి కందుల దుర్గేష్ స్థానికేతరుడు కావడం మొదటి మైనస్. టీడీపీలో ఉన్న వర్గ వైషమ్యాలు తలపోటుగా మారాయి. కూటమి కట్టినా దుర్గేష్‌కు టీడీపీ ఇన్‌చార్జి బూరుగుపల్లి శేషారావు, వ్యాపారవేత్త కుందుల సత్యనారాయణ వర్గాలు సహకరించడం లేదు.

గెలుపు ముంగిట్లో తలారి

వివాదరహితుడిగా గుర్తింపు పొందిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థి తలారి వెంకటరావు భేషజాలకు తావులేకుండా అందరి మన్ననలు అందుకుంటున్నారు. గోపాలపురం సిట్టింగ్ ఎమ్మెల్యేగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో కొవ్వూరు నియోజకవర్గ ప్రజలు ఆకర్షితులై వెంకటరావుకు మద్దతుగా నిలవడంతో గెలుపు సునాయాసంగా మారుతోంది. ఇతనికి ప్రత్యర్థిగా నిలిచిన ముప్పిడి వెంకటేశ్వరరావు సొంత పార్టీ టీడీపీతో పాటు కూటమిలోని జనసేన నేతల నుంచి సహాయ నిరాకరణ ఎదుర్కొంటున్నారు. జనసేన ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు నుంచి ఎదురవుతున్న అసంతృప్తితో ముప్పిడికి ఎదురుగాలి వీస్తోంది.



నా...నా...నా...అంటే ఆత్మీయ పలకరింపు..
బడుగుల పుట్టుకనే ప్రశ్నిస్తే జాతికే తలవంపు..



మహిళలంటే పవన్‌కు గౌరవం లేదు



టీడీపీని గెలిపించాలన్నదే ఆయన ధ్యాస

- జనసేనను నమ్ముకున్నవారిని నట్టేట ముంచేస్తున్నారు
- ఆ పార్టీని నమ్ముకుని నేను ఎన్నో రకాలుగా నష్టపోయా
- వైఎస్ జగన్‌తోనే ప్రజలకు మేలు జరుగుతుంది
- పవన్ కల్యాణ్ ఓటమే ధ్యేయంగా పనిచేస్తా
- సాక్షితో జనసేన మాజీ మహిళా నేత చిట్టి సుభాషిణి ఇంటర్వ్యూ..

'మహిళల్ని అన్ని విధాలుగా దోచుకోవడం... పై నుంచి కిందివరకూ అన్ని స్థాయిల్లో ప్యాకేజీలు తీసుకోవడం... తెలుగుదేశం పార్టీని గెలిపించడం తప్ప మరో సిద్ధాంతాలేవీ జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్‌కు లేవు. ఆ పార్టీలో ఎంతో ఉన్నతాశయంతో చేరిన నేను ఎంతగానో నష్టపోయా. అందులో పనిచేశాక ఆయన మనస్తత్వం తెలుసుకుని ఇక ఉండలేక బయటకు వచ్చేశా.' అని ఆ పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి ఇటీవలే వైఎస్సార్‌సీపీలో చేరిన ఎన్ఆర్ఐ చిట్టి సుభాషిణి అన్నారు. జనసేన వల్ల తాను ఏవిధంగా నష్టపోయిందీ సాక్షికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలిపారు. ఆ వివరాలు ఆమె మాటల్లోనే...

అమెరికా నుంచి వచ్చి అగచాట్లు

తూర్పుగోదావరి జిల్లాలోని నిడదవోలు దగ్గర సింగవరం గ్రామం మాది. నా భర్త సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. ఆయన ఉద్యోగరీత్యా 2011లో అమెరికా వెళ్లాం. నా భర్తకు మొదటి నుంచీ పవన్‌కల్యాణ్ అంటే పిచ్చి. ఆయన గురించి గొప్పగా ప్రచారం చేసే కొన్ని చానళ్లు, కొన్ని వీడియోలు నాకూ చూపించేవారు. నెమ్మదిగా నేను కూడా ఆయన అభిమానిగా మారాను. ఆ పిచ్చితోనే ఉద్యోగం సహా అన్నీ వదిలేసుకుని ఇండియా వచ్చేసి జనసేన పార్టీలో చేరిపోయాను.

పేరుకే జనసేన... టీడీపీ గెలుపే దాని లక్ష్యం

తూర్పు గోదావరి జిల్లాలోని ముఖ్య నియోజకవర్గమైన గోపాలపురం వేదికగా జనసేన పార్టీతో నా అనుబంధం మొదలైంది. నియోజకవర్గం మొత్తం తిరిగి పార్టీ తరపున ప్రచారం చేశాను. ఆ క్రమంలోనే నాకు ఆ పార్టీలో పరిస్థితులు అర్థమయ్యాయి. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు టీడీపీ కోవర్టు. అతడే కాదు జనసేన ముఖ్యనాయకులందరూ అంతే. నాలా జనసేన కోసం నిస్వార్థంగా, చిత్తశుద్ధితో పనిచేసే వారిని అడ్డుకోవడమే వారి ధ్యేయం. ఐదేళ్లు పార్టీకోసం నిరంతరం పనిచేసినా ఏ చిన్న పదవి కూడా నాకివ్వలేదు.

దళితులంటే చిన్నచూపు

ఆ పార్టీలో ప్రతి ఒక్కడూ నాయకుడే అన్నట్టు ప్రవర్తించేవారు. నేను పవన్‌తో ఫొటో దిగాలంటే రూ.2 లక్షలు డొనేషన్ అడిగారంటే అక్కడ పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఆ పార్టీలో దళితుల్ని ఎదగనీయకుండా చేయడమే వారి ఆలోచన. అందుకే నా లాంటి దళిత మహిళ అభ్యర్థి ని ప్రోత్సహించాలనే ఆలోచన చేయ లేదు.

వీర అంటూనే... వేధిస్తారు

వీరమహిళ అనే గొప్ప పేర్లు పెడతారు. కానీ అదంతా మోసం. అయినా వీర మహిళలమేమిటి? ఇలాంటి పైపై మెరుగులు ఆపాదిస్తే ఏమీ ఆశించకుండా అలా పడి ఉంటారనీ, మొగుళ్లని ఇళ్లను వదిలేసి తమ వెనుక తిరుగుతారని భ్రమలు కల్పిస్తారు. అంతేగాదు పవన్‌కి ఎంత మహిళాదరణ ఉందో అంటూ అందరూ అనుకోవాలని మాత్రమే తప్ప మహిళలకి ఎటువంటి ఆదరణ లేదు. నమస్కారం పెడితే ప్రతి నమస్కారం పెట్టే సంస్కారం కూడా లేని మహిళకి అధికార ప్రతినిధి పదవి ఇచ్చారు. నన్ను ఎన్నో రకాలుగా వేధించారు. శారీరకంగా, ఆర్థికంగా దోచుకోవాలని చూశారు.

రియల్ లీడర్ వైఎస్ జగన్

అమాయకుల అభిమానాన్ని అడ్డం పెట్టు కుని పవన్‌లా పావలా.. పరకా పోగేసుకోవడం నాయకత్వం అనిపించుకోదు. నాయకుడు అంటే సామాన్యులను కూడా నాయకులుగా మార్చాలి. ఆ సత్తా వైఎస్ జగన్‌కు మాత్రమే ఉంది. చిన్న చిన్న వారిని కూడా ఆయన గెలిపించుకున్నారు. అప్పట్లో నేను చేసిన తప్పు ఏమిటంటే వైఎస్సార్‌సీపీని అసలు గమనించలేనంతగా జనసేన పిచ్చిలో కూరుకుపోవడం. వీరుడైనా, శూరుడైనా ప్రజానాయకుడు అన్నా జగన్‌కు మాత్రమే నప్పుతుంది. ఆయన నాయకత్వంలోనే మహిళలకు మంచి జరుగుతుంది.

కుటుంబాన్ని వదిలేసి పార్టీకోసం పాటుపడ్డా...

నా సొంత ఖర్చులు పెట్టుకుని పిల్లల్ని, భర్తని హైదరాబాద్‌లో వదిలేసి తూర్పు గోదావరి జిల్లాలో కాళ్లరిగిపోయేలా తిరిగాను. అవసరమైన సమయంలో పిల్లల్ని సరిగా పట్టించుకోకపోవడం వల్ల వారికి మాటలు కూడా సరిగా రాలేదు. గుండె పగిలిపోయేంత ఆవేదనతో చెబుతున్నా. నా ఉసురు తప్పకుండా పవన్‌కి తగులుతుంది. రూ.కోటిన్నరకి పైగా డబ్బు కోల్పోయాను. అయినా పవన్ పిచ్చి వదలని నా భర్తతో కూడా గొడవలు పడాల్సి వచ్చింది. జనసేన పార్టీలో నేనెన్ని అవమానాలు భరిస్తున్నానో విడమరిచి చెప్పాను. ఇప్పుడు ఆయన రియలైజ్ అయ్యారు.

మాట ఇచ్చాడంటే చేస్తాడంతే



ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇస్తే తప్పకుండా చేస్తాడన్న నమ్మకం ప్రజల్లో ఉంది. ఐదేళ్ల జగన్ పాలనలో ప్రతి పథకం ప్రజా సంక్షేమం కోసమే. అన్ని రంగాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. మాట తప్పని జననేతగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. పేదరికం లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతోంది. బడుగు బలహీన వర్గ ప్రజలకు ఈ ప్రభుత్వం ఎంతో మేలు చేసింది. మనబడి నాడు–నేడులో ప్రభుత్వ స్కూళ్లను కార్పొరేట్ స్థాయిని మించి అభివృద్ధి చేశారు. రానున్న రోజుల్లో ఇవి రాష్ట్ర భవిష్యత్తును మార్చుతాయి.

– బి.రవీంద్ర, గణిత ఉపాధ్యాయుడు, తనకల్లు, శ్రీ సత్య సాయి జిల్లా

బూటకపు హామీలను నియంత్రించాలి



ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చే పార్టీలను ఎన్నికల నుంచి బహిష్కరించాలి. చంద్రబాబు 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలే నెరవేర్చలేదు. ఇపుడు అంతకు మించి హామీలు గుప్పిస్తున్నారు. ఆచరణ సాధ్యం కాని, బూటకపు హామీలను నియంత్రించేలా ఎన్నికల సంఘం వ్యవహరించాలి. సీఎం జగన్ మాదిరి మేనిఫెస్టోను ఓ పవిత్ర గ్రంథంగా భావించాలి. ఆయనలా సాధ్యమయ్యే హామీలనే ప్రకటించాలి. హామీలు అమలు చేయని వారిపై జ్యుడీషియల్ విచారణ జరిగేలా ఐపీసీలో సెక్షన్లను చేర్చాలి. అప్పుడే అలాంటి వారికి అడ్డుకట్ట పడుతుంది.

– మారగాని రామ సుధాకర్, పాలిటీ అధ్యాపకుడు, ఏలూరు

వృద్ధులకు పెద్ద కొడుకు జగన్



ఈ రోజు రాష్ట్రంలో వృద్ధులు ఆనందంగా బతుకుతున్నారంటే కారణం సీఎం జగన్. పింఛన్లను ఇంటికి వెళ్లి మరీ అందించి, వారు ఇబ్బంది పడకుండా పెద్దకొడుకులా చూసుకుంటున్నారు. వృద్ధాశ్రమాల్లో చేర్చకుండా పిల్లలు తమ ఇంట్లో ఉంచి పోషిస్తున్నారంటే అందుకు జగన్ ఇచ్చే పింఛన్ కూడా కారణం. చాలా మంది పేదలు, తమ తల్లిదండ్రుల్ని పోషించుకునే పరిస్థితి లేదు. అలాంటి వారికి సీఎం జగన్ అందిస్తున్న ఆర్థిక సాయం ఎంతగానో ఉపయోగపడుతోంది. పేదలు, వృద్ధుల పట్ల జగన్ నిజంగా దేవుడే.

– దంతిరెడ్డి ఉషారాణి, ఇంటూరు, గుంటూరు జిల్లా



అందితే జుట్టు.. అందకపోతే కాళ్లు.. ఇదీ చంద్రబాబు నైజం.. అయిదేళ్ల కిందట ప్రధాని మోదీని ఇష్టానుసారం తిట్టారు... ఆయన కుటుంబం గురించీ వ్యక్తిగత విమర్శలు చేశారు.. ప్రధాని మోదీ సైతం చంద్రబాబు వైఖరికి భిన్నం కాదని ఇప్పుడు నిరూపించుకున్నారు.. పోలవరం ప్రాజెక్టు చంద్రబాబుకు ఏటీఎంలా మారిందని రాజమండ్రిలో తన హావభావ విన్యాసాలతో కాస్త వ్యంగాన్ని జోడించి నాడు ఎగతాళి చేశారు.. ఎద్దేవా చేశారు.. చంద్రబాబు అక్రమాలకు అంతులేదన్నారు. చంద్రబాబు అవినీతిని మోదీ దుమ్మెత్తి పోస్తే.. మోదీపై టెర్రరిస్టు ముద్ర వేసి, అలాంటి వ్యక్తిని ఇంకా అరెస్టు చేయకుండా ఎందుకు వదిలేశారని... చంద్రబాబు గతంలో తెగ రంకెలేశారు. కట్ చేస్తే.. ఇప్పుడు 2024 ఎన్నికల సమయం.. వీరిద్దరూ కలిసిపోయారు.. గతాన్ని మరిచిపోయారు.. లేక మరిచిపోయినట్లు నటిస్తున్నారు కాబోలు. చంద్రబాబు స్క్రిప్టులో ఓ ముక్కను మోదీ నోట పలికిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు జాప్యానికి చంద్రబాబే కారణమని తెలిసినా.. అదే రాజమండ్రి వేదికగా జనం నవ్వుకునేలా ఆ నెపాన్ని ప్రధాని మోదీ జగన్ ప్రభుత్వంపై వేయడం హాస్యాస్పదం.



దొందూ దొందే!

బాబుకు ఏటీఎం పోలవరం: మోదీ | **కరుడు గట్టిన ఉగ్రవాది మోదీ: బాబు**

2019 ఎన్నికల్లో పరస్పర విమర్శలు..

తిట్టుకున్న గతం మరిచి నేడు ఇద్దరూ చెట్టాపట్టాల్

అసహజ కూటమి మాటున మోదీ–బాబుల అనాలోచిత వ్యాఖ్యలు..

సాక్షి, అమరావతి: ఐదేళ్ల వెనక్కి వెళ్తే....రాష్ట్రంలో అప్పుడు అధికారంలో ఉన్న చంద్రబాబును ఉద్దేశించి ప్రధాని మోదీ తీవ్రమైన అవినీతి ఆరోపణలు చేశారు. 2014–19 మధ్య ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్న కాలంలో అమరావతి నుంచి పోలవరం వరకు ఆయా కార్యక్రమాలను కేవలం తన ఆస్తులు పెంచుకోవడానికి కోసం ప్రయత్నించారని బాబును మోదీ దుమ్మెత్తిపోశారు.... ప్రతిగా చంద్రబాబు సైతం మోదీపై ఇప్పటి దాకా దేశంలో మరే రాజకీయ పార్టీ సైతం చేయనంతగా వ్యక్తిగత స్థాయిలో విమర్శలకు దిగారు. 2018లో చంద్రబాబు ఎన్డీఏ నుంచి నిష్క్రమించాక ప్రధాని మోదీ అప్పట్లో రాష్ట్రానికి ఎన్నికల ప్రచారానికి వస్తే, చంద్రబాబు ముఖ్యమంత్రి హోదాలో ఉండీ తన పార్టీ నాయకులు, కార్యకర్తలతో నల్ల చొక్కాలు వేయించి, గో బ్యాక్ నినాదాలు చేయించారు. ప్రధాని రాకను వ్యతిరేకిస్తూ అప్పట్లో టీడీపీ నేతలు నల్ల బెలూన్లు ఎగురవేసి నిరసనలు తెలిపారు. ఆ సందర్భంగానే మోదీ చంద్రబాబును ఉద్దేశించి చేసిన ప్రసంగాల వీడియోలు సోషల్‌మీడియాలో ఇప్పుడు వైరల్ అవుతూ వారిద్దరి ద్వంద్వ వైఖరిని బట్టబయలు చేస్తున్నాయి. చంద్రబాబు చేస్తున్నది అమరావతి నిర్మాణం కాదు.. వ్యక్తిగత అభివృద్ధిలో బిజీ అయిపోయారనీ అప్పట్లో ప్రధాని ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రక్రియను తమకు కావాల్సినప్పుడు డబ్బులు డ్రా చేసిపెట్టే ఏటీఎం లాగానే చంద్రబాబు ఉపయోగించుకున్నారని ప్రధాని ఆరోపించారు.

ప్రధాని నరేంద్ర మోదీ వివిధ సందర్భాల్లో చంద్రబాబుపై చేసిన విమర్శలు, ఆరోపణలు..

'లోకేష్ తండ్రి చంద్రబాబు నాకు సంపదను సృష్టించడం తెలియదని అన్నారు. అవును నిజమే. నాకు సొంత ఆస్తులు పెంచుకోవడం రాదు. అమరావతి నుంచి పోలవరం వరకు తన ఆస్తులు పెంచుకోవడానికి చంద్రబాబు ప్రయతిస్తున్నారు. సొంత ఆస్తులు పెంచుకునే ఆశ నాకు లేదు. ఎప్పుడైనా ఒక ముఖ్యమంత్రి (చంద్రబాబును ఉద్దేశించి) వాస్తవాలను వదిలిపెట్టి అసత్యాలు మాట్లాడుతున్నారంటే ఆయన ప్రజల మద్దతు కోల్పోయారని అర్థం. తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఆ వ్యక్తి ఏదో పెద్ద తప్పు చేశారనే అర్థం...'

'ప్రజలారా మీరే చెప్పండి.. ఎన్టీఆర్ వారసత్వాన్ని తీసుకున్నాయన (చంద్రబాబును ఉద్దేశించి) ఎన్టీఆర్ కలలను సాకారం చేస్తానని మాటిచ్చారా లేదా...? ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుస్తామని హామీ ఇచ్చారా లేదా?.. ఈ రోజు ఆయన ఎన్టీఆర్‌కు గౌరవమిస్తున్నారా?.... సోదర సోదరీమణులారా మీకు ఈ విషయం అర్థమవుతుంది. ఆయనలాంటి(బాబు) సీనియర్ నాయకుడికి ఎందుకు అర్థం కావడం లేదు. పార్టీ చరిత్రనే ఆయన మరిచిపోయేంతటి ఒత్తిడి ఏం వచ్చింది. ఇదంతా యువత తెలుసుకోవాల్సిన అవసరముంది.. ఎన్టీఆర్ ఏపీకి కాంగ్రెస్ నుంచి విముక్తి కావాలనుకున్నారు. అందువల్లే తెలుగుదేశం అవిర్భవించింది. ఈ రోజు ఆ వారసత్వపు అహంకారాన్ని ఎదుర్కోవాల్సిన తెలుగుదేశం అధినేత అదే వంశపారంపర్య కుటుంబం ముందు మోకరిల్లారు. అప్పట్లో ఏపీని అవమానించిన కాంగ్రెస్‌ను దుష్టకాంగ్రెస్ అని ఎన్టీఆర్ అన్నారు. ఇప్పుడు చంద్రబాబు అదే కాంగ్రెస్‌తో దోస్తీ కట్టారు...'

'చంద్రబాబుకు ఏమైంది. ఆయన నా కంటే చాలా సీనియర్‌నని మళ్లీ మళ్లీ నాకు గుర్తు చేస్తుంటారు. ఇందులో వివాదం ఏముంది. మీరు (చంద్రబాబు) సీనియర్. అందువల్లే గౌరవమిచ్చే విషయంలో ఎప్పుడూ తక్కువ చేయలేదు.. అవును మీరు సీనియర్ కూటములు మార్చడంలో.. కొత్త కూటములు కట్టడంలో.. మీ సొంత మామకు వెన్నుపోటు పొడవడంలో.. ఈ రోజు ఎవరినీ తిడతారో.. రేపు వారి ఒళ్లోనే కూర్చోవడంలో.. నేనైతే ఈ విషయాల్లో సీనియర్‌ను కానే కాదు...'

'కేంద్ర ప్రభుత్వం ద్వారా నేను చేపట్టిన పథకాలపై.. చంద్రబాబు తన స్టిక్కర్ వేసుకుని ప్రచారం చేసుకుంటున్నారు. అద్భుతమైన అమరావతి నిర్మాణమంటూ వ్యక్తిగత అభివృద్ధిలో బిజీ అయిపోయారు. చంద్రబాబు చేస్తున్నది అమరావతి నిర్మాణం కాదు.. కూలిపోతున్న తన పార్టీ నిర్మాణం...'

2019 ఫిబ్రవరి 10... గుంటూరు సభలో ప్రధాని మోదీ

'దేశం కోసం మేం గట్టి నిర్ణయాలు తీసుకోగలుగుతున్నామంటే మాకెటువంటి బెరుకూ లేదు. ఒకవేళ నిర్ణయం తీసుకుంటే వెనుక ఎవరైనా వచ్చి మా ఫైళ్లు తెరుస్తారనో, అవినీతి ఆరోపణలు చేస్తారనో భయం నాకే మాత్రం లేదు. ఇవాళ ఇక్కడ ఉన్న నాయకులు (చంద్రబాబును ఉద్దేశించి) భయపడాలి. ఎందుకంటే వారు చేసిన అవినీతి వారిని ఎప్పుడూ వెంటాడుతుంది. ఈ విషయం వారికి తెలుసు. అవినీతి చేయడంలో, ముఖ్యమంత్రిగా ఉంటూ తన కుటుంబ ప్రయోజనాల కోసమే పనిచేసి తప్పు చేశారని వారికి తెలుసు...'

2019 మార్చి 2వ తేదీన విశాఖపట్నం సభలో ప్రధాని మోదీ.

'కేంద్రం అన్ని రకాల సహాయ సహకారాలు అందించినప్పటికీ, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలనే చిత్తశుద్ధి మాత్రం ఈ టీడీపీ ప్రభుత్వానికి లేదు. ఎప్పటికప్పుడు పోలవరం ప్రాజెక్టు ఖర్చు అంచనాలను పెంచుతూ, ఎక్కువ డబ్బు పొందుతూ చంద్రబాబుకు ఈ ప్రాజెక్టు ఒక ఏటీఎంలా మారింది. అందులో నుంచి డబ్బులు తీసేసుకోవడమే. ఈ రకంగా పోలవరం ప్రాజెక్టు అంచనాలను పెంచడం ద్వారా ఎవరికి మేలు చేయాలని యూ టర్న్ బాబు అనుకుంటున్నారో మీ అందరికీ తెలుసు. రాష్ట్ర రైతుల క్షేమం కాదు, ఎవరి క్షేమం కోసం ఆయన ఆలోచిస్తున్నారో రాష్ట్ర ప్రజలందరూ అర్థం చేసుకోగలరు.'

'యూ టర్న్ బాబు (చంద్రబాబును ఉద్దేశించి) పరిస్థితి ఎలా ఉందంటే బాహుబలి సినిమాలో రాజు భల్లాలదేవుడి పాత్ర మాదిరే. తన అధికారాన్ని అడ్డంపెట్టుకుని తిరిగి దాన్ని కాపాడుకోవడానికి ఎలాంటి ప్రయత్నాలకైనా వెనుకాడడం లేదు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు రాష్ట్ర అభివృద్ధి గురించి ఆలోచించేవారైతే.. ఇక్కడి యూ టర్న్ బాబు మాత్రం తన కుటుంబం మొదట, ఆ తర్వాత తన అనుయాయులు అన్నట్టు పాలన సాగిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల హెరిటేజ్ (సంస్కృతి) మంచి పాలనతో రాష్ట్ర ప్రజలందరూ అభివృద్ధి చెందాలన్నదైతే... యూ టర్న్ బాబు నైజం మాత్రం తన సొంత హెరిటేజ్ (చంద్రబాబు కుటుంబీకుల వ్యాపార సంస్థ పేరు) కంపెనీ బాగుంటే చాలన్న తీరు...'

ఏప్రిల్ 1, 2019న రాజమండ్రిలో జరిగిన బీజేపీ ఎన్నికల సభలో మోదీ

2019 ఎన్నికలకు ముందు చంద్రబాబు మోదీని ఉద్దేశించి వివిధ సందర్భాల్లో చేసిన తీవ్ర విమర్శలు...

బీజేపీతో పొత్తు పెట్టుకోకుండా ఉంటే ఇంకా 15 సీట్లు వచ్చేవి..

'రాష్ట్ర ప్రయోజనాల కోసం, ప్రజల కోసం ఎన్డీఏ నుండి బయటకు వస్తే.. అది రాజకీయ ప్రయోజనాల కోసం అని మాట్లాడుతున్నారు. నిజంగా నేను రాజకీయ ప్రయోజనాలే ముఖ్యం అనుకుని ఆనాడు బీజేపీతో పొత్తు పెట్టుకోకుండా ఉంటే.. ఇంకో 15 సీట్లు ఎక్కువ వచ్చేవి...'

-మార్చి 29, 2018న అసెంబ్లీలో చంద్రబాబు.

'దేశ రక్షణ రంగంలో అతి పెద్ద కుంభకోణంగా పేర్కొంటున్న రూ. 59,000 కోట్ల రఫెల్ ఒప్పందం, అందుకు సంబంధించిన నివేదికలు, ఇందులో నేరుగా ప్రధాని కార్యాలయ ప్రమేయం ఉండే అవకాశాలు ఉన్నాయని పేర్కొంటుంటే, దానిపై ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు. ఇది బీజేపీ ప్రభుత్వ విధ్వంసక నిర్ణయాలను తెలియజేస్తుంది. మోదీజీ... మీరు దేశాన్ని మోసం చేస్తే ఆ సత్యాన్ని ఎక్కువ కాలం దాచలేరు...'

ఫిబ్రవరి 8, 2019 తన ట్విట్టర్‌లో చంద్రబాబు

'మీకూ, బ్రిటిష్ వాళ్లకూ తేడా ఏమిటి? వాళ్లే నయం. కాటన్ దొర ఇచ్చిన నీళ్లయినా తాగుతున్నాం. మేము మీ బానిసలమా? రాజధానిని 50 ఏళ్లకు నిర్మిస్తారా? నాలాంటి సీనియర్ నాయకుడు నల్ల చొక్కా వేసుకున్నానంటే వీళ్లు ఎంత దుర్మార్గంగా వ్యవహరించారో ప్రజలు అర్థం చేసుకోవాలి. 2002లో మోదీ, నిన్న అమిత్‌షా రాకీయాల్లో వచ్చారు. నేను 1978లోనే నేను ఎమ్మెల్యేనయ్యా. ప్రధాని మోదీని సార్ అంటూ గౌరవిస్తే అమరావతికి మట్టి, నీరు ముఖాన కొట్టిపోతారా? ..'

-2019 ఫిబ్రవరి 2న అసెంబ్లీలో అప్పటి ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు

'రాష్ట్రం కోసం 29 సార్లు తలవంచుకుని ఢిల్లీ వెళ్లా. కేంద్రం ముందు చేయి చాచా. ఎలాంటి కనికరం లేదు. ప్రజలుగా మీరు చెప్పండి...'

-2018 జూన్ 9న నెల్లూరులో సభలో చంద్రబాబు

'బీజేపీకి ఒకటే చెబుతున్నా, తెలుగుదేశంతో పెట్టుకుంటే ఖబడ్దార్.. మీ కుట్రలు ఏ రాష్ట్రంలోనైనా చెల్లుతాయేమో... ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం సాగవు...'

-2018లో శృంగవరపుకోటలో జరిగిన నవనిర్మాణ దీక్షలో చంద్రబాబు..

'నేను ఎవరికీ భయపడేది లేదు, నరేంద్ర మోదీ, ఎన్డీయే ప్రభుత్వం ఇబ్బందులు పెడితే భయపడే పిరికి పందను కాను. ఒక్కో రాష్ట్రంలో ఉండే నాయకత్వాన్ని బలహీన పరచడానికి, ఇష్టమొచ్చినట్లు ఆడుకోవడం వీళ్లకు అలవాటైంది. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో సంక్షోభాలను చూశాను. ఎప్పుడూ భయపడలేదు. భయమనేది నా జీవితంలేదు.

-2018లో మార్చి 6 న విజయవాడలో జరిగిన ఓ ప్రభుత్వ కార్యక్రమంలో చంద్రబాబు...'

పోలవరం ఆలస్యానికి బాబే కారణం

పోలవరం ప్రాజెక్టు పనుల్లో జాప్యానికి కారణం ముమ్మాటికీ నాటి సీఎం, నేటి ప్రతిపక్ష నేత చంద్రబాబే. కమీషన్ల కక్కుర్తితో ప్రాజెక్టు మ్యాన్యువల్‌ను తుంగలో తొక్కి.. వరదను మళ్లించేలా స్పిల్ వే, స్పిల్ ఛానల్, ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లను పూర్తి చేయకుండానే– ఈసీఆర్ఎఫ్ (ఎర్త్ కమ్ రాక్ ఫిల్) డ్యామ్ పునాది డయాఫ్రమ్ వాల్‌ను నిర్మించారు. గోదావరికి 2019, 2020లలో వచ్చిన భారీ వరదలు.. ఎగువ కాఫర్ డ్యామ్ ఖాళీ ప్రదేశాల గుండా అధిక ఉద్ధృతితో ప్రవహించడం వల్ల డయాఫ్రమ్ వాల్ కోతకు గురై దెబ్బతింది. ఈసీఆర్ఎఫ్ నిర్మాణ ప్రాంతం కోతకు గురై విధ్వంసం చోటుచేసుకుంది. పోలవరాన్ని కమీషన్ల కోసం చంద్రబాబు ఏటీఎంగా మార్చుకున్నారంటూ గత ఎన్నికల ప్రచారంలో 2019, ఏప్రిల్ 1న రాజమహేంద్రవరం సభలో ప్రధాని నరేంద్ర మోదీ కన్నెర్ర చేయడం అప్పట్లో సంచలనం రేపింది. పోలవరం జాప్యానికి చంద్రబాబు తప్పిదమే కారణమని ఫిబ్రవరి 6న రాజ్యసభలో కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ప్రకటించారు. వాస్తవాలు ఇలా ఉంటే.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వల్లే పోలవరం పనులు ఆగిపోయాయంటూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో నిర్వహించిన సభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఆరోపించారు. సోమవారం రాజమహేంద్రవరం సభలో ప్రధాని నరేంద్ర మోదీ అదే మాటను వల్లె వేయడం గమనార్హం. అయితే డయాఫ్రమ్‌వాల్‌పై కేంద్రం నిర్ణయాన్ని ప్రకటించకుండా, రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిన నిధులను రీయింబర్స్ చేయకుండా ఇలా ఆరోపణలు తగవని నీటిపారుదల రంగ నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు.

'విభజన హామీలను నాలుగు బడ్జెట్‌లలోనూ పట్టించుకోలేదు. చివరి బడ్జెట్‌లోనూ ఏపీ పేరు పెట్టలేదు. కేంద్ర ప్రభుత్వం కనీసం ప్రయత్నం చేయలేదు. ఈ రాష్ట్రం ఒకటి ఉందన్న ఆలోచన లేదా? ఏం ప్రధాని ఓ గంట సమయం ఇవ్వలేరా? మిత్రపక్షంగా రండి. కూర్చుందాం అని అన్నారా...? మీరొక్కరే దేశాన్ని కాపాడతారా. ఏం మీకొక్కరికే దేశభక్తి ఉందా?..'

-2018 మార్చి 7న ఓ సమావేశంలో చంద్రబాబు..

'భార్యనే చూసుకోని వాడు, దేశాన్ని ఏం చూసుకుంటాడు?....'

-అసెంబ్లీలో చంద్రబాబు తన ప్రసంగంలో..

'నరేంద్ర మోదీ కరుడుకట్టిన ఉగ్రవాది. మంచివాడు కాదు. ..'

- 2019 అసెంబ్లీ ఎన్నికలకు ముందు తెలుగుదేశం నాయకుల సమావేశంలో చంద్రబాబు

దశాబ్దాల భయం ...
జగన్ అభయం

ఎన్నో ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపిన సీఎం జగన్

కాకినాడ సెజ్ భూములను రైతులకు తిరిగి ఇచ్చేసిన ప్రభుత్వం

పిఠాపురం: కాకినాడ సెజ్‌కోసం భూములిచ్చిన రైతుల సమస్య వైఎస్సార్‌సీపీ హయాంలోనే పరిష్కారమైంది. అంతకుముందు చంద్రబాబునాయుడు హయాంలో వారు పడిన అవస్థలన్నీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించాక న్యాయం చేశారు. బాబు అధికారంలోకి వచ్చాక రైతుల భూములపై కన్ను పడింది. అప్పట్లో సెజ్‌ను వ్యతిరేకించిన రైతులను జైలుపాలు చేసి ఊచలు లెక్కపెట్టించారు. ఆ పరిస్థితుల్లో ప్రజా సంకల్పయాత్రలో భాగంగా జిల్లాకు వచ్చిన వైఎస్ జగన్‌ను కేఎస్ఈజెడ్ పోరాట కమిటీ ఆధ్వర్యంలో రైతులు కలిసి తమ గోడు చెప్పుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అధికారంలోకి వచ్చాక సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆ మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన తరువాత 2021 ఫిబ్రవరి 23న అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు అధ్యక్షతన కమిటీ వేశారు. ఈ కమిటీ పలుమార్లు సెజ్ రైతులు, బాధితులతో సమావేశమై వారి అభిప్రాయాలను తీసుకుని న్యాయం జరిగేలా కృషి చేసింది. ఆ కమిటీ చేసిన సిఫారసులను కేబినెట్‌లో చర్చించి ఆమోదించి సెజ్ రైతులకు భూములు తిరిగి ఇచ్చేస్తున్నట్లు సీఎం వైఎస్ జగన్ ప్రకటించారు.

భూమికి భూమి అప్పగించిన జగనన్న

వెను వెంటనే సర్వే నిర్వహించిన రెవెన్యూ అధికారులు రైతులకు 2,180 ఎకరాల్లో కొత్తపల్లి మండలంలో 1,446 ఎకరాలకు 391 ఎకరాలు.. తొండంగి మండలంలో 717 ఎకరాలకు 416 ఎకరాలు భూమికి బదులుగా మరోచోట కొనుగోలు చేసిన భూమిని ఇచ్చారు. కొత్తపల్లి మండలంలో 1,055 ఎకరాలు, తొండంగి మండలంలో 301 ఎకరాలు భూములను ఆయా రైతుల పేరిట తిరిగి రిజిస్ట్రేషన్లు చేసి అప్పగించారు. ఇప్పుడు ఆ ఊరి రైతుల బతుకులు మారిపోయాయి. 2005లో సెజ్ భూసేకరణ ప్రారంభమైన నాటి నుంచి ఆ ఊరి వారితో వియ్యమందడానికి భయపడే పరిస్థితి ఏర్పడింది. ఆ ఊరు ఉండదని, ఆ భూములూ ఉండవనే ప్రచారంతో ఎవరూ వారితో సంబంధాలు కుదుర్చుకోలేదు. సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన మాట నిలుపుకోవడంతో ఊళ్లు ఒక్కసారిగా మారిపోయాయి. సెజ్ రైతుల భూములు తిరిగి ఇవ్వడంతోపాటు వారిపై గతంలో పెట్టిన కేసులు ఎత్తివేయడం, వారి గ్రామాలు ఖాళీ చేయకుండా నిలిపివేయడంతో ఆ గ్రామాలు మళ్లీ శుభకార్యాలతో కళకళలాడుతున్నాయి.



ఆరోగ్య 'సిరి'నవ్వుల రేడుకు జయహో
కల్లబొల్లి గ్యాంగ్ భరతం పడదాం రండహో

అక్రమాలు కో'కొల్లు'లు

మొదటి పేజీ తరువాయి

నడిపించినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఆయన అండతో ముఖ్యపట్టణంలో తెలుగు తమ్ముళ్లు భూ కబ్జాలకు పాల్పడ్డారు. ప్లాట్లుగా వేసి స్థలాలు అమ్ముకున్నారు. రూ.కోట్లకు పడగలెత్తారు.

- సొంత రైసు మిల్లును అడ్డుపెట్టుకుని ధాన్యం కొనుగోళ్లలో అక్రమ దందాకు పాల్పడ్డారు. రూ.3 కోట్ల వరకు ఇలా బొక్కేసినట్టు అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. దీనిపై సీబీఐ విచారణ జరిపించాలన్న డిమాండూ ప్రతిపక్షాల నుంచి వినిపించింది.
- కరకట్ట, చల్లపల్లి బైపాస్ రోడ్డు, విజయవాడ – మచిలీపట్నం హైవే నిర్మాణ పనులకు సంబంధించిన మట్టి (బుసక) సరఫరాలో నాలుగున్నరేళ్లలో రూ.వందల కోట్లు మింగారు. ప్రొక్లెయిన్ బుజ్జిని బినామీగా పెట్టి కథ నడిపించారు. నిబంధనలకు విరుద్ధంగా చెరువులు తవ్వి వచ్చిన మట్టిని నిర్మాణాలకు విక్రయించి భారీగా సొమ్ము చేసుకున్నారు.
- ప్రభుత్వ పథకాల మంజూరులోనూ భారీ వసూళ్లకు తెరతీశారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీకి కమీషన్లు వసూలు చేసి తన కక్కుర్తి బుద్ధిని చాటుకున్నారు. రైతు రథం పంపిణీ, అదనపు తరగతుల నిర్మాణాల్లోనూ గడ్డికరిచినట్టు ఆరోపణలు ఉన్నాయి.
- బినామీల పేరుతో కాల్‌మనీ వ్యవహారం నడిపించి రూ.1.50 కోట్లు దండుకున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తాయి.
- రైల్వేలో ఉద్యోగం ఇప్పిస్తానని ఓ అభ్యర్థి వద్ద రూ.5 లక్షలు వసూలు చేశారని సమాచారం. ఉద్యోగం రాకపోవడంతో ఆ అభ్యర్థి ప్రశ్నిస్తే రూ.3 లక్షలు బీసీ కార్పొరేషన్ ద్వారా లోన్ ఇప్పిస్తానని నచ్చజెప్పినట్లు సమాచారం.
- ముఖ్యపట్టణంలో డివైడర్ గ్రిల్ పనుల్లోనూ అవకతవకలకు పాల్పడ్డారు. బీచ్ ఫెస్టివల్, పోర్టు పనులు ప్రారంభం విషయంలో చంద్రబాబు పర్యటనలోనూ భారీగా వెనకేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణంలోనూ భారీగా కమీషన్లు దండుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.
- ఒక్కో వాటర్ ట్యాంక్ రూ.5 కోట్లతో 7 ట్యాంకుల నిర్మాణం చేపట్టారు. ఒక్కో ట్యాంకుకు 10 శాతం చొప్పున రూ.3.50 కోట్లు దండుకున్నట్లు తెలిసింది.
- రైల్వే గేట్ నుంచి మంగినపూడి బీచ్ వరకు రూ.14 కోట్లతో చేపట్టిన రోడ్డు పనుల్లో 10 శాతం వాటా కింద రూ.1.40 కోట్లు వసూలు చేశారు. గుట్కా విక్రయదారుల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి.
- జాతీయ తుపాను విపత్తుల నివారణ పథకం కింద రూ.36.45 కోట్ల ప్రపంచ బ్యాంకు నిధులతో మచిలీపట్నం నుంచి కృత్తివెన్ను మండల సమీపం వరకు 18.6 కిలోమీటర్ల మేర చేపట్టిన కరకట్ట నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలిచ్చారు. అనతి కాలంలో ఆ కరకట్ట బాగా దెబ్బతింది.
- మాజీ మంత్రి రాజకీయ గురువు కూడా ఈ అక్రమాల్లో భాగం పంచుకున్నారు. తన పరిశ్రమలో నకిలీ ఎరువులు తయారు చేసి, వాటిని రైతులకు కట్టబెట్టి రూ.లక్షలు కొల్లగొట్టారు. ఈ విషయం అప్పట్లో దుమారం రేపింది. విజిలెన్స్ అధికారులు దాడులు చేసిన సందర్భాలు ఉన్నాయి.

హత్య సహా 25 కేసులు

ఈ మాజీ మంత్రి 2020 జూలై 27న మచిలీపట్నం చేపల మార్కెట్‌లో జరిగిన వైఎస్సార్ సీపీ నాయకుడి హత్య కేసులో ఏ–4 నిందితుడిగా ఉన్నారు. క్రైం నంబర్ 192/2020తో 120 బీ, 302 ఐపీసీ 109 రెడ్ విత్ 34, 37 ఐపీసీ సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదైంది. ఆయన పరారు కావడంతో పోలీసు ప్రత్యేక బృందం గాలించి అదుపులోకి తీసుకుంది. రెండు నెలల పాటు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఆయన రిమాండ్ ఖైదీగా ఉన్నారు. కేసు ఇప్పటికీ నడుస్తోంది. ఈయనపై 2009 నుంచి ఇప్పటి వరకు హత్య, ఎస్సీ, ఎస్టీ కేసులతోపాటు మొత్తం 25 కేసులు నమోదయ్యాయి. అందులో 12 కేసుల నుంచి తన పలుకుబడి ఉపయోగించి బయటపడ్డారు. మిగిలినవి విచారణ దశలో ఉన్నాయి.

ఓట్ల పండగకు ఆహ్వానం



వివాహాది శుభ కార్యాలకు ఆహ్వాన పత్రికలను అట్టహాసంగా ముద్రించడం పరిపాటి. ఎన్నికల సమయంలో ఓటరు స్లిప్పులు మాత్రమే పంచి పెడతారు. కానీ కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన వినూత్నంగా ఆలోచించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలకు మించిన శుభకార్యం వేరే ఏముంది? అనుకున్నారు. ఎన్నికల పర్వం.. దేశానికే గర్వం అంటూ ఈ శుభ కార్యానికి జిల్లా పెద్దగా ప్రజలందరికీ ఆహ్వానం పంపారు. అది కూడా సాదాసీదాగా కాకుండా ఓ గొప్పింటి పెళ్లి స్థాయిలోనే ముద్రించారు. 'ఓటరు అతిరథ మహారథులందరికీ నమస్కారం. మే 13వ తేదీ సోమవారం ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు ఓటేద్దాం'అంటూ ప్రారంభించారు. 'ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మీ అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థుల ఎన్నికల మహోత్సవానికి తప్పకుండా హాజరై, మీకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాల్సిందిగా కోరుతూ.. ఇదే మా ఆహ్వానం. కర్నూలు జిల్లా ఓటరు మహాశయులందరూ ఈ ఎన్నికల పండగలో పెద్ద ఎత్తున హాజరై మీ ఓటును వినియోగించుకోవాల్సిందిగా కోరుతున్నాం'అంటూ ముగించారు. ఈ ఆహ్వాన పత్రికలను జిల్లాలోని ఓటర్లందరికీ పంపారు. దీన్ని అందుకున్న ఓటర్లు ఆశ్చర్యంతోపాటు, ఆనందం వ్యక్తం చేస్తూ.. తప్పక తమ ఓటు హక్కును వినియోగించుకుంటామని చెప్తున్నారు.

– కర్నూలు(సెంట్రల్)